
ఓ పరమేశ్వరా!

ఓలేటి వేంకటరామశాస్త్రిగారు

విశ్వంబునం దెల్ల విహరించెదవు గాని
కానఁగారావు నా కన్నుగవకు
తలఁపుచే సర్వంబు సలుపనేర్తువుగాని
కలుగఁజేయవు నాకు గాఢభక్తి
నిఖిలంబు నీలోన నిల్పుకొందువుగాని
చేరఁ జోటీవు నాచిత్తమునకు
జ్ఞాన మెల్లర కీవ కలిగించెదవుగాని
తెలుపవు నారూపు తెలుఁగు నాకు
పంతమా? కాదు, నీకు—నిష్పక్షపాత!
వైరమా? లేదు, నీకు—సర్వసమభావ!
కష్టమా? కాదు, నీకు—విస్పష్టశక్తి!
యన్నిటికిఁ గారణములు నాయెడ కలవు.



కొఱవి దయ్యము

రాయసము వేంకటశివుఁడు గారు, యమ్. ఏ., యల్. టి.

కృష్ణామండలమున నొకదానికొకటి దగ్గఱగనుండు గువ్వలూరు గువ్వపల్లె యను రెండుకుగ్రామములు గలవు. ఇవి పెద్దపట్టణములకేకాక, పెద్ద 'రస్తా'లకును జాలదూరమున నుండుటచేత, ఈపల్లెలకుఁ బోవుట సుకరము గాదు. నేల సారవంతమైనది కాకపోవుటచేత చిరకాలమునుండి యీ గ్రామములు పరిపాలకుల యనాదరణమునకుఁ బాల్పడియున్నవి. ఇటీవల నా రెండు గ్రామములకును ఒక బాట వేయించవలయునని దొరతనమువారు ఆలోచించుచున్నారని తెలిసి, తమకు బాటలేవియు నవసరములేదని యీ గ్రామవాస్తవ్యులు 'మహాజరు' నంపుకొనిరి!

ఈ రెండు గ్రామములకును నడుమ పుంత (డొంక) దారి కలదు. ఒకయూరినుండి రెండవదానికొక క్రోసుదూరము. పుంతదారిలోఁ గొంతభాగము బాగుగనుండును. తక్కినభాగమందు నేల చదునుగలేక, మిట్టపల్లములుగ నుండును. వర్షాకాలమునం దచ్చటచ్చట నీరు నిలిచి, ఈ బాటను బాహాటముగ నడచిపోవుట కష్టముగ నుండును. వట్టి చౌటినేల యగుటవలన నొకచెట్టైన నచటఁ బెఱుఁగదు. కావున నన్నికాలములందును, పగలుగాని,

నూఱుసంవత్సరముల క్రిందట నీ రెండు గ్రామములకును కరణ మొకఁడే. అప్పటికరణమగు గువ్వలూరి రాజన్న గువ్వలూరిలో నివసించుచు, పనియున్నప్పుడు మధ్యాహ్నమున గువ్వపల్లెపోయి, రాత్రికిలుసేరుచుండెను. వేసవికాలములో నొకదినమున రాజన్న గువ్వపల్లెకువచ్చి, తన యుద్యోగపుఁబనులు చూచుకొని, యెండ తగ్గనందువలనను, తన కాదారి కొట్టినపిండియే యగుటచేతను, ఎప్పటికంటెఁ గొంచెమాలస్యముగ నింటికి బయలుదేరెను. చీఁకటిపడినను వేఁడిగాడుపులు తగ్గకుండెను. దారిలో సామాన్యముగ నాతనికెవరో సహవాసము దొరకుచునేయుందురు. ఆరాత్రిమాత్ర మెవరును తోడులేకుండిరి. అదిపైగా సంజచీఁకటిరాత్రి. ఏఁబదియేండ్ల వయస్సుదాఁటినను, దేహపటుత్వము గలిగి, కాయకష్టమున కోర్చినవాఁడగుటచే రాజన్న కిట్టిపయన మొకలెక్కలోనిదిగాదు. కాని యెండతీవ్రత కాతని కీసాయంకాలము శరీరము బలహీనమగుచుండెను. అందుచేత నే యీ క్రోశముదూరము నామడవలె నతనికిఁ దోఁచెను.

పుంతదారిని గొంతనడచి, మిట్టపల్లపు

దారి నాలుగడుగులును దాఁటినయెడల నిఁకే మున్నది? అవల శ్మశానవాటిక, అది దాఁటిన పిమ్మట ఊరిచెరువు, దాని వెనువెంటనే గ్రామము," అని తలపోసి, అడుగులిడుచుండెను. ఈకొలఁది ప్రయాణము తన కిపుడింత భారముగనుండుట కాతఁ డాశ్చర్యపడి, కారణమేమియని తలపోయుచుండఁగనే, యాతనికిఁ గన్నులు బరువుగఁదోఁచెను. పైకి వెచ్చనిగాలి వీచుచుండినను, వెన్నునుండి యతనికి సన్నని చలిబయలుదేఱెను. అపుడు ముఖమును చేతితో బట్టిచూచికొని "ఓహో! కొంచెము జ్వరముసోఁకినట్లున్నదే! ఐననేమి? ఇంక కొంచెముదూరమేకదా నడువవలెను!" అని యాయన మూఁతలుపడుచున్న కన్నులు విప్పికొనుచు, తప్పటడుగు లిడుచుండెను.

నిజమునవి తప్పటడుగులే! కన్నులు గానఁబడక, ఒక గోతిలోనికిఁ గాలుజారి యతఁడు ముందుకు సాగిలపడెను. తోడనే మెలఁకువవచ్చి, స్వప్నావస్థలోనుంటినా యని యతఁడు విస్మయమందెను. అప్పుడతని కొక వెఱ్ఱిభయముకలిగెను. దీనినిఁ బారఁదోలఁగల దివ్యౌషధ మాయనయొద్దనే కలదు. అప్పు డాంజనేయదండకమును అతఁడు బిగ్గరఁజదువ నారంభించెను. నిద్రమత్తుచేతను, జ్వరతీవ్రతచేతను నాతనికి నాలుకతడఁబడి, కొంతసేపటికి దండకపుఁ బదములుకూడ స్ఫురణకు రాకుండెను. చెప్పనలవిగాని భీతి యావహిల్లుటచేత దేహమునిండ రాజన్నకుఁ జెమ్మటలు పోసెను. అంతట కుప్పవలె నాబ్రాహ్మణుడు

యిలు చేరవ...
చెను. ఐనను తా...
యిపుడు బొత్తిగఁ దెలియకు...
తయు మెరకపల్లములుగ నుండుట
దెలియును. ఏమాత్రము జాగ్రతవీడినను, కాలో చేయియో విఱుగునని యెఱిఁగియుండుటచేత, అగాధాంధకారమున నెటు కాలు వేయుటకును దోఁపక యాతఁడు నిశ్చేష్టుఁడై చెట్టువలె నిలువఁబడియుండెను.

ఇటు లేమిచేయుటకును దోఁపకున్న యాయనకన్నులకు, ఈదీనదశనుండి తన్నుఁ దొలఁగింపనే తెంచిన దివ్యవరమా యనునట్టుగ దూరమున నొకదీపము గానఁబడెను. ఇంక గట్టెక్కితినని రాజన్న ధైర్యము తెచ్చుకొని, "నేను వచ్చుచున్నాను. ఆఁగుఁడు!" అని యాదీపమువైపునకు కేకలు వేసి చప్పటులు గొట్టెను "రండిరండి!" యని దీపమునొద్దనుంచి ప్రత్యుత్తరము రాఁగా, ధైర్యము హెచ్చి యాతావున కతఁడు వడిగ నడువఁజొచ్చెను. దారి మంచిది కాకపోవుటచేత, పడుచును లేచుచును రాజన్న యెట్టకేల కాదీపమును సమీపించెను. అచట నొకదీపమే కాదు. అనేక కరదీపికలు (కాగడాలు) వెలుఁగుచుండెను. అది యొక పెండ్లివారిగుంపు. పాలకిలోఁ బెండ్లికూఁతురు పెండ్లికొడుకును గూరుచుండిరి. బోయలు పాలకిమోయుచు వేగముగఁ బరుగిడుచుండిరి. కూడఁ గొంతపరివారము నడచుచుండెను. "ఇదిగో కరణముగారు ...

... తనకుఁ ...కొందఁగొని, కర ...వసాగెను. కాని వారలఁ ...ద నా బ్రాహ్మణుని కాశ్చర్యము ...ను. అచటి వారందఱును నల్లనికోఁతి ముఖములు గలిగియుండిరి. వారికన్నులు చింత నిప్పులవలె నెట్టుగ వెలుఁగుచుండెను. కాళ్లు వెనుకకు వేయుచు వారు నడచుచుండిరి! ఇట్టి వైపరీత్యములు కనిపెట్టియు రాజన్న, "ఏ రెటులున్న మన కేమి? పాదములు వెనుకకు వేసి నడచుచున్నను, వానిని నెత్తిమీఁదఁ బెట్టుకొనియున్నను నాకొకటియే. నా కాలు ముదుకు సాగుచున్నఁ జాలును. కన్నుకాలును గానఁబడనిచీఁకటిలోని పయనము తప్పి దీపపు వెలుతురున నడచుభాగ్యము నాకుఁ గలిగినది గదా!" యని మురియుచు వారితో సాగిపోయెను. వారందఱు నిపుడు లోకమంతయు మునిఁగిపోవుచున్నట్టుగ నతివేగమున నడుచుచుండఁగా, బరుగెత్తునలవాటు చిన్ననాఁటనే మఱచిన యాకరణ మిప్పుడు తానుగూడఁ బరుగిడసాగెను.

వారు నడచిననడకకు గువ్వలూరు అనతికాలమునఁ గానఁబడవలసియున్నను, ఏగ్రామమును గోచరింపలేదు! రాజన్న వేయుప్రశ్నముల కా పెండ్లివా రిపుడు సమాధానము లిచ్చుట మానివేసి, కరణము నింకను వేగముగ నడువుఁడని సైగ చేయుచు, తాము త్వరితముగ నడువసాగిరి. వెనుకఁబడుచున్న బ్రాహ్మణునికి ...

...మునకుఁ దాను దాళఁజాలనని యాతఁడు మొ... పెట్టుకొన్నను, వానిమాట లెక్కగొనక వానిని దమతో వశీవడిగఁ గొనిపోవుచుండిరి.

ఎంతకాలము, ఎంతదూరము, వారితో దా నిట్లు తిరిగెనో రాజన్నకు జ్ఞప్తి లేదు. కాని వాయువేగమునఁ బోవు నా కరివారమున కపుడు ఉద్దండమైన స్తంభ మొకటి యడ్డువచ్చెను. దానితాఁకుడుచేత కరణముతల పెద్దగంటవలె మ్రోఁగి, ఛిన్నభిన్నములై పాతాళమునఁ బడిపోవుచున్నట్లు తోఁచెను. తరువాత జరిగినసంగతులు రాజన్న మనఃఫలకమునుండి పూర్తిగఁ దుడిచివేయఁబడి నటులయ్యెను. పెండ్లివారేమైరో యాయనకుఁ దెలియదు.

మఱునాఁటిమధ్యాహ్నము మూఁడుఝాములకు గువ్వలూరిగ్రామశ్మశానమునకు దూరమున నొకచెట్టు మొదటఁ బడిపోయియుండిన యొకమనుష్యునిజాడ, ఆ చెంతనుబోవుచుండు నొకగొల్లది గనిపెట్టెను. అతని దేహము పూర్తిగఁ బలుచనిబురదతోఁ గూడియుండెను. ప్రాణము నిలిచియున్నా, స్పృహ యేమియు లేదు. ప్రొద్దుననుండియు వేసవియెండకు మాడి దేహము వివర్ణమైయుండెను. శోషపోయిపడియున్న యామనుష్యుని ముఖము మీఁద నా గోపకాంత యంబిఁ దనకుండలోని చల్లని నీరు చల్లఁగఁ గొంతసేపటి కతఁడు కదలసాగెను. ఆమె తనదగ్గఱనుండిన మజ్జిగ బొట్లు నోటిలోఁ బోయఁగా నతఁడు మెలగ గుటక వేసెను. కైతోఁ బుపచారము లిట్లు చేయఁగఁ ...



గోపకాంత మజ్జిగను రాజన్న నోటఁ బోయుచున్నది

రాజన్న బంధువు లంత నచటికే తెంచి, పల్ల కిలో వానినుంచి, గ్రామమునకుఁ దీసికొని పోయిరి. ఆఱునెలలకుఁగాని యతఁడు వెను కటిశరీరస్థితి గాంచ లేకుండెను!

ఆనాటిరాత్రి యాబ్రాహ్మణుఁడు కోటి విదయ్యపుగుంపునఁ బడి దారితప్పి మోస పోయి ప్రాణావశిష్టుఁ డయ్యెనని, యాగ్రామ వాసులలో ననేకు లంత నిర్ధారణచేసిరి. అత నికన్నులకుఁ గానఁబడిన పెండ్లివారలు నిజమైన వారలు కాదనియును, వానిమేననుంచిన చంద నము పలుచని రేగటిమట్టియనియును, పెండ్లి పరివారమంతయును పిశాచగణమేయనియును,

కాళ్లు వీఁగిపోవునట్లు తెల్లవాఱువఱకుఁ దాను పెండ్లివారితో నడచుట నిశ్చయ మని చెప్పుచుండెను. అదివఱకే జ్వర మంకురించిన రాజన్నకు, "ఊరువానికిఁ గాలిభయము, పొరుగూరువానికి నీటి భయము," అను న్యాయముచొప్పున నారాత్రి శ్మశానవాటిక సమీపించిన కొలఁది తాత్కాలిక మతిభ్రమణము గలిగి యాపరిసరములందుఁ బరిభ్రమింప సాగి, తుద కొకచెట్టుతగిలి పడిపోయి యుండు నని కొందఱుపెద్దలు బుద్ధిమంతు లూహించిరి. అతని కన్నులకు దయ్యము లగాఁ దోఁచినవి, అప్పుడప్పుడు చవిటి నేలలలోఁ బొడఁగట్టుచు నాఱిపోవుచుండు సామాన్యపు దీపకాంతులే యనియును, దీనికి రాజన్న చెప్పెడి వృత్తాంతమే నిద ర్శనమనియును, వారి యభిప్రాయము. కాని వారి మాటలు పాటించువారు లేకుండిరి. కొన్నిదినములవఱకును రాజ న్నకు రాత్రులందు జ్వరము తగులుచుండుటఁ గాంచి, యిది తప్పక భూతజ్వరమని యెంచి భూతవైద్యు లతనికి విభూతిపెట్టి, మంత్రోదక ములు ద్రావించిరి. ఎన్నోజపములు చేయిం చిరి. దిగదుడుపులు పెట్టించిరి. ఎట్టకేలకు రాజన్న యారోగ్యవంతుఁ డయ్యెను.

ఆబ్రాహ్మణుఁ డారాత్రి కాలుజారిపడిన ప్రదేశమిదియేయని యిప్పటికి నాయూరివా రొకపెద్దపల్లపుఁ బ్రదేశమును జూపించుచుం దురు. వానకాలమున నచట నీరెక్కువగ నిలిచి, దట్టముగ జమ్ముమొలచియుండును.

కానఁబడిన మిట్టనేల కిపుడు "దయ్యాలదిబ్బ" యనిపేరు. ఆచుట్టుపట్టుల గ్రామములలో నేఁటికిని, రాత్రులు మంకుపట్టుపట్టి యేడ్చు పిల్లలను తల్లులు, "దయ్యాలదిబ్బమీఁద దిగ విడిచెదము సుమీ!" అనియును, "బాపన బావిలోఁ బడఁ ద్రోతుమ"నియును జడిపించి, నిద్ర పుచ్చుచున్నారు. ఆ గ్రామ శ్మశానవాటిక సమీపమున నుండు పల్లపు ప్రదేశమున

రాత్రులందు దట్టిమెఱపులు కానఁబడఁగ
కొఱవిదయ్యము లూరేఁగుచున్నవనియూ గ్ర
మమునందలి పామరజను లిప్పటికిని భీతిల్ల
చున్నారు. సాయంకాలము మొదలుకొ
మఱునాఁడు సూర్యదర్శనమగువఱకును ఆ
డవనైపునకుఁ బోవుట కచట నెవరును సా
సింపరు!



ఆహ్వానము

నిడుమోలు కనకసుందరం గారు బి. ఏ.

జీవపరమావధీ! మృత్యుదేవి! రమ్మ!
రమ్ము! మాతల్లి! నీరహస్యమ్ముఁ జెపుమ!
దినదినము భవదీయదర్శనమె కోరి
మైహికానందదుఃఖము లనుభవింతు
నాదు సత్త్వము, సర్థంబు, నాదు నాశ
యంబు, ప్రేమయు సర్వంబు, నలినిగూఢ
వృత్తి నీసన్నిధికె ప్రవహించు నెపుడు
అంత్యమున నాపయి నీన్ని దృగంచలములు
పఱప, నాప్రాణ మిదె సమర్పణమొనర్తు
సలలిత ప్రసూనములు దామ సరణిఁగూర్చి
ప్రాణనాథునికొఱకు నేర్పఱపఁబడియె.
వధువు నుద్వాహమైన, నిల్వాదలి తనదు

కూర్చున్నాను ఈ ఈజీచెయిర్‌లో పడ్డాను. అంతలో ఒక కప్పులో "హాట్ టీ" తెచ్చియిచ్చింది మను. ఒక్క గుక్కన గొంతుకలో పోసుకున్నాను. అదికాస్తా కడుపులోకి పోవడంతోటే శరీరం చల్లబడ్డది. ఆయాసమంతా తీరిపోయింది. మను నావద్దనే యింకొక కుర్చీలో కూర్చున్నది. మామూలుప్రకారంగా నేను కబుర్లను ప్రారంభించినాను. చెప్పమరచినాను. అప్పుడు మామూలుగానే మాకుర్చీలు ఆరుబయల, పూలచెట్లవద్దను ఉన్నవి. అప్పుడే పూచిన పూలవాసన పిల్లగాలి తెచ్చి మామీద చల్లింది. మేం ఆ సువాసనను ఆమోదిస్తూ ఖులాసాగా ఉన్నాము. ఆమాటా యీమాటా చెప్తూ "మా సరస్వతి పిల్లవాడికి పుట్టినరోజు పండగట. విందుకు పిలిచివెళ్లింది" అన్నది మను.

"ఎవరిని?" అన్నాను నేను.

"నన్నే" అన్నది.

"ఎప్పుడు వచ్చింది?"

"ఇందాక!"

"విందెప్పుడు?"

"రే" పన్నది మను.

విందు పేరెత్తగానే, యిన్నాళ్లనుంచి లోలోపలనే అణగివున్న నాకోర్కె తిరిగి మొలకెత్తింది. జొన్నరొట్టె జ్ఞాపకం వచ్చింది. అదీ యీసమయానికే! రేపాదివారం. సెలవు! అదీ నా అదృష్టమే; అనుకొన్నాను. నాకొక ఆలోచన తోచింది. "నాకోర్కె తీరేరోజు వచ్చింది కాబట్టే అన్నీ కలిసి వచ్చినవి" అనుకొన్నాను. ఇవన్నీ ఒక్క నిమిషమే నామనసులో ఉన్నవి. ఈ నిమిషకాలం నేను పరధ్యానంతోటి—పరధ్యాన మేమిటి?—జొన్నరొట్టెమీద ధ్యానంతోటి—ఆలోచిస్తూన్నాను. జొన్నరొట్టెమీద కోర్కె. రేపుఆదివారం—కోర్టుకు సెలవు!—మనూకు విందు! నాకుమాత్ర మెందుకు విందు కాకూడదు? ఆలోచించాను. మను రేపు భోజనానికి పోయిన వెంటనే నాకోరికన్నీ—స్వయంగా కాల్చి—కడుపార—కోర్కెతీర—వేవిళ్లు తీరగా—కాల్చి తిందామనుకున్నాను.

ఈవిధంగా ఆలోచిస్తూన్నాను. నా మొగంమీద

"ఎబ్బే! అదికాదు—"అని నేనంటూవుండగా నామాట కడ్డు తగిలి "నేను వండిపెట్టక పోతానని నేనా
అన్నది నవ్వుతూ.

"అబ్బే! అదీకాదు. దైవచిత్రాని కాశ్చర్య
చేసింది. అన్నీ కలిసి వచ్చినందుకు—"

"ఆశ్చర్య మెందుకు! దైవచిత్ర మేమిటి? నాక
కావడం లే" దన్నది మను.

"మన నాగేశంగారింట్లో ఏదో—ఏదో—చెప్పా
సరిగా వినబడలేదు—ఏకో పండగట. భోజనానికి నను
పిలిచాడు" అన్నాను నేను.

"మరి యిందులో చిత్రమేమిటి?" అన్నదిమారా

"కాదామరి? రేపటిరోజు నేనీకూ విందు—నా
విందు! ఆదివారం—సెలవు! చిత్రంకాదా?"

"అయితే, రేపు వండిపెట్టే బాధ నాకు తప్పి
దన్నమాటే!" అన్నది మారాణి నవ్వుతూ.

నే 'నా' నన్నాను.

సరిపోయింది. అంతలో భోజనానికి వేళయిం
లేవండని సూచించడానికి కాబోలు, మాగడియార
తొమ్మిది గంటలు కొట్టింది. మారాణి లెక్క పెట్టిం


ఆరాత్రి గడిచింది!

ఆదివారం తెల్లవారింది. ఎప్పటికంటే కొం
ముందుగానె "కాఫీ" సమారాధన అయింది; ఇం
విందుకు వెళ్లే హడావిడి! అది కట్టుదునా—యిది క
దునా— అది తొడుగుదునా—యిది తొడుగుదునా
అయింది. సింగారించుకోవడంలో—జడ అల్లుకో
డంలో—కస్తూరిబొట్టు దిద్దుకోవడంలో—చీర కుచ్చి
సద్దుకోవడంలో—పైట సవరించుకోవడంలో—ఉ
తళుకు బెళుకులు రెండుచేతులకూ—మెడకూ—వ
ముకూ—కాళ్లకూ — తగిలించుకోవడంలో — అ
చూసి మురియడంలో—కులుకులో—ఇంకా అందుల
—యింకులో—పది గంట లైంది. ఇంతలో నా బం
వచ్చి వాకిట నిలిచింది.

"మనోహరీ!" అని పిలుపు వినబడ్డది.

"ఆఁ. రా." అన్నది మనోహరి.

అదే—మామనూ మనోహర మూర్తి అద్దం ఎదుట నిలిచింది. గది అంతా సువాసనతోటి ఘుమ, ఘుమా యిస్తుంది. మనూ చేతిలో 'ఓటోడిల్ చమేలి' సీసా ఉంది. అందులో సెంటు రాసుకుంటూంది. చూచాను.



సరస్వతి లోపలికివచ్చింది. నేను......గదిలోకి సిగరెట్టుకాలుస్తూ వెళ్లాను

నాకు నవ్వువచ్చింది. నవ్వాను. ఎందు కింతసింగారం— ఇంత ఆడంబరం? ఎందుకో? స్త్రీజాతికదా! అని నామనసు జవాబిచ్చింది.

ఎట్లాగైతేనేం? ఒక్కసారే సింగారం అంతా ముగించుకొని బయట పడ్డది మనూ.

ముసిముసి నవ్వులతో నన్ను క్రీగంటచూసినది. ఆమూపున కర్థమేమో? "నేనిప్పుడే లాగున్నాను" అనేనా? నేనూ తృప్తిగా ఉన్నదని చెప్పడానికి బదులుగా తల ఊచినాను. మరల నవ్వింది. దీనికి మాత్రం అర్థము నాకు తెలీలేదు. "పోయి వత్తునా? సెలవా?" అనే కాబోలును! నే నూరికే నవ్వాను. సరస్వతీ, మనోహరీ, బండి యెక్కారు. బండి కదిలింది. నేను తల వాకిలి దగ్గర నిలుచున్నాను. మనూ తిరిగి నవ్వింది. నేనూ నవ్వాను. బండి వెళ్లి పోయింది. కనబడినంత దూరమూ నే నొకరి నొకరము చూస్తూనే ఉన్నాము.

తలుపులు బిగాయించాను. గొళ్లెం పెట్టాను. ఎవరూ లోపలికి రాకుండా బందోబస్తు చేశాను. షర్టు తీశాను. దోవతి కొన నడుముకు దోపుకున్నాను. వంటయింట్లో ప్రవేశించాను.

జొన్న పిండికోసం వెతక ప్రారంభించాను. డొంతర లన్నీ దింపాను. పెట్టెల్లో—తపేలాల్లో—కుండల్లో — డబ్బాల్లో — డబ్బీల్లో—అందులో— యిందులో— అన్నిట్లో వెతికాను. అన్ని రకాలపిండి— సెనగపిండి —అప్పడాల పిండి— బియ్యప్పిండి— పెసరపిండి(ఎందుకో?) — అన్నీ వున్నవి — గోధుమపిండి పెద్ద బానె డుంది. కాని, జొన్న పిండి మాత్రం లేదు. ఆలోచించాను. జ్ఞాపకం వచ్చింది. జొన్నలే తే లేదు. పిండి ఎక్కడిది? ఏమిచెయ్యాలి? కోర్కె బలమయింది—సందు చిక్కింది. ఇన్ని విధాల ప్రయత్నించాను. ఇక వెనక్కు తగ్గడమా! కాదు—ఈపూట జొన్న రొట్టె కాల్చవలసిందే! కడుపార తినవలసిందే! తప్పదు! అని నిశ్చయించుకున్నాను. షర్టు తగిలించికొన్నాను. బాజారు తోవ పట్టాను. జొన్నలు కొన్నాను. ఎంతకు! రూపాయికా రెండు రూపాయలకా? నావంటివాడు బాజారుకుపోయి—జొన్నలు కొనడం రూపాయకా? నామూషీకాదూ? అయిదు రూపాయాలకు కొన్నాను. కూలివాడిచేత పట్టించుకొని మహా ఆనందంతో ఇంటికి వచ్చాను. చాలాకాలంనుంచీ ఉన్న యీకోర్కె నేటికి తీరింది కదా, అనుకొని మహాఆనందములో నన్ను నేను మరచి పోయినాను! చూడండి—జొన్నలు తెచ్చి యేమి లాభం! పిండి విసర వద్దూ? ఇంట్లో విసిరే వారెవరు? అదీ నేనే చేయాలెనా?

వాళ్ల దగ్గిరకి వెళ్లాను. దగ్గరే కూర్చుండి పిండి విసరించుకొన్నాను. ఆ(ప్రా)ం మరి! పిండి పట్టించుకొని యింటికి వచ్చాను.

తలుపులు బిగించాను. యథాప్రకారం వంట యింట్లో ప్రవేశించాను—ఏలాగనుకొన్నారు? బుకు పట్నని యింట్లో వలుకు లాగ—విరాట్రాజింట్లో భీముడు లాగ!

ఒక పెద్ద పళ్లెంలో పిండి పోశాను. ఇంక నీళ్లు పోయాలె. ఇక్కడ గొంతు పట్టుకుంది ఉడుకునీళ్లు పోయాలా, చన్నీళ్లా? ఆలోచనలో దిగాను. ఏమీ తోచదు. గోధుమ పిండిలో ఉడుకు నీళ్లు కలుపుతారు—జొన్న పిండిలో కలిపే దేనీళ్లు? ఉడుకునీళ్లా, చన్నీళ్లా? ఛీఛీ! ఈ కూడు వారి కిదిరేమి చెత్తో గాని వాళ్లు చేసే పనులు మనకు కొంచెం గూడ తెలియనీయరు. ఏదులో ఏదీ, యెంత—కలపాలో, చెప్పరుకదా! వాళ్ల పుట్టి రేమి మునుగుతుందో! తెలిపితే మేము జేర్చుక పోతామనో—నేర్చుకుంటే తమతో మాకు అవసరముండదనో—ఏమోమరి! వాళ్ల పనులో మావను జోక్యం కలిగించుకోవడం వాళ్లకేమాత్రం గిట్టదు—ఓర్వలేరు! ఆఁ, జోక్యం కలిగించుకోవడమంటే జ్ఞాపకం వచ్చింది. అందుకు రెండుమూడు నిదర్శనాలు నాప్రాసుభవము సుమండీ—చెప్పి మరి జొన్న పిండికి వద్దాము.

ఒకనాడు—ఆదివారమని జ్ఞాపకం—మను వంట చేస్తూంది. నేనింట్లోనే వున్నాను. పేపరు చదివి ముగించాను. ఏమీ తోచలేదు. సిగరెట్టు కాలుస్తూ, వంటయింట్లోకి వెళ్లాను. "వంట అయిందా" అన్నాను. అయిదునిమిషా"లాగాలె,"నన్నది మను; కూర్చున్నాను. ఆపక్కనే ఆలూదుంపలు—కత్తిపీట—ఉన్నవి. నా చేతు లూరుకోక, దుంపలు కూరకు తరుగు దామని కత్తిపీట మీద కూర్చున్నాను. నాలుగు గడ్డలు తరిగినాను. అంతవరకు మను నావైపు చూడలేదు. ఇప్పుడు చూచింది. చిరునవ్వుతో "నేను తరుక్కో లేనా యేమిటి? ఊరుకోలేరూ? పేపరు చదువుకోరాదా? ఆడవాళ్ల లాగ కూరలు తరగడం యేమిటి?" అని నన్నన్నది. నేను [illegible]

"చేతకానిదనేనా—నీవుద్దేశం!" అన్నాను కోపంతో. "అన్నీ నేనే తరుగుతాను ఇంక నాలుగో అయిదో ఉన్నవి. అవీ తరిగినతరువాత మాట్లాడు నాచేతవునో కాదో!" అన్నాను.

తరుగుతూన్నాను. ఏమోగొణుక్కుంది—నవ్వుకుంది—అందులో మగవ్యక్తుంది. నాకలాంటి ప్రణయకలహమంటే—ప్రణయకోపమంటే—చాలాప్రీతి—ఏదో ఒకటి చేస్తూ దేవాణ్ణి—అందులో—నిజానికేమిగాని—మారాణి—మామనోహా—ముక్కోపి—మాటిమాటికీ అలిగేది. అలక తెప్పించడంలో—తీర్చడంలో—నాకూ తమాషాగా నేనుండేది పోనిండి—రెండుదుంపలు తరిగాను. మూడోగడ్డముక్కకు ఎర్రని రంగు కనబడ్డది. 'ఏమా?' అనిచూచాను. నా వేలోనుంచి నెత్తురు బొటబొటకారుతూంది. చూచింది మను! "అమ్మయ్యో, వేలు తరుక్కొన్నారే!" అన్నది గాభరాతో. గడ్డపేలిక నీళ్లలో తడిపి వేలికి చుట్టింది. ఊరికే చుట్టిందా? "వద్దంటే విన్నారుకారు! ఆడంగులపనుల్లో రావడమెందుకు? కూర తరగడమెందుకు? కత్తిపీటతో పనికాదా! వేలు తరుక్కోవడమెందుకు?" అని మెల్లగ మందలించింది. నేను నీశాపమే యింత చేసిందన్నాను. "నేను శాపం పెట్టానా?" అన్నది. "గొణిగావే—ఏదో మంత్రించా" వన్నాను. వచ్చింది కోపం—తీర్చక పోతానా? తీర్చాను. సరిపోయింది.

మరోటి:—ఒకరోజున ఇంట్లో కూర్చుండి యేదో రాస్తున్నాను. తలపైకెత్తి ఆలోచిస్తున్నాను. పటాలవంక దృష్టి పోయింది. పటాలు మసకగా కనబడ్డవి. ఏమిటా అని చూశాను. దుమ్ము పడింది. రోజూ తుడిచే అలవాటు. ఈరోజున ఎందుకు తుడవలేదో—ఏమి పని మీద వున్నదో—తుడవలేదు. పోనీ—నేనే తుడుద్దామనుకొన్నాను. మను వంట చేస్తూంది. నేనే తుడుద్దామనుకొన్నాను బల్ల మీదెక్కి తుడిచాను. రెండు పటాలు తుడిచాను. మూడో పటం తుడుస్తూన్నాను. ఇంతలో యేమైందో, ఆపటం గోడమీదుంచి జారి నేలమీద పడడి. అద్దం పగిలి ముక్కలు ముక్కలైంది. చె

వంటమాని వచ్చింది! నేను పగిలిన పెంకు లేరబోయినాను. అంతలో "ఆఁ! చేతుల్లో గుచ్చుకుంటాయేమో! ఎందుకంత తొందర? ఇంట్లో వున్నారుకదా—త్వరగా వంటచేసి పెట్టి, మధ్యాహ్నం నుంచి తిరుగుద్దా మనుకున్నాను! మగాళ్ల పనులింతే! ఆడాళ్ల పనుల్లోకి రావటం నాకేమీ బాగుపడ లేదమ్మా!"—అని కసిరింది. ఆ కసురులో కూడా ప్రేమామృత మొలుకుతుంది!

ఇంకొకటి:— సెలవుదినము. శరీరమంతా చెమట పట్టింది. తొరగా స్నానం చేతామని నీళ్ల గదిలోకి వెళ్లాను. నీళ్లుతోడి వుంచలేదు. మను పొయి చెంత వున్నది. ఆరిపోకుండానే స్నానం చేసి, భోజనానికి తీర్చపెడదామనుకున్నాను—ఏమాషారే! కాగులో నీరు మసలిపోతుంది. నాలుగుచెంబులు తోడాను. చెంబు కాగులో దూర్చా. తీసేటప్పుడు చెంబు కొంచెం మట్టు పడ్డదికాబోలు! రాలేదు పట్టిలాగాను. కాగు గడగడ వణికింది—వరిగింది—కింద బోర్ల పడ్డది. మసిలే నీళ్లంతా నాకాళ్లమీదనే. బొబ్బలెక్కినవి. అంతలోనే ప్రత్యక్షం మామహారాణి! లటాలున లోనికికెళ్లింది. కొబ్బరచమురు సీసాపట్టుకొనివచ్చి, నూనె నాకాళ్లకు రాచింది. డాక్టరుగారిని పిలిపించింది. మరేం. పదేసురోజులవరకు "లీవు ఆన్ మెడికల్ సర్టిఫికేట్" దొరికింది.

చెప్పవలెనంటే యిలాంటివింకా ఉన్నవి. ఇవన్నీ యెందుకు వచ్చినవో చెపుమా! ఆఁ—మరిచాను. ఇంతకూ చెప్పవచ్చిం దేమిటంటే, ఆడవాళ్లకు వాళ్ల పనుల్లో మనము కలిగించుకోవటం గిట్టదు. ఇంట్లో పనులన్నీ వాళ్లదే "సర్వస్వామ్య సంకలితం" నిజమే! పురుషుల బతుకంతేయు వాళ్ల చేతుల్లోనే ఉన్నది! కదా! ఆడవారికి అహంభావం.

కాని, యిదెక్కడి న్యాయమో, వినండి—మా పనుల్లో—మావ్యవహారాల్లో—వారు వేలు పెట్టవచ్చునట! ఇందు కొక్కటే నిదర్శన మిస్తాను.

నాకు కథలు వ్రాయడమంటే చాలాప్రీతి. అప్పుడప్పుడూ తమాషాకథలు వ్రాసి మాసపత్రికలకంపేవాణ్ణి. ఒకప్పుడు ఒకకథ వ్రాస్తూన్నాను. అందులో భార్యా

మెదడుకు వేడెక్కింది. తలనొచ్చింది. విసిగినాను. లేఖ వ్రాయవచ్చునని కాగితము కట్ట బల్లమీద పడేసి తోటలోకి చల్ల గాలిలోకి వెళ్లాను. కాని, భర్త ప్రశ్నకు జవాబు మనసులోనే వెదకుతున్నాను. సిగరెట్టుమీద సిగరెట్టు కాల్చినాను. పొగ సుడిగాలివలె మేఘమార్గంలో కలిసిపోయింది. జవాబు దొరక లేదు. ఈవిధంగా అయిదారు సిగరెట్లు కాల్చేటప్పటికి బుర్రసాఫయింది. జవాబు దొరికింది. ఆలస్యం చేస్తే మళ్లీ పోతుందేమో అనుకొని తొరతొరగా యింట్లోకివచ్చాను. బల్ల చెంతకువెళ్లాను. కలంచేతపట్టాను. వ్రాయబోయినాను. అదే—ఆశ్చర్యం అక్కడ జవాబున్నది." నాకు కోపంవచ్చింది! నేల తన్నాను. ఎవరు రాశారా అనుకొన్నాను. అక్షరాలు ముత్యాలవలె సుందరంగా, స్పష్టంగా ఉన్నవి—పోల్చుకున్నాను! ఈయధిక ప్రసంగ మెందుకు? మా వ్యవహారాల్లో వేలు పెట్టడ మెందుకు? అయినా యేమి వ్రాసిందో చూదామని చదివాను. నాకోపమంతా మాయమైపోయింది! కౌతుకంపుట్టింది! నాభావంవేరే—ఇందులో ఉన్న భావంవేరే—అయినా యిదేబాగుంది! సంతోషించాను. ఆచిక్కు ప్రశ్నకు ఈచతురమైన జవాబుతో సమస్య సరిపోయింది! అదే అంటారే! ఆడవారి మనసు ఆడవారికే తెలియాలెనని! నిజమే! ఇంతకూ ఆరాసిన వారెవరో చెప్పలేదని మీకు కోపంవస్తుందేమో! చెప్తాను సంశయం తీరుతుంది. మా మ—నో—హ—రి!

పోనీలెండి. పెడతోవ బట్టాము. ఇంకనైనా మన జొన్నరొట్టెకు వద్దాము.

జొన్నపిండిలో వేడినీళ్లు పోయాల్నా—చన్నీళ్ల పోయాల్నా! ఆలోచించాను—ఆలోచించాను—ఇంకాఆలోచించాను. కడ కేదో ఒకనీరు పోద్దామనుకొని, చెంబెడు చన్నీళ్లు అందులో కుమ్మరించాను. పిండి కలిపాను. నాకు నవ్వువచ్చింది—కోపమూ వచ్చింది! పిండి పలచబడ్డది. జావయింది! ఏంచేయాలె? నా తెలివికి సంతోషించాల్నా; కాక, యిలాంటిపనులు నాకు నేర్పనందుకు మాతలిదండ్రులపై కోప్పడాల్నా? పోయిన తలిదండ్రులమీద కోప్పడి యేమి లాభం? ఉన్న మనామైపై

చబడ్డది. ఈవిధంగా గట్టిపారేసినప్పుడు నీళ్లుపోయడమూ, పలచబారినప్పుడు పిండికలపడమూ! ఇందులో రెండు గంటలకాలం గడిపాను; విసుకుపుట్టింది. కడుపులో నా పొద్దుటినుంచీ, కాఫీకప్పు మరేమీ లేదు. ఆకలి చిచ్చు ముట్టుకుంది. ఇప్పటికి మూడుగంటలు కొట్టారు. ఒక్క కప్ 'టీ' అయినా తాగి వద్దామని మావీథిలో వున్న క్లబ్బుకు పోయినాను. టీ తాగాను. ఇంటికివచ్చి తిరిగి నాపనికి ప్రారంభించాను నీరుపోయడం—పిండి కలపడం సరిపోయింది! పెద్దగుమ్మడిపండంత ముద్దఅయింది పిండి! ఇకపోయి రాజేసి, పిండి వుడ్దిద్దామని తలచాను. కట్టెలు పొయిలోపేర్చాను—కిరసనాయిల్ సీసాలోనుంచి కుమ్మరించాను. ముట్టించాను. పెద్దమంట అయింది—ఒక్కనిమిషమే! ఆరిపోయింది ఊదమొద లెట్టాను. మండదు. తడికర్ర. ఊదాను—ఊదాను—పొగబారింది. ఇల్లంతా చుట్టుకుంది. నాముక్కులో, కళ్లల్లో, దూర బడ్డది. అప్పుడు నాకుకోపం రాలేదంటే యెవ్వరైనా నమ్ముతారా! నవ్వుతారేమో! పొయిమీద—కర్రల మీద—పనిమీద—జొన్నరొట్టెమీద—నామీద—అన్నిటిమీదను—అందరిమీదనూ—విసుక్కున్నాను.



ఇంతలో సిగరెట్టుమీద బుద్ధిపుట్టింది. గోడకు తగిలించి వున్న షర్టుజేబులోనుంచి 'సిజర్స్' తీశాను. అట్లే నిలబడి,—గోడపైపుగానే—నిలబడి సిగరెట్ వెలిగిస్తున్నాను. అంతలోనే "ఇశ్శూశ్శ్—ఇశ్శూశ్శ్" అన్నట్టు వినబడ్డది. వెనక్కు తిరిగి చూచాను. అదుగో గడపలో నిలబడి నాచేష్టలన్నీ చూస్తూంది మారాణి! కుక్కపిల్ల పళ్లెంలో వున్న పిండి కతుకుతుంది. చూశాను—నోట్లో సిగరెట్—చేతిలో వెలిగించిన నిప్పుపుడక! నేను! తెల్లబోయినాను! ఈకుక్కపిల్ల లోనికెలాగొచ్చింది? ఈ మను ఆకాశంనుంచి లోనికిదూకిందా? ఏమీ తోచలేదు. క్లబ్బుకు పోయి తిరిగి యింటికి వచ్చినప్పుడు తలుపు వేయడం మరచినాను కాబోలును!

మను లోనికివచ్చి కుక్కపిల్లను వెళ్లగొట్టింది! నామొగం చూచింది. నాబిక్క మొఖం నాపాట్లన్నీ చెప్పిందేమో! కాని, మను ఏమీ మాట్లాడకుండానే తిరిగినిమిషం నాముఖం పరకాయించి చూచింది. ఏమిగ్రహించిందో—నాకన్నులగుండా, నోటిగుండా, ముక్కులగుండా, నీరు కారుతుంది. కన్ను లెర్రబడి, వుబ్బినవి. ఏమిగ్రహించిందో—గ్రహించింది. నవ్వింది! ఆనవ్వులోన జాలి—కోపం—దయా—ప్రేమా—ఆత్రం—అన్నీ కలిసినవి! "ఈలాకూర్చోండి!" అని గోడదగ్గర పీటవేసింది అరనిమిషంలో పొయి రాజేసింది! చూడండి—ఆపొయిచిన్నబిడ్డ తన తల్లినెత్తిగినట్లు—బాగా మండింది. తొరలోనే అన్నం—పప్పు—పులుసు—వుండింది. కంచం నాముందుకువచ్చింది ఆకలిచిచ్చు చల్లార్చ ప్రారంభించాను. మెల్లగా పొద్దుటినుండీ—నేపడ్డపాట్లు అన్నీ చెప్పాను.

పళ్లెంలో అన్నముగియగానే వేడివేడిగా ఒకరొట్టెవచ్చి పళ్లెంలోపడ్డది! అదే జొన్నరొట్టె! నేను పప్పు, పులుసుఅన్నం తినేలోపుగా పిండికలిపి, రొట్టెకాల్చింది. ఒకటికాగానే యింకొకటి—దానివెంట యింకొకటి—అరడజను! కడుపు చల్లబడ్డది. పడ్డప్రయాసంతా ఫలించింది! చిరకాలంనుంచి వున్న యాకోర్కె యీనాడీలాగయినా దీరింది! మనసు నిమ్మళించింది. నేను భోజనముచేస్తూవున్నంత సేపునూ మను—పెంకిమను—నన్ను చూచి—నాప్రజ్ఞకు సంతోషిస్తూ—నవ్వుతూనే—



శ్రీ శివశంకర శాస్త్రి (సాహితీ సమితి)

౧

ఎంత కాలము గడచిపోయెన!
దింతవఱకును బాహుబలమున
సంతరించుచునుంటి దీనికి
నంత మెన్నటికో!

౨

ఓపఁజాలని భానుమండల
తాపమున వసివాడె దేహము,
ఆపగాజల శైత్యభరమున
వేపథువు పుట్టెన్.

౩

అక్కటా! యేవైపు చూచిన
నెక్కడావయుఁ గానరాదే!
ఎక్కటిగ నావర్తమందునఁ
జిక్కిపోయితినే!

౪

చఱ్ఱుమని పడి లాగుచున్నది
గిఱ్ఱుగిఱ్ఱునఁ ద్రిప్పుచున్నది
మొఱ్ఱ యిడఁగా బుద్ధి పుట్టదు!
వెఱ్ఱి నయిపోతిన్!

౫

కాలుసేతులు దుర్బలము లయి
డీలుపడఁ జొచ్చెన్

౬

అక్కటా! యిక నాదుజీవము
దక్కుటెట్టులో తోచదాయెను!
పిక్కటిల్లుచు నున్న దాంధ్యము.
దిక్కు తెల్లిడలన్.

౭

కన్ను లున్నను ధరణి కనరా
కున్న, దెంతయుఁ జంచలించుచు
నున్న దయ్యయొ మనసు! కృష్ణా!
నన్నుఁ గావగదే!

౮

ఏటి కేవిభ్రాంతి యిద్యోడ?
నీటఁ జొచ్చితి స్వైరబుద్ధిని,
ఏటిలోపల నణగిపోయిన
లోటు కలదొక్కో?

౯

ఆడుదాని విధాన ననుఁ గా
పాడుమని యాదేవదేవుని

౧౧
అమహామహు కరుణ చెలగుట
కేమిసాధన మాచరించితి
సీమముగ నే నింతవఱకని
స్త్రీ మెలంగుఁ గదా!

౧౨
ఔర! యీ యావ ర్త మెంతయు
ఘోరతరముగ ఘుర్ఘ రించుచు
దారుణం బగు మృత్యుదేవత
నోరువలెఁ దోచున్!

౧౩
భీతి యేటికి నాకు? పోమెద
పీతరాగ ద్వేష బుద్ధిని
ఈతనుత్యాగమ్ము కెవ్వరు
కాతరిల్లెదరు?

౧౪
అవయవమ్ములు క్లాంతి నెందగ
వివశ మగు చున్నది శరీరము
కవియకుండిన బుద్ధిమాంద్యము
మివుల హర్షింతున్.

౧౫
మాటిమాటికి మెలగుచున్నది
గాటముగ నామానసంబున
సాటి గానని నీదునామం
బేటికో కృష్ణా!

౧౬
యాదవేశ్వర! తావకామల
పాదసంగత పూతయమునా
హ్రాదినీ జల మైనచో నిది
మోద మొందుదునే!

౧౭
శంక లన్నియు వీడిపోయిన,
వింక సంతరణంబు మానెద
పంకజాక్షుని దివ్యరూపం
బంకితం బగుటన్.

౧౮
కాలమేఘుచ్ఛన్న నభమున
నీల జలముల నిఖిలదిక్కుల
నీ లలితరూపమ్మె కృష్ణా!
క్రాలుచున్న దహో!

౧౯
ఏమి నీనామమ్ము నాథా!
ఏమి నీరూపమ్ము దేవా!
ఏమి నీకరుణా కటాక్షము
స్వామి! ధన్యోఽహమ్!

౨౦
సదమలామృత ధామ మగు నీ
పదకుశేశయ యుగళిఁ జేరగ
ముదముతో నే నిందు మునుగుచు
నిదిగో యరుదెంతున్!

(శ్రీ) ౧౦౮ రాధావల్లభో విజయతే!

విషమ పరీక్ష

— పంచాగ్నుల వీరరాఘవయ్య గారు

శ్యామల చక్కనిచుక్క. విశాలనేత్రములు, సువర్ణముంబోలు మేనిచాయ, కుదురైన ఆకారము, నల్లని కురులు గలిగి దర్శనమాత్రముచే చూపరుల నేత్రసాఫల్య మొనరించు సహజసౌందర్యవతి. పైన నవయౌవన. కంఠమాధుర్యము, వచన సౌశీల్యము, శాంతస్వభావము నామెయందమునకు తోడై మరింత వన్నె దెచ్చుచుండెను. అట్టి సద్గుణరాశిపై సర్వస్వతంత్రముల కధికారియైన ప్రియభర్త మధుసూదనుని జూచి యెవ్వ రానందింపరు? కాని ఆధునిక ప్రజాసామాన్యమున కానందమునకుమారు అసూయయే మెండు.

ఏది యెట్లున్నను భార్యాభర్తలిరువుర హృదయములు ప్రేమబంధముచే బంధింపబడెను. నూతనదంపతులగుటచే సౌఖ్యమంతమెరుగకుండెను. మధుసూదనుడు విద్యావంతుడు; గుణవంతుడుకూడను. ధనలోపము గూడ లేమి నుద్యోగకాంక్షయాతని నంతగా బాధించలేదు. అధికారుల నాశ్రయించి వారి గృహద్వారముల గావలి కాయవలసినంత దుస్థితి కాతడు పాల్పడలేదు. దుష్టసహ

కాపుర మొనర్చుచు తండ్రి లేనిలోప మొక్కింత మరుగుపర్చుచుండెను. కాని మధుసూదనుడు శుద్ధశ్రోత్రియునివలెగాక నవనాగరికలక్షణముల గొన్నిటి ననుసరించుచుండెను. విలువగల వస్త్రముల ధరించుటయం దాతని కభిలాష మెండు. గృహాలంకారములయం దచ్చటచ్చట ఆంగ్లేయపద్ధతులు గూడ నవలంబించుచుండెను.


గోపాలరావు మన మధుసూదనుని చిన్ననాటిసహపాఠి ఇంచుమించుగ సమవయస్కుడు. వీడు మిక్కిలి ప్రియమిత్రుడు. వారిరువురకు హృదయభేద మావంతయును లేదు; సామాన్యస్థితిమంతుడు. ఆంగ్లపాఠశాలయం దుపాధ్యాయుడుగ నున్నాడు. స్నేహలతను త్రెంపజాలక యెదుటిడాబాలో నివాస మేర్పరుచుకొనెను. అతని భార్యయు సుగుణవతి. పేదయింటిపడుచగుటచే శీల మామెను ప్రేమించెను. పార్వతీనామ మామెకు సార్థక నామధేయమే.

కాలము వక్రబుద్ధిగలది. శ్యామలామధుసూదనుల యనుకూలదాంపత్యము దేవునికి గూడ నసూయాకారణమయ్యెను. వెఱ్ఱివెఱ్ఱి

కొంకపిచ్చియూహ. మధుసూదనునకు తన లోచన గోచరయయిన ప్రతిసుందరివర్తనమును గూర్చి యనుమానపడఁజొచ్చెను. కడకు ప్రియసతి, సద్గుణరాశి, శ్యామలగూడసతినియను మాన మను భూతమున కాహుతిగావలసివచ్చెను. మధుసూదనుఁడు నిజసతి శీలమును పరీక్షింప నెంచెను. నిశ్చయించెను. సక్రమముగ మొదలిడెను. ఆహా! శ్యామలా! నీనిత్య సహజ సౌందర్యమే నీకు విరోధమయ్యెగా! నిజనాథుని విషమపరీక్ష కెట్లు నిల్చెదవో!

మధుసూదనుఁడు మిత్రుఁడగు గోపాలునిసహాయ మపేక్షించెను. వెంటనే గోపాలుఁడు కోరిక కాతనిగృహమున కేగెను. మిత్రులిరువురు కృత్రిమనాటకము మొదలిడిరి. శ్యామల నిట్టిపరీక్ష గావించుటకు గోపాలుని కిచ్చ జనింపకున్నను ప్రియమిత్రుని వాక్యము నతిక్రమించజాలకుండెను. తాను మిత్రద్రోహిపాత్ర ధరించనయ్యెను. మధుసూదనుఁడు ఒండొక కార్యనిర్వహణమునకై దూరప్రయాణ మొనర్చుచుంటిననియు నాల్గవదినమునకు మరల వత్తుననియు భార్య కెఱిగించి, తల్లియనుజ్ఞగైకొని యిలువెడలెను.

మరునాఁడు సెలవుదినమగుటచే గోపాలు శ్యామల మేడమీఁద గదిలో సోఫామీఁద ఆసీనయై యొక సచిత్రమాసపత్రికను చదువుచుండెను. ఆమె గోపాలుని వీక్షించి లేచెను.



శ్యామలా గోపాలుల సంభాషణము

భర్త యింటలేనపుడు తాను పరపురుషుని చెంత నిలుచుట తప్పని వెడల నుద్యమించెను. కాని గోపాలుఁడు తననాథుని కెక్కుడగు మిత్రుఁడు. భావమున ప్రియసోదరుని బోలినవాఁడు. చిరపరిచితుఁడు. అట్టివానికడ చాటేల? సోదరునితో సంభాషించిన పాపమా? కాదని మరల యాగెను. తన వికారచేష్ట కాతఁ డేమనుకొనెనో యని పశ్చాత్తప్తురాలయ్యెను. కాని గోపాలుఁడు సత్వరము నామెనుకూర్చుండ నియమించెను.

ఇరువురు ఆసీనులైనపిమ్మట గోపాలుఁడు సంభాషణ మొదలిడెను. తనమిత్రునిగూర్చి

గనపరచుచున్న గోపాలుని శ్యామల శంకించుచుండెను. అతనివారింప వలనుకాదు; సంభాషణ క్రమముగ వికటముగ దోచెను మధుసూదనునిపై దోషారోపణము — కల్పనా కథలు—వింతవింత యుదాహరణములు— లెక్కకు మిక్కుటమగు నన్నివిషయములు! శ్యామల నిశ్చేష్టిత యయ్యెను. ఆమెహృదయ సముద్రమందు వివిధభావతరంగములు పొర్లిపోవుచుండెను. కొన్ని నిజమని నమ్మును. తనభావము నెల్లడించును. ఒకప్పుడు మరల శంకించును. వికలహృదయయగు నామెస్థితి వర్ణింప నలవికాదు. కడకు జేలయగుటచే, తననాథుని దుష్టమార్గమునుండి మరల్పుమని గోపాలుని కోరెను; బ్రతిమాలెను; వేడెను. గోపాలుడు నిర్వైరపడి నట్లునటించి 'ప్రయత్నించెదన'నికొంతనమ్మబలికి తాను శ్యామలకనుగ్రహపాత్రుడ నైతినని కొంత యూరట జెందెను. ఇక శ్యామల తనచేతిలోని కీలుబొమ్మయని యుప్పొంగి తన గృహమునకు వెడలిపోయెను.

శ్యామల తనభర్తనుగూర్చి విచారపడ దొడంగెను. నిశ్చలభావముతో నాలోచించెను. తన నాథుడు సద్గుణరాశియని నమ్మకము కుదుర్చుకొనెను. వేరుతలంపులకు జోటు లేదనుకొనెను. నిర్మలవికాసము నొందెను. సంతోషము యథాస్థాన మలంకరించెను.

సంధ్యాసమయమున గోపాలుడు మరల దిగ్భ్రమం జెందెను. కాని ధైర్యమవలంబించెను. వేరుత్రోవ లేదు. ఎట్లైనను పరీక్ష పూర్తిచేయ నిశ్చయించెను. సంభాషణ మరల మొదలిడెను. శ్యామల యెప్పటి యోపికతో నాలకించుచుండెను. గోపాలుడు మిక్కిలి దైన్యభావమును గనుపరచెను.

గోపా—శ్యామలా! నేను నిజముగ దిక్కుమాలినవాడ నైతిని.

శ్యామ—అదేమి, అట్లంటిరి?

గోపా—నిన్నొక్కసహాయ మపేక్షించుచున్నాడ; చేయగలవా?

శ్యామ—అదెట్టిదైనను యీసోదరి సిద్ధముగనున్నది.

గోపా—తప్పక యొనర్చెదవా?

శ్యామ—నా యందుగూడ ననుమానమా?

గోపా—తప్పగూడదుసుమా!

శ్యామ—ఏమివెర్రి?

గోపా—శ్యామలా! నిశ్చయముగ జెప్పుచున్నాను. నాప్రస్తుతావస్థ వర్ణింప జాలను. నన్ను నీవు దూరపలదు. నన్ను గటాక్షించి రక్షింపుము. అన్యుడనుగాను. ......అని తన మనోభిప్రాయమును దెలిపెను.

శ్యామల గుండె జల్లుమనెను. ఆమెకు మనలోకమే లేదు. శరీర మాపాదమస్తకము వణకదొడగెను. కొంచెము తెలివి తెచ్చికొనినపిదప నాతనినివారించుటెట్లని విచారింప దొడగెను. అతని కెట్టినీతి బోధించినను బధి

కేదియో యాలోచన తోచెను. 'సెబా'సని తలంచెను. వెంటనే యామె గోపాలునివైపు తిరిగి చిరునగవుతో 'తప్పక కొంచె మాగి విచ్చేయుము. నిన్ను సంతసపరచెదను. ఇక జను'మని మేడ దిగిపోయెను.

గోపాలుఁడు లేచెను. సంతోషము వెల్లి విరియుచుండెను. తనమిత్రుని దలంచుకొనెను. ఏలకో మరల దుఃఖసాగరమున మునింగెను. ఒక్కింత నిశ్చలభావమున విచారించెను. స్త్రీలస్వభావమున కాశ్చర్యపడజొచ్చెను. శ్యామలవిషయమునుగూర్చి మరల నాలోచించెను. అంతయు ప్రత్యక్షము. ఇంకను సందేహమెందులకు? మధుసూదనుని కెఱింగించుటయా? మానుటయా? యని శంకించెను. ఎఱిగించినఁ పండువంటి కాపురము పాడై పోవును. మానిన నిజముగ మిత్రద్రోహమగును. ఎట్లుచేయుటకు దోఁచక స్తంభీభూతుఁడై నిలిచిపోయెను. ఎట్టకేలకు నిశ్చలహృదయుఁడయ్యెను. నిమిష మొకయుగముగ గడపుచు దనరాకకై యెదురుచూచుచు మధుసూదనుఁడున్న సంకేతస్థలమునకు వెంటనే వెడలిపోయెను. మిత్రునకు బూసగ్రుచ్చినట్లంతయు నివేదించెను. మధుసూదనునికి కోపాగ్ని ప్రజ్వరిల్లెను. మాటపలుకఁడయ్యెను. మరల శాంత మవలంబించి మిత్రుని వెంట వెడలెను.


సూర్యుఁడ స్తమించెను. మధుసూదనుని డెందమువలెనే జగ మంధకార బంధురనుఁడు లోని కేగుటెట్లు? పాపము! నిజకార్యసాధనకై మధుసూదనుఁడు తనగృహమును కృత్రిమోపాయమున బ్రవేశింపవలసిన వాఁడయ్యెను. మిత్రులిరువు రెట్లో మేడపైకి కేగిరి. ప్రాణములేని బొందివలె మందిరము కళావిహీనమై యుండెను. యజమానుఁడగు మధుసూదనుఁడింట లేమినిగాబోలు దీపము ప్రకాశించుట లేదు. మధుసూదనుని యజ్ఞాతస్థితి కంధకార మొక్కఁడు సహాయకారియగుట కాతఁడు సంతసించెను. తనగదిప్రక్క నొక మూల యొదిగియుండెను. గదివాకిలి మూయబడియుండెను. గోపాలుఁడు శ్యామలకు రానున్నయాపదనుగూర్చి విచారపడుచు వికలమనస్కుఁడై యుండెను.

గోపాలుఁడు ద్వారమును సమీపించెను. గదిలోపల గుసగుసలు వినబడజొచ్చెను. గోపాలుని కేమియు నర్థమగుటలేదు. కంఠధ్వనులుగూడ స్పష్టముగ దెలియుట లేదు. 'శ్యామలా!' యని కొంచెము నెమ్మదిగ బిలిచెను. జబాబు లేదు. గుసగుస లాగినట్లుండెను. మరల 'శ్యామలా' యని పిలుచుచు గోపాలుఁడు తలుపు కొంచెము నెమ్మదిగ దట్టెను. 'ఇదే వచ్చితి' ననుచు శ్యామల తలుపు దెరచెను. గోపాలుని కింకెవ్వరగ పడుటలేదు. అంత్యదశనున్న ప్రాణివలె దీపము మినుకు మినుకుమనుచుండెను. అట్లే మన మధుసూదనుని డెందము కొట్టుకొనుచుండెను. శ్యామలకంఠధ్వని వినఁగనే కోప మాతని

శ్యామల 'దయచేయుఁడ'నుచు లోని కేగెను. గోపాలుఁ డామె ననుగమించెను. గదిలో మ్రానువలె నిలిచిపోయెను. శ్యామల 'మరలవత్తు'' ననుచు ప్రక్కనున్నగదిలోని కేగెను. మధుసూదనుఁడు కొంచెము ముందుకు జరిగి ద్వారముకడ నిలిచెను.

రెండునిముసము లట్లు గడచెను. ప్రక్క గదిలోనుండి యొక స్త్రీ తన కెదురుగ వచ్చుచున్నట్లు గోపాలుఁడు పొడగాంచెను. ఆమె మనశ్యామలయేనా? ఏమో? ఆమె యట్లేగుదెంచి గోపాలునిపాదములపై వ్రాలి 'ఆజ్ఞ లేకయే యిట్లొంటిమైనేగుదెంచిన మీచరణదాసి పార్వతి క్షమింపవేఁడుచున్నది. నాథా!' యనుచు నేమేమో చెప్పఁబోవుచు మాటరాక విలపించుచున్న పార్వతి ప్రత్యక్షమయ్యెను. గోపాలుని కంతయు నంధకారము. అంతయు స్వప్నావస్థగ దోఁచెను. అప్రయత్నముగ తల క్రిందికి వ్రాలెను. నేత్రములు జలప్రపూర్ణము లయ్యెను.

గోపాలుఁడు తన ప్రియసతియగు పార్వతిని జూడజాలక తనదృష్టిని బైకెత్తెను. తన యెట్టయెదుట గదిగుమ్మములో శ్యామల నిలిచియుండెను. సిగ్గుచే నాతఁడు తనదృష్టిని మిత్రుని వంకకుఁ ద్రిప్పెను. మధుసూదనుఁడు లేఁడు. కొంచె మావల నొదిగి శ్యామలను దదేక దృష్టితో జూచుచున్న మధుసూదనుని నాతఁడు వీక్షించెను. లేతచిఱునగ వొకటి శ్యామలపెదవులపై దాండవమాడుచుండెను. స్వచ్ఛమై, సహజమై, శాంతమై యొప్పు నాచిఱునగవు— హృదయమున నాటుకొన్న పవిత్రశీల మను వృక్షమునఁ బూచిన పుష్పమువోలెఁ బరిమళించు నా చిఱునగవు నిజమానరక్షణ కార్యక్రమమును దలపోయుచు నామె పొలయించిన యాచిఱునగవు — మధుసూదనుని స్తంభితుని జేసివైచినది ఆతని నావరించిన కోపదేవత నోడించి పారదోలినది. ఇదియంతయు రెండు నిముసముల కాలము.



"...మీచరణదాసి పార్వతి క్షమింపవేఁడుచున్నది. నాథా!"

ఎట్టకేలకు గోపాలుఁడు పార్వతిని లేవ

నెత్తెను. మధుసూదనుని లోనికిఁ దెచ్చెను. శ్యామల నిజనాథుని గాంచినంతనే విస్మయ మొందెను. పాపమామె కిదంతయు స్వప్న వస్తువలె దోచెను. పార్వతికి మనలోకమే లేదు. నెమ్మదిగ గదియంతయు నిశ్శబ్ద మావరించెను. అంతయు శాంతిమయము. ఒండొరుల క్షమాపణలతో రంగము ముగిసెను. గోపాలమధుసూదనులకు పరాభవబాణములచే దగిలినగాయములను కాలము క్రమముగా మాన్పజొచ్చెను.





సన్ధ్యోపాసన

సాహిత్యసరస్వతి సీరిపి ఆంజనేయులు గారు

"అహ రహ స్సన్ధ్యా ముపాసీత"

I

౧. ఆచమన గీత—

దేవ! నీ వెప్పుడు నొసంగు దివ్యజలము
మామనోవాంఛితానందమార్గమునకు
నగునుగాత, తృప్త్యర్థంబు నగునుగాత,
యన్నికడల సువృష్టి మా కగునుగాత. ౧

౨. ఇంద్రియ స్పర్శ—

ఈశ్వరా! నీవు మానసమస్తేంద్రియముల
కధిపుఁడవుగాన, వాని ధర్మానుకూల
గతిని నడుపుము బలసమజ్ఞల నొసఁగి,
మముఁ దొలంచుము సర్వదుఃఖములనుండి

౩. మార్జన గీత—

జనక! మానసకలాంగముల్ స్వచ్ఛములును
పావనంబులు నగుఁగాత, భద్రకర్మ
లందు నెపుడు నియుక్తంబు లగునుగాత,
కలుషకర్మవరితములై క్రాలుఁగాత! 3

౪. ప్రాణాయామ గీత—

నీవె ప్రాణస్వరూపుండ, వీవె సకల
ఖలవినాశకరుఁ డవు, సుఖప్రదుఁడవు,
ఘనుఁడ వీజగత్కర్తవు, శాంతిమయుఁడ
వీవె, సత్యకారణుఁడవు, నీవె దేవ! ౪

౫. అఘమర్షణ గీతలు—

సర్వమును నీవె సృష్టించి, సర్వగతుల
వ్యాపకుఁడవయి, యతిసూక్ష్మరూపమున నె
యఖిలజనముల పాపపుణ్యములఁ గనుచు
నెల్లరకు యథావత్ఫలంబిడుదు వీశ! ౫
ఇది తెలిసి మేము భీతి నీయెడ వహించి,
మనసునను వాక్కునను కాయమునను పాప
కృత్యముల నొకప్పుడు నల్ప మెల్లయెడలఁ
బగవెలింగి వర్తింపఁ దొడగుము మాకుఁ
దేవ! నీ వెప్పుడు.



కాశీనాథుని భైరవమూర్తి గారు

శ్లో. గతే కేషాం స్థిత్యా గతి గమక గీతైక నిపుణే,
నివాహా వ్యావర్త ప్రగుణ గుణసంఖ్యా ప్రతిభువః;
విరాజంతే నానావిధ మధుర రాగాక్షరభువాం,
త్రయాణాం గ్రామాణాం స్థితి నియమ సీమాన ఇవ తే.

గత సంచికయందు వ్రాయబడినరీతి భక్తియుతగానము ముఖ్యసాధనీయము. ఏ విద్యగాని మిగుల కష్టించి సాధించినదానికన్న, "ప్రపేదిరే ప్రాక్తన జన్మ విద్యా" అనునట్లు వారివారి పూర్వపుణ్య ఫలప్రాప్తములగుచో మిగుల శోభిల్లును. అందునను గానము, కవిత్వము మొదలగునవి, సాధించినవి సాధించినవిగనే గనుపట్టునగును. కవిత్వమున, బమ్మెర పోతనగారి భాగవతము మొదలగునవియు, గానమున శ్రీ త్యాగరాజస్వామి, సదాశివబ్రహ్మము, శ్యామాశాస్త్రులు, సుబ్రహ్మణ్యకవి, మొదలగు వారి గేయములును, వారివారి సహజవిద్య నువ్యక్తీకరింపుచున్నవి. ఈ సందర్భమున శ్రీ త్యాగరాజస్వామివారు ఇట్లు నుడివియున్నారు:

దేవగాంధారి - ఆది

ప. సీతావర! సంగీతజ్ఞానము
ధాత వ్రాయవలెరా, రామ
అ. గీతాద్యఖిలోపనిషత్సార
భూత, జీవన్ముక్తుడౌటకు. సీతా.
చ. ఆకాశశరీరము బ్రహ్మమనుచు
ఆత్మారామునితో సరి జూచుచు
లోకాదులు చిన్మయమని సుస్వర
లోలుడౌ త్యాగరాజసన్నుత. సీతా.

ఇట్టి సంగీతము శృంగారరసమున నసిధారావ్రతమువంటిది యగును. వేదాంతము

రీతి నిదియు నవలంబునాకు ముందు సగాధా వర్తమును, సయ్యది బాటినచో మూర్తము ముక్తియు, లేనిచో పథభ్రష్టతయును, గలిగించు నని నొప్పను. పిలసన, జనసామాన్యము యీ రెంటియందును దురభ్యాసములంజే పడిపోవుట గనుచున్నాముగాని సన్మార్గావలంబకులు, గాయకులందు పరిశుద్ధ ప్రవర్తన గల్గు వారివలెనే, మిగుల నరుదుగనున్నారు. వారికి సహస్రాభివందనములు. కనుక నీ రెండును మిగుల పోలియుండును. రెంటింటను అభేదము పాటింపబడుటచే దురాచారపరులు కొంత సులభసాధ్యము, సదాచారావలంబకులకు దుస్తరము. భక్తిరసమున పతితులగుచో మాత్రము తత్స్థానమున శృంగారమునను పతితమార్గముండును; అనగా శ్రీకృష్ణావతారమునకు పూర్వము మహాత్ములు దేవతలును శ్రీ మహావిష్ణువుతో గలసిమెలసి యానందింప నిచ్ఛగించిరనియు, వారి యభీష్టసిద్ధి శ్రీ కృష్ణావతారమున నెరవేర్చబడినదనియు సప్తమహర్షులు భార్యలై వారితో క్రీడించి యానందించిరనియు గలదు. ఇదిగాక గోపికావస్త్రాపహరణమందు నను గోపికలు సర్వమును పరిత్యజించి శ్రీ కృష్ణుని శరణముజేసి సర్వసమర్పణము భగవంతునికి జేయుట వారికి జెప్పినట్లులను గలదు.

ఇట్లనే భక్తుల దేశాభిరసాపానమున సర్వభర్త యగుటచే భగవంతునియందు శృంగారరసముతో భక్తిగానమగును. దీనికి క్షేత్రజ్ఞులవారి పదములు మొదలగునవి దృష్టాంతరములు. ఇట్లు కాక పతనమునకే శృంగార రసమున గలవనినచో సన్మార్గము దుర్మార్గమును కూరమునగుననుట నిర్వివాదాంశము. అధునికుల స్థితియు నిట్లె యున్నదని శ్రీత్యాగరాజస్వామివారు నుడివియున్నారు.

ముఖారి - ఆది

ప. సరసీరుహాననా, రామ
సమయము బ్రోవ, చిద్ఘన.
అ. పరభామల పాలించి, యున్నమీది
పగలు రేయునరసి, మాకువారి నొల్ల. సర.
చ. బ్రాహ్మణీకము బోయె, నీచుల
బ్రతుకాయె పదిగాకి యీకలిలో
బ్రాహ్మణ్యమైన మాటలు జెప్పికొని
భావించెరయ్యా, త్యాగరాజనుత. సర.

కాని యిట్టి శృంగారరసయుతములగు పదముల రచించిన క్షేత్రజ్ఞులు వారిపదములయందు తనను భార్యగను, శ్రీకృష్ణుని భర్తగను యుంచికొని మహాప్రేమగుభక్తితో సర్వసమర్పణము జేసి తన్మయత్వము నొందెననుటకు దృష్టాంతరము దీనగానవచ్చును.

యదుకులకాంభోజి - ఆది. (క్షేత్రయపదము)

ప. నేడుకతో పడుచుకొన్న నిటరాదు. జేసు
మహామతరములనుండి ఇందున్న కాగా
చటు.
అ. కూడుకొని మువ్వగోపాలుడు కృపగల్గినా
విభుడు.
చ. మధుర తినుము రెంపుడు - మంచి బహు
మాన మొసగి ఎదుట గూర్చుండుమని -
ఎన్నికలమ్మనే - ఇదుగో తీరుచ నేర్పదము -
తెంపకొమ్మనగ - చదురుమీద నున్న
సామికి - సంతోషమిందింతగాదే. నే.

౨. హొళిబారి లింబాపురి - యచ్యుత విజయ
రాఘవేంద్రుని సాలు మనుష్యుల వెంట
వని - సరసపాడగాంచి చలువచప్పరము
లో - చక్కగ వేయుపదములు పలుకరించ
గానే - బహుమాన మిచ్చెం చెనావేళ. వే.
౩. గోలకొండ పాదుషాహొక్క వేళనిలచి తా
శిశుమూర్తివారుపిలచినవేళ వెలయుమువ్వ
గోపాలుడు వేయిన్నెనూరుపదములు-నలు
వది దినములలోగా ననుగలసివినుపించెనే.

శ్రీరాగము - త్రిపుట

ప. మనసు నిన్నుజేరాయెను, ప్రాణేశ! నా.
అ. మనసు నిన్నుజేరాసి, క్షీణమైననోర్వదు
మనవినాలకించుమా, మువ్వగోపాలస్వామి.
చ. కస్తూరితిలకమైనలది, కడువేడ్కలలర, నెత్తిగ
వీణమీటి, విస్తారముగరత్నసరము లోన
గుచు, కుస్తరించిననాటి, కోలది దలచగనా.

దీనియందున మరియు శృంగారరసభూయి
ష్ఠములగు చరణము లనుదాహృతములు కొన్ని
శృంగారాతిశయములై యసభ్యములుగ గూడ
నిపుడు పరిగణింపబడునవిగలవు. కావున నిట్టి
అసిధారావ్రతముం బోలియుండెడు శృంగార
రసయుత గానమునకన్న భక్తియుతగానము
నుపాసించువారి జన్మమే జన్మమనియు నుడివి
యున్నారు.

ప. నామకుసుమముల పూజించే
నరజన్మమే జన్మము మనసా!
అ. శ్రీమన్మానస కనకపీఠమున
వెలగ జేసికొని వర శివరాము. నామ.
చ. నాద స్వరమనువర నవరత్నపు
వేదికపై సకలలీలా వి
నోదుని, పరమాత్ముని శ్రీరాముని
పాదములను, త్యాగరాజ హృద్భూషణు

వీరికి భక్తియుతగానమే ప్రధానము.
సప్తఋషులు భార్యలగుటయు నిరసించి
యున్నారు.

బిందుమాలిని - ఆది

ప. ఎంతముద్దో ఎంతసొగసో
ఎవరివల్ల వర్ణింపతరమే.
అ. ఎంతవారలైనా గాని కామ
చింతాక్రాంతులైనారు. ఎం.
చ. అత్తమీద కనులాసకు దాసులై
సత్తభాగవత వేషులైకి
దుత్త పాలరుచి దెలియు సామ్యమే
ధురీణుడౌ త్యాగరాజనుతుడు. ఎం.

దీనిని గమనించి యెల్లరును తన్మార్గావలంబ
కులై తరించుట పెద్దల యభిప్రాయము, గాని
యెల్లప్పుడు గుహా, గహనాదికములందున నివ
సించి కాయల నాకుల దినుచు ముక్కుమూసి
కొని కూర్చుండుమనియును గాదు.

శ్లో. గుహాయాం గేహే వా బహిరపి వనే వాఽ
ద్రిశిఖరే, జలే వా వహ్నౌ వా వసతు వసతేః
కిం వద ఫలమ్; సదా యస్యైవాంతః కరణ
మపి శంభో! తవ పదే, స్థితం చేద్యోగోఽ
సౌ స చ పరమయోగీ స చ సుఖీ.

(శివానందలహరి)

దీనికి నుదాహరణముగ

సావేరి - ఆది

ప. సంసారులైతే నేమయ్యా-శిఖి
పింఛావతంసుడెదుట నుండగ.

చ. హింసాదు లెల్ల రోసి-హంసాదులగూడి ప్ర
శంసనీయుఁడనే ప్రార్థ్య-కంసారిని నమ్మువారు

చ. జ్ఞానవైరాగ్యములు హీనమైనట్టి భవ
కాననమున దిరుగు మానవులకు సదా
ధ్యానయోగయుతులై నీనామము బల్కుచు
నానాకర్మఫలము దానము జేయువారు-సం.

చ. స్వారపు యోచనలు దూరుచేసి తన
దారపుత్రుల బరిచారకుల జేసి
సారరూపుని పాదసారసయుగముల
సారె సారెకు మనసార పూజించువారు. సం

3. భాగవతులగూడి భోగములెల్ల మాని
కేగాపింపుచు వీణాగానములతో
నాగమునరుని (శ్రీ) రాగమున బాడుచు
త్యాగరాజనుతుని బాగుగ నమ్మువారు. సం

ఈ రీతిని గానమున భగవన్నామ సంకీర్తనాదుల గావించుచో పసిడికి బరిమళ మబ్బినట్లుండి భక్తిజననీసహాయమున తన్మయత్వముచే సన్ముక్తి బడయుచున్నారనియు గలదు.

శ్లో. ఆనందాశ్రుభి రాతనోతి పులకం నైర్మ
ల్యతశ్ఛాదనం, వాచాశంఖముఖే స్థితైశ్చ
జఠరాపూర్తిం చరిత్రామృతైః, రుద్రాక్షై
ర్భసితేన దేవవపుషో రక్షాం భవద్భావనా,
పర్యంకే వినివేశ్య భక్తిజననీ భక్తార్భకం
రక్షతి.

(శివానందలహరి)

దీనికి తార్కాణముగ (శ్రీ) త్యాగరాజ స్వామివారు భగవంతుని ప్రార్థించుచు తనకాయన కొల్వుకూటమున నొక నౌకరీనిప్పింపుమని చెప్పుకొని యుండుట వారిభక్తియుక్తగానమునకును తన్మయత్వమునకును తామాదివిరసనము చెల్లుచున్నది.

హంసనాదము - ఆది

ప. బంటురీతి కొలువీయవయ్య రామ.

అ. తుంటవింటివాని మొదలైన మదా
దులగొట్టి నేలగూల జేయు నిజ. బం

చ. రోమాంచమను ఘన కంచుకము
రామభక్తుడను ముద్రబిళ్లయు
రామనామమను వరఖడ్గమివి
రాజిల్లునయ్య-త్యాగరాజునకు. బం.

ఇట్టి భక్తవర్యుని గర్వము నందరాదనియు నుడివి నిజముగ భక్తుని చారిత్రము నుదాహరించియున్నారు.

బేగడ - ఆది

ప. భక్తుని చారిత్రము వినవే
మనసా! సీతారాము.

అ. (అ)సక్తి లేక తాగోరుచు జీవ
న్ముక్తుడై యానందమునొందు. భ.

చ. జపతపములు తా జేసితిననరాదు, అదిగాక
కపటాత్ముడు తానై పల్కరాదు [మంత్రో
ఉపదేశము లేక యుండవలెనని
యూహారను తిరుగరాదు
చపల చిత్తులైన యాలు సుతులపై
సారెకు భ్రమ కారాదనుమారి. భక్తు.

చ. భవ విభవము నిజమని యెంచగరాదు,
అదిగాక మరి, శివమాధవ భేదము
జేయగరాదు, భువనమందు బానే మోసవ్య
సనని, బొంకి పొట్టనింపగరాదు, పవనా
త్మజ ధృతమౌ సీతాపతి పాదములను
యేమర రాదనుమారి. భక్తు.

3. రాజసతామస గుణములుగా రాదు, అది గాకను, ఆ.వ్యాజమునను రాలేదనగ రాదు, రాజయోగమార్గము నీలి త్రము, రాజ్యానట విడువగరాదు, రాజశిఖామణి యైన, త్యాగ-రాజసఖుని మరువరాదను వాని. భక్తి.

ఇట్లఖండాద్వితీయా ప్రత్యక్షభాగవత శిఖామణియగు శ్రీత్యాగరాజస్వామివారి గానము ననలోకించిన భక్తిరసయుతగానమే గానమున ముఖ్యముగ గమనింపదగినదని తెలుచున్నది. దీనికింకను ననేకములగు నుదాహరణాదికముల నెన్నియైనను వ్రాయనగునట్టివి వేరొక గ్రంథము కావలసియుండుటచే నింతటితో నిది విరమించి యిక గానశాస్త్రవిధుల నొక్కొక్కటిగ వివరింప నుపక్రమించెదను. ఇదివరలో నుదాహరింపబడినటుల గానశాస్త్రమున గల్గువిధులలో నిరువదిరెండు శ్రుతులేర్పఱుపబడినట్లే వాటికి గ్రామములు మూడువిధములనియు చెప్పఁబడినది.

శ్లో. యథా కుటుంబినస్సర్వే
ఏకీభూతా భవన్తి హి;
తథా స్వరాణాం సందోహః
గ్రామ ఇత్యభిధీయతే.

(సంగీతరత్నాకరం)

అనగా కొన్ని వ్యక్తులుగలసి కుటుంబమును కొన్ని కుటుంబములుగలసి యొక గ్రామమును అగురీతి మూర్ఛనాభేద జాతములగు మేళములును తదుపయుక్తములగు స్వరసముదాయ పరంపరలు గ్రామమనబడును. దీని భేదములు షడ్జ, గాంధార, మధ్యమ గ్రామములని త్రివిధములు. (వీటి వివరములు రాబోవు సంచిక యందు దాహరింపబడును.)



సచ్చిదానందరూప!

నడకుదుటి వీరరాజు గారు

విశ్రాంతి గని నన్ను వృత్తిమాత్రమె కాని, లోచనంబులు నిన్నె చూచుచుండె
శ్రోత్రగమ్ముడె నన్ను మాటమాత్రమె కాని, ధ్యానంబు నీపైన నిలిచియుండె
గలతవాటిన దన్ను యులుకుమాత్రమె కాని, చిత్తంబు నీయందె హత్తియుండె
బనియుండె ననిమొడి పలుకుమాత్రమె కాని, తనువు నీయందున మునిగియుండె
గీ. ప్రేమనిధి! నీకె సర్వము నర్పించుకొంటి, సఖులమును నాకు నీ వని యనుటకంటె
విన్నవింపంగ నాకేమియున్న దింక? నతజనకలాప! సచ్చిదానందరూప!



పార్లమెంటు స్త్రీ సభ్యులు

ఆస్టరు ప్రభ్వి

ఈమె ఇంపీరియల్ పార్లమెంటులో ఈ [illegible] ప్రథమురాలు. ఈమె పేరు [illegible] ఆస్టరు. ఈమె యూనియనిస్టు పార్టీ తరఫున 1919 సంవత్సరమునుండి ప్లిమత్తు [illegible] నుండి ఎన్నుకొనబడెను. అమెరికాలో వర్జీనియాలో కాపురమున్న సి. డి. [illegible] లాంగ్హార్ను గారి కూతురు. 1891 సంవత్సరములో మొదట రాబర్టుగోల్డ్ షా అనువారిని పెండ్లాడి 1903 లో విడి [illegible] చేసికొనెను. 1906 లో ప్రస్తుతభర్తయైన వైకౌంటు ఆస్టరును పెండ్లాడి నాలుగురు కుమాళ్లను ఒక కుమార్తెను కనెను.

వైకౌంటు ఆస్టరు "అబ్జర్వరు" పత్రికకు అధిపతి. ఈయన ఆస్టరునకు కలిగిన రెండవ వైకౌంటు. ప్లిమత్తుకై 1911-1919 వరకు పార్లమెంటు సభ్యులుగా నుండిరి. ఈయన ఈటను ఆక్స్ఫర్డులలో విద్య నభ్యసించిరి. [illegible] అనేక బహుమానములను పొందిరి. వైద్య శాఖకు సంబంధించిన కొన్ని సంఘములలో పనిచేసిరి.

లేడీ ఆస్టరు "నా రెండుదేశములు" అను గ్రంథమును 1923 సంవత్సరములో ప్రచురించెను. ఈమె [illegible] లో కొన్ని సంవత్సరములు పని చేసెను.

అథోలు ప్రభ్వి

ఈమె పూర్తిపేరు కాథరీను మార్జోరి. ఈమె డి. బి. ఇ., యల్. యల్. డి. అను బిరుదములను పొందగలిగెను. డి. బి. ఇ. అనగా బ్రిటిషు సామ్రాజ్యమునకు సంబంధించిన శ్రీ [illegible] కారిణీమణియని, యల్. యల్. డి. అనగా డాక్టరు ఆఫ్ లాస్ అనియును అర్థము. ఈమె సర్ జేమ్సు రామ్సే గారి కుమార్తె. 1899 సంవత్సరములో మార్కిస్ [illegible] అథోలు అనువారిని వివాహమాడెను.

1703 సంవత్సరములో సృష్టింపబడిన [illegible] పదవికి డ్యూక్ ఆఫ్ అథోలు 8-వ వారసుడు. కే. టి., జి. సి. వి. ఒ., సి. బి., డి. యస్. ఓ., యం. వి. ఓ., అను బిరుదములు ఈతనికి గలవు. ఈయన [illegible] 1910-17 సంవత్సరములలో పార్లమెంటు సభ్యుడుగా నుండెను. ఈతడు యూనియనిస్టు పక్షమువాడు. 1898 లో [illegible] లో కర్నలు [illegible] పని చేసెను. 1899-1902 సంవత్సరములలో దక్షిణాఫ్రికాలో పనిచేసెను. [illegible] శ్రీమతి [illegible] గా నుండెను. ఈతనికి 202,000 యకరముల భూమి కలదు. [illegible] లో [illegible] అధికారము [illegible] కలదు.

శ్రీమతి ఫిల్లిప్సన్ గారు

[illegible] ఈమె పార్లమెంటు సభ్యురాలు. [illegible] 1923 నుండి [illegible] బర్విక్కు ప్రతినిధిగా నుండెను. ఈమె 1887 సంవత్సర జనవరి 1 తేదీన జనన మొందెను. 1917 లో హిల్టను ఫిల్లిప్సన్ గారిని వివాహమాడెను. ఈమెకు ఇద్దరు కుమారులును ఒక కుమార్తెయును కలరు.

[illegible] 1892 సంవత్సరము నవంబరు 6 వ తేదీన [illegible] లో జనన మొందెను. [illegible] పనిచేసిన టి. జే. [illegible] ఫిల్లిప్సన్ గారి [illegible] పుత్రుడు. ఈతడు ఆక్స్ఫర్డులో విద్యనభ్యసించెను. 1914-19 లో [illegible] పని చేసెను. 1921 సంవత్సరములో [illegible] బర్విక్కు [illegible] అభ్యర్థిగా [illegible]. ఈయన [illegible] బర్విక్కు [illegible] పార్లమెంటు సభ్యుడు. [illegible]

లిబరలు పక్షమువారు. గోల్ఫు టెన్నిసులు ఆడగలరు. కొంతకాలము [illegible] ఇష్టము.

లారెన్సు కేన్సు గారు

ఈమెను ప్రజలు [illegible] అని పిలుతురు. ఈమెకు [illegible] అను బిరుదు కలదు. అనగా [illegible] అని యర్థము. 1920 సంవత్సరమునుండి [illegible] శ్రీ [illegible] చేయబడి యున్న [illegible] ఈమె అధికారిణిగా నుండెను. 1905-20 సంవత్సరములలో విద్యాసంఘములో ప్రధాన [illegible]. ఈమె 1864 ఏప్రిలు 16 తేదీన జన్మించెను. ఈమె 1884-69 సంవత్సరములలో [illegible] ప్రతినిధిగా [illegible] లారెన్సు ప్రభుత్వ [illegible].

ఈమె [illegible] అభ్యసించి లండను [illegible] కాలేజీలో చదివెను. లండను తీరమున నున్న రెండు స్కూలుబోర్డులలోను సభ్యురాలుగా నుండెను. [illegible] 1900 సంవత్సరములో స్కూలుబోర్డులో సభ్యురాలుగా తీసికొనబడెను. 1901 సంవత్సరము స్కూలుబోర్డులు రద్దయినప్పుడు కౌన్సిలులో సభ్యురాలుగా ఎన్నుకొనబడెను. లండను కౌంటీ కౌన్సిలు విద్యాసంఘములో 1904-5 లో సభ్యురాలుగా నుండెను. [illegible] సభ్యురాలు. గోల్ఫు [illegible] ఆడగలరు.

శ్రీమతి వింట్రింగాము గారు

ఈమె పేరు మార్గరెటు వింట్రింగాము. ఈమె [illegible] నుండెను. పార్లమెంటు సభ్యురాలు. ఇంతకు లిబరలుపక్షమునకు చెందినది. 1921 నుండి [illegible] పార్లమెంటు సభ్యురాలు. [illegible] ఈమె 1908 సంవత్సరములో పార్లమెంటుసభ్యుడగు థామసు వింట్రింగామును వివాహమాడెను. అతడు 1921 లో మరణించెను.

టెర్రింగ్టన్ ప్రభ్వి

ఈమె పేరు వీరా [illegible]. ఈమె ప్రథమమున [illegible] వివాహమాడెను. ఆయన [illegible] టెర్రింగ్టను గారిని 1918 లో వివాహమాడెను. 1918 సంవత్సరములో [illegible] నీయన [illegible]. [illegible] 1919 లో సీ. బి. ఇ. బిరుదమును పొందెను. [illegible] ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ అని దాని యర్థము. [illegible]. ఈయన 1877 [illegible] 8 వ తేదీన పుట్టెను. 1921 లో [illegible]. 1918లో [illegible] వివాహమాడెను. ఈయన [illegible] కాలేజీలో విద్య నభ్యసించి 1899 లో [illegible] గా ఎన్నుకొనబడెను.

1899-1902 సంవత్సరములలో [illegible] నుండెను. 1916 లో [illegible] 1917 మార్చి నుండి [illegible] ప్రతినిధిగా నుండెను. [illegible], [illegible] పనిచేసెను. [illegible] ఇష్టము.

బాండు ఫీల్డు కన్యగారు

ఈమె పేరు మార్గరెటు [illegible]. ఈమె [illegible] నుండెను. [illegible] పుట్టెను. [illegible] 1898-1908 సంవత్సరములలో సహాయకార్యదర్శినిగా పనిచేసెను. [illegible]. 1918 సంవత్సరములో [illegible] జరిగిన. [illegible] కాంగ్రెసునకు, [illegible] అమెరికను ఫెడరేషన్ ఆఫ్ లేబరు కాంగ్రెసునకు ప్రతినిధిగా పోయియుండెను. 1920 సంవత్సరములో బ్రిటిషు ట్రేడు యూనియను కాంగ్రెసు [illegible] ప్రతినిధిగాపోయెను. 1919 సంవత్సరములో [illegible] జరిగిన [illegible], 1921 సంవత్సరములో [illegible] జరిగిన [illegible] ఈమె [illegible] నుండెను. స్త్రీలకు [illegible] 'సెంట్రల్' కమిటీలో నీమె సభ్యురాలు. [illegible] (స్త్రీ [illegible]) [illegible] కార్యదర్శిని. 1920 లో [illegible] పార్లమెంటరీ సభ్యురాలు.

జ్యూసను కన్యగారు

ఈమె పార్లమెంటులో సభ్యురాలుగా ఎన్నుకొనబడెను.



శ్రీ పూ. సింహాచలం గారు

(గత సంచిక శేషము)

"బ్రహ్మవేత్త బ్రహ్మంబును బడయఁగలఁడు" జనన మరణరూపమగు సంసారమునకు బీజభూతమైనట్టి యవిద్య పోవకున్న సర్వదుఃఖనాశము ముక్తి నొందలేఁడు బ్రహ్మమన నేమియో యెఱుంగవలయు మొదట నీనిమార్గంబె గీతంబు దెలుపుచుండెఁ శ్రద్ధభక్తితో నాలింపు శిష్య! బ్రహ్మ మనఁగ సత్యము జ్ఞాన మనంత మనెడి వాక్యముల్ చెప్పె శ్రాదిని బ్రహ్మవిదులు కల్పితంబౌ వికారంబులన్న భిన్నమైన దే సత్యమౌ, నటులైన వస్తు వగుటచేత చిద్రూపు కాదనెడి శంక గలుగుచున్నది బుద్ధికి గాన నిచట జ్ఞానమని చెప్పఁబడుచుండె జ్ఞానమనఁగ జ్ఞప్తియే కాని యుదిజ్ఞాన కర్తృకము కాదు నంతమన నెక్కడెద్దేశమునందునైన నెక్కాలమందైన నెక్కవస్తువందునైన నిర్బంధింప నలవికాని దగు, నవంబు బుద్ధిగుహాంతరాళమందు నిట్టి బ్రహ్మస్వరూపంబు నెఱుఁగు వాఁడె బ్రహ్మవేత్త, యాత్మస్వరూపంబుతోఁడ సర్వకామంబులను నొక్కసారి యనుభవింపఁగలవాఁ డతఁడని తెలియవలయు ...బ్రహ్మంబు నుండియే పుట్టె మొదట

శబ్దగుణము గల్గిన యాకసంబు, దాని వల్లనే స్పర్శగుణముతో వాయువయ్యె, గాలికిఁ గారణమగు నాకాశగుణము గూడ వాయువుతోఁడనే కూడియుండె. వాయువందుండి యగ్ని రూపంబుతోఁడ నుద్భవంబయ్యె, నగ్నియందుండెఁ బవన గుణము, లగ్నియందు రసనగుణముతోఁడ జలము పుట్టెను, బుట్టిన జలమునుండి భూమి గంధగుణముతోఁడఁ బుట్టె, నివియె పంచభూతంబు లనుపేరఁ బలుకుచుండె పంచభూతాత్మకంబౌ ప్రపంచమందు నోషధులుపుట్టె, నన్నమౌ యోషధాళి వలనఁ బుట్టె, నాయన్నంబు వలన నన్న రసముచేతోఁ గూడినదై కరచరణాద్యవయవ విశిష్టుండు నగు పురుషుఁడు పుట్టెనని గురువు వచింప "బుట్టినట్టి యాకసంబాదిగా సర్వలోకములను బ్రహ్మనే చేయుచుండఁగాఁ బలుకనేల పురుషుఁ డన్నమయుండని గురువ దెల్పు!" శిష్యుఁ డిటులఁ బ్రశ్నింపఁ జెప్పు గురువు సంశయముదీర్ప, సకలమౌ జంతుతతియు నన్నమందుండియే పుట్టెనైనఁ బురుషునందు నాత్మను దెలియు జ్ఞానాతిశయము ప్రకటముగనుండుఁ దక్కిన ప్రాణులందు

అకలింపక స్థిమితుండు వరదువలనఁ
బురుషుఁడే ప్రాణికోటిలోఁ బూజ్యుఁడౌను
నందు పురుషుఁడన్నమయుఁడై యుండు వేద
మే వచింపుచుండెను గాన నిట్టివాఁడు
బ్రహ్మవిద్యానవాప్తుండు వల్లను బర
మాత్మనెఱుఁగుటకై యన్న భావించి
యన్నమయకోశమే యాత్మయనుచుఁ దలఁచు
నట్టివాఁడు నిరాలంబనమైనయాత్మ
రూప మతనిబుద్ధి కెట్లు రూఢియగును
తెలుపు బోధ శాఖాశశి న్యాయమటుల
నుపదేశింపఁ, గావున బుద్ధి యుతుఁడు శిరము
భుజములును దేహమధ్యము పుచ్ఛభాగ
మును గలిగి పక్షియుంచుఁ గావున నటువలె
బ్రహ్మరూపసంభావనమా పక్షికెటుల
పక్షిరూపముతోఁ దా నుపాసనమును
జేయు నన్నరసాత్మకు శిరము మునుపుఁ
గానవచ్చెడి యాశిర మాపనియును
దక్షిణకరంబు దక్షిణపక్షమౌను
వామహస్తంబె యుత్తరపక్షమౌను
దేహమధ్యమె యాత్మగాఁ దేజరిల్లు
బాహ్యదృక్ క్రిందిభాగంబె పుచ్ఛమగును
అనుచుఁ బక్షిరూపంబుగా నాత్మ దేహ
మును యుపాసింపవలయుఁ దాముక్తిఁ గోరి
దేహమే బ్రహ్మమని తెలియఁజేయు
దానికిని భిన్నమగు సుతాద్యష్టబంధు
వర్గమందుండునే బ్రహ్మభావమింక
సకలమైన యాస్థావర జంగమాత్మ
కంబగు బ్రహ్మాండమోహ మన్నంబువలనఁ
బుట్టి యన్నంబువలననే పెరుఁగుచుండి
మరల నన్ని యన్నంబుగా మారుచుండె

నందుచే శ్రేష్ఠమై యట్టి యన్నమునకు
సాధనంబని శాస్త్రములందుఁ గలదు
అన్నము బ్రహ్మగా నెఱుఁగఁ దాత్పర్యమగుచు
నట్టివానికి సకలము నన్న మబ్బు
నన్నమయకోశమే దేహ మని యెఱుంగు
మన్నరసమయ దేహముకన్న భిన్న
మైన ప్రాణమయ మగు నభ్యంతరాత్మ
యుట్టి ప్రాణమయంబైన యాత్మచేత
నన్నరస నిరాధారమైన యాత్మపూర్ణ
మాయె, గాలిచేతను పూర్ణమైన తిత్తి
వోలె నట్టి ప్రాణమయాత్మ పురుషుఁ డౌకద?
నాసికాద్వారములగుండ నడచుచుండు
వాయురూపంబగు నప్రాణమౌను శిరము
వ్యానవాయువు దక్షిణ పక్షమాయెఁ
బక్షికుత్తర పక్ష మపానమాయె
మధ్యభాగంబునందు సమానవాయు
వాత్మ యౌ పృథివీదేవతాధ్యాత్మ కమగు
ప్రాణమయమైన యాత్మకుఁ బట్టుకొమ్మ
గాన స్థితిహేతువద్ది కారణమునఁ
బుచ్ఛమని చెప్పఁబడురు పూజ్యులెపుడు
పితృపాల్గ్రాది దేవతావితతులెల్ల
ప్రాణనముగల ప్రాణముఁ బట్టి దేవ త
దాత్మ గలిగి ప్రాణకర్మ నాచరించుఁ
గాన సకలేంద్రియంబులు గదలుటకును
ప్రాణమే కారణంబగును బ్రాణికోటి
గదలుచుండెను బ్రాణకర్మచేత
శిష్య! ప్రాణమెల్లను బరిచ్ఛిన్నమైన
నన్నరసమయాత్మవలన నాత్మవంతు
డౌటచేత, తదన్నమయాంతరంబు
నందుఁగల ప్రాణమున మనుష్యాదులందు

రాత్మవంతు లౌటఁ దెలియు నట్టివిద్య
మూలమున కోశముల నేకములను బొంది
కొల్లగింప బోరలవలెఁ గూడుకొనుచు
నాత్మవంతులై జీవింతు రందువలన
ప్రాణమయుఁడైన యాత్మ యుపాసనమును
జేయుచుండెడి వాఁడు నిశ్చింతతోడ
బ్రతుకఁగలఁడు నూరు సంవత్సరములు.
అట్టి ప్రాణమయాత్మ కన్యంబయిన మ
నోమయాత్మ గలండు మనోమయాత్మ
వలనఁ బ్రాణమయాత్మ దా నిలచియుండె
నా మనోమయాత్మకు శిరం బగు యజుస్సు
ఋక్కు నుసది పక్షికిఁ గుడి రెక్కయగును
వామపక్షమా యాత్మకు సామమగును
ఆత్మ యగు బ్రాహ్మణంబు, మహర్షియైన
యంగిరసుచేతఁ గల్పితంబై నమంత్ర
వాక్యవసతి పుచ్ఛంబగు పక్షికట్టుల
మానసంబుం దెవఁడు పరమాత్మ దలఁచు
వానికెన్నఁడుం గాని మృత్యుభయము లేదు
ప్రాణమయుఁడైన యాత్మలోపలి మనోమ
యాత్మ విజ్ఞానమయుఁడైన యాత్మచేత
పూర్ణముగఁ జేయఁబడుచుండెఁ బూర్వమట్టుల
నట్టి విజ్ఞానమయుఁడైన యాత్మ మాన
పురుషునకు శ్రద్ధయేచున్ను శిరమనంగ
దక్షిణపు రెక్క యాను ఋతమన, సత్య
మాను వామపక్షంబు, సమాధి యాత్మ
యనఁగ యోగమూ, పురుషున కవయవంబు
లున్న కార్యములు ఫలింపుచుండు నట్టుల
నట్లుఁగా సమాధిస్థున కాధారమగు
శ్రద్ధయున్ సత్యమనునవి సాధనములు
పుచ్ఛమా మహత్తత్త్వంబు; భూమియందు
శ్రద్ధయున్ భక్తియున్ గల సాధకుండె
యజ్ఞమును జేయు విజ్ఞాని యలఁదెచున్న
కాన విజ్ఞానమే సర్వకార్యములను
జేయు, బ్రహ్మమనుచు దానిఁ జెప్పనగును
దేహమం దభిమానంబు దీరకుండ
కలమున సకలపాపముల్ గలుగుచుండు
నందు విజ్ఞానబ్రహ్మము నెవ్వఁడు పొర
పాటొకింత లేకుండ నుపాసనమును
జేయుచుండునో వానికి జీవితమునఁ
జేయు పాపంబులన్ని నశించిపోవు
వాఁడె విజ్ఞానబ్రహ్మను బడయఁగలఁడు
అట్టి విజ్ఞానమయమగు నాత్మపూర్ణ
మగుచునుగాదె యానందమయాత్మవలన
నట్టిదాని నుపాసింపు మిట్టివిధిని
ప్రియము శిరము, మోదము కుడి రెక్కయగును
ఎడమ రెక్క ప్రమోదమం చెఱుఁగవలయు
నాత్మ యానందమాను బ్రహ్మంబు పుచ్ఛ
మెవ్వఁడు బ్రహ్మమే లేదని యెఱుఁగగలఁడో
వాఁడు లేనివాఁడే యౌను బ్రహ్మముండె
నని యెవఁడు దెలిసికొనును యతని బ్రహ్మ
వేత్తఁగాఁ బలుంతురు వేదవేత్తలెల్ల
లెవఁడు బ్రహ్మమే లేదంచు నెంచువాఁడు
బ్రహ్మనుబడయు సాధనంబైన జాతి
మతము మొదలుగాఁ గలుఁగు సన్మార్గములను
గూడ సంగీకరింపనివాఁడె యగును

(సశేషము)



మనపూర్వులు వ్రాసిన రాజనీతి గ్రంథములు

మా॥ మామిడిపూడి వేంకటరంగయ్య గారు

1 కామందక నీతిసారము

రాజనీతినిగురించిన గ్రంథములు సంస్కృత భాషలో ననేకము లున్నవనుమాట పండితులకు తెలిసియున్నది. కాని వాటిని విమర్శపూర్వముగ పఠించుటలో మనవారు తగినంత పరిశ్రమ చేయలేదు. ఇటీవల మనదేశమందును పాశ్చాత్యదేశములందును ఈవిషయమై కొంత ప్రయత్నము జరుగుచున్నది. అయినను ఇందులో విశేషముగ పరిశోధన మింకను చేయవలసియున్నది. నేను వ్రాయదలచిన ఈ వ్యాసమందు సంక్షిప్తముగ నట్టివిమర్శ చేయ నుద్దేశించి యున్నాను. ఇందు కామందకనీతిసారము, సోమదేవసూరివిరచిత నీతివాక్యామృతము, వైశంపాయనుని నీతిప్రకాశిక, శుక్రనీతిసారము, శాంతిపర్వములోని నీతిప్రసంగములు, కౌటిల్యుని అర్థశాస్త్రము లోనగు గ్రంథములను వేరువేరుగ విమర్శించి, ఒక గ్రంథకర్తయొక్కయు మరియొకనియొక్కయు, అభిప్రాయములకు గల భేదములను సూచించి, అట్టి భేదములకు హేతువు లేవియో పరిశీలించెదను. ఇట్టిపనికి వలయుసాధనసామగ్రి మనకు పూర్తిగ లభింపకపోయినను, ఉన్నదానిని తగునీతి నుపయోగించుట మనకు విధియై యున్నది.

ఒక విషయమునుగురించి ప్రారంభమున కొంత ప్రశంస అవసరమని తోచుచున్నది. "సంస్కృతమందలి రాజనీతిగ్రంథములను విమర్శించుటవలన లాభ మేమి? ఇప్పటిపరిస్థితులకును పూర్వకాలమునాటి—అనగా సంస్కృత గ్రంథకర్తలు వ్రాసినకాలమునాటి—పరిస్థితులకును చాల భేద మగపడుచున్నది. అప్పటి వాంఛలకును వ్యవస్థలకును ఇప్పటివానికిని సంబంధమగపడుట లేదు. రాజకీయవిషయములలో మనము ప్రధానముగ గణించుచుండు ప్రజాప్రభుత్వము లోనగు విషయములు అప్పటివారి దృక్పథమున నుండినవి కావు. ఇట్టి సందర్భములో ప్రాచీనగ్రంథముల విమర్శ ప్రస్తుతకాలమున మనమనుభవించుచుండు కష్టముల నివారించుటలో నెట్లుపకరించగలదు?" అను సందేహము పుట్టవచ్చును. అందుచే దీనికి సరియగుసమాధాన మియ్యవలసియున్నది. 1. పూర్వకాలమునాటికిని ఇప్పటికిని అవస్థాభేదము విశేషముగ గనుపడుచున్నను మనవారు వ్రాసిననీతిగ్రంథములలోని సిద్ధాంతములు కొన్ని సర్వకాలములం దనువర్తించునట్టివి. దీనికి కారణము మనుష్యస్వభావమందు విస్తారముగు మార్పులు లేకపోవుటయే. నీతిశాస్త్రముల నుండి తెలిసికొనవలసినట్టియు, అట్టి గ్రంథము

లందు చర్చింపవలసినట్టియు విషయము లనేకము లున్నను వాటిలో ప్రధానమైనది, "రాజ్యాధికార మెట్టిది? అధికారమందుండువాను ష్యుని ప్రవర్తన మెట్లుండును? అధికారులవలన ప్రజలకు నష్టము కలుగకుండుటకై చేయవలసినపని యెద్ది?" అనువిషయము. అనగా అధికారమునకును మనుష్యస్వభావమునకును గల పరస్పరసంబంధమును వ్యక్తపరచుట రాజ్యాంగశాస్త్రముయొక్క ప్రధానోద్దేశము. ఈవిషయమై మనవారు కనిపెట్టినసూత్రము లిప్పటికే కాక భావికాలములందుగూడ గ్రాహ్యములైనవి. ఈయంశమును ముందుముందు స్పష్టపరచెదను. 2. నీతిగ్రంథముల విమర్శన దేశచరిత్రపఠనమునం దనేకవిధముల తోడ్పడుచున్నది. దేశచరిత్రపఠన మత్యంతావశ్యకమని మన మెల్లరము నమ్ముచున్నాము. కాలానుసారముగ దేశములోగలుగుచుండిన మార్పులను హేతుసహితముగ తెలియపరచుటయే చరిత్రగ్రంథములవలని లాభము. ఈమార్పులు మన యాచారములు ప్రతిష్ఠాపనలు సాంఘికవ్యవస్థలు లోనగు బాహ్యవిషయములందే కాక అంతరంగికములగు మనయభిప్రాయములందుకూడ కనబడుచున్నవి. ఇది గాక ఈరెండువిధములగు మార్పులకు కార్యకారణరూపమగు సంబంధ మున్నది. అభిప్రాయములు మారుటవలన ఆచారములు మారుటయు, ఆచారములు మారుటచే అభిప్రాయములు మారుటయు సంభవించుచున్నది. రాజ్యాంగవిషయములందు మనపూర్వుల అభిప్రాయములను తెలిసికొనుటకు రాజనీతిగ్రంథములే ముఖ్యాధారములు. 3. సంస్కృతమందలి కావ్యములు నాటకములు పురాణగ్రంథములపైని వ్యాఖ్యానములు మొదలగువానిని వ్రాసినవారు రాజనీతిగ్రంథముల సాహాయ్యమును పొందియుండిరి. రఘువంశము, మాఘము, ముద్రారాక్షసము, మల్లినాథసూరివిరచిత వ్యాఖ్యానములు ఇందుకు నిదర్శనము. ఉత్తమ రాజగుణము లెవ్వి, రాజు పనుల నుపయోగింపవలసినయుపాయము లెవ్వి, దిగ్విజయమునకు తగినకాలము లెవ్వి? ముక్తి లోనగువాటి ప్రశంస కావ్యాదులందు కలదు. కావ్యములకు స్మృతులకు వ్యాఖ్యానముల రచించినవారు వారియభిప్రాయముల స్పష్టపరచుటకు నీతిగ్రంథములలోనివాక్యములను సాధారణముగ నుదహరించుచుందురు. ఈకారణమునుబట్టికూడ రాజనీతిగ్రంథముల విమర్శన చాల యుపయోగకరమని చెప్పవచ్చును.

మనపూర్వులు రచించిన నీతిగ్రంథములన్నిటిలో *కౌటిల్యుని అర్థశాస్త్రము ముఖ్యమైనది. అది బహుప్రాచీనమైనది. అందు పరిపాలనమునకు సంబంధించినవిషయము లన్నియు సమగ్రముగ వర్ణింపబడి యున్నవి. తర్వాత వ్రాసినవా రనేకు లీగ్రంథము నాధారము చేసుకొనిరి. సంస్కృత రాజనీతిగ్రంథముల విమర్శకు బూనినపు డీగ్రంథముతో ప్రారంభించుట సమంజసమైనను రెండుకారణములచే దీనియొక్క విమర్శను ఆఖరున చేయదలచియున్నాను. నాచే నాంగ్లీకరింపబడిన కౌటిలీయార్థ

* దీనిని ఆనంది వేంకటశాస్త్రిగారు తెనుగులోనికి ఆంధ్రీకరించియున్నారు.

శాస్త్రమం దృష్టివిమర్శ యుండుట మొదటి కారణము. తక్కిన గ్రంథములవిమర్శ జరిగిన తర్వాతగాని కౌటిల్యునిఘనత చక్కగ బోధపడకపోవుట రెండవకారణము. కావున నిప్పుడు కామందక నీతిసార విమర్శకు పూనుచున్నాను.

కామందకు డెప్పటివాడో మనకు తెలియదు. క్రీస్తుశకము 300 నాటివాడని కొందఱును 700 నాటివాడని మఱికొందరును చెప్పుచున్నారు. ఇందేది నిశ్చయమైనా చెప్పుటకు వీలు లేకున్నది. 1. పూర్వకాలమున తూర్పు సముద్రద్వీప సముదాయములో (Eastern Archipelago) మననాగరికత విశేషముగ వ్యాపించియుండెను. ఆసముదాయములో బలిద్వీపమొకటి. అందు కామందక నీతిసారమనుపేరుతో నొక గ్రంథము వ్యవహారమందుండినట్లు తెలియుచున్నది. నాలుగవ శతాబ్దమందుండి బలిద్వీపములో బౌద్ధమతము వ్యాప్తి గాంచసాగెను. కామందక నీతిసారము హైందవ గ్రంథము. కావున నిది నాలుగవశతాబ్దమునకు ముందే బలిద్వీపమును చేరియుండవలెను. ఈకారణముచే నిది 300 ప్రాంతమున రచింపబడెనని చెప్పదగియున్నది. కాని, ఈవాదమును కొందరు ఖండించియున్నారు. బలిద్వీపమందలి కామందక నీతిసారమునకును మన మిప్పుడు విమర్శింపబూనిన దానికిని గలసంబంధము మనకు తెలియదు. దాని నింతను పరిశోధించినవా రెవ్వరు లేరు. అదియు నిదియు నొక్కటియని అంగీకరించినను నాలుగవశతాబ్దమునకు ముందే ఇది ఆద్వీపములోనికి చేరియుండవలెనని నిర్ణయించుట కాధారములేదు. బౌద్ధమతము వ్యాపించిన తర్వాత ఈగ్రంథ మాద్వీపములోనికి తీసికొని పోబడకూడదా? మనదేశముతో నాద్వీపములకు గల సంపర్కము నాలుగవశతాబ్దము తర్వాత నధికముగుచు వచ్చెనే కాని తగ్గలేదు. ఇది గాక మతములకును నీతిశాస్త్ర సిద్ధాంతములకును విశేషసంబంధ ముండినది లేదు. గ్రంథకర్త హిందువుడైనను బౌద్ధుడైనను జైనుడైనను[1] అతనిరాజనీతియందు మతము ననుసరించిన భేదము లేదియు గనుపడుట లేదు. హైందవ మతాధిక్యత యుండినపుడే ఈగ్రంథము బలిద్వీపమును చేరియుండవలెనని చెప్పుట యుక్తియుక్తము కాదు. 2. కావున కామందక నీతిసారము 300 సంవత్సర ప్రాంతమున వ్రాయబడినట్టిది కాదు. ఇది తర్వాత రెండుమూడునూర్ల సంవత్సరములకు రచింపబడినది. దీని ప్రశంస దండియొక్క దశకుమారచరిత్రలోని ప్రథమాధ్యాయమున గనుపించుచున్నది. దండి ఆరవ శతాబ్దమునాటివాడు. అనగా ఆరవశతాబ్దమునాటికి కామందకము ప్రచారము గాంచియుండవలెను కొందరు దశకుమారచరిత్రలోని ఈభాగము దండివిరచితము కాదనియు, ప్రక్షిప్తమనియు వాదించుచున్నారు. ఇదియే నిజమైనయెడల మననీతిసారము ఆరవ శతాబ్దమునాటిదని చెప్పుటకు వీలుండదు. ఎనిమిదవశతాబ్దమందుండి కామందకమునకు హెచ్చు వ్యాప్తి కలుగుచువచ్చెను. అటుతర్వాత

1. పోలుచేరుకరనీతిశాస్త్రవ్యాప్తిమూలమందే ఈయంశము స్పష్టమగుచున్నది.

రచింపబడిన హితోపదేశాదులందు దానిలోని శ్లోకము లనేకములు కనబడుచున్నవి. కనుక కామందకనీతిసారము ఎనిమిదవశతాబ్దమున రచింపబడిన గ్రంథమని చెప్పవచ్చును; అనగా ఇప్పటికి సుమారు పండ్రెండువందల సంవత్సరముల క్రిందట వ్రాయబడినది.

దీనినిబట్టి కాలనిర్ణయము చేయుటకు గ్రంథమందు ఆధారము లేవియు లేవని తెలియుచున్నది. మన గ్రంథము లనేకములలో నిది యొక గొప్ప లోపము. స్వాత్మోత్కర్షయం దభిమానము లేనివారగుటచే మనవారు వారి గ్రంథములలో స్వకీయవిషయములను చెప్పకొనినవారు కారు. కామందకుడునుగూడ నట్టివాడే. నీతిసారముపై విపులముగు వ్యాఖ్యానమును రచించినశంకరార్యుడుగూడ గ్రంథకర్తనుగురించి యేమియు చెప్పియుండలేదు. ఇదిగాక, తనసిద్ధాంతములయొక్క నిశ్చితార్థమును తెలియపరచుటకై కామందకుడు కొందఱు రాజులయొక్కయు కులములయొక్కయు పేర్లనుదాహరించియున్నాడు. ఇవి నవకాలీనులయొక్కయో కొంచెము పూర్వులయొక్కయో నామములుగ నుండినయెడల గ్రంథకర్త కాలనిర్ణయ సంబర్భమున మన కెంతయో సహాయకారిగ నుండియుండును. కాని, దృష్టాంతములు చూపెట్టుటలో గ్రంథకర్త కొంచెముగూడ స్వాతంత్ర్యించినవాడు కాడు. పూర్వాచార్యులే యేదృష్టాంతముల చూపిరో వాటినే తానుగూడ చూపెను. వైజవనుడు, నహుషుడు, దాండక్యుడు, జనమేజయుడు, ఐలుడు, వాతాపి, పౌలస్త్యుడు, దంభోద్భవుడు, పరశురాముడు, అంబరీషుడు, నాభాగుడు, నలుడు లోనగునామములు కామందకునియం దున్నవి. వీరు పురాణములందు ప్రసిద్ధిగాంచినవారే గాని వీరినిబట్టి కామందకుని కాలము నిర్ణయించుటకు వీలులేదు.

విమర్శ చేయునపుడు గ్రంథకర్తకాలనిర్ణయ మెందుకు? గ్రంథముయొక్క గుణాగుణములు విమర్శయే మనకు కావలసియున్నదని కొందరు చెప్పవచ్చును. కాలనిర్ణయమువలన కొన్నిలాభములు కలుగుచున్నవి. నీతిశాస్త్రమును గురించిన గ్రంథములు సంస్కృతములో ననేకములున్నవి. ఏది ముందు వ్రాయబడినదో, ఏది వెనుక వ్రాయబడినదో తెలిసినగాని శాస్త్రకారుల యభిప్రాయములు ఏక్రమము ననుసరించి మారుచుండెనో, శాస్త్రము నానాటికి ఎట్లు వృద్ధిచెందెనో ఏవిధముగ నిశ్చయముతో చెప్పలేకుందుము. గ్రంథకర్తలలో స్వతంత్రులెవ్వరో, చర్వితచర్వణము గావించినవారెవ్వరో నిర్ణయించుటకుగూడ వారి కాలము తెలియుట అవసరము కాని, ఇందుకు తగిన ఆధారములు మన గ్రంథములలో లేకపోవుటచేత సంపూర్ణముగు విమర్శ జరుగుటకు అవకాశము లేకున్నది.

నీతిసారమును వ్రాయుటలో తనకుగల యుద్దేశమును కామందకు డీక్రింది శ్లోకములలో తెలిపియున్నాడు.

"దర్శనా త్తస్య సుదృశో విద్యానాం పారదృశ్వనః,
రాజవిద్యాప్రియతయా సంక్షిప్తగ్రంథ మర్థవత్.
ఉపార్జనే పాలనే చ భూమే ర్భూమీశ్వరం ప్రతి,
యత్కించి దుపదేక్ష్యామో రాజవిద్యావిదాం మతమ్.
ప్రథమసర్గః, శ్లో. ౭, ౮.

భూసంపాదన పరిపాలనముల గురించి రాజవిద్యావిదుల మతమును కౌటిల్యుని గ్రంథము ననుసరించి సంక్షిప్తముగా వ్రాయుదలచినట్లు పైశ్లోకమునుండి స్పష్టమగుచున్నది. ఇందు కౌటిల్యుని గ్రంథము నెంత వరకు కామందకు డనుసరించెనో యెంత వరకతడు స్వతంత్రించెనో తెలిసికొనవలసి యున్నది.

కౌటిల్యుని గ్రంథమందు సూత్రభాగములు గాక ఆరువేలశ్లోకము లున్నవి. కామందకుని గ్రంథ మంతయు శ్లోకరూపమందే యున్నది. వానిసంఖ్య వేయి రెండు వందల యేబది. ఈవిధముగ కౌటిల్యుని గ్రంథమును సంక్షిప్తపరచుటలో కామందకు డవలంబించిన మార్గ మెద్ది? ఇందు రెండు ముఖ్యాంశములు మనకు ప్రధానములుగ నున్నవి. 1. కౌటిల్యుని గ్రంథమందలి ప్రధానభాగములలో కొన్నిటిని కామందకుడు పూర్తిగ వదలిపెట్టెను. కౌటిల్యుని గ్రంథములోని భాగములకు "అధికరణము" లని పేరు. అట్టివి దానియందు పదునేనున్నవి. వీటిలో 1. అధ్యక్షప్రచారము 2. ధర్మస్థీయము 3. కంటకశోధనము 4. యోగవృత్తము 5. సంఘవృత్తము 6. ఔపనిషదికము 7. తంత్రయుక్తి అను నేడధికరణములను సంబంధించిన విషయములను కామందకు డతని గ్రంథమందు చేర్చియుండలేదు. కంటకశోధన ప్రకరణ మొక్కటి కామందకునియం దున్నది గాని, దానిలోని యంశము లితడు 'యోగవృత్తా'ధికరణమునుండి గ్రహించిన ట్లున్నది. ఇదిగాక, రాజద్రోహులు ప్రజాద్రోహులుకూడ కంటకులనియు, ఇట్టివారి నందరిని శిక్షించుట అవశ్యకమనియు కౌటిల్యునిమతము. కామందకు డీ సందర్భమున రాజద్రోహుల నొకరినే కంటకులుగ పరిగణించెను. ఇదిగాక యోగవృత్తము లోని అనుజీవివృత్త ప్రకరణమును కామందకుడు కొంత విపులపరిచి తన గ్రంథమునందు చేర్చి యున్నాడు.

ఇన్ని యధికరణములను ప్రశంసింపకయే తన గ్రంథమునందు వదలిపెట్టుటకు కామందకుని కేమైన కారణము లుండెనా? 1. వీటిలో రెండు అప్రధానము లని అతడు గణించియుండవచ్చును. "తంత్రయుక్తి" అను అధికరణమందు తానుపయోగించిన పరిభాషను కౌటిల్యుడు వివరించియున్నాడు. కావున దానిని కామందకుడు వదలిపెట్టుట యుక్తమే. ఔపనిషదికమను అధికరణమందు అధర్మిష్ఠులగు శత్రువులయెడ నుపయోగింపదగు క్షుద్రోపాయములు వర్ణింపబడియున్నవి. ఇవి సాధారణముగ నాచరణయం దుంచదగినవి కావు. కావున సంక్షేపగ్రంథమందు వానిని చేర్చవలసిన యగత్యము లేదు. 2. కామందకునిచే వదలిపెట్టబడిన తక్కిన అధికరణము లప్రధానము లని చెప్పుటకు వీలు లేదు. కాని వానిలో "ధర్మస్థీయ" "కంటకశోధన" మను వాటిని తన గ్రంథములో చేర్చకుండుట కొంత కారణ మగపడుచున్నది. ఈరెండును న్యాయశాఖకు సంబంధించినవి. ఈవిషయములను స్మృతులందు విపులముగ వివరించుట ఆచార

మాటలువచ్చెను. ఇదిగాక కామందకునినాటికి స్మృతిగ్రంథముల సంఖ్యకూడ అధికమయ్యెను. స్మృతిసూత్రములబట్టి వాద ప్రతివాదములను నిర్ణయించుట సర్వసాధారణమయ్యెను. కావున నీతిశాస్త్ర గ్రంథములలో వీటినిగురించి ప్రశంసించుట జరూరులేదని కామందకు డనుకొనినట్లు తోచుచున్నది. సంఘవృత్త మనునధికరణ గుంపులవిషయముల వదలిపెట్టుటకు కూడ ఇట్టికారణ మే కనబడుచున్నది. రాను రాను కౌటిల్యుడు వర్ణించిన సంఘములసంఖ్యయు బలమును తగ్గుచు వచ్చెను. వాటివలన రాజున కట్టియపాయము సంభవించునది కాదు. కావున కామందకుని ఆ కరింపని యుక్తి మనితోచినదికాదు. (3) అధ్యక్షప్రచారము యోగవృత్తము అను అధికరణములు రాజ్యాంగ చర్చయందు మిక్కిలి ప్రధానములైనవి. కాని వాటినికూడ కామందకుడు వదలిపెట్టి యున్నాడు. ఇందులో అతనియుద్దేశ మేమై యుండవచ్చును? ప్రభుత్వము చేయుశాఖ లుండవలెనో, శాఖాధ్యక్షులను లెవ్వరో, పరిపాలనక్రమ మెట్లుండవలెనో, ఉద్యోగుల వలన దేశమునకు నష్టముకలుగకుండుటకై చేయవలసిన యేర్పాటు లేవియో, మొదలగు విషయములను కౌటిల్యు డీభాగములందు వివరించియున్నాడు. "భూసంపాదనము భూపరిపాలనము" రాజధర్మములని శాస్త్రకారు లందరు అంగీకరించియున్నారు. పైభాగము లన్నియు పరిపాలనమును సంబంధించియున్నవి. కాని, కామందకుని గ్రంథమును శ్రద్ధతో చదివినప్పుడు పరిపాలనముకంటె సంపాదనమే ప్రధానముగ నతడు అభిప్రాయపడెనని తోచక మానదు. శత్రువులను వశపరచుకొని, రాజ్యమును విస్తరింపచేసుకొనుటకు వలయు మార్గము లుపదేశించుటయే శాస్త్రకారుల కర్తవ్యమని అతనియుద్దేశము. ఇదిగాక, పరిపాలనవిధాన మంతయు రాజుపై నాధారపడియున్నది. రాజు యోగ్యుడైనయెడల అధ్యక్షుల ప్రవర్తన చక్కగనుండును. రాజు యోగ్యుడగుటకు తగినమార్గములను కామందకుడు వర్ణించెను. కావున అధ్యక్షులగురించి చెప్పవలసిన దేదియు లేదని అతనియుద్దేశము. ఈరెండుకారణములచే కౌటిల్యుడు ప్రధానములుగ గణించినభాగములను కామందకుడు వదలిపెట్టెను. వీనిమూలమున కామందకనీతిసారమువలని ప్రయోజనము కొంతవరకు తగ్గిపోయినదని చెప్పక తప్పదు.

పైనసూచించిన అధికరణములు తప్ప తక్కినవాటిలోని విషయములను ఏదోయొకరీతిని కామందకుడు సంక్షిప్తపరచియున్నాడు. వాని సరవేర్పుటలో నతడు ముఖ్యాంశములనుమాత్రము తన గ్రంథమున చేర్చెను. దీనినిబట్టి అతని గ్రంథము కౌటిల్యుని అర్థశాస్త్రమునకు సారమని చెప్పదగి యున్నది. కాని అతనికి ఇతర నీతిశాస్త్రజ్ఞుల గ్రంథములతో కూడ ఎక్కువ పరిచయముండెను. అందుచే వారి అభిప్రాయములను అక్కడక్కడ చేర్చియున్నాడు. మండలయోని ప్రకరణమున మండలవ్యవస్థాభేదమును సూచించుటకై పూర్వా

భాష్యాలమని భేదము తెలిపియున్నాడు.[1] ఇట్లే కౌటిల్యుని గ్రంథమందు లేనివిషయములను కొన్నిటి నతడు వివరించియున్నాడు. ఆచార వ్యవస్థాప్రకరణము, షాడ్గుణ్యమునవివృత్తిప్రకరణము, సంధివికల్పప్రకరణము, సప్తవ్యసనవర్గప్రకరణములలో ముఖ్యముగ నీతి చూపబడును. ఎవరితో సంధిచేసుకొనవలసినది, ఎవరితో కూడదనియు, విగ్రహమునకుకల కారణములు మొదలగువిషయములను ప్రకరణములలో వ్యక్తపరచియున్నాడు. కామందకుడు ఎంతవరకు స్వతంత్రించి తన గ్రంథమును వ్రాసెనో ఈభాగములనుండి తెలియుచున్నది. యానాసనద్వైధీభావ సంశ్రయ వికల్పము కామందకుడు స్పష్టపరచినట్లు కౌటిల్యుడు స్పష్టపరచియుండ లేదు.

మరియొకవిషయమందుకూడ కామందకుడు స్వాతంత్ర్యమును చూపెట్టియున్నాడు. ఇతడనుసరించిన విషయక్రమము కౌటిల్యుడనుసరించినది కాదు. ఇది వేరుగనున్నది. వినయాధికారిక ప్రకరణమున కౌటిల్యుడు మంత్రాధికారము దూతప్రణిధి గూఢపురుషప్రణిధి మొదలగు విషయములను వివరించియున్నాడు. కామందకుడు వీటిని శత్రువుతో యుద్ధప్రయత్నము చేయు సందర్భమున వివరించెను. ఇదియే యుక్తియుక్తముగ నున్నది. మంత్రులతోడి ఆలోచన మొదలగునవి విగ్రహమందు జయము సంపాదించుటలో లాభకారులని వీరిద్దరి అభిప్రాయము. ఈసంపాదనమే నీతివలని ప్రయోజనమని నిశ్చితము. శాస్త్రన విగ్రహమునకు సంబంధించినశక్త్యాది విషయములవివరించవలసినచోటనే వీటినికూడ వివరించుట సమంజసము. రాజులు నేర్చుకొనవలసినవిద్య లెట్టివియనుసందర్భమందే విద్యావిభాగవిమర్శన మవసరము. అందుచేతనే విద్యావిభాగప్రకరణమును వినయసంయోగప్రకరణమునకు ముందు పెట్టక దానికి వెనుక పెట్టియున్నాడు.

ఇదివరకు నేనుదహరించినశ్లోకములలో మొదటిభాగమందు 'అర్థవత్' అను ప్రయోగమున్నది. తాను గ్రంథమును సంక్షేపముగ చెప్పినను అర్థమును మాత్రము చెడగొట్టక వ్రాయగలవాడని కామందకుడు సూచించెను. మొత్తమువిూద గ్రంథము స్వతంత్రముగ వ్రాసెనని చెప్పవచ్చును. కౌటిల్యుని గ్రంథము సూత్రరూపమందున్నది; అందుచే అర్థమతిగూఢమై సుబోధకము గాకున్నది. కామందకుని గ్రంథము మిక్కిలి సులభమగు శైలియందు వ్రాయబడియున్నది. ఇదిగాక ఇతని కాలము నాటికి కావ్యము లనేకములు వ్యాప్తి గాంచి కావ్యరచన ప్రజానురంజకముగ నుండెను అందుచే నితడు తననీతిసారమును కావ్యరీతి ననుసరించి వ్రాసెను. గ్రంథమును సర్గలుగ విభజించుట; శ్లోకములలో ననేకవిధములగు వృత్తములను చేర్చుట; ఉపమ దృష్టాంతాది అలంకారములను విశేషముగ వాడుట; మొదలగులక్షణము లితనిగ్రంథమందు కనబడుచున్నవి. విషయమే ప్రాధాన్యమగు నీతిశాస్త్రములం దిట్టివిశేషము లసంగతములైనను చదువరుల హృదయమున కాహ్లాదము కలిగించుటకై అతడీశైలిని వాడెను.

1. కామందకనీతిసారము. తిరువాన్కూరు ముద్రణము. పు. 108-113.

దండనాధికారమే ప్రభుత్వము. శిక్షింప వలసివచ్చినప్పుడు దానిని ప్రభువులు తప్ప మరి యొకరు చేయుట లేదు. ఇట్టి యధికారము వలన ప్రపంచమునకు లాభము కలుగుచుండుట చేతనే ప్రభుత్వ మావశ్యక మని ఏర్పడుచున్నది. దండనాధికారము లేనియెడల దేశమందు మాత్స్యన్యాయము ప్రబలి బలవంతులు బలహీనుల హింసించుట సంభవించును. తక్కిన నీతిశాస్త్రజ్ఞులవలె కామందకుడు కూడ ప్రభుత్వమువలన కలుగగల ప్రయోజనమిట్టిదనియే నిర్వచించియున్నాడు. బలవంతుల నిగ్రహించుటయు బలహీనుల రక్షించుటయు అత్యావశ్యకములగుటకు మనుష్యుని స్వలాభప్రియత్వమే కారణము. బలవంతులగువారు వారిబలమును బలహీనులవినాశమునకై యుపయోగించక వారి రక్షణకై యుపయోగించు స్వభావముకలవారైనయెడల ప్రపంచమున ప్రభుత్వ ముండవలసినదే లేదు. కాని, మనుష్యులు దేవతలు కారు; దైవాంశము వారి యందున్నను మానవస్వభావము దానివృద్ధి కాటంకము కలిగించుచున్నది. ఈయంశమునే కామందకుడు, "నిత్యం స్వార్థపరో లోకః," "పితర్యపి న విశ్వసేత్" అనువాక్యములమూలమున తెలిపియున్నాడు. దుర్గుణబీజములు మనుష్యునియం దుండుటయే ప్రభుత్వమునకు హేతువగుచున్నది.[1]

ప్రపంచమందు మానవకోటి ఎంతకాల ముండునో అంతవరకు ప్రభుత్వ ముండవలసినదే. భయంకరత్వము పరస్త్రీపరధనలోలుపత్వము మనుష్యు నెన్నటికిని విడువజాలదు. కావున ప్రభుత్వము నిత్యము. మాత్స్యన్యాయమునకు విఘాతము కలిగించు ప్రభుత్వము ప్రజల సంరక్షించుటచేతనే మనుష్యకోటి పరస్పరానర్థములను తప్పించుకొని సుఖముల ననుభవింపగలిగి యున్నది. ఈ యభిప్రాయముల గలవాడగుటచేతనే అతడు ప్రభుత్వమునుగూర్చి ఈ క్రిందిరీతిగ నక్కడక్కడ చెప్పియున్నాడు.

యస్య ప్రభావాద్భువనం శాశ్వతే పథి తిష్ఠతి,
దేవః స జయతి శ్రీమాన్ దండధారో మహీపతిః.
ప్ర-1. శ్లో-1.

రాజాస్య జగతో హేతు ర్వృద్ధేర్వృద్ధాభిసమ్మతః,
నయనానందజననః శశాంక ఇవ తోయధేః.
ప్ర-1. శ్లో-9,11.

యది న స్యాన్నరపతిః సమ్యఙ్నేతా తతః ప్రజా,
అకర్ణధారా జలధౌ విప్లవేతేహ నౌరివ.
ప్ర-7. శ్లో-10.

పర్జన్య ఇవ భూతానా మాధారః పృథివీపతిః,
వికలేఽపి హి పర్జన్యే జీవ్యతే నతు భూపతౌ.
ప్ర-7. శ్లో-13.

ప్రపంచమునకు ప్రభుత్వమే మూలాధారమను సంగతిని కామందకుడు మరియొక విధమునగూడ సమర్థించియున్నాడు. లోకయాత్రలో మనుష్యునికి తోడ్పడుసాధనములు నాలుగు. ఆన్వీక్షికీ, త్రయీ, వార్తా, దండనీతులను విద్యలే అవి. ఇవన్నియు ముఖ్యములైనను వీటిలో దండనీతి ప్రధానతమమని చెప్పదగియున్నది. దండనీతి లేనిచో తక్కిన విద్య లుండియు లేనిచే. అది యున్నప్పుడే విద్యావంతులు తక్కిన వాటిని సేవించుట కవకాశము కలుగును." (ప్ర-1. శ్లోకములు 8,9)

1. కామందకనీతిసారము పు. 86-88.

పౌలోమపర్వము   అగ్నిహోత్రుఁడు శాపమును బొందుట



చిత్రకారుఁడు:— ఎ. రామకోటీశ్వరరాయి గారు.   వెనుగొల్లై ప్ర చూరుఁడు.

చ. అనఘచరిత్ర గర్భవతి నంబుజనేత్రఁ బులోమ నాశ్రమం
బున నిడి నీటికిన్ భృగువు వోయినయప్పుడు మూర్తనాగమం
బునఁ దగురక్కసుం డొకరుఁ డక్కడకుం బఱతెంచి కాంచె న
మ్మునిసతి వానిపేరు పొలుపొందఁ బులోముఁడు నా జగంబునన్. ౧౧౧

క. అతిథి యని తలఁచి వానికి, సతి యాతిథ్యం బొసంగఁ జనుదెంచుటయున్
మతిఁ గలఁగి వాఁడు మోహా, న్వితుఁడయి మఱుబారిఁ జిక్కి వెక్కసపడుచున్.

వ. అది మున్ను తనచే వరియింపంబడి దానితండ్రిచే భృగునకు నీయంబడిన పులోమజా
వగిది మరులుకొని తదంతరంబున దాని హరింప నెంచి యిందుఁ బోవునే నీకావింపనాతి
థ్యంబు నాకు వచ్చునని యగ్నిశరణంబున వెలుంగుచున్న జాతవేదునిం జూచి.

మ. ఇది నే మున్ను వరించినట్టియది భృగుం డీడాసి కొన్నట్టియున్
సుదతీరత్నము నాఁడిదం బొసఁగెఁ నీ సుద్దిం దిరంబయ్యె నే
నిదె బల్మిం గొనిపోదు సత్యమును నా కిమ్మైని వాల్గంటి దో
సదసత్సాక్షి వసత్య మాడకుము విశ్వస్తుత్య వైశ్వానరా. ౧౧౪

వ. అని యడిగిన నగ్నిభట్టారకుండు బెట్టు దుఃఖించుచు. ౧౧౫

తే. మగువకలరూపు సెప్పిన భృగుఁడు దిట్టు, నింక చెప్పక యున్న నసత్యదోష
మొనరు నిట ముందుఁ బోనయ్యె వెనుకఁ గొయ్యె, యనెడుసామెత నిక్కమై హానివచ్చె.

క. అనృతంబుకన్న నెన్నఁగ, ఘనతరకల్బిషము లేదు కావున మనుజుం
డనృతంబు పలుకఁ జెల్లదు, తనకు హానియెంత లాపదలు రానున్నన్. ౧౧౭

ఆ. అనుచు నిశ్చయించుకొని యగ్ని యది తొల్లి, సివరించినట్టి నెలఁత దీని
తండ్రి యొసఁగ భృగువు తగ విధివిధమునఁ, బెండ్లియాడె లోక విశ్రుతముగ. ౧౧౮

క. నరలోకంబున నీ కీ, వరవర్ణిని తండ్రి యుడమి వరియించియు నీ
వరయ న్నగ్నిద్యుష్టవిధిన్, బరిణయమాడంగ లేదు పతివిం దీనిన్. ౧౧౯

వ. కర్మసాక్షి నగునే నిది యంతయు నిక్కము బని చెప్పుచుంటి నని చెప్పిన నొప్పగింప
నప్పులోముండు వరాహరూపంబున నత్తలోదరి నెత్తికొని మహావేగంబునం బోవు

నంత నామె గర్భంబున నున్నయర్భకుండు గలఁగి కుక్షిచ్యుతుండై చ్యవనుండు నాఁ
బరఁగె నప్పుడు. ౧౨౧

క. బాలార్కసదృశతేజుని, బాలుం గనుఁగొన్న మాత్రఁ బ్రాణము విడలం
గూలఁబడి భస్మసాత్కృతుఁ,డై లక్షింపంగ నయ్యె నయ్యసుర వర్గ. ౧౨౨

ఉ. అంతఁ బులోమయుం గురరి యట్లట నేడ్చుచు బాలుఁ గొంచుఁ బో
నెంతయుఁ గాఁ బరవశజల మే అయి పాఱె దదంతరంబునన్
స్వాంతముఁ దేర్చి బ్రహ్మ యటవచ్చి వధూమణి మెచ్చి యాశ్రమ
ప్రాంతమునందు నన్నదికి నాఁపె వధూసరనాఁగఁ బేరెన్. ౧౨౩

* * * *

వ. అంతఁ గృతస్నానుండయి వచ్చినభృగుం డాబాలార్కతేజం డగుబాలుఁ జెత్తికొని
యున్నపుత్త్రశాలిని నిరీక్షించి రాక్షసకృతాపరాధం బెఱింగి కరం బలిగి నిన్నవఁ డెవ్వ
రోయున కెఱింగించెం జెప్పు మాకని నిష్ఠుర శపియించిపుత్త్ర ననిన నత్తన్వి యిట్లనియె.

చ. ఇది భృగుపత్ని యం చసుర కిదహనుం డెఱిఁగించెఁ గొంచు గా
మదయుతుఁ డెంతయుఁ దెలివి మాలి తలంగొని పన్నుఁ బందినై
పోవుతఱి పాఱె బాలునకుఁ గుక్షి దితం దుదరచ్యుతుండు నీ
ప్రదుఁడయి ప్రాతె రాక్షసుండు భస్మమునొందెను వీనితేజికిన్. ౧౨౪

వ. అట్లు నీకొడుకుచే బరిమోక్షిత నై యిట్లు వచ్చితి ననిన నతం డదరిపడి హుంకా
రంబు సేయుచు నహంకారంబున నగ్నిదేవుం దిలకించి నీవు నాపాలఁ దప్పుచేసితి గా
వున నిప్పటినుండియు సర్వభక్షకుండవు గమ్మని శపియించిన నిర్దుక కవలి యతం
డతని కిట్లనియె. ౧౨౫

చ. మునివర నన్ను శపించి యిట్లు పోలనిసాహసము చూపఁ, నే
ననయము ధర్మమార్గమునయందు మెలంగెడ సత్యవాది నై
కని విని యున్నయర్థ మడుగంబడి చెప్పితి నప్పు డిందు నా
యొనరిచినట్టిదె తెలియనుంకిన తప్పిదమేమి చెప్పవే. ౧౨౬

ఆ. కనినయర్థ మొట్లనిని యడిగినఁ జెప్ప, నట్టివాఁడు వ్యత్యయంబు సెప్పి
నట్టివాఁడు దుఃఖ మనుభవించెదు నిజ, పితృగణంబుతో దురితము నొంది. ౧౨౭

వ. సకలధర్మస్వరూపుండ నని పేరందినచే నసత్యంబు చెప్పనేరక సత్యంబు చెప్పితి
నిందు నాతప్పు విచారించక శాపం బిచ్చి తేను నీకుఁ బ్రతిశాపం బీనోపనివాఁడఁ
గాను వినుము. ౧౨౮

ఉ. కొట్టినఁ దిట్టిన స్తుతియుఁ గోపముసూపినఁ బాపకర్మముం
గట్టినఁ గల్లలాడినను గన్నము పెట్టినఁ జిత్తశుద్ధిఁ బా
పట్టి మహీసుపర్వుఁడు మహామహుఁ డాతని శిక్ష చేసినం
జెట్టగు నిందు నందు నని చేయుదు రిష్టము వారి కెట్టిరున్. ౧౩౦

వ. నీవు భూదేవుండవు గావున నీ కిట్లాడినం జెల్లె నది యట్లుండనిమ్ము వేదవిహితని త్యనైమిత్తికాదివివిధవిధానంబుల నాయందు వేల్వంబడినహవ్యకవ్యంబులు నా ముఖం బునన దేవపితృగణంబు లనుభవించుచుందు రట్టి దేవముఖంబనైన నేను సర్వభక్షకుండ నై యెట్లు ప్రవర్తింతు నని వీతిహోత్రుండు జగం బావరించిన తనమూర్తి నుపసంహరించె..... ౧౩౧

* * * *

వ. అట్టి మహోపప్లవంబున ఋషులు నమరులును గలసి బ్రహ్మదేవునికడకుం జని ప్రార్థించి మొక్కువెట్టుచు నిట్లనిరి. ౧౩౩

మ. భృగుశాపంబున సర్వభక్షుఁ డగుటన్ జెంపేది వైశ్వానరుం
డాగి తేజం బుపసంహరించె నట నే నెక్కింతి సత్కర్మ మేఁ
దగులం జేవదు హవ్యకవ్యములు భక్తంబుం గనక రావు ము
జ్జగముం దల్లడతల్లడంబగు నహో స్వామీ! దయం బ్రోవవే. ౧౩౪

వ. అని ప్రార్థించినం బ్రసన్నుండై విశ్వస్రష్ట యయ్యగ్నిభట్టారకుం బిలువం బంచి మృదు మధురవచనరచనల నతని ననునయించుచు ని ట్లనియె. ౧౩౫

* * * *

క. పరమపవిత్రుండవు నీ, వరుదారఁ సర్వభక్షుఁ డయ్యును శుచివై
పరఁగెదవు సర్వపూజ్యుఁడ, వరయఁగ దేవతల ముఖమ వగు మెప్పటికిన్. ౧౩౬

తే. అరుణకిరణంబు సోఁకిన యట్టివస్తు, వెట్టులు పవిత్ర మగు నట్టు లీవు దాఁకి
నట్టివస్తువును బవిత్ర మగును గాన, దేని భువనప్రవృత్తికై తిరుగు మనఘ. ౧౩౭

తే. అనుచుఁ బరమేష్ఠి పలికిన నలరి వహ్ని, నీదు శాసన మౌఁదల నిల్పుదు నని
తొంటియట్టుల దీపించె దొడఁగు నంత, మునులు సురలును జనిరిచ్చ ముదితులగుచు.

అనగా మనుష్యకోటియొక్క యోగక్షేమమంతయు దండధరుడగు ప్రభువుపై నాధారపడి యున్నది.

ఈసందర్భమున కొన్ని విషయములను మనము గమనింపవలయును. (1) ప్రపంచమునకు ప్రభుత్వ మొక్కటియే ఆధారమా? మనుష్యనిష్ఠలాభ ప్రియత్వమును కట్టిపెట్టి దానిచే నితరులకు బాధకలుగకుండ చేయగలది ప్రభుత్వ మొక్కటేనా? మనుష్యుని యందు వివేకము భయము అను రెండు స్వభావగుణము లున్నవి. కొందరిలో వివేకము ప్రబలియుండును; అనేకులలో భయస్వభావము మెండు. వివేకజ్ఞులగువారు పరహింసను బాహ్యనిర్బంధము లేకున్నను మానెదరు. భయపడువారొక్కొకపుడు ఐహికకష్టములు వచ్చునని భయపడును; ధననష్టము ప్రాణనష్టము శరీరనిర్బంధము లోనగువానిమూలమున కష్టములు సంభవించుననియే యిట్టివాని భయము. అనేకులు పరలోకమందు కష్టములు సంభవించునేమో యని పాపము చేయ శంకించుచుందురు. ప్రభుత్వము ఐహికకష్టములను బాహ్యనిర్బంధమును కలిగించునట్టిదియే కాని వివేకమును పరలోకభయమును పుట్టించునట్టిది కాదు. మతమునకును మతకర్తలకును ఈశక్తి యున్నది. మనలో ననేకులము ప్రభుత్వము లేకున్నను చౌర్యాదిదుష్కర్మల గావించుటకు భయపడుచుందుము. ఇవి యధర్మములను దృఢవిశ్వాసము మనయందున్నది. ఇట్టివిశ్వాసము ప్రజాబాహుళ్యమునకు లేనియెడల ప్రభుత్వము దుస్తరము. అందరిని శిక్షించుటయు అందరిని నిర్బంధించుటయు సులభసాధ్యము కాదు. ప్రభుత్వముతోపాటు మనమతధర్మములుకూడ ప్రపంచమున కాధారములై యున్నవని చెప్పక తప్పదు.

కొన్ని దేశములందు ప్రభుత్వమువారే మతబోధ చేయుట కలదు. ప్రాచీనకాలమందు గ్రీసు రోము మొదలగు దేశములందును ప్రస్తుతకాలమున కొంతవరకు ఇంగ్లండులోను ఈపద్ధతి యున్నది. కాని మనదేశమం దెన్నడు ఇది జరుగలేదు. ప్రభువులు మతమునుధర్మమును పోషించినవారు గాని క్రొత్తమతములను స్థాపించినవారు కారు. ఈపనిని ఋషులు బ్రాహ్మణులు స్మృతికర్తలు భక్తులు మొదలగువారు చేయుచుండిరి. వీరిట్లు చేయుటకు ప్రభుత్వము కారణము కాదు; ఒక్కొకప్పుడు ప్రభుత్వమును ధిక్కరించికూడ వీరుమతోపదేశము గావించుచుండిరి. మహమ్మదీయులు మనదేశమునకు పరిపాలకులు గాక పూర్వము మతబోధకులకును ప్రభువులకును పరస్పర సంబంధ ముండెడిది; అటుతర్వాత ఇప్పటివరకు ప్రజలమతమునకును ప్రభువులమతమునకును విస్తారభేద ముండుటచేత పూర్వమందుండిన సంబంధముకూడ తొలగిపోయెను. కావున ప్రపంచమును సంస్కరించి స్వార్థపరాయణత్వము మూలమున హానికలుగకుండ చేయుటలో మతమునకు స్వతంత్రశక్తియున్నదనియు, ప్రభుత్వమువలె మతముకూడ లోకాధారమైనదనియు స్పష్టమగుచున్నది. ప్రపంచవృద్ధికి రాజొక్కడే హేతువని చెప్పగా మందకుని వాక్యము మన మీవిధముగ సవరించవలసి యున్నది.

(౨) ప్రభుత్వమును ధర్మమునకును ప్రభుత్వాధికారమును వహించువారగు తాత్కాలిక ప్రభులకును గల భేదమును నీతిశాస్త్రజ్ఞులందరు గమనించవలెను. ప్రభుత్వమువలన సర్వకాలసర్వావస్థలందును ప్రపంచమున కుపయోగమని మన మంగీకరించినను ప్రభువుల వలన నొక్కొకప్పుడు దేశోపద్రవము కలుగునని చెప్పక తప్పదు. ఏయుద్దేశముతో ప్రభుత్వము ప్రపంచమునకు మూలాధారమని చెప్పుచున్నామో ఆయుద్దేశము నెరవేర్పుట యందు ప్రభువులు బలహీనులై యుండవచ్చును. ప్రభుత్వమునుండి మన మాశించు ప్రయోజన మొక్కొకప్పుడు ప్రభువులవలన కలుగకుండవచ్చును. అట్టి ప్రభువులు ప్రభుత్వస్థానము నలంకరించుట కర్హులుగారు. ప్రభువులుకూడ మనుష్యమాత్రులగుటచేత సామాన్యమనుష్యులందుండు దుర్గుణములు వారియందుకూడ కనబడుచున్నది. ఇదియే వారి యయోగ్యతకు కారణము. ప్రభువు లట్లుండినపుడు వారిని తొలగించి మరొక్కరిని ప్రభువులుగ జేసుకొనుటలో దోషముకలదా? ప్రభువులు మారినంతమాత్రమున ప్రభుత్వమునకు వినాశము కలిగెనని చెప్పుట యుక్తముకాదు. ప్రభుత్వమును శాశ్వతముగ నుంచుటకొరకే యిట్టిమార్పులప్పుడప్పు డావశ్యకములగుచున్నవి.

కామందకు డీభేదమును స్పష్టముగ వివరించియుండకపోయినను ఎట్టిరాజులవలన ప్రజలకు మేలుకలుగునో అనేకచోటచోట వివరించియుండుటచే దీనిని (ఈభేదమును) అతడు గ్రహించెనని చెప్పవలసి యున్నది. రాజు వృద్ధాభిసమ్మతుడుగను ధార్మికుడుగను న్యాయప్రవృత్తుడుగను శాస్త్రనిశ్చితమగు వినయము కలవాడుగను ఇంద్రియముల జయించినవాడుగను ఆచారసంపన్నుడుగనుండవలెను. అప్పుడే ప్రపంచమున కతడు యోగక్షేమసాధకుడగుచున్నాడు; లేనియెడల ప్రపంచమునకు ధ్వంసకారియగును. దండనాధికార మతని కున్నను యుక్తదండనమే ప్రశంసనీయము గాని అతితీక్ష్ణమును అతిమృదువును అగుదండనము గర్హితము. పైలక్షణము లున్నవాడే దండనమును యుక్తముగ ప్రయోగింపగలవాడగును.

నీతిసారములోని కొన్నిభాగముల ప్రస్తుత ప్రశంసలని ప్రస్తుతకాలపుపండితు లనుకొనవచ్చును. ఇంద్రియజయము, ఆచారవ్యవస్థాపనము సామ్యానుజీవివృత్తము లోనగునవి యిట్టి వనియే వారిఅభిప్రాయము కాని అధికారమునకును అధికారికిని గల భేదమును గ్రహించినవా రిట్లూహించజాలరు అధికారి తనయధికారమును దుర్వినియోగము చేయకుండుటకై మనవారు కల్పించిన సాధనములు ఇంద్రియజయాదులు. ఈవిషయమునసే ఇప్పటికాలపు రాజ్యాంగవిధానములకును అప్పటివాటికిని వ్యత్యాసము కనుపించుచున్నది.

దీనాలాపము

పాముక్తి సత్యనారాయణశాస్త్రిగారు

శా. అంధప్రక్రియనుండి యీభువి నవిద్యం జిక్కి నిన్నామము సం
బంధంబెట్టియుఁ దోఁచ దాత్మగతిఁ బోవం బాపపుణ్యమ్ములన్
సంధించం గలవంచు భీతిలుదు భాస్వత్తేజ! దీనాళికిం
బంధుం డన్న యశంబు నిల్పుకొనవా? పాలింపవా? ఈశ్వరా!

మ. వెలుఁగుల్ జిమ్ముదు నీదురూపదియు ఠీవిన్ సర్వసర్వంసహా
తలమం దన్నిట నన్నిరూపుల ననంతప్రజ్ఞవై వారు, కే
వలమోక్షేచ్ఛులు గాక చూడఁగన నెవ్వం డోపఁడం చిట్లు ప్రా
బలుకున్ వ్యక్తుఁడు నిన్నుఁ జూచు టెటులో! పాపుండ నే నీశ్వరా!

ఉ. పుట్టినదాది నిష్ఠలఁప బుద్ధి యొకింతయుఁ గల్గకుండె నె
ట్టెట్టులొ పాపకార్యముల నీతను పూరక వ్యర్థపుచ్చితి
న్పట్టున నీపదాంబురుహబంధరమానుఁడ నౌదునన్న నా
దెట్టిభవంబొ కాని మతి కేమియుఁ దోఁచక యుందు నీశ్వరా!

శా. మాయాబంధనిబద్ధమై పిదప విన్యాంతావస్థసంకీర్ణమౌ
కాయంబున్న తమోనికాయ్యమున దుష్కార్యాదులంజిక్కి ని
శ్రేయఃపూరిత లోకనామనగరిం జేకైన నాయాత్మకో
నా! యేరీతిగనైనఁ గాంచఁగఁ ద్వదీయాకార మోయీశ్వరా!

శా. చిత్తస్థైర్యములేక నెల్లపుడునుం జింతారతిం జిక్కుచు
న్మత్తుండై నిటఁ దన్న వాక్కులను సంభావించి యోకొంటి నా
యత్తంబై తిని కష్టనష్టములకే నష్టుండనై పోతి సం
పత్తుంగోర భవత్కృపామృతము నాపైఁ జల్లవే! యీశ్వరా!

శా. క్రోధం బెన్నఁ డొసర్చు పెంపొనరఁగ, సంతోషించఁగా భూతసం
దోహమ్ము ల్మనుఁబోల నెంచి తెద, నెందు న్మత్సరక్రోధమో
హాహంకారము లుజ్జగించితిని విద్యావాదులం గొల్చి దీ
నోఽహమ్మంటిని కావుమంటి నినుఁ గుర్యాలింపవే యీశ్వరా!

ఉ. కోటి భవంబులెత్తి నినుఁ గొల్వఁగ నేరక మత్తవృత్తిలో
గాటవిలోఁ జరించు మృగాదులకీతి నఘప్రచారము
ల్వాటిలఁ జేసి తన్మయత బాగును నోగు నెఱుంగలేని నా
చాటుల నే.. నేతువా! విశంకలన త్త్వ ముక్తి నీశ్వరా!

విన్నపము

పామర్తి సత్యనారాయణశాస్త్రిగారు

అంధప్రక్రియనుండి నీభువి నవిద్యం జిక్కి నిన్గాంప సం
బంధంబెట్టియుఁ దోఁచ దాత్మగతిఁ బోవం బాపరూపమ్ములన్
సంధింపం గలనంచు ఁ జిత్తులఁదు ధాన్యక్షేత్ర! దీనాళికిం
బంధుం డన్న యశంబు నిల్పుకొనవా? పాలింపవా? ఈశ్వరా!

మ. వెలుఁగుల్ చిమ్మెడు నీదురూ పదియు దీర్ఘ సర్వసర్వంసహా
తలమం దన్నిట నన్నిరూపుల ననంతప్రజ్ఞులై వారు, కే
వలమో తత్త్వజ్ఞులు గాక దాసుఁగన నెవ్వం డోపెడుం జిట్లు ప్రాఁ
బలుకుల్ వ్యాఖ్యలు నిన్నుఁ జూచుటెటులో! పావనుఁడ వీశ్వరా!

ఉ. పుట్టినదాది నీ స్మరణ బుద్ధి యొకింతయుఁ గల్గకుండ నె
ట్టెట్టులొ పాపకార్యముల నీతను వూరక వ్యర్థపుచ్చితి
న్పట్టున నీపదాంబురుహబంధురమానుష నాదునన్న నా
కెట్టిభవంబు కాని మఱి కేమియుఁ దోఁచక యుంటి నీశ్వరా!

శా. మాయాబంధనిబద్ధమై పిడప విణ్మాంసాస్థిసంకీర్ణమౌ
కాయంబన్న తమోనికాయమున దుష్కర్మాదులం జిక్కి ని
శ్శ్రేయఃపూరిత లోకనామనగరిం జేరైన నాకూర్మికో
నా! యేరీతిఁ గనైనఁ గాంచఁగఁ ద్వదీయాకార మోయీశ్వరా!

శా. చిత్తస్థైర్యములేక నెల్లపుడునుం సంసారతిం జిక్కు చు
న్మత్తుండౌ నితఁ డన్న వాక్కులని సంభావించి యూఁకొంటి నా
యుత్తంబై తిని కష్టనష్టములకే నష్టంపనై పోతి సం
పత్తుంగోర భవత్కృపామృతము నాపైఁ జల్లవే యీశ్వరా!

శా. ద్రోహం బెన్నఁ డొనర్చు దొప్పటుఁగ, సంతోషించగా భూతసం
దోహమ్ము న్ననుఁబోలె నెంచి తెద, నెందు న్మత్సరక్రోధమో
హాహంకారము లుజ్జగించితిని విద్యావాదులం గోల్చి దీ
నోఽహమ్మంటిని కావుమంటి నినుఁ గుయ్యాలింపవే యీశ్వరా!

ఉ. కోటి భవంబులెత్తి నినుఁ గొల్వఁగనేరక మత్తవృత్తిలోఁ
గాటవిలోఁ జరించుచు మృగాదులరీతి ననుపచారము
ల్నాటిలఁ జేసి తన్మయత భాగును నోఁగు నెఱుంగలేని వా
చాటుల నేఁ జేతువా! విశంకటలనత్త్వ నుతిశక్తి నీశ్వరా!

భూతత్త్వశాస్త్రము

ఆచార్య [illegible] పార్వతీశం గారు, యమ్. ఏ., బి. యస్. సి.

(గత సంచిక శేషము)

నిమ్నోన్నతముల మార్పులు

ప్రస్తుతము మనము చూచుచున్న శిలావరణ మెల్ల కాలములం దొకేరీతి నుండక నిమ్నప్రదేశము లున్నతములుగను, నున్నతప్రదేశములు నిమ్నములుగను మారుచుండును. స్విట్జర్లాండు దేశమునం దొక పురాతనపు [illegible] పట్టణము యొక్క శిథిలము ప్రస్తుతము నీటిలో మునుగుచుండుటయు; రోమకాలపు [illegible] భూమిపైనుండిన యవశేషములు ప్రస్తుతము భూమిలో [illegible] నేర్పడియుండుటయు, [illegible] సముద్రపుటొడ్డునందు [illegible] ఏర్పడిన [illegible] ప్రస్తుతము సముద్రమట్టమునకు 1800 అడుగుల ఎత్తున గాన్పించుటయు భూమి క్రుంగి లేచుటకు స్పష్టమైన నిదర్శనములు. భూమి పై [illegible] కొన్ని కలవు. గ్రీసు దేశమునకు దక్షిణమునందు 'క్రీటు' అనుదీవి [illegible] ప్రస్తుతము సముద్రమట్టమునకు చాల [illegible], [illegible] ప్రస్తుత మెత్తుగా సముద్రమునకు [illegible] నుండుటయు, సముద్రపుగవ్వల శిలాజములు [illegible] దేశమునందును [illegible] దేశమునందును కొన్ని [illegible] పర్వతములందు గాన్పించుటయు చూచుచున్నాము.

జలము


భూమియందుండు జలము కొంత ఘనపదార్థముగను, కొంత ద్రవపదార్థముగను, కొంత వాయుపదార్థముగను నున్నది. సముద్రములనుండియు, నదులనుండియు [illegible] జలము [illegible] గాని [illegible] గాని [illegible]రూపమున [illegible] గాని మేఘరూపమున [illegible] వాయు[illegible] భాగములందున్న శీతలవాయువులచే చల్లబడి భూమిపై వర్షముగా [illegible] మంచుగా [illegible]. ఒకొక్కచో [illegible] ఘనపదార్థముగ [illegible] పొందినపుడు ద్రవరూపమైన వర్షముగా కరియక [illegible]; ఇట్టి మంచు ఎక్కువ [illegible] పర్వతములం [illegible] వసించుచుండును. ఐరోపాఖండ మందు "ఆల్ప్సు" (Alps) పర్వతములయందును, మనదేశమునందు హిమాలయపర్వతములందును కొంతయెత్తున ఎల్లప్పుడు మంచుండును. ఎల్లకాలములందు మంచు కరుగక [illegible] హిమరేఖ యని వ్యవహరించుచున్నారు. ఈయెత్తుపై కొన్ని పర్వతములమీద ఎల్లపుడు మంచు కరుగక యుండును. హిమాలయపర్వతములయొక్క హిమరేఖ దక్షిణమున 16 వేలయడుగుల ఎత్తుగా నున్నది. దీనిపైన ఎల్లప్పుడు మంచు కరుగక యుండును. ఇదివరలో నదులకు వర్షజల మొక్కటియు ఆధారమని చెప్పియుంటిమి. కాని పర్వతశృంగముల యందు హిమరేఖపైనున్న మంచు సూర్యరశ్మిచే కరిగి నీరై వేసవికాలములందు నదుల [illegible] పోషించుచున్నది.

నదులు

పర్వతములయొక్కయు నున్నతప్రదేశములయొక్కయు శిఖరములమీద [illegible] ప్రక్కలనుండి [illegible] చిన్నచిన్న ప్రవాహములుగా ప్రవహించి రానురాను గలిసి పెద్దవై మరల [illegible] కలిసికొని పెద్ద వాగులుగను నదులుగను ఏర్పడుచుండును. ఇట్టినదులు

పెక్కువేలమైళ్లు పల్లమునందుగల సముద్రప్రదేశములందు ప్రవహించి మార్గమధ్యమున ఏదేని కొండచే గాని లేక మిట్టప్రదేశముచే గాని నిరోధింపబడినపుడు పాయలై క్రొత్తలోయలు చేర్చుకొని పెక్కుశాఖలు గలదై యనేకవేల చదరపుమైళ్ల ప్రదేశమును నదిపువ్వు రూపమున బహుముఖమునై సముద్రమును ప్రవేశించును. సముద్రమునందుగూడ బహుదూరము నదులు తమ ప్రవాహమునకు పైనుండి తీసికొనివచ్చిన బురదను, ఇసుకను, గులకరాళ్లను, శిలాదళములను, త్రిభుజాకార ప్రదేశముగ (డెల్టా) నదీముఖమున ఏర్పడి బహుముఖములుగా జేయుచున్నవి. గోదావరి, కృష్ణా కావేరి డెల్టాలను జూచిన వారి కిద్యెట విదితమే. నదులు పర్వతప్రదేశములనుండియు, నది ప్రవహించు ప్రదేశములనుండియు భూమి పదార్థమును త్రవ్వుకొనివచ్చి యడుగుభాగముగా దిగువ భాగములందు చేర్చుచుండుట సహజముగా నున్నది. నదులొకానొకప్పుడు వర్షాధిక్యముచేగాని, మరికొన్ని యితరకారణములచేగాని విశేషజలపూరితములై పొంగి పొరలి యుభయపార్శ్వములుగల తీరముల నతిక్రమించి పరిసరప్రదేశముల నన్నిటిని జలమయముచేయుటయు పిమ్మట కొంతకాలమునకు పూర్వస్థితికి జలము పాఱించి పట్టు దొరుండుటయుననే పొరపొరలుగా నాప్రదేశమునందియు గప్పివేయుటయు దటస్థించుచున్నది. ఇట్టుల భూమిపై బురదయు రేణుపదార్థము లాయాప్రదేశములను మిక్కిలి ఫలవంతములుగా జేయుచున్నవి. ఈ ఉత్తరహిందూస్థానమునందు గల గంగా, సింధు, బ్రహ్మపుత్రా నదులు నుత్తరహిందూస్థానప్రదేశముల నాలమట్టుకు వీటులు లైనుండి తెచ్చినపదార్థముచేతనే ఫలవంతముగా జేయుచున్నవి. మరియు నదులు మార్గమధ్యమున ప్రక్కలనుండి పొంత్తైనప్రదేశములనుండి వచ్చినవానులచే చేర్చబడినట్లు నదులు తమలో కలియుటచే వృద్ధిగాంచుచున్నవి. నదులు ప్రవహించుదిశలబట్టి యాయాదేశములయొక్క నిమ్నోన్నతముల సాధారణముగా చెప్పవచ్చును. వేగముగా ప్రవహించు నదులయందొకమహాశక్తి గలదు. నదీప్రవాహమునందు గలపదార్థశకలములు ప్రవాహవేగమును బొంది మిక్కిలి లోతైన లోయలు త్రవ్వగలశక్తిగలిగి యున్నవి. నదులు త్రవ్వు గలిగినందువలనను నదులు లోయలలో లోతుగా త్రవ్వి పిమ్మట ప్రక్కలకు త్రవ్వుట ప్రారంభించును. అందుచే నదుల గమనము కొంతకాలమునకు మిక్కిలి వక్రముగును లక్షింపబడుచున్నది. నదులయొరయుటచే పర్వతములు గూడ రెండుగా చీల్చబడి యగాధమైనలోయలు గలవై యుండుట సంభవించుచున్నది. గంగా బ్రహ్మపుత్రా నదులు హిమవత్పర్వతములకు నుత్తరమున జనించినను క్రమక్రమముగా [illegible] మైళ్లపొడవుగల హిమవత్పర్వతముల మధ్యనుండి లోయలు చేర్చుకొని దక్షిణమునకు ప్రవహించుచున్నవి. నదులయొక్క శక్తి వర్ణనాతీతము గదా!

ప్రపంచమునందున్న మిక్కిలి యున్నతపర్వతశృంగములందు హిమశిఖలై తెల్లగను మంచుపడి యుండునని చెప్పుకొని యుంటిమి. ధ్రువప్రదేశములందు గూడ మంచు చల్లకాలములందు దట్టముగా బడుటచే పర్వతములవలె మంచు పెద్దరాశిగా చేర్చుచున్నది. ఉష్ణదేశవాసులగుమనకు మంచుపడియుండుటయన నేమి యో తెలియదు. మంచు తెల్లనిపిండివలె గాని మరియు నదీ గాని యుండుపదార్థము. ఇట్టిపదార్థము భూమిపై నొత్తుగాబడి పలుపుగా మెత్తగా నుండును. చలిదేశములందు జను లిట్టిపలుపుల పై నడచుచుండుట యలవాటు. ఒకానొకప్పు డీమెత్తనిమంచుపలుపులు గట్టిగా గడ్డకట్టుటచే మిక్కిలి నున్నవై పనిముట్లు ప్రమాదకరముగా నుండును. ఇట్టుల గడ్డకట్టినమంచు ధ్రువములందును నున్నతపర్వతశృంగములందును పెద్దరాసులుగా చేర్చడి తనభారముచే నైన యొత్తుడుములచే క్రిందికి మెల్లమెల్లగా ప్రాకుటయు దటస్థించును. ఇట్టులనుండి కన్నులకు దృశ్యాదృశ్యముగ నత్యల్పగతితో ప్రవహించు మంచుపలుపులను మంచునదులు అని శాస్త్రజ్ఞులు వ్యవహరించుచున్నారు. ఈ ఉత్తరధ్రువ ప్రాంతములందుండు 'గ్రీను లండు'యందును (Green land) 'ఆల్ప్సు' పర్వతశృంగములందును నిట్టిమంచునదులు మెండుకొని గానబడును. ఐసులండు, గ్రీనులండు, మొదలుగాగల ధ్రువప్రాంతప్రదేశములందు గలమంచుకొండలు సముద్రతీరమున కంటియుండుటచే మిక్కిలి పెద్దవియగు పెద్దకొండలొయనుపట్లుండు మంచుఖండములను సముద్రములోనికి జారవిడుచుచుండును.




కోశము, శిలావరణము, వాతావరణమును జూడవచ్చును. భూమధ్యరేఖ సమీపమున భూమి యుబ్బినట్లును, ధ్రువము సమీపమున, క్రుంగినట్లును కన్పించుచున్నది. భూమి ననుసరించుకొని పైనుండు వాతావరణముకూడ నదేరీతి భూమధ్యరేఖాప్రాంతమున నుబ్బియు ధ్రువప్రాంతమున లోనికి క్రుంగుటయు

వంపుకొండనుండి బ్రద్దలై విడిబడి సముద్రమున తేలు మంచుఖండములు కన్పించును.

ఇట్టివి నీటికంటె తేలికయగుటచే సముద్రమునబడి కొట్టుకొని పోవుటయు నప్పుడప్పుడు ఓడలను తాకిన పెనుప్రమాదములు సంభవించుచుండును. ఇటులనే ముప్రఖ్యాతిగాంచిన ఓడయొక్క సంఘర్షణముచేతనే కొలదికాలము క్రిందట టైటానిక్ అను మహానౌక బ్రద్దలై మునిగి జననష్టమునకు కారణ మయ్యెను.

వాతావరణము

వాతావరణము శిలావరణము జలావరణము పైకి నును మిక్కుటముగ వ్యాపించియుండును. వాతావరణము కూడ భూమియొక్క భాగముగనే శాస్త్రజ్ఞులు పరిగణించుచున్నారు. వాతావరణమునకును భూమికిని మిక్కిలి దగ్గఱ సంబంధము కలదు. భూమినుండి పైకి పోవుపోవు గాలియొక్క సాంద్రత క్రమక్రమముగా క్షీణించుచున్నది. భూమి దినమొకసారి యిరువదినాలుగుగంటలలో దిరుగుటయు దానిచే రాత్రింబగళ్లు కలుగుటయు పిల్లలకు తెలిసినవిషయమే. భూమి



పై నున్న పటములో భూగర్భలోహ

ఈ ఉత్తరదక్షిణధ్రువముల మధ్యనుండు నిరుసునుబట్టి జరిభ్రమించుచుండ భూమధ్యరేఖయొక్క యిరుపార్శ్వములం దుండు ప్రదేశము ఉబ్బుటయు ధ్రువప్రాంతప్రదేశములలోనికి క్రుంగుటయు గలిగినవని బుద్ధిమంతులూహించుచున్నారు. అందుచే భూమధ్యరేఖమీద నుండు నొకప్రదేశమునుండి రెండవదైన భూమధ్యబిందువునుండి యొకదబ్బనమును గ్రుచ్చినయెడల నది భూమియొక్క ధ్రువమధ్యములనున్న యిరుసుకంటె 26 మైళ్లు పెద్దదిగా నుండును. భూమికిని వాతావరణమునకును గలసన్నిహిత సంబంధముచే వాతావరణము గూడ భూమితో పాటు యిరువదినాలుగు గంటలలో ప్రదక్షిణము చేయుచుండును. ఈకారణమువలనే భూమధ్యరేఖయొక్క ప్రాంతప్రదేశములందు వాయువాకాశములోని కెక్కుడు ఎత్తునకు వ్యాపించుటయు క్రమక్రమముగా ధ్రువప్రాంతములకు బోవుచోను గాలియొక్క యూర్ధ్వవ్యాపనము తగ్గుటయు గలుగుచున్నది. ఉన్నప్రదేశమునందు నీరు పల్లమునకు పారునట్లు భూమధ్యరేఖాప్రాంతముల నూర్ధ్వమునందుగాలి మిక్కిలి దట్టముగా వ్యాపించియుండుటచే ధ్రువప్రాంతములకు దిగుచుండును. వాయువు ఘనపదార్థముకంటెను, ద్రవపదార్థముకంటెను మిక్కిలి తేలికగా నుండుటచే సులభముగా నిటునటు కదలిపోవు స్వభావముగలదై యున్నది. మఱియు భూమధ్యరేఖా పరిసరప్రదేశములందు సూర్యుని వేడి మిక్కుటముగా నుండి ధ్రువముల పైభాగమున వేడి చాల తగ్గుచుండును. అధోభాగమునందుగాలి వేడిచే పల్చనై తేలికయగుటచే నూర్ధ్వమునకు పోయియు నట్టియుష్ణ ధ్రువప్రాంతములనుండి సాంద్రమై శీ

వాయువులు భూమధ్యరేఖకై ప్రతిసంవత్సరభాగములు, ప్రవరించుచుండును. వాయువులు పైన తెల్పినరీతిని భూమధ్యరేఖనుండి ధ్రువములకై ప్రవర్తించుచును, ధ్రువములనుండి భూమధ్యరేఖకభిముఖముగను వీచుచుండును, నితరకారణములచే గాలులు స్థిరపక్షిణములకు మాత్రము లేదా భిన్నమైనదిశలకు వీచుచు తటస్థించుచున్నది. భూమియొక్క యాత్మప్రదక్షిణము వాయుప్రచారముయొక్క దిశలను, భూమధ్యరేఖకుండా ఆప్రదేశవాయువులను గలమారము ననుసరించి మారుచుండును. వాయువుయొక్క మార్గమధ్యమున గలుగుపర్వతములు మున్నగు నిరోధములుగూడ వాయువులయొక్క దిశలను నిర్ణయించుచుండును. ఆయాప్రదేశములందుగల వాయుప్రచారమునకు 'వాణిజ్యవాయువు (Trade winds) లనియు,' 'ఋతుపవనము' (Monsoons) లనియు నామమిడి యున్నారు. వాయుప్రచారము ఆకాశమునందుండు మేఘముల నాయాప్రదేశములకు గొంపోవును గాన వందందు బహువర్షపాతమునకు నవియెల్లయు సహాయకారులు.

ఊటలు

వర్షజలము భూమికి సమీపమున లభ్యమగు నూటలకు కాధారముగనున్నది. మఱియు గొంతనీరు మిక్కిలి లోతుప్రదేశములకు బోయి భూమియొక్క పొరలమధ్యమున ప్రవాహరూపమున వ్యాపించుచున్నది. భూశిలలు పొరలుపొరలుగా నేర్పడియుండుట మనమెఱుగుదుము. శిలలయొక్క ప్రకృతి ననుసరించి కొన్ని శిలలు నీరింకుటకు గనువనియు, మఱికొన్ని అట్లు నుట కనువుగానివియునై యున్నవి. తెగడితేలల పొరలలోనుండి నీరింకుట సాధ్యముగాదు. సున్నపురాలు, యిసుకరాలు మొదలైన శిలలలో నీరింకుటలభ్యముగా నుండును. వర్షజలము భూమిలోనికి నీరింకుశిలలపొరలలోనుండి ప్రవహించి నీరింకని శిలలపొరల జేరి యచటనిలుచును. ఇట్టినీరు వర్షకాలమునందు వృద్ధియై పైకి వచ్చును. మనము సాధారణముగా ప్రత్యేకస్థలములో లభ్యమగునీరిట్టిదనే. వర్షకాలమందు నీరునూతులందు వృద్ధియగుటయు గాంచుచున్నాము. నీరుచొరనిశిల లోయగల భూప్రదేశము క్రింద సమీపమునను నొక్కొకచో దూరమునను నుండుట తటస్థించును. ఇట్టిరూపమువే ననుటలు కొన్ని గుణ్యజలోతులుగను కొన్ని దిమ్మయా లో కొండ గ ను ప్ర వ్వ వ ల వి యుం డు ను. ఇట్టియూటలు మామూలుగా మనకొండలలో ప్రవృత్తిగొనుచవియై యున్నవి. కొంతనీరు లోయమార్గములలో భూమిక్రిందనుండు పొరలలోనికి ప్రవహించి వీటికి శ్రేష్ఠముగాని శిలల పొరలమధ్యమున ప్రవేశించి నిలిచినచో నతియాశీతలమగు గొట్టముల దింపుటచే శాశ్వతమైన జలధారగా లభించుచున్నది. ఇట్టిది సాధారణముగా నైలస్టిమనల సమీపమునందు గలవు. ఇట్టి జలధారలకు నీరుచొరనిశిలల పొరలమధ్యనుండుజల మాధారమై యున్నది. ఇట్టినీటికి భూప్రదేశముల బహువర్ష మాధారమని చెప్పుకొని యుంటిమి. ఇట్టిజలమున కాధారమగుబహువనుభూప్రదేశముల యొక్కయెత్తు ననుసరించి మనము దింపు గొట్టములనుండి నీరు పైకెగయుటయు దటస్థించుచుండును, ఒక్కొకచో జలధారలయొక్క నీరు భూమి మట్టమునకు పైగా ప్రవహించుటకూడ నిట్టి పరిస్థితులచే కలుగుచున్నది. ఇట్టిజలధారను పాతాళగంగయని కూడ వ్యవహరింతురు. ఒక్కొకచో మనము గొట్టముల దింపనక్కరలేకయే యుట్టి యుష్ణశిలాంతర్గత వర్షజలము సహజధారలుగా భూమియొక్క శిలలనుండి ప్రవహించుటయు మనము గాంచుచున్నాము. ఇట్టివి సింహాచలము నందు నింకనితర ప్రదేశములందును గానవగును.

జలపాతములు

కొన్ని నదులు గట్టి రాతి ప్రదేశముపై లోయల నేర్పరచుకొని కొంతదూరము ప్రవహించి యొకానొకచో మార్గమధ్యమున గట్టిరాతిక్రిందగల మెత్తని రాళ్లపై బడిపోవును. క్రింది వాటిని కాలక్రమమున కరిగించి మిక్కిలి లోతుగా జేసి మహాజలపాతముల నేర్పరచుచున్నవి. ఇట్టి జలసంపాతము లమెరికా యాఫ్రికా దేశములందును హిందూదేశమునందును గలవు. 'నయాగ్రా, గార్సొప్పా' మహాజలపాతముల నెరయుదురు. ఈజలపాతములు మానవునకు గొప్పయంత్రముల సాధించుటకు సాధనభూతములై యొప్పుచున్నవి. మఱియు నియ్యవి ప్రకృతియొక్క సౌందర్యమును బయల్పఱచు

క్కయినందున త్రిప్పి నాటుచుండుటచే, పిక్కటి పర్వ సేయుదురు.

ఫలవంతమగు నేలలు


నల్లరేగడి ప్రదేశములుగాని, నల్లనైన యిసుక యొడ్డారములుగాని సస్యోపయోగము కెంతమాత్రము గావు. భూమిపై మృత్తికపదార్థము కొంతవఱకుబడి యుండినఁగాని సస్యముల కుపయుక్తములు గావు. భూమిక్రిందఁ గొన్ని యంగుళములకు లోఁబడిన నల్లమట్టి మృత్తికపదార్థము వ్యాపించకుండు కారణములఁ జూపించెదము. ఇట్టి కారణములలో నదు లగ్రస్థానము నలంకరించుచున్నవి. పైనుండెడువర్షము నదీజలములు శిఖాజన్యస్థానములైన యున్నతప్రదేశములయొక్క పదార్థములను సంగ్రహించి దిగువప్రదేశములందుఁ బెట్టుచున్నవి. మఱియు గాలి యందుగల ధూళికణములు దానియొక్క వేగముచేతను, సంఘట్టనముచేతను దాము పీనమధ్యములందుఁ గల కొండలమీఁదను నితరప్రదేశములమీఁదను బదార్థ జాలమును చేర్చి యొకచోట నున్నప్రదేశములను దిబ్బలుగా నొనర్చుచుండును. మఱియు బయలు భూమియందు సూర్యరశ్మి సోకినప్పుడు పదార్థములు వ్యాప్తమగుటయు రాత్రులందు సూర్యరశ్మి లేక శైత్యమధికమగుటచే పదార్థములయొక్క సంకోచము నగుటయు నిట్టిమార్పులు పరంపరగా నెల్లప్పుడుఁ గల్గుటచే భూమి బ్రద్దలగుటయుఁ దటస్థించు చున్నది. భూగోళము క్రమక్రమముగాఁ జల్లారుచుండుట చే బీటలువారుటయుఁ గూడఁ దటస్థించుచున్నది. ఇట్టి బీటలందు నీరు ప్రవేశించుటయు శీతకాలమునం దట్టినీరు ఘనీభవించి యుండుటయు, దట్టమందుదానియొక్క పరిమాణము నెక్కువ యగుటచే బాహ్యప్రదేశములు చెదరి యగుటయుఁ దటస్థించుచున్నది. దానంజేసి నల్లని శిలలచే నేర్పడిన కొండప్రదేశములపై పదార్థము బీటలువారి శిథిలమై క్రమక్రమముగా మృత్తిక సస్యోపయోగమగును. నున్నచేయఁబడి నల్లనైన నూతనకొండలపై వృక్ష జాలము మొలచుచుండుటయుఁ గొంతకాలమునకు బీటలు వారి నల్ల శిథిలమై యున్నయెడల మృత్తికపదార్థము చేరుటయు పక్షులు మొదలగువానిచే బడిన బీజములు నాటుకొని వృక్షములగుటయు నగును

మూచుచున్నారము. మఱియు 'కర్బనికామ్లము' (Carbonic Acid) 'గంధకికామ్లము' (Sulphuric Acid) మొదలైన వర్షోదకమునకు ప్రాపకములుగల నీరు శిలోద్భవ పదార్థములతోఁ జేర్పడు బీటలలోనికి జొచ్చి పర్వతాగ్రములతోఁ గలిసి వానిఁ ద్రోయించి శిథిలముచేసి భిన్నపదార్థములఁ బుట్టించును. ఇందుచేఁ గూడ భూమియొక్క యుపరిప్రదేశములు మృత్తికసస్యోపయోగములగు నేలలుగా మారును. ఒక్కొకచో వృక్షపదార్థములు భూమిపైఁ బడి క్రుళ్లి మృత్తికపదార్థముగా నేలను గప్పుచున్నవి. వృక్షములు లోకమునకు మృత్తికపదార్థము మార్పుచేసి కొన్ని కీటకములయొక్క క్రిమి భూమిలోఁ బ్రవేశించి భూమిని గుల్ల చేయుటయు దానంజేసి భూమియొక్క లోతుప్రదేశములుగూడ శిథిలమై ఫలవత (fertility) పొందియుండుటయుఁ దటస్థించుచున్నది. కొన్నిచోట్ల నదీప్రవాహములు పొంగిపొరలి తీరముల నతిక్రమించి మిక్కిలి వేగముతో నటునిటు వ్యాపించునప్పుడు గలపదార్థములు నేలపై బడనుటయుఁ దటస్థించుచున్నది. అదియునుగాక శిథిలమగుశిలల ననుసరించి భూమిపై పొరపడెడుపదార్థము నిర్ణయింపఁబడును. భూమిపై నున్న మృత్తికపదార్థములయొక్క స్వభావము ననుసరించికూడ ఫలవత యేర్పడుచున్నది. సున్నపురాళ్లుగల నేల లంతఫలవంతమైన ప్రదేశములు కావు. వీనియందు సస్యోపయోగము పదార్థములు సులభముగా లభ్యములు గాకేరవు. మఱియు నట్టి నేలల నున్నట్టి మిక్కిలికష్టము. ఇసుకరాళ్ల శిథిలమై భూమి నిసుకచే గప్పినచో నేర్పడు నిసుకనేలలుగూడ నంతఫలవంతములు కాకేరవు. ఒక్కొకచో నిసుకదిబ్బలలనుండి గాలియొత్తిడిగాని సముద్రములనుండి తరంగములచేగాని భూమిపై వ్యాపించి నిండి దట్టముచేసి ఫలవంతముగాఁ జేయవచ్చును. ఇంకను కొన్ని నేలలు లేకకాయట్టి గప్పబడియుండుటచే మిక్కిలి ఫలవంతములయ్యు సస్యములు వేరులు నేలలోనికి జొచ్చుటకు సులభసాధ్యములు గావు. ఇసుకనేలల యందున్నటకు సులభసాధ్యములయ్యు ఆహారపదార్థములు సస్యముల కనుపయుక్తస్థితిలోఁ గలిసి యుండుటచేతనే నంతగా సస్యోపయోగములు కావు. చెఱువు మొదలు కొన్నిట ముమ్మగాఁగల యుద్భిజ్జపదార్థములచే గప్పబడిన నేలలు

కూడ వంకరభాగాయనములు గావు. మిక్కిలి శిలలందు పైన నేలయొక్క స్వభావ మెట్లుండునదనిన కొంచెము మట్టితో కలిసిన సేంద్రియ పదార్థములును మిశ్రమము యుండునట్టిది. కొన్ని నేలలందు మందముగను లేకుండ విరిగిపడిన ముక్కలు చిన్న చిన్న శిలారజము భూమిపై పట్టుముగా వ్యాపించి దానిని పలచాయనముగా నేయుచున్నది.

పొరలుగల శిలలు

మొట్టమొదట భూమి యున్నప్పుడు వేడిగా నుండు పై భాగమున ఘనీభవించినదనియు నట్టి పదార్థము మూలపదార్థమనియు నా పదార్థముచే నేర్పడిన శిలలు మూలశిలలనియు వ్యవహరించుచున్నారు. నేటికిని భూగర్భమునుండి యగ్నిపర్వతము ద్వారమున వెలువడు మూలపదార్థము ఘనీభవించి యేర్పడిన శిలలను కూడ 'మూలశిలలని' వ్యవహరించుచున్నారు. కొందరు వీనికి 'యాగ్నేయశిల'లనియు 'పొరలులేని శిల'లనియు వ్యవహరించుచున్నారు. ఈశిలలు భూమిపై పొరలుపొరలుగా నుండక ఒకే రాశిగనే యేర్పడును. ఒక్కొకచో అగ్నిపర్వతమునుండి వెలువడిన ద్రవ పదార్థము భూమిపై పెద్ద ప్రవాహముగనే వ్యాపించి పలకలువలె యేర్పడుటయు కూడ కలదు. ఇట్టి మూలశిలయొక్క స్వభావ మెట్టిదనగా అట్టి యగ్నిపర్వతమునుండి వెలువడు ఉష్ణము ననుసరించియు నటుల వెలువడిన ద్రవపదార్థము ఘనీభవించి స్ఫటికాకృతిని పొందుటకు గల యవకాశమును బట్టియు నిర్ణీతమగును. ఇట్టి మూలశిలల శైథిల్యమువలననైన శిథిలత నొంది భూమిపై పొరలుపొరలుగా నేర్పడిన శిలలుగా బరిణమించినచో నవి 'పొరలుగలశిలలు'ని వ్యవహరింపబడుచున్నవి. వీనినిగూర్చి యుండును వివరముగా నాలోచింపవలసియుండును. పొరలుగలశిలలు మూలపదార్థముల సముద్రముచేగాని నదులచేగాని వాయువుచేగాని మంచుచేగాని శిథిలమైనవానివల తెచ్చికొనబడిన పదార్థమునే పైన జరుగుటవలన సమ్మేళనము నొంది పొరలుగలశిలలుగా నేర్పడును. ఇట్టిశిలలు ప్రకృతి శిథిలములైన



ఇటు పొరలశిలలు గాలి, నీరు, మంచుచే శిథిలమై భూమిపై నేలగా నేర్పడుట. ఇటులనే సముద్రముచే కూడ ప్రభ్రష్టమై శిథిలమగును.

పదార్థముల పరిస్థితుల ననుసరించి వేఱువేఱుగా నుండును. మూలశిలలు పెద్దపెద్ద గుండ్రనిగులకరాళ్ళుగా వేగముగా ప్రవహించునట్టి ప్రవాహములచే గాని సముద్ర



లోయచే బయలుపడిన అడుగుపొర శిలలు

తరంగములచేగాని కొట్టుకొనిపోబడి పొరలుపొరలుగా గ్రిందు బయలుపడినచోటుల కొంతకాలమునకు దగ్గపదార్థము మీదిపొర కలిసి ఇసుకగా నేర్పడి యొకపదార్థము సమ్మేళనముచేసి పెద్దశిలలుగా నేర్పడును. నీటిలో కలిసియుండు పదార్థము ఇసుకగా నేర్పడి యున్నచో నేలవలె పెద్దపెద్దయునికి పలకముగా నేర్పడుచున్నవి. నీ మెత్తనినేలగడియున్న గడ్డకట్టినచోటుల నేలమీదిగాను ఏర్పడుచున్నవి. నేలమీదియొకటిగాని శిలలుగా మారుట కొంతకాలము పట్టును. కొంతవరకు పైనుండుశిలాద్రవ్యముయొక్క భారమునను భూమియొక్క యుష్ణతయు, శిలారజమును గట్టిశిలలుగా

ముద్రించుచేయుటకు తోడ్పడును. ఇంతవరకు శిథిలముగు శిలాద్రవ్యముచే యేర్పడినపొరలు గల శిలలను గూర్చి చెప్పుకొని యుంటిమి.

ప్రస్తుతము మఱికొన్ని విధములగు పొరలుగల శిలలను గూర్చి విచారింతము. కొన్ని శిలలు ప్రాణులయొక్క శల్యములతో యేర్పడుటయు గలదు. ఇట్టివి పసిఫిక్ మహాసముద్రమునందును హిందూమహాసముద్రమునందును గలవు. ఆ సముద్రప్రదేశములందు పెక్కుచేపలయు లోతును శరీరావులందు పగడపుపురుగులు పెక్కు యభివృద్ధిజెంది తమశల్యములచే బాడవు దీవుల నేర్పరచుచున్నవి. మఱికొన్ని సముద్రప్రదేశము లందు నులవరములయొక్క గుల్లలు తరంగములచే కొట్టబడి పిండిగా జేయబడి సముద్రతీరములందు ఇసుకతోగలసి గుల్లయిసుకగా యేర్పడుచున్నది. ఒక్కొకచో సముద్రపు నీటియందు కరగియున్నలవణపదార్థములు నానాకారణములచే నీరు ఆవిరియగుటవలన క్రమక్రమముగా ఆపదార్థములు భూమిపై పొరలుగ నేర్పడి "సైంధవ లవణశిలలు" గా యేర్పడుచున్నవి. సింధుదేశమునం దిట్టి శిలాలవణము విస్తారము దొరకుటచే దీనికి 'సైంధవలవణము'అని పేరు వచ్చినది. మఱికొన్ని ప్రదేశములందు సురేకారముగూడ యిటే విధముగ లభించుచున్నది. మనదేశమందు భూమిలోనుండు సురేకారము నీటితో గలసి భూమియొక్క సూక్ష్మరంధ్రములనుండి యుపరిభాగమునకు వచ్చుటయు దానితో గలసినద్రవనీరు ఆవిరియగుటయు వంత సురేకారము భూప్రదేశముపై పల్చనిపొరగా వ్యాపించియుండుటయు మనకు దృష్టిగోచరమే. సురేకారము దక్షిణఅమెరికాయందు 'చిలీ' రాష్ట్రమందు ముఖ్యముగ నాగపొరలుగల శిలలుగా దొరకుచున్నది. ఇయ్యది సముద్రప్రవాహమునుండి యేర్పడినపదార్థమని రసాయనశాస్త్రజ్ఞులు కొందఱు నుడువుచున్నారు. ప్రస్తుతము యంత్రసాధనముల కత్యావశ్యకమైన నూనెజిడ్డుకూడ పొరలు పొరలుగా భూమిలో దొరకుచున్నది. తరులతాగుల్మము లోకరాశిగా యేర్పడి సరస్సులందు గాని లేక సముద్రపు పాయలందుగాని నదీతీరములనుండి కొట్టుకొని రాబడినభూపదార్థములచే గప్పబడి కొంతకాలమునకు పొరలుగల నూనెజిడ్డుగా పరిణమించుచున్నది. ఇదియే 'రాక్షసిబొగ్గు' అని వ్యవహరింపబడుచున్నది. ఇట్టి సాంప్రదాయముగలబొగ్గు బ్రిటిషుదీవులందు సమృద్ధిగా గలదు. బొగ్గుయొక్క పరిణామమైన 'పెట్రోలియ' మను నూనెకూడ నప్పుడప్పుడు మాతల నుండియు లోనికి నింపబడిన గొట్టములనుండియు నీటివలె పైకి వేగముతో వెడలుటయు దృష్టించుచున్నది. ఇయ్యది కొకాకస ప్రదేశమునందును 'పెన్సిల్వేనియా' ప్రదేశమునందును 'పర్షియా' దేశమునందును 'బోర్నియో' దీవులందును ముఖ్యముగా గలవు, 'స్కాట్లండు' దేశమునం దొకతరగతిబొగ్గు శిలల (Oil-Shales) నుండి పెట్రోలియమును మెల్ల మెల్లగా వెడలదీయుచుండెదరు. మఱికొన్ని ప్రదేశములందు నీటితోపాటు నానావిధ పెట్రోలియమునకు సంబంధించినవాయువులు (Gases) వెడలుటయు నయ్యవి వెలిగించిన దీపములవలె వెలుగుటయు దృష్టించుచున్నది. ఈవాయువులు బొగ్గుయొక్క పరిణామమని కొందఱును, భూగర్భస్థమైన లోహములయొక్క 'కర్బనిదములు(Metalic Carbide) లోనికి జొచ్చిన నీటియొక్క సంబంధముచే యేర్పడిన వాయువులని మఱికొందరును చెప్పుచున్నారు. మఱియు 'ట్రినిడాడ్' అనుపట్టణమునందు చిక్కని ద్రవపదార్థముగల సరస్సొకటి కలదు. అందుండుపదార్థము బొగ్గున కెక్కుడు సంబంధించియున్నది. దానిని జనులు 'ఆస్ఫాల్టు' (Asphalt) అని వ్యవహరించుచున్నారు.

పరిణామశిలలు

ఇంతవరకు పొరలులేనిమూలశిలలను గూర్చియు, పొరలుగలశిలలగూర్చియు గొంతవరకు వ్రాసియుంటిని. ఈరెండువిధములశిలలును భూమియొక్క చలనముచే కలిగినయొత్తుడువలన గాని లేక భూగర్భమునం దుండి వెలువడు యుత్కృష్టమైనతరగిన పదార్థరాశియొక్క సాంగత్యమువలన గాని మాఱి విజాతీయమైనశిలలుగా యేర్పడుటకూడ తటస్థించుచుండును. ఇట్టిశిలలయందు ముఖ్యముగా క్రొత్తగా కాన్పించుచుండు విలువయగు నవీనమైన ధాతువులు (ఖనిజములు) జనించుటయు శిలలం దుండు కణువులు పూర్వపుక్రమమునుదప్పి వేరైనక్రమము ననుసరించి యపూర్వమైనపొరలు దాల్చి యుండుటయు లేక శిలలందుండు ఖనిజములు మాఱినముగ స్ఫటికా

కృతులు వాల్చుటయు లేక కుండలవలె స్థూలగా గాని క్రొత్తస్తరంగులు వాల్చుటయు సంస్థింపనుండును. ఒకానొకప్పు అగ్నిపర్వతము లందుండి బయలువెడలి కరగిన పదార్థములతోఁ బాటు కొన్ని యుష్ణవాయువులు వెలువడుటయు నవి యావాటిమార్గమునందు గల శిలలయొక్క పదార్థములతో చేరి నూతనపదార్థముల జనింపఁ జేయుటయు సంభవించుచుండును.

జంతు శిలారూపములు (Fossils)

పొరలుగలశిలలు మూలశిలలయొక్క శిథిలములైన పదార్థశకలములచే నేర్పడినట్లు చెప్పియుంటిమి. ఆశకలములు నీటిచేగాని వాయువుచేగాని యాయా ప్రదేశములందు బలుపలుసమయమున చేరినకొన్ని జంతువులు, వాటియందుఁ బ్రమాదవశమున బడ్డ ఱొమ్ములు, యాజంతువులయొక్క శరీరములు, శిలలమధ్య



'సెలకోయిడ్' అను చిప్పలుగల చేపయొక్క శిలావిగ్రహము. ఇది మిక్కిలి ప్రాచీనమైన పొరల రాలలో దొరకినది. ఇప్పటి చేపలమీదవలె దీనిమీద పొలుసు (పైపొట్టు) లేక కొమ్ముసంబంధమైన చిప్పలచే గప్పబడియున్నది. ఈ జాతిచేప లిప్పుడు లేవు.

ను చచ్చి లా ద్రవ్యములచే గప్పఁబడి, రూపుగట్టినట్లు పరింపబడి యుండును. అట్టిశిలలు కాలక్రమమున ఘనీభవించుటయు లోనుండు జంతుపదార్థము నశించుటయు వంత నీటితో గలసిపరిసర శిలాద్రవ్యముగాని లేక యితరలోహద్రవ్యముగాని యట్టిస్థలమునకు కొన్ని దినములు వారించుచు జంతువు యొక్క నుండుశిలాద్రవ్యముగాని లేక లోహద్రవ్యముగాని యట్టి పని యాజంతువుయొక్క యాకృతిని బోలియుండుట సంభవించుచున్నది. ఇట్టిజంతు శిలావిగ్రహములయొక్క



ఇది మంచుప్రదేశములలోనుండిన లేడికొమ్ముయొక్క శిలావిగ్రహము.

చరిత్రమునుబట్టి పొరలుగల శిలలక్రమమును చెప్పవచ్చును. శాస్త్రజ్ఞులు ప్రాణులు పుట్టినపుడు అల్పజంతువులుగా బుట్టి క్రమముగా కోట్లకొలది సంవత్సరములలో పెద్దజంతువులుగా బరిణామమొందినవనియు చెప్పుదురు. అల్పజంతు శిలావిగ్రహములు గలరాళ్లు మిక్కిలి ప్రాచీ



ఇది కొంతకాలముక్రిందట నున్న ఆకుయొక్క శిలావిగ్రహము. ఇదికూడ రాలలోనే దొరకినది.

నము లైనవనియు, సంతోంటె గొప్పవైనజంతువుల శిలావిగ్రహములు గలరాళ్లు పిమ్మట యేర్పడినవనియు మిక్కిలి గొప్పజంతువుల శిలావిగ్రహములుగల శిలలు కొలదికాలము క్రిందటనే యేర్పడినవనియు సిద్ధాంతీకరించి శిలలయొక్క పూర్వాపరసందర్భములను చక్కగా నిర్ణయింపగల్గుచున్నారు. ఇట్టిశిలావిగ్రహములు పొరలుగలరాలయందు మాత్రమే లభ్యమగును. మూలశిల

ఒక్కొక్క శిల్పశిలయందుండి శిలాపరు చక్కనైన రూపముల
ను చెక్కినపుడు శిల్పులందు కన్పించునట్టి,
శిల్పి చెక్కినపుడు దక్కినగాక లేమ భావాకృతిని
గలిగియుండునని నిశ్చయము. అట్టిచో పెక్కు శిలలందు
శిలావిగ్రహము లేర్పరుచుకొనుట యెంతయు క్రమము
లేదు. శిలలుగల శిలలు చెంపలతోలతి పైకిద్దారము నకు
వ్యాపించుటచేత శిలలయందు వేనవేలు మునికట్టిన క్రమ
మును దేటదేటగా శిలల తోడతో బయల్పడి వాటి క్రమ
మును గనిపెట్టినవారల నిర్ణయించుటయందు శిలలతో

రుల క్రమము సాధారణముగా నూహింపవచ్చును. ఇట్లు
శైలములందు భూగర్భమందు గుప్తమైన పాత్రములు కను
బడక యున్న శిల్పులకు ఈ కొత్త విధము లుప్తమై
శిలలందుగూడ నీవిధముగా సాధారణముగ నూహింపవ
చ్చునని గ్రహింపవచ్చును. ఇటువంటి శిలాశాసనము
లుగాని శాస్త్రములుగాని లేక యితర పదార్థములుగాని నగుల
నుండి తీయునపుడు వానియొక్క క్రమమెంతయు బాగ
నుండవలెను 'నాటి' విస్తృతముగాని మందము
గాని తెలుసుకొనుటకు చిక్కులు యుపయోగపడును.

పి లు పు

ముక్కపాటి వెంకటరత్నము గారు

కృష్ణుని పూలతావులు సుఖమ్ముగ నానఁగవచ్చు నిందు రా
ర మ్మని నవ్యపల్లవకరమ్మున నెల్లరఁ బిల్చు తీవబొం
దమ్ముల నెవ్వభూములఁ గుమారయశస్వి! మనోజ్ఞ వేణుగా
న మ్మొనరింపవోయి! భువనమ్ము సమర్పఁగఁ జాయ వెన్నెలన్.


సీ. శ్యామసుందర! రాగరసంపుఁ దీవి, నీదు కెమ్మోవి వేణువు నాదికొనుచుఁ
బ్రణయమంత్రాక్షరముల దివ్యస్వనమ్ము, లింపుగా హృదయసీమఁ జిత్రింపవోయి!

ఉ. పోయెఁ గదే తమిస్రకబరుల్ ప్రభాతపుఁ గమ్మగాడ్పు స్వే
చ్ఛాయుతి తేలెనిందఁ బ్రణయార్ద్ర మొనర్పఁగ వేణుగానముల్
జేయఁగ రాఁ గదోయి! వడఁబెండిన విశ్వము సేదఁదీర రా
ధా యమునీతటీ ప్రమదంబునఁ బొందఁగ నందనందనా!

సీ. చిరమనోజ్ఞ శరత్తమస్వినులయందు, విమల యమునాదరీ నికుంజములలోన
విశ్వవినుత ప్రశస్తంబు వేణుగాన, మొకట వెండియుఁ జెవివేయుమోయి కృష్ణ!

సీ. విలసితమధుద్రవంబు చిప్పిలెడు నట్టి, యలరుఁదీఁగెల తూఁగుటుయ్యాల లెక్కి
మురళివాయించి జగము సమ్మోహనిద్ర, జోఁకఁ జేయఁగ వేగమ రాఁగదోయి!

సీ. ధ్యాననిష్ఠాగరిష్ఠ రాధావధూటి, యట మొగిడ్చిన కన్నుల కలవు దీర
చెవులఁ జవులూరఁ జిత్తంపుఁ జింతదీరఁ, గలని కేలెంచి మురళిఁ బల్కింపవోయి!



ఛందశ్శాస్త్రము

పోరనంది రామశాస్త్రి గారు

ఇది "శిక్షా వ్యాకరణం ఛందో నిరుక్తం జ్యోతిషం తథా, కల్పశ్చేతి షడంగాని వేదస్యాహు ర్మనీషిణః" అనువచన ప్రకారము వేదాంగము లాఱింటిలో నొకటి. అంగము లంగికి సహాయభూతములు. ఈ శిక్షాదులు వేదమునకుఁ జేసిన సాహాయ్య మెద్ది యన వేదమంత్రములలోని, వర్ణ, స్వర, సంధి, వర్ణసంఖ్య, అర్థవివరణ, శ్రౌతాది కర్మకాల, మంత్ర క్రియావినియోగములు మున్నగువానిని దెలుపుచు వేదమునకు సఫలత్వమును సంపాదించుచున్నవి. ఈయంగము లన్నిటితోఁ గూడిన వేదము గాని సంపూర్ణ మనఁబడదు. పూర్వ మనఁగా నిప్పటికి మున్నటి రెండుమూఁడు శతాబ్దములకు పూర్వము సాంగ వేదప్రచార ముండెనేమో కాని పిమ్మట నది క్రమముగ క్షీణించి తుద కంగము లెవ్వియు లేని కేవల వేదభాగాధ్యయనము మాత్రమే సంపూర్ణ మనుకొనవలసినట్లున్నది. ఇట్లు ప్రాయికముగా నున్నను గొందఱు వేదపాఠకులు శిక్షావ్యాకరణముల నధ్యయనముఁ జేసినవారు గానవచ్చుచున్నారు. కాలత్రయజ్ఞాని యగు వ్యాసమహర్షి లోకమునకు, కాలవశమునఁ గానున్న క్షీణదశను దెలిసికొని రాశీభూతముగా నుండు వేదమును "ఋక్కు, యజుస్సు, సామ, అథర్వ" అని నాల్గుభాగములుగా విభజించి దాని సంపూర్ణాధ్యయనముగాని, లేక ప్రత్యేకశాఖాధ్యయనముగాని చేయవచ్చునని సదుపాయ మొనర్చి యనుగ్రహించియున్నాఁడు. ప్రత్యేకశాఖావలంబులా శాఖవారుగాఁ జెప్పఁబడుదురు. మీఁదఁ జెప్పిన యంగము, లన్ని వేదములకును గాని యేదో యొక్కదానికనియే కాదు. ఇట్లుండఁ దక్కిన యంగములలోఁ గొన్నిటికి మాత్రము ప్రచారమున్నను, ఛందస్సుయొక్క ప్రచారము గానరాదు. వైదికచ్ఛందస్సులు గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, మొదలగునవి వేదములలోనే చెప్పఁబడియున్నవి. కాని యవి యెన్నియో? ఎవ్వియో? ఏయేమంత్రము లేఛందస్సును జెందినదియో? తెలుపునట్టి శాస్త్రముయొక్క ప్రచారము లేకపోవుటచేత నది తెలియఁబడదు. ఇప్పుడు ఋగ్వేదమంత్రములకుఁ గొన్నిటికిమాత్రము క్రియావినియోగకాలమందు ఛందస్సును యాజ్ఞికులు చెప్పుదురు. యజుర్వేదమం దట్లు లేకుండుటచేత దానికి ఛందస్సున్నదనియే యెఱుఁగనిపాఠకులు గలరు. ఉన్నదని యెఱిగినను నది యేదో? యెట్లో? యెఱుఁగనివారలం దఱు నైయున్నారు. వేదమంత్రములకు ఛంద

శాస్త్ర మేర్పడియుండక విమ్మట లోకమందుఁ గూడ పద్యరచనలకుఁ గాను "ఉక్తాత్యుక్తాదు" లిరువదారు చెప్పఁబడియున్నవి. వాల్మీకి, వేదవ్యాసులు మున్నగు మహర్షులు పద్యరచనల నారంభించి యనుష్టుబాదిచ్ఛందస్సుల ననుసరించియేయున్నారు. ఈ మహర్షులు ననుసరించినవి లౌకికచ్ఛందస్సులే. వైదికచ్ఛందస్సులతో వీనికిఁ గొన్నిటికి నామసామ్యముమాత్రమున్నను లక్షణము వేఱుగా నున్నది. అదియెట్లన వైదికగాయత్రీ ఛందస్సు పాదమున కెనిమిదక్షరములు గలిగియున్నది. గాయత్రీ మంత్రము మూఁడు వేదములనుండియు నొక్కొక్క పాదముగా బ్రహ్మచేతఁ బితుకఁబడినట్లు "శ్లో. త్రిభ్య ఏవ హి వేదేభ్యః పాదం పాదమదూదుహత్, తదిత్యృచో౽స్యాస్సావిత్ర్యాః పరమేష్ఠీ ప్రజాపతిః." ఇత్యాది మన్వాదివచనములు చెప్పుచున్నవి. ఇది పాదమున కెనిమిదేసి యక్షరములు గలిగియున్నది. మూఁడు వేదములనుండియుఁ బితుకఁబడిన సారాంశమయి మూఁడు పాదములు గలది యగుటచే "త్రిగాయత్రీ" "త్రిపదా గాయత్రీ" అనియు, "అష్టాక్షరా గాయత్రీ" అని వ్యష్టిగాను "చతుర్వింశత్యక్షరా గాయత్రీ" అని సమష్టిగాను దీనిస్వరూపమును బ్రాహ్మణములు మొదలయినవి చెప్పుచున్నవి. పూర్వము దేవత లిరువది నాల్గునాళ్లు ప్రవర్గ్యములఁ జేసి యాగాయత్రిని బొందినట్లు, యజురారణ్యకములోని గాథవలన నొక్కొక్క ప్రవర్గ్యముచే నొక్కొక యక్షరమునుగా వారీమంత్రమును బొందినట్లును స్పష్టమగుచున్నది. దీని ఛందస్సు "గాయత్రీ" అనియే చెప్పఁబడినది. దీనిని పూర్వులు "త్రిపాచ్ఛంద" స్సని యనియున్నారు. దాని యభిప్రాయము "త్రిపాన్మంత్రమునకైన ఛంద" స్సని కానోపును. పిమ్మటివారు "మూఁడు పాదములు గల ఛంద" స్సని దీనినే త్రిపాదిగాఁ దలంచుచున్నారు. ఛందస్సునకు పాదనియమము గలదా? అది పద్యరూపముగానే యుండవలయునా? పింగళ నాగాచార్యాదుల ఛందస్సులు సూత్రరూపములు కావా? పిమ్మటివారిచే పద్యరూపముగానున్నను సమవృత్తములలో నొక్క పాదమునకును విషమవృత్తములలో రెంటికిని మాత్రమే లక్షణమును జెప్పుచున్నవి. "ఉక్తా వసంతతిలకా తభజాజగౌగః" ఇత్యాదు లేకపాదులు. "అయుజి నయుగ రేఫతో యకారః, యుజి చ నజౌ జరగాశ్చ పుష్పితాగ్రా." ఇత్యాదులు ద్విపాదులు. ఇట్లుండ వీని ఛందస్సులు "ఏకపాది" "ద్విపాది" యనవలయునా? ఈలక్షణమే వాక్యరూపమున నుండరాదా? ఉన్నప్పుడు దానికి పాదనిర్ణయమెట్లు? "ఉక్తాత్యుక్తాది లౌకికచ్ఛందస్సులలోఁ గూడ గాయత్రీచ్ఛందస్సు గాన్పించుచున్నది. అది యారక్షరములు గలదిగాని యెనిమిదక్షరములు గలదిగాదు. ఇది యిట్లుండ వేదముల విభజించిన వ్యాసమహర్షి ద్వాపరమునం దప్పటి ద్విజుల మేధాశక్తిహీనతను జూచి యట్టివారికిని ద్విజేతరులకునుగూడ సంతరణార్థముగా వేదార్థమును సంగ్రహించుచు నష్టాదశపురాణములను రచియించి తనశిష్యులద్వారమున

లోకమందు వ్యాపింపజేసినట్లు ప్రమాణములుగానవచ్చుచున్నవి పురాణములు "మద్వయం భద్వయం చైవ బత్రయం వచతుష్టయమ్, అలింపాగ్నిపురాణాని కూస్కాంగారుడికేవచ." మత్స్య, మార్కండేయ, భవిష్యత్, భాగవతాదులు. ఈ పదునెనిమిదియు వ్యాసప్రోక్తమహాపురాణములు. ఈపేర్లతోనే యింక మఱికొన్ని పురాణములు వినఁబడుచున్నవి. వాని నుపపురాణములనియు, వ్యాసప్రోక్తములు గావనియు జెప్పెదరు. భాగవతములు "విష్ణుభాగవతము, దేవీభాగవతము" అని రెండుగలవు. వీనిలో విష్ణుభాగవతమే వ్యాసప్రోక్తము. నష్టాదశపురాణాన్తర్గతమహాపురాణమని కొందఱు, దేవీభాగవతమే అట్టిదని కొందఱును జెప్పుచు వాని యుపోద్ఘాతములను దమపక్షములకు సాధకములుగా పురాణాన్తరవచనములను వ్రాసియున్నారు.

ఈరెంటిని జూచి విచక్షణులు నిష్పక్షపాతబుద్ధితో నిరూపింపవలసియున్నది. 'భాగవత' నామమాత్రము "భగవత ఇదం" లేక "భగవత్యా ఇదం" అను వ్యుత్పత్తులచే దేనికిని సిద్ధింపవచ్చును గాని వ్యాసప్రోక్తమే మహాపురాణము "మహాపురాణమునకే గౌరవాతిశయ" మని తలంచిన యుపోద్ఘాతకారులు వ్యాఖ్యాతలును దామవలంబించిన దానికే గౌరవాతిశయముఁ గల్గువ్రాయుట యాచారమే. వారుచూపిన ప్రమాణము లెవ్వియనగా దేవీ భాగవతోపోద్ఘాతమందు "మాత్స్యే". యత్రాధికృత్య గాయత్రీం వర్ణ్యతే ధర్మవిస్తరః; వృత్రాసురవధోపేతం తద్భాగవతమిష్యతే." "వేదే త్రిపదా గాయత్రీ త్రిగాయత్రీలక్షణం ధ్యాయతే, తేన త్రిపాదచ్ఛందశ్చ. దేవీభాగవతే ప్రథమశ్లోకే" సర్వచైతన్యరూపాంతా మాద్యాం విద్యాంచ ధీమహి; బుద్ధిం యానః ప్రచోదయాత్." ఇతి. న విష్ణుభాగవతే తద్ప్రంథో౽స్తి. "గాయత్ర్యాచ సమారంభ స్తద్వై భాగవతం విదు" రితి. "మంత్రాః పుం దేవతాః ప్రోక్తా విద్యాస్త్రీ దేవతా స్మృతా" యద్య ప్యాధునికపుస్తకేషు క్వచిచ్చతుశ్చరణశ్లోకో౽పి దృశ్యతే" తథా౽పినష్టకత్వాగుప్తవతీ టీకాకారాదిభిస్త్రిపాచ్ఛ్లోకస్యైవ వ్యాఖ్యాతత్వాత్స ఏవ సాంప్రదాయికః పాఠ ఇతి బోధ్యమ్" అని వ్రాసియున్నారు. వీరెల్లవ్రాసినను దేవీభాగవతగ్రంథకర్త యభిప్రాయము "సర్వచైతన్య" అను శ్లోకము గాయత్రీ మంత్రపరమనియా? దేవతా పరమనియా? అనునది మనకు విచారణీయము. ఆశ్లోకములో "ధీమహి" "నః ప్రచోదయాత్" అను నీమూఁడుపదములు మాత్రము వేదగాయత్రీ మంత్రస్థములుగా న్పించుచున్నవి. తక్కినవెవ్వియును లేవు. లేకున్న నామమాత్రముచేతనే యాశ్లోకము గాయత్రీమంత్రముగా గ్రంథకర్త యభిప్రాయమయినచో "దేవీ భా. స్కం. ౧౨, అధ్యా. ౧., శ్లో. ౬., యే గాయత్రీ గతా వర్ణా స్తత్త్వసంఖ్యా స్త్వయేరితాః; తేషాం కే ఋషయః ప్రోక్తాః కాని ఛందాంసి వై మునే! తేషాం కా దేవతాః ప్రోక్తాః సర్వం కథయ మే ప్రభో!....అథాతశ్శ్రూయతాం బ్రహ్మన్ వర్ణ ఋష్యాదికం తథా; ఛందాంసి దేవతా

స్తద్వ త్రిష్టుమా తత్త్వాని స్తవహి.... గాయత్ర్యుష్ణిగనుష్టుప్చబృహతీపఙ్క్తి రేవచ; త్రిష్టుభం జగతీచైవ తథాఽతి జగతీమతా. శక్వర్యతిశక్వరీచ ధృతి శ్చాతిధృతి స్తథా, విరాట్ప్రస్తారపఙ్క్తిః కృతిః ప్రకృతి రాకృతిః, వికృతిస్సంకృతి శ్చై వాక్షరపఙ్క్తి-స్తథైవచ; భూర్భువ స్స్వరి తిచ్ఛంద స్తథా జ్యోతిష్మతీ స్మృతా. ఇత్యేతాని ఛందాసి కీర్తితానిమహామునే"...3 అధ్యా; "గాయత్రీకవచమ్."తత్పదం పాతు మే పాదౌ జంఘే మే సవితుఃపదమ్; వరేణ్యం కటిదేశంతు నాభిం భర్గస్తథైవచ. దేవ స్యేతి మే హృదయం ధీమహీతి చ గల్లయోః; ధియఃపదం, మే నేత్రే యః పదం మే లలాటకమ్. నః పాతు మే పదం మూర్ధ్ని శిఖాయాం మే ప్రచోదయాత్; ఇంకను..."తత్పదం పాతు మూర్ధానం...తకారవ్యంజనం చైవ సర్వాంగం మే సదాఽవతు." ఇట్లు చెప్పుచున్న గ్రంథకర్త "సర్వచైతన్య" అను శ్లోకమును గాయత్రీమంత్రముగా నెట్లు చెప్పెను? గాయత్రీమంత్రము సకారముతో నారబ్ధమని గ్రంథకర్త యభిప్రాయపడియుండునా? ఉపోద్ఘాతకారులు తాము పొందిన విభ్రాంతి పాఠకులకును గలుగునట్లు వ్రాసియుందురు. వారి విభ్రాంతికి కారణము భాగవత లక్షణ ప్రసంగములో మాత్స్యపురాణమందలి. "శ్లో. యత్రాధికృత్య గాయత్రీం-తద్భాగవత ముచ్యతే." అనుదానిలో "అధికృత్య గాయత్రీం" అను దానికి గాయత్రి నధికరించుట యారంభమనుకొని "గాయత్ర్యాచ సమారంభః" అనుదానికి గాయత్రీమంత్రములో నారంభమని యర్థముఁ జేసికొనుటయే యయియుండును. ఒకభ్రాంతి మఱియొకభ్రాంతిని బుట్టించును. వీరి కట్టియర్థ మెట్లు సిద్ధించునో తెలియరాకున్నది. "గాయత్ర్యా" అను తృతీయ కర్థమేమి? కర్తృకరణార్థములు వారి కభీష్టములు గావు. ఇక సహార్థము చెప్పవలయును. "శ్లో. హయగ్రీవ బ్రహ్మవిద్యా యత్ర వృత్రవధ స్తథా; గాయత్ర్యాచ సమారంభ స్తద్వై భాగవతం విదుః" అనియున్నది. గాయత్రితో నారంభము దేనికి? రెంటికి నేకకాలారంభమని కదా సిద్ధించును? ఆరెండవది ఏది? మఱియేదియు లేదు. "సర్వచైతన్య" అనునది గాయత్రి కాదు. "గాయత్ర్యాచసమారంభః" అను దానికి గాయత్రీదేవిచే "నారంభము గలది భాగవతమని యాత్మతీయ కర్తృకమయి యట్లను డే. పురాణమే"స్కం. ౧ శ్లో. ౪౯, శ్లోకాస్సేతయా ప్రోక్తం తద్వై భాగవతం కిల; విస్తారో భవితా తస్య ద్వాదరాత్రా యుగేతథా. వ్యాసః. బ్రహ్మణా సంగృహీతం సు విష్ణో స్తన్నాభి పంకజే; నారదాయచ తే నోక్తం పుత్రా యామితబుద్ధయే. నారదేన తథా మహ్యం దత్తం హి మునినా పురా; మయా కృత మిదం పూర్వం ద్వాదశస్కంధవి స్తరమ్. తత్పరస్వ మహాభాగ! పురాణం బ్రహ్మ సమ్మితమ్...అష్టాదశ సహస్రాణాం శ్లోకానాం కురు సంగ్రహమ్."అను నీగ్రంథముచేత మొట్టమొదట గాయత్రీదేవిచే నీభాగవతము సంక్షిప్తముగా నారంభింపఁబడినదయునట్లు స్పష్టపడుచున్నది. కావున "గాయత్ర్యాచ సమారంభః. అను దానికి గాయత్రి

దేవిచేత నారంభ మని కాని గాయత్రిమంత్రముతో నారంభమని యర్థము కాదు. అట్టి యర్థవిభ్రాంతియే నాల్గుపాదములు గలిగి యనుష్టుప్ ఛందస్సుగల 'సర్వచైతన్య' అనుశ్లోకము త్రిపాదిగా జేసి నాల్గవపాదమును మూడవదానిగా 'జెట్టి' అనుష్టుప్ ఛందస్సును 'గాయత్రి' యని చెప్పి పాదనిర్ణయము లేని ఛందస్సు త్రిపాదిఅని చెప్పి ఛందోభంగమునైన గాన లేనంతటి వ్యామోహమునకు మూల మగుచున్నది. దే. భా. ౧౨ స్కం. ౨౮ శ్లో. "సచ్చిదానంద రూపాం తాం గాయత్రీ ప్రతిపాదితామ్; నమామి హ్రీంమయీం దేవీం ధియో యో నః ప్రచోదయాత్" అని యున్నదికదా. ఇదియు గాయత్రీ మంత్రమే యగునా? కాదా? అయినచో గాయత్రితో నారంభ మను నర్థ మెట్లు సిద్ధించును? కాదన్నచో నేల కాదు? ఇదికానిచో "సర్వచైతన్య" అను నది మాత్ర మెట్లగును?

లోకమం దొకరు తాము పొందిన భ్రాంతిని సంతతోనుంచక లోకమునుగూడఁ బొందించుటయే కాక తుదకు గ్రంథకర్తలకుఁ గూడ నా భ్రాంతి చెందునట్లు చేయుచున్నారు. ఇట్లు వారి విజృంభణమునకు విమర్శకుల యుపేక్షయే మూలమగుచున్నది.



ఆరోగ్య సూత్రములు

విద్వాన్ గరిమెళ్ళ సోమన్న గారు, ఎం. ఏ; యల్. టి.

(పద్యపాదములవలెనే బాలురచే చదివించుట సుకరము.)

౧

మంచిగాలి మొదటిమందు దెట్టివ్యాధికిఁ ౧
విడిచినట్టిగాలి పీల్చరాదు ౨
చెట్లు శుభ్రపఱచుఁ జెడినగాలి ౩
వృక్షములగాలి యారోగ్యవృద్ధిఁ జేయు ౪
ఎండ గాలి వెలుఁగు నింటి శుభ్రపఱచు ౫
లోతు లేనినీరు హితముగాదు ౬
ఇంట నీటి నిల్వ నీయరాదు ౭
మురుగు నీట విషపు పురుగులు పుట్టును ౮
మురికి రోగములకుఁ బుట్టినిల్లు ౯
శుచిగ నుండుచోటఁ జేరదు వ్యాధి ౧౦
పాటుపడనివాని బ్రతుకు రోత ౧౧
ఆఁకలిలేనట్టితిండి హానిని చేయుఁ ౧౨
తిన్నవెంటనె స్నానంబు తెగులుఁదెచ్చు ౧౩
తిన్నవెంటనె నిద్రింపఁ దిండి యరుగదు ౧౪
తిన్నవెంటనె చదివినఁ దేహము చెడు ౧౫
వేళగానిక తినుచుంట వ్యాధికొఱకె ౧౬
వ్యాయామమువలన వ్యాధినశించు ౧౭
కడుపులోనిముఱికి యొడలెల్లఁ జెఱచు ౧౮
నమలని తిండిచే నలిపడుఁ గడుపు ౧౯

పొగాకు పోఁగొట్టు బలము వాయువృక్ ౨౦
త్రాగుఁబోతు వచ్చుఁ దరుణమునను ౨౧
మస్తుపహారము లాస్యంబు చెఱచు
సత్తువఁ బోఁగొట్టు చావు దరిఁ జేర్చు ౨౨
ఎక్కువ ఫలహారము పులుసులుఁ
జక్కను దేహము బలంబు ఁగించు త్వరగ
చాలని వెలుఁగునఁ జదువుట దగ్గ ౨౪
వన్నెకాంతలును బాఁచి వెలుఁగు
కన్నులఁ జెఱచును గలకాలమెల్ల ౨౫
అవివేకి వ్యాంబులని భీతిఁ జెందు ౨౬
మలమూత్రములు వాఁడు దలపోలు పుట్టు ౨౭
రక్తము చెడిపోవు మలమూత్రముల నాఁప
కన్నులఁ దళుకుగఁ జన్నీళ్ళఁ గడుగు ౨౯
చన్నీళ్ళస్నానంబు సత్తువ నిచ్చు ౩౦
ఉత్తమపానీయ ముదకమ్ము సుమ్ము ౩౧
ఉత్తరదిశ శిర ముంచి పండకుము ౩౨
కూర్చుండకుము వాలుకుర్చీపై నెపుడు ౩౩
నోళ్ళఁ బండ్ల ముఱికిఁ గూడనీకు ౩౪
ఫలభక్షణంబుచే వ్యాధులు తగ్గు ౩౫
పక్షోపవాసంబు వ్యాధుల మాన్పు ౩౬
అభ్యంజనస్నాన మారోగ్యకరము ౩౭
బాలకులకుఁ దగవు పలుపులు మత్తులు ౩౮
బాలికలకుఁ బాంబాలము బాధ దెచ్చు ౩౯
వెండలకడ లేచి విహరింపు మెడఁగ ౪౦
మితము దప్పిన హితము దప్పును ౪౧
ఈఁగలు క్రిములు జబ్బు పుట్టించు ౪౨
వ్యాధు లీఁగల క్రిముల వ్యాప్తిఁ జెందు ౪౩
చెమ్మయింట నునికి చేటుఁ దెచ్చు ౪౪
దుర్గంధ వస్తువు దుఃఖముం దెచ్చు ౪౫

౨

చెమ్మయింటఁ జేరరాదు ౧
విడువగాలి పీల్చరాదు ౨
ఇంటను జల మింకరాదు ౩
ముఱికినీరు ముట్టరాదు ౪
ఇఱుకుసందుల నిముడరాదు ౫
పాటుపడక బ్రతుకరాదు ౬
మితముమీఱి మెక్కరాదు ౭
రోగియొద్ద మూఁగరాదు ౮
పాకటిపళ్ళ సంచరాదు ౯
రాత్రి నిద్ర రాకరాదు ౧౦
బసలు తడిగ నుంచరాదు ౧౧
ఒడల ముఱికి నుంచరాదు ౧౨
తేమచోట తిరుగరాదు ౧౩
చెమ్మనేల నిలువరాదు ౧౪
తీపి చాల తినఁగ రాదు ౧౫
కోమ లింట దూరరాదు ౧౬
ఈగ లింట మూఁగరాదు ౧౭
పొగా కెపుడు ముట్టరాదు ౧౮
కారమెచ్చుగ తినరాదు ౧౯
వమలకను తినంగరాదు ౨౦



వేరులేని పాప

అడివి బాపిరాజు గారు, బి. ఏ.

భావానందము

నేనొకనాడు వాహ్యాళికిం బోయితిని. సూర్యుడు బ్రహ్మాండచిత్రకారకు డగుట ఉదయమునుండి కిరణకుంచికలచే తన సప్త వర్ణముల లిఖించిన ప్రకృతి చిత్రముల గమనించుకొనుచు సముద్రగృహము చేరెను. అయ్యది బహుళపక్షమగుటచే త్వరత్వరగ చీకట్లు అపారములు నాక్రమించినవి. నేను కాల్వగట్టున విహారమునకు తీరు చుట్టముల గిలిపచ్చ, చుక్కలను జూచుచు ఆనందించుచు చేతికర్ర త్రిప్పికొనుచు పోవుచుంటిని. కీచురాయలు పొలము కాపుల కేకలు, గూండ్ల కేగిన పిట్టల పాపపు కబురులు, నాహృదయమునకు చెప్పగారాని భావముల పొరలవేసినవి. నేను ఒకక్రోశము ఆ తాటిచెట్ల పంక్తుల నడుమ "ఈ గట్టున కేవలావల వేసిన యీ వృక్షముల వలన లాభమేమి?" యని వితర్కించుకొనుచు పోవుచుంటిని.

తారకలు, మిణుగురుపురుగులు, పొలముల కుప్పకసవంటలు, కాపుల చుట్టలవెలుగులు, నీట ప్రతిఫలింపులు, ఆకాశమున మహామాయాపక్షంబులను తేలికొనిపోవుచుంటినా యని నన్ను భ్రమింపచేసినవి. ఇంతలో చటుక్కున చంటిపిల్లవాని సంతోషమున చేయు కేకలు పిల్లంగ్రోవి పాటలవలె నాకు వినబడినవి. నిశ్చేష్టుడనై ఆగితిని. ఏమి ఇది అని జాటకుముందనను కనుకను చీకట్లలో తీక్ష్ణదృష్టుల పరకాయించి చూచితిని. బండ్లు లేవు; చంటిపిల్లల నెత్తుకొని మనుష్యులెవ్వరు నడుచుటలేదు. ఇరుప్రక్కల పొలములలో నెవ్వరూ నాకు కనబడలేదు. మరల మరల నా పాపని అరకిహారముగ పలుకులు స్పష్టముగ నాకు ప్రక్క కాల్వ నీటదరిని వినిపించినవి. నేను గట్టుదిగి జలకాలమున నిటు నటు చూచుచు నడువ నారంభించితిని. కనుగు పాటలమాటలు చుక్కల మినుకులవలె గాలి తునకలవలె నాకు స్పష్టమై దగ్గరదగ్గర వినవచ్చుచుండెను.

నేనాగితిని. నాయెదుట నీటికి సుమారొక గజము దూరమున ఒకబాలుడు ఆరునెలల వాడు కాళ్ల చేతుల నాడించుచు నక్షత్రములతో నాడుకొనుచు కొంత పెరిగ్గడ్డి పరచియున్న నక్కమీద పవళించియున్నాడు. ఇది ఏమి యనుకొంటిని. నీటిలో పడిపోవునేమో కొంచెమయిన యని తలచితిని. నలుదిక్కులపార

చూచితిని. ఆపిల్లవానికడ కూర్చుండి పరికించి చూడ నాబిడ్డ కృష్ణరూపియై నవ్వు మొలకలెత్తుచుండ చిరిజుట్టు చెదరియుండ మొలతాడులేక నగలులేక బొత్తి గుడ్డలులేక అగడ్తపై శయనించియున్నాడు. అగడ్త శేషతల్పమైనది. ఱెక్కలు పాముపడగలమయములైనవి. ఆశిశువు ఆదిమ బాలునివలె నాపులకరింపులబుద్ధికి గోచరించినాడు. లేచి "యెవ్వరు యెవ్వరు? ఇక్కడ మాట్లాడరే? ఈపిల్లవాడెవరు?" అని ఎలుగెత్తి కేకలు వేసినాను.

జవాబులేదు. తారకలు కనురెప్పల మిటుకరించినవి; ప్రవాహము హాసముతో బుడబుడలాడినది; చీకట్లు నిరసనముతో నన్ను తిలకించినవి. ఇంక నొకమారు పిలిచితిని. ప్రవాహము వినుగుచే పెడలిపోయినది; ఱెక్కలు ఆశ్చర్యముతో తలుకులాడ మానినవి; చీకటి మాత్రమప్పుడు పక్కున నవ్వినది. అప్పుడు నా యూహాలకు మేరలేదు. దుర్మార్గస్త్రీ యెవ్వతెయైన శిశువు నిక్కడ వదలినదేమో? దొంగలు నగలకై బాలునొకని తస్కరించి చంపచేతులురాక నిటవదలి పోయిరేమో? ఆ పాపని తడవితిని. ఎక్కడను అప్పుడు ప్రసవించిన సిసుగు చిహ్నాలు లేవు. పుట్టికొన్ని నెలలైనట్టు నాకుతోచినది. నాకు భయము వేసినది. పిశాచముల పన్నుదేమో? ఒడలు జలదరించి ఇటునటు చూచితిని. పాదములు చేతులు సరిగా నేయున్నవి. కావలెనని పక్కచేసి పండుకొనబెట్టినారు. ధైర్యముకలిగి చిటికెల వేయుచు నోట "చ్" "చ్" అనిచప్పుడు చేయుచు నా బాలుని ఆడింపుచుంటిని. ఆతడు మొదట ఏడ్చినను తర్వాత కిలకిల నవ్వనారంభించె.

"ఏటొండి బాబయ్యగారూ!" అని నావెనుకధ్వనిరా ఉలిక్కిపడి గుండెకొట్ట వెనుకకు చూచినాను. ఒకయువతి చిరుగుల మోపా కటితలపై నిడుకొని కాలువదాటివచ్చుచుండెను. ఆమె వస్త్రము సరిచేసికొని నాకడకు వచ్చినది. హీనాదిచిన్నది. చిరిగినబట్ట సాధ్యమయినంతవరకు సర్దుకొని కట్టమోపచటదింపి నవ్వుచు ఆబడతుక నాకడనున్న శిశువు నెత్తికొని అటు తిరిగి నిలుచుండియే పాలిచ్చినది. చింపిరిజుట్టు నల్లని శరీరము చినిగిన గుడ్డ ఆమెను వికృతరూపినిగా చేసినను మోమున కళ సౌభాగ్యము అంగసౌష్ఠవము నామెను హీనాదివారలలో అందగత్తియగా చాటినవి. అంత నాబాలుని వీపునకు చేరాకగుడ్డతో గట్టిగా కట్టుకొని, "ఏమండి బాబయ్యగారూ!" అని నన్ను పలకరించినది.

నిలుచుండి, యింతవరకును మాట్లాడగ వింతపడి చూచు నాకు కోపము వచ్చి "నీకు బుద్ధిలేదటే. పిల్లవానిని నీటికడ వదలి వెళ్లినావు. దొర్లిపోతే! పక్కలు తిరుగుచుండును కప్పుకొనిపోతే! పాములు తేళ్లు చంపివేస్తే! ఇంక ఏమనుకున్న ఏముంది." అని చీవాట్లుపెట్ట నారంభించితి. ఆమె నవ్వుచు నావంకజూచి "ఏటొండి! మాకేముండి ఇళ్లు వాకిళ్లు. మాకు పొలాలు బయళ్లే కాదండి! అని పలికి "ఎక్కడున్నావురో!" అని కేకవేసినది. "ఆ!" అని కాల్వగట్టు వెనుక పొలములోనుండి ఒక దృఢకాయుడు నల్లని పింటోతు

వాడు ఏనాది నొకడు ఎరుకలబుట్ట బాజానవేసికొని గోచియు చినిగిన వత్తి తలపాగ గుడ్డయు చీకటితో వియ్యమంద గట్టుదిగి మాకడకు వచ్చెను.

"ఎన్నెలకెలట్టావురా" అని ఆమె యన్నది. "ఇరవై మూడే" అని వాడన్నాడు. పొలము కాపులు ఎలుకకు అణాయిచ్చెదరు.

వారి కన్నులు సంతోషమున తేజరిల్లుట నా చీకటిలో నే కనుగొంటిని, "మోపు నెత్తి మీదె త్తావేమో అనిపిల్చా, ఈ బాబయ్యగారు కేకలేస్తుంటారు" అని నవ్వుచు చెప్పినది. "ఏ" అని వాడన, ఆమె పిల్లవానియుదంతము నా కేకలసంగతి వానితో చెప్పినది. అంత నాతడు నావంక తిరిగి నవ్వుచు, "బాబయ్య గోరు! మా కేటండి మేడలా మిద్దెలా? మాము చెట్టుకిం దనుకుంటాం, చెట్టు కింద ఉంటాం. బగమంతుడే మన్ని చూస్తాడండి. నక్కలు గిక్కలు పీర్లమంటలు అన్నీ మా చుట్టాలోండి" అనియె నను. భార్యనెత్తిపై పుల్లలమోపు నెత్తిన తర్వాత నాదంపతులు నడువసాగిరి. నేనుకూడబోతిని. వారు ప్రకృతి మాత శిశువులు. ప్రకృతియన వారికి భయమేమి?

నక్షత్రములు 'వారుమాకు చుట్టములోయి' అన్నవి. కాల్వనీరు 'తన బంధువుల గూర్చి ఏమి చెప్పితివి' అని అడిగినది. చీకటి ఏకవాక్యముగా 'నీకు దీపముకావలెనా' అని పలికినది. గాలి 'వింటివా' యనినాపైపు చుర చురవచ్చినది. ఆ యేనాదిదంపతులు వారి విచిత్రపు ప్రేమవాక్యముల నానందించుకొనుచు పిల్లవాని పలుకరింపుచు నన్ను మరచి నడుచుచుండిరి. వారి జీవిత మహానందమునకు నా నవ్యమును లాతివాడనయినే యుండవలయును గదా యని నిట్టూర్పు పుచ్చినాను.



ప్రేమత్రయమూర్తి

దామరాజు పుండరీకాక్షుడుగారు బి. ఏ.

ఒకసారి నిను జూడ నెడలు ఝల్లనగ
రాధ కన్నుల నిన్ను ప్రాణవల్లభుని
గాంచినట్లుగ దోచి గలుగు తన్మయత
ఒకసారి నినుగాంచ నుల్లాసమొదవ
చిన్నికృష్ణు యశోద జేర్చి ముద్దిడిన
పుత్రవాత్సల్యంబు పొడము నామదిని

ఒకసారి నినుజూడ నకలంకమైన
లోకసౌఖ్యములెల్ల నేకమై నీలో
మూర్తీభవించి సమ్మదముం జేకూర్చు
మనసార స్మరయించి భ్రమసి నిను జూడ
మూడుప్రేమ లొకష్టి మూర్తిలో దోచి
ఒక్కసారిగ స్వర్గ మెక్కించు దేవ!

శాలంకాయన నందివర్మ పెదవేగి శాసనము

మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

ఈ తామ్రశాసనము క్రొత్తగ ఏలూరుదగ్గర నున్న పెదవేగి యనుగ్రామమునఁ గొంతకాలము క్రిందట బయలుపడినది. ఇది యిటీవల నా మిత్రులైన శ్రీయుత వేమూరి విశ్వనాథశర్మగారి చేతికి రాగా వారు దీనిని ప్రకటనార్థము దయతో నాకొసంగియున్నారు.

ఆకారాదికములు

ఈ శాసనమున నైదు రాగిరేకులు కలవు. ఒక్కొక రేకు $6\frac{4}{5}$" అంగుళముల పొడవును, $2\frac{1}{10}$" అంగుళముల వెడల్పును నున్నది. మొదటిరేకు పైభాగమున నేదియు వ్రాయకుండ విడిచిపెట్టఁబడినది. అయినను రేకు రెండవవైపున ఒక్కపంక్తి మాత్రము కలదు. రేకు మీఁద నొక్కొకపెడకు మూఁడేసి పంక్తుల చొప్పునఁ గలవు. ఈ యైదు రేకులు నొక్క కడియములోఁ దగిలించి యున్నవి. ఈ కడియపు చివరలో ముద్రలోఁదూర్చి తాఁకటము చేయఁబడియున్నది. ఈ కడియముయొక్క వ్యాసము $2\frac{1}{2}$" అంగుళములు. ముద్రయొక్క వ్యాసము $1\frac{4}{5}$" అంగుళములు. ముద్రమీఁద నేదియో విగ్రహ ముద్రించబడి యున్నట్లున్నది కాని యది గుర్తింప వీలులేనంతగఁ జెడిపోయినది.

అక్షరముల స్వరూపము

ఈ శాసనమునందలి యక్షరములు విజయనందివర్మ కొల్లేరు శాసనము[1]నందలి యక్షరములను, నందివర్మ కంతేరు శాసనము[2]నందలి యక్షరములను బోలి యున్నవి. కాని యివి పైని నుడివిన రెండు శాసనములలోని యక్షరములకంటె చాల పొంకముగను, రమ్యముగను నుండి చూచుటకుఁ జాల ముచ్చటగ నున్నవి. శాసనము చెక్కినవాఁడు చాల శ్రద్ధతీసికొని చెక్కినట్లున్నది. తప్పులుకూడ లేవు. ఈ శాసనపులిపికి బర్నెలుపండితుఁడు 'వేంగిలిపి' అని పేరిడెను. బూలరుగారు "ఇది 'తెలుఁగు కన్నడ' అక్షరములఁ బట్టిన లిపికి పురాతనస్వరూప మనిరి." ఇందు 'న', 'త' లకును, 'శ', 'ణ'లకును, భేద మంతగఁ గానరాదు. 'త'కు క్రిందుగఁ గుడిచేతివైపు కొంచెము వంపుండును. 'న'కట్టిగా నుండును. 'ణ'కు కుడిచేతివైపు నిలువుగీటు కొంచెము క్రిందికి వచ్చును. 'శ' అను నక్షరము కట్టు రాదు. ఇంతే భేదము. కంతేరు శాసనమునందువలెనే యిందుకూడ నుపధ్మానీయము గుర్తు బండికాలవలెఁ జూపఁబడినది.

1. Ind. Ant. Vol V p. 175; 2. ఆం. సా. ప. ప. సం. ౧౧ పుట ౧౧౨ ఈ శాసనమున రేకులు చెడి పోవుటవలన నటుము ప్రకటింపబడలేదు కాని నే నాకేకలను జూచితిని.

అయినను పది పదునొకండు పంక్తులలో శ్లోకము బదులు జాలును గలవు. దీని పరిశీలించినవారు సుప్రఖ్యాతియముకు బదులు 'ఆ' గుర్తు వాడునట్లు కీ బదులు 'ఆ' బాగుగ వాడుకలో నుండినట్లు తేలఁగలదు.

ప్రాచీన తామ్రశాసనములమీఁద పృష్ఠకమునందలి ప్రుటలకును లెస్స రేకులమీఁద సంఖ్యలు వేయునాచార మున్నట్లు గాన్పించును. ప్రాచీనపల్లవ, బృహత్పలాయన, శాలంకాయన శాసనములలో నిట్టిపద్ధతి గానవచ్చును. మొదటిచాళుక్యరాజులశాసనముల[1]లోఁగూడ నీయాచారముండెను గాని కాలక్రమమున నిది వదలివేయఁబడెను. ఈశాసనమునఁ బైపద్ధతి ననుసరించి రేకుకొకపెడ సంఖ్యలు వేయఁబడినవి. అట్టివి యైదుపలకలకుఁ గలవు. పటములం దివి స్పష్టముగఁ గానవచ్చుచున్నవి.

శాసన భాష.

శాసనభాష యంతయు సంస్కృతము; గద్యమయము. శాసనమునకు చిట్టచివర మామూలుగ వ్రాయఁబడు 'బహుభి ర్వసుధా దత్తా' అనుశ్లోకములు రెండు మాత్రము గలవు. కంతేరు, కొల్లేరు శాసనము లందువలెనే 'మునుద' అనుపదము ౮వ పంక్తిలో నిందును గానవచ్చుచున్నది. దీనిని 'మున్యద' అని బర్నెలుగారు చదివిరి[2]. కాని యది పొరపాటు. అది 'మునుద' అనియే యున్నది. కాని 'మున్యద'గ లేదు. క్యవర్ణ, నువర్ణములకుఁ గల భేదము పైనిచెప్పిన శాసనములందును గమనింపవచ్చును. ఈశాసనమున[3] ౩వ పంక్తిలోని 'ప్రధానస్య' 'రాజస్య' అనుపదములను ౧౨, ౧౩, ౧౪వ పంక్తులలోని 'భూమి' అనుపదమును, ౧౫వ పంక్తిలోని 'శుక్ల' అనుపదమును జూచినయెడల నీభేదము తెలియఁగలదు. గాని 'విజయదేవవర్మ' ఏలూరుప్రాకృతశాసనమునం దిది 'ముసుద'గ వ్రాయఁబడినది. రెంటికి నర్థ మొకటియే యై యుండును. 'తెలుఁగు', 'తెనుఁగు' అనునట్లు 'ముసుద', 'మునుద' అనియు నుండవచ్చునేమో!

శాసనవిషయములు.

అనేక సమరములందు విజయము నొందిన హస్తివర్మ మహారాజుయొక్క ప్రపౌత్రుఁడును, వివిధధర్మప్రధానుఁడైన నందివర్మమహారాజుయొక్క పౌత్రుఁడును, ప్రతాపముచేత సామంతులను వశపఱచిన చండవర్మ మహారాజుయొక్క జ్యేష్ఠపుత్రుఁడును, భగవంతుఁడైన చిత్రరథస్వామి పాదములను ధ్యానించువాఁడును, బప్పభట్టారకపాద భక్తుఁడును, పరమభాగవతుఁడు నైన శాలంకాయనమహారాజ శ్రీ నందివర్మ త్రిలోకనాథుఁడైన 'విష్ణుగృహస్వామి' యొక్క 'అలుతొఱ' ప్రజపాలకులకు సేద్యము చేయుటకై 'ప్రోలూర' గ్రామమున పది నివర్తనముల భూమియు, 'ముందూర' గ్రామమున పదినివర్తనముల భూమియు 'చెంచెరువ' గ్రామమున ఆఱునివర్తనముల భూమియు, 'కంబురాంచెరువు' లో ఆఱునివర్తనముల భూమియు 'దేవహలము' చేసి విజయవేంగీపురమునుండి యొసంగెను.

1. C. P. No 5 of 1913-14; 2. Burnell's Paleography, pages 135-136; 3. Ep.Ind. Vol. IX, p 56.

శాసనయోగ్యత.

శాలంకాయనచారిత్రము తెలిసికొనుటకు నాధారభూతములైన శాసనములు ఈమనపెదవేఁగిశాసనముతో నాలుగు దొరకినవి (౧) విజయదేవవర్మ ఏలూరు ప్రాకృతశాసనము[1], (౨) చండవర్మయొక్క జ్యేష్ఠపుత్రుఁడైన విజయనందివర్మ కొల్లేరుశాసనము[2], (౩) ఇంతవఱకుఁ బ్రకటింపఁబడనట్టియు, ఇలియటుగారు సంపాదించినశాసనప్రతిమలలో నున్నట్టియు విజయనందివర్మకుమారుఁడైన యువరాజవిజయబుద్ధవర్మయొక్క ప్రాకృతశాసనము[3] (౪) నందివర్మయొక్క కంతేరుశాసనము[4] (౫) స్కందవర్మయొక్క కంతేరుశాసనము[5] (౬) ఈ మనపెదవేఁగిశాసనము. నాలుగైదు శాసనములను కీర్తిశేషులైన శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుపంతులుగారు ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో సటీకముగ తెలుఁగు జర్పించి ప్రకటించి యున్నారు. ఒకటి, మూఁడు శాసనములు ప్రాకృతభాషలో నున్నవి. మిగిలినవి సంస్కృతమున నున్నవి. ఈపైనిచెప్పినయన్ని శాసనములలో మనపెదవేఁగిశాసనమునకుఁ గొంచె మెక్కువయోగ్యత కలదు. ఏలయన నితరశాసనములలో లేనిశాలంకాయనవంశానుక్రమ మిందుఁ గలదు. ఈవంశానుక్రమ మిచ్చుట యందే మన యీపెదవేఁగి శాసనముయొక్క యోగ్యత కలదు.

శాలంకాయనవంశావళి.


ఈశాసనమువలన నీక్రిందివ్రాసిన శాలంకాయనవంశానుక్రమము తెలియవచ్చుచున్నది.

హస్తివర్మ
|
నందివర్మ
|
చండవర్మ
|
నందివర్మ (జ్యేష్ఠపుత్రుఁడు)

ఈకడపటి నందివర్మయే మనశాసనము నందలిదాత. ఇంతవఱకు బయలుపడినశాలంకాయనశాసనములలో హస్తివర్మను జేర్చినశాసన మిదియొక్కటియే. కంతేరుశాసనములను బ్రకటించిన శ్రీలక్ష్మణరావుపంతులుగారు, ఈవఱకే హస్తివర్మను శాలంకాయనులకు మూలపురుషునిఁగఁ జేయుట కాధారభూతమైనది సముద్రగుప్తుని అలహాబాదు జయస్తంభశాసనము. ఆశాసనమున సముద్రగుప్తుఁడు వేంగిదేశపు హస్తివర్మనోడించినట్లు[6] చెప్పఁ

1. Ep. Ind. Vol IX, p 56. 2. Ind Ant Vol. V, p 175. 3. Ibid.
4. ఆం. సా. ప. ప. సం ౧౧. పుటలు ౧౧౩-౧౨౭. 5. Ibid.
6. శ్రీయుత నడింపల్లి జగన్నాథరావుపంతులుగారు సముద్రగుప్తుఁ డాంధ్రదేశమును జయించియుండలేదని 'శారదా' గతజ్యేష్ఠమాససంచికలో (పుటలు ౪౦౭-౪౧౧) నొకవ్యాసము వ్రాసియున్నారు. అందు విష్ణుగోపుని సామ్రాజ్యము పిష్టపురము, కొత్తూరులవఱకు వ్యాపించియుండెననియు, సముద్రగుప్తుఁడు పిష్టపురమును దాటి దక్షిణమునకు రాలేదనియు, వేంగి హస్తివర్మ మొదలగు దక్షిణాపథపురాజులను జయించి వారిని వెంటఁగొని తిరిగి వెడలి పెట్టినట్లు చెప్పుట నిరంబరమునకు వనభ్రాంతిని గావించుకొనుటకు యనియుఁ వ్రాసియున్నారు. కాని యిది సరియైన దనుగఁ గనబట్టదు. దక్షిణాపథమున సముద్రగుప్తునిశాసనములు లేవందమాత్రమున వలదు దక్షిణాపథమును జయింప లేదనుటకు వీలులేదు. చంద్రగుప్తవిక్రమాదిత్యుని శాసనము లేవి దొరకి[illegible] దొరకనంతమాత్రమున వలదు రాజ్యమే

సత్యవతీ పరాశర సమాగమము



క. పరమతపోధనుఁడు పరా, శరుఁ డనుముని తీర్థయాత్ర సనువాఁ డచ్చో
నరుదెంచి యోడ నెక్కుచుఁ, బరికించెఁ మత్స్యగంధి పరగుణాకంధిన్. ౭౩

సీ. తొగలరాయనిఁ గేరు వగమోముతునిద్దంపు, ముద్దు గుల్కెడునగు మోముదానిఁ
అగురుఁగై దువ్వఁబోదు సిరి మేదుపడి నూఁగి, సొగసు లీనెడు వాలుఁ జూపుదానిఁ
దొలుకారు మెఱుఁగుఁదీఁగలఁ బోరు నగఁ జాలు, మిసిమిసిగ్గులు దేరు మేనిదానిఁ
బలుకలఁగమిఁ దోలి పలుకుల దమి సేలు, జిలిబిలిపలుకుల కులుకుదానిఁ

తే. జలుఁగుఁబుట్టంబు గట్టిన చెలువుదాని, పడుచు వసియాడ గడవేయు వడుపుదాని
సత్యవతిఁ గాంచి మోహించి సంభ్రమించి, పూవిలుతుబారి కగ్గమై మునివరుండు. ౭౪

వ. ఆమెతోడ సయ్యోడ నెక్కి పోవుచు. ౭౫

*　　　*　　　*　　　*

చ. అని యిట్లు లమ్మునీశ్వరకులాభరణంబు పరాశరుండు న
మ్మనమున శంకయుం ద్రపయు మాని మనోజజలేజసాయక
ప్రణిహతచిత్తుఁడై తెలిసి భామినికిం గలమాట చెప్పి నాఁ
గవఁబడుచుం దరంబడి వికారరవంబునఁ దెల్పెఁ దెల్వినన్. ౭౯

వ. మత్స్యగంధియు నమ్మహాత్మునికామవికారం బెఱింగి యిట్లనియె: ౮౦

ఉ. జాలరిదానఁ బుట్టి పెలుచం దలిదండ్రులచాటుకన్నెనై
మీలపొలం గడు న్వలచు మేనున మాసతి యిట్టు లుంటి నీ
కేల విరాళి నన్ గదియ నిందలు చూతువు కన్యకాత్వముల్
ప్రేలెడు నింద వచ్చు జననీజనకుల్ వెఱలింతు రిల్లొగిన్. ౮౧

వ. అనినం బరాశరుం డామెకిట్లనియె. ౮౨

క. జాలరిదానవు గావు నీ, వోలలితాంగీ! యెఱుంగవో నీజన్మం
బే లలి నెఱుంగఁ జాలితిఁ, జోలిచి వసురాజుకన్న పుత్త్రివి గదనే. ౮౩

*　　　*　　　*　　　*

క. నే నా పరాశరుండను, మానవతీ! నన్నుఁ బొందుమా నీకు శుభం
బౌ నెమ్మదిఁ గులవర్ధనుఁ, డైన సుతుం గోరుచుంటి నని పలుకుటయున్. ౮౫

*　　　*　　　*　　　*

క. అదె చూడు మో మునీశ్వర! పొదలుచు నున్నారు జనులు మునువెనుకల ని
ప్పుడ మునఁ గడియం గూడునె, కడిపెన సిగ్గగును గాదె కనుఁగొనిరేనిన్. ౮౬

వ. అనిన నమ్మహాత్ముండు తనమాహాత్మ్యంబున. ౮౭


శా. యాతాయాతజనావరోధముగ నీహారంబుఁ గల్పించి దృ
శ్యావతాసాధ్యతమంబునం జెలి స్పృశింపం దానిమేనన్ నము
చ్చ్వాతం బయ్యె సుగంధకుల్యకొని గవ్యూతిద్వయం బట్లఁ ద
త్ఖ్యాతి న్యోజనగంధ గంధవతి నాఁ దన్వంగి పొంగారుచున్, ౮౮

బడియుండుటవలనను శాలంకాయనులకు వేంగీపురము రాజధానియగుట వలనను సముద్రగుప్తునికి సమకాలికుఁడై వేంగీపురము రాజధానిగఁ బరిపాలించుచుండిన శాలంకాయన రాజు హస్తివర్మయే యని నిర్ధారించియుండిరి. ఈ పెదవేఁగిశాసన మాసిద్ధాంతమును బలపఱుచుచున్నది. అందువలన మనకిప్పుడు తెలిసినంత వఱకు హస్తివర్మయే శాలంకాయనులకు మూలపురుషుఁడని నిస్సంశయముగ నిశ్చయింపవచ్చును. ఇఁక దరువాతి రాజులనుగూర్చి విచారింతము.

ప్రాకృతభాషాశాసనములు సంస్కృతభాషాశాసనములకంటెఁ బూర్వపువనుటకు సందియములేదు. ప్రాకృతభాషాశాసనములలో శాలంకాయనరాజులు విజయదేవవర్మయొకఁడును, విజయనందివర్మ కుమారుఁడైన యువరాజబుద్ధవర్మ యొకఁడును గాన్పించుచున్నారు. మనకుఁ దెలియవచ్చిన శాలంకాయన వంశానుక్రమమున నందివర్మ కలఁడు కాని విజయదేవవర్మ కానరాఁడు. అటుతరువాత నందివర్మకు చండవర్మయను కుమారుఁడేకాని యువరాజ బుద్ధవర్మయను మఱియొక పుత్రుఁ డున్నట్లు మనకుఁ దెలియరాదు. బుద్ధవర్మయు, దేవవర్మయు ప్రాకృతశాసనములందుఁ గానవచ్చుచుండుటచేత వారు సంస్కృతశాసనములందుఁ జేర్పఁబడినవంశవర్మ జ్యేష్ఠపుత్రుఁడగు నందివర్మకుఁ బూర్వులనియు, హస్తివర్మ తరువాతివా రనియు నిశ్చయింపవచ్చును. ప్రాకృతశాసనములందుఁ గానవచ్చు నందివర్మ మనశాసనమునందలి మొదటి నందివర్మగ నేను భావింతును. మనశాసనమును బట్టి మొదటి నందివర్మకుఁ జండవర్మ యనుకొడుకు కలఁడని మనకుఁ దెలియును. ఈప్రాకృతశాసనము ననుసరించి మొదటినందివర్మకు బుద్ధవర్మ

చేయలేదనియందుమా! శాసనము లేనియు లేనివానినే రాజ్యముచేసిన ట్లొప్పుకొనుచుండినపుడు జయించినట్లు చెప్ప కాని శాసనము వేయించినవానినిగూర్చి అట్లనుట యుక్తముకాదు. అదిగాక దక్షిణాపథమును జయింపఁ బోయినపుడే యట్టిశాసనమును వేయించినచో విష్ణుగోపుని రాజధానియగు కాంచీపురమునే పట్టుకొనెనని చేల చెప్పరాదు? కదంబులను గాంగులనుగూడ జయించెనని చేల చేర్పఁబడరాదు? హస్తివర్మ మున్నగురాజుల నెవ్వరినో అయిదారుగురినే చేల చేర్పఁబడవలెను? విష్ణుగోపుని సామ్రాజ్యము పిష్టపురమువఱకు వ్యాపింపలేదని నా నమ్మకము. ఏలయన ప్రాచీన పల్లవశాసనములన్నియు కృష్ణానదికి దక్షిణముననే బయలుపడినవి కాని ఉత్తరమున దొరకలేదు. అదియటుండ కృష్ణా గోదావరీనదులమధ్యనుండిన వేంగి శాలంకాయనరాజ్య మేమైనది? శాలంకాయనులు పల్లవవిష్ణుగోపునికి సామంతులుగనుండి రందురా? ఆ సిద్ధాంతమును జెప్పఁబడియుండలేదు. ఉన్నదనుట కట్టి యాధారములుకలవో లేవనుటకు నట్టియాధారములే కలవు. అయినను ప్రాచీనపల్లవశాసనముల ననుసరించి పల్లవరాజ్యము కృష్ణ దాటి వ్యాపించియుండలేదని తెలియఁగలదు. ఏలయన వేంగిని శాలంకాయనులు, విష్ణుకుండిరాజులు, చాళుక్యులు వరుసగా పాలించియున్నారు. ఇంతవఱకు బయలుపడిన శిలాశాసనముల ననుసరించి ఏ శాసనము పల్లవులను సామంతులుగ నున్నట్లు చెప్పట్లేదు. అందువలన వీరు స్వతంత్రులుగ రాజ్యము చేసిరనుటయే యొప్పినము. పంతులుగారు చెప్పిన మిగిలిన యుక్తులన్నియు నే నంగీకరింతును. సముద్రగుప్తుఁడు హస్తివర్మను వేంగిని జయించుట నిజమనియే నానమ్మకము. కాని ఆంధ్ర, కళింగ దేశములందలి రాజులందఱు చేరి తిరుగఁబడుటవలన నతఁడు దేనికనుఁ బోయియుండుననుటకు సందియము లేదు. పంతులుగారు చెప్పిన మిగిలిన విషయముల నన్నిటినిగూర్చి

యను కుమారుఁడుకూడఁ గలఁడనియు, అతఁడే యువరాజనియు, నతఁడే కారణముననో యిందు పేర్కొనఁబడలేదనియు నాయూహ. ఇట్లు పేర్కొనఁబడనివాఁడు మనశాసనమున మఱియొకఁడు కలఁడు. మనశాసనమునుబట్టి చాలరైన నందివర్మ చండవర్మయొక్క జ్యేష్ఠపుత్రుఁడని తెలియుచున్నది. కాని యానందివర్మ సోదరుఁడుమాత్రము మనశాసనమున పేర్కొనఁబడియుండలేదు. ఈ పేర్కొనఁబడనిసోదరుఁడు కంతేరుశాసనపు స్కందవర్మయనియు, కంతేరుశాసనపు నందివర్మయు మననందివర్మయు, కొల్లేరుశాసనపు విజయనందివర్మయు నొక్కరే యనియు నా యభిప్రాయము. ఈ స్కందవర్మ నందివర్మ పిదప రాజ్యము చేసియుండును. నందివర్మ, స్కందవర్మలశాసనములు రెండును కంతేరులో నొకచోటనే దొరకుటయు, రెండుశాసనములందును ప్రతిగ్రహీతలు మాద్గల్యసగోత్రులే యగుటయు నాయూహను బలపఱచుచున్నవి. అంతియకాక కంతేరుశాసనములందలి లిపికిని మనశాసనమునందలిలిపికిని భేదముకూడ నంతగఁ గానరాదు. ఇఁక దేవవర్మ యొకఁడు మిగిలియున్నాఁడు. అతఁడు మొదటినందివర్మకు గాని, విజయబుద్ధవర్మకు గాని సోదరుఁడై యుండవచ్చును. లిపినిబట్టి యాతఁడు బుద్ధవర్మకు ముందువాఁడో, తరువాతివాఁడో యూహింతమన్న బుద్ధవర్మశాసన మింతవఱకుఁ బ్రకటింపఁబడియుండలేదు. అది ప్రకటింపఁబడునంతవఱకు అతనిని మొదటినందివర్మ సోదరునిగ భావింతము. ఇంకను శాలంకాయనశాసనములు దొరకినగాని నేనుచేసిన యీ యూహలందలి సత్యాసత్యములు బయలుపడవు. నేనుచేసిన యూహల ప్రకారము శాలంకాయనవంశావళి యీక్రింది విధముగ నుండఁగలదు.



శాసనకాలనిర్ణయము.

ఇందు శకవర్షసంఖ్య నిచ్చియుండలేదు; కాని దాతయొక్క విజయరాజ్య సంవత్సరములు తెలుపఁబడినవి. ఇది నందివర్మ పరిపాలనకాలము పదవయేట నిచ్చిన శాసనము. కొల్లేరు శాసనమునందలి నందివర్మయు నీతఁడు నొక్కరే యని యిదివఱలోఁ దెలియఁజేసియున్నాను. ఆశాసన మీతని విజయరాజ్య సప్తమసంవత్సరమునాఁటిది, అనఁగా కొల్లేరు శాసనమిచ్చిన మూఁడేండ్లకు నందివర్మ యీ పెదవేఁగిశాసనము నిచ్చియున్నాఁడు. శ్రావణమాస శుక్లపక్ష ప్రతిపత్తిథిని ఈపట్టిక యొసంగఁబడినది. ఫలానసంవత్సరమునాఁటిదని నిశ్చయముగఁ జెప్పుట కీశాసనమున నింకెట్టి యాధారము లేవియు లేవు. అయినను ఒక్క

విధముగ నీశాసనకాలమును నిర్ణయింప వచ్చును. శాలంకాయనులతరువాత వేంగీ దేశము నేలినవారు విష్ణుకుండివంశజులై నట్లు శాసనములవలన మనకుఁ దెలియవచ్చుచు న్నది. ఈవిష్ణుకుండివంశజులను చాళుక్యులో డించి వేంగీవిషయమును స్వాధీనముచేసికొని నట్లును మనకుఁ దెలియును. చాళుక్యులు విష్ణు కుండిరాజులను క్రీ. శ. ౬౧౦ వ ప్రాంతమున జయించినట్లు శ్రీ కోమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు నిర్ధారణచేసియున్నారు.[1] వారి కాలనిర్ణయము ప్రకారము: విష్ణుకుండి రెండవమాధవవర్మ క్రీ. శ. ౪౦౭ మొదలు ౪౪౪ వఱకును, మొదటి విక్రమేంద్రవర్మ ౪౪౪ మొదలు ౪౬౯ వఱకును, ఇంద్రభ ట్టారకవర్మ ౪౬౯ మొదలు ౪౯౬ వఱకును, రెండవవిక్రమేంద్రవర్మ ౪౯౬ మొదలు ౫౨౮ వఱకును బరిపాలించిరి. వీరిలో రెండవ మాధవవర్మ 'త్రికూటమలయాధిపతి[2]' యని చెప్పఁబడియుండుటచేత విష్ణుకుండివంశజు లప్ప టికి వేంగిదేశమును జయింపలేదనుట స్పష్టము. కాని ఇంద్రభట్టారకవర్మనాఁటి విశాఖపట్ట ణమండలములోఁ గొంతభాగము వీరికి స్వాధీ నమయ్యెననుటను అతని రామతీర్థము తామ్ర శాసనము[1] రుజువుచేయుచున్నది. ఇతని తన యుఁడైన రెండవ విక్రమేంద్రవర్మ నాఁటికి వేంగీదేశము విష్ణుకుండి ప్రభువులకుఁ బూర్తిగ స్వాధీనమయ్యెనని వేఱుచెప్పనక్కఱలేదు. ఏల యన నాతని కాలమున వేంగీ దేశమునకు చెందులూరు రాజధానిగ నుండెనని అతని పెద్దవేగి శాసనమువలననే తెలియుచు న్నది. అందువలన వేంగిని మొదటజయించిన విష్ణుకుండిరాజులు మొదటి విక్రమేంద్రవర్మ యో లేక ఇంద్రభట్టారకవర్మయో అయియుండ వలెను. అందు ముఖ్యముగ నింద్రభట్టారక వర్మ కావచ్చునని నానమ్మకము. మనమిప్పుడు చేసినవంశానుక్రమము ప్రకారము శాలం కాయనులలో రెండవనందివర్మ, అతనిసోద రుఁడు విజయస్కందవర్మ అనువారు కడపటి వారు. వీరితో శాలంకాయన పరిపాలనము వేంగిలో నంతమగుచుండుటచేత విష్ణుకుండి విక్రమేంద్రవర్మ, ఇంద్రభట్టారక వర్మలకు శాలంకాయన రెండవనందివర్మ, స్కంద వర్మలు సమకాలికులు కావలసియుండును. అందువలన మననందివర్మయు నాఁటివాఁ డగుటచేత మనపెదవేగిశాసనము క్రీ. శ. అయిదవశతాబ్దికడపటిదగును. ఇట్లు చూచిన నిదివఱలో కంతేరుశాసనము ననుసరించి లక్ష్మణరావుపంతులుగారు రెండవనందివర్మకు చేసినకాలమునకుకూడ సరిపోవుచున్నది. మనము నిర్ణయించినకాలము సరియైనదగునో కాదో చూచుటకు మఱియొకమార్గముకలదు. ఎట్లన, హస్తివర్మనుండి రెండవ నందివర్మవ ఱకు మధ్య నైదుగురురాజులు కలరు. హస్తి వర్మ సముద్రగుప్తునిదండయాత్ర నాఁటివాఁ డని మనకుఁ దెలియును. ఆదండయాత్ర క్రీ. శ. ౩౫౦ లో జరిగెను. అప్పటినుండి రెండవ

1. Journal of Letters, p. 43; 2. శ్రీ పంతులుగారు విష్ణుకుండిరాజులవిషయమునఁ జేసినకాలనిర్ణయము సరిగానున్నదని నావిశ్వాసము; విష్ణుకుండిరాజులు వేంగిని జయించినకాలమునే గ్రహించితిని; 3. C.P. No.

నందివర్మవఱకుఁ గల మైదుగురు రాజులకు నొక్కొకరి కిరువదియైదు సంవత్సరముల చొప్పున లెక్కచూచినచో నందివర్మనాటికి క్రీ ౪౭౫ రాఁగలదు. అనగా రెండవ నందివర్మ క్రీ ౪౭౫ నాఁటివాఁడని తెలియుచున్నది. ఇతఁడు విష్ణుకుండి ఇంద్రభట్టారక వర్మకు సమకాలికుఁడు కా యింద్రభట్టారకుఁడే వేంగిని జయించి యుండునని యదివఱకుఁ జేసిన యూహ కది సరిపోయినది. అందువలన విష్ణుకుండి ఇంద్రభట్టారకుఁడు రెండవ నందివర్మను గాక శాలంకాయనులలోఁ గడపటి వాఁడైన విజయస్కంధవర్మను జయించి యుండుననుట నిస్సంశయము.

స్థల నిర్ణయము.

ఇందు నాలుగుగ్రామములు కలవు (౧) *ప్రాలూరు (౨) ముంజూరు (౩) చెంచెరువు (౪) కంబురాంచెరువు. వీటిలో ముంజూరు మాత్రము ఏలూరుతాలూకాలో నేలూరు నుండి జంగారెడ్డిగూడెమునకుఁ బోవుబాట మీఁద పెదవేఁగి కీశాన్యదిక్కున నున్నది. కంబురాంచెరువు కమ్మరచెరువు కావచ్చును కాని ఆపేరుగలగ్రామ మేదియుఁ గానరాదు. ఉత్తరకొమ్మర, దక్షిణకొమ్మర యని ఏలూరు తాలూకాలో రెండుగ్రామములు కలవు. మన శాసనమునందలి కంబురాంచెరువు (కమ్మరచెరువు)నకును ఈ కొమ్మరగ్రామములకు నేదైన సంబంధ ముండునేమో.

టాలెమీయను భూగోళశాస్త్రజ్ఞుఁడు పాలూరయను గ్రామమును బేర్కొని యది గొప్ప రేవుపట్టణమని తెలిపియున్నాఁడు. అతఁడు తెలిపిన 'కంటకస్సైల (ఘంటశాల,) కొడ్డూర (కోడూరు) అనునవి రెండును శాలంకాయన రాజ్యములోని సుప్రసిద్ధములైన రేవు పట్టణములు. టాలెమీ తెలిపిన పాలూర రేవు పట్టణము మన యీ పెదవేఁగి శాసనమున బేర్కొనఁబడిన ప్రాలూరయై యుండునా? కాని యీ గ్రామముకాని చెంచెరువుగాని ఏలూరుతాలూకాలో నిపు డెచ్చటను గానరాదు.

దానవిషయము.

ఇచ్చినదానము భూమి: ఇది నివర్తనము[1]లలోఁ దెలుపఁబడినది. దీనిని 'దేవహాలము' చేసి యిచ్చినట్లు కలదు. 'దేవహాల' మన నేమి? నందివర్మయొక్క ఉడయేందిరము శాసనమునను[2], సింహవర్మ మంగడూరు శాసనమునను[3], రెండవకుమార విష్ణువు చెందలూరు శాసనమునను[4], సింహవర్మయొక్క పీకిర శాసనమునను 'దేవభోగహాలము' కాన్పించుచున్నది. కాని 'దేవహాలము' కాన్పించుట లేదు. 'దేవభోగ

* ఈ గ్రామముల పేళ్లన్నియు శాసనమున అకారాంతములుగనే వ్రాయఁబడినవి. ఇప్పటి వర్ణక్రమము ననుసరించి వాటిని ఉకారాంతములుగ వ్రాసియున్నాను.

1. శ్లో. చతుర్హస్తో భవేద్దణ్డో లఘుః పఞ్చకరాత్మకః, తద్దణ్డైర్ఙ్గలం పఞ్చయుతైః ప్యాత్తనం మానశేవకః, అ ౧. ౧౯౭. పఞ్చవింశతిభిర్దణ్డైః కథితాస్తు నివర్తనమ్. అ ౧. ౨౦౦—శుక్రనీతిసారము.

2. Ep. Ind. Vol. III, p 146; 3. Ind. Ant. Vol. V p. 154; 4. Ep. Ind. Vol. VIII, p 235;

హాలమన 'దేవదాయము' చేసిన భూమి యని యర్థము చెప్పఁబడినది. హాలమున కనేకార్థములు కలవు. (౧) సేద్యముచేయఁబడుభూమి[1] (౨) ఇన్నిహాలముల భూమి యని హాలమునకుభూమికొలత ప్రమాణము[2]గఁగూడ నర్థము కలదు. (3) హాలమునకు భూమి[3]యనునర్థము కూడ గలదు. ఈకడపటియర్థమే మన శాసనమునందలి హాలమనుపదమునకు సరిపోవుచున్నది. దేవహాలమన దేవభూమి లేక దేవనిమాన్యము అని చెప్పఁదగును. దేవభోగహాలమనినను దేవహాలమనినను ఒక్కటే. 'విష్ణుగృహస్వామి[4]'యను దేవునికి ఆయా గ్రామములలో నంతంత భూమి దేవమాన్యము (దేవదాయము)చేసి సేద్యము చేయునిమిత్తము 'అలుతొర' ప్రజపాలకులకు నొసంగెనని యర్థము. 'దేవహాలము' వలెనే 'భిక్షుహాలము' అనుపదమొకటి[5] కలదు. 'భిక్షుహాల'మన భిక్షువులకిచ్చినమాన్యము. ఈపదము కాన్హేరుని శాసనములలో గాన్పించుచున్నది.

ప్రజపాలకులన గోవులమందలను గాచువారు. దేవుని క్షీరారాధననిమిత్త మొసంగిన గోవులను గాచువారు. వీరు 'అలుతొర' ప్రజపాలకులని తెలుపఁబడినది. 'అలుతొర'[6] యనునది ఒకగ్రామముపేరై యుండవచ్చును. ఆగ్రామమునందలి ప్రజపాలకులు అని యర్థము. ఇట్టిపేళ్లుగల గ్రామములు కన్నడదేశమునఁ జాలగలవని వింటిని.

ఆజ్ఞప్తి : దూతకుఁడు.

విజయనందివర్మ కొల్లేరుశాసనమునను, ఈశాసనమునను ఆజ్ఞప్తి యొకఁడే; అతని పేరు మూలకురభోజకుఁడు. పల్లవశివస్కందవర్మశాసనము[7]నను, కళింగాధిపతి అనంతశక్తివర్మశాసనము[8]నను భోజకులే 'ఆజ్ఞప్తి'గ నుండిరి. ఈ భోజకు లెవరు? వీరు సూర్యారాధకులైన ఒకతెగఆర్యకులు (Priests) అని

1. Ind. Ant. Vol. V, p 52; 2. Kullukabhatta's commentary on Manusmriti, Ch VII. sl.119; C P. No. 3 of 1919-20; Ep. Ind. III. p 127; 3. Monier William's Sanskrit Dictionary 4. విష్ణ్వాలయమునకు విష్ణుగృహ (విష్ణుగర) మని యీ దక్షిణ తమిళ శాసనములందు పేర్కొనుచున్నది. Ep. Rep. 1923, Ins 178 & 186 Ec.; 5. Ep Ind. Vol. VII. p 66. Karle cave Ins. No 19. 6. ఇది కన్నడపదముగఁ గన్పట్టుచున్నది. కన్నడమున అలు అనఁ బుణ్యమనియు, తొరెయన నదియనియు నర్థము కలదు. అందువలన అలుతొరె యనఁగా నీళ్ళపుణ్యనదియనియు నర్థము చేయవచ్చును. శాలంకాయన రాజ్యము కృష్ణాతీరమున వ్యాపించియుండుటచేత నీ 'అలుతొరె' యనునది కృష్ణకు వాడఁబడినపేరని యూహించిన నూహింపవచ్చును. అప్పుడు పుణ్యనదీ (కృష్ణానదీ) తీరమున నున్న వ్రజపాలకులని యర్థమగును. అదియటుండ ప్రాచీనకన్నడశాసనములందు పెలుతొరె, పెద్దొరె, కిఱుతొరె యనుపదములు గాన్పించుచున్నవి. పెలుతొరెయనఁ బెద్దనదియనియు, కిఱుతొరెయన చిన్ననదియనియు నర్థము. పెలుతొరెయనునది కృష్ణానదికిని, కిఱుతొరెయనునది తుంగభద్రకు వాడఁబడినది. (Ep. Ind Vol. VI. p 251; Ep. Carn. Vol. III-M1 122 and Intro 19; Ep. Ind Vol. XII; p 293. Geographical notes by Dr. Fleet-Ind. Ant. Vol XXX p 106 and Ep. Ind. Vol XII p 273) కన్నడోచ్చారణప్రకారము పెలుతొరె పొలుతొరె కావచ్చును. ఈ పొలుతొరె అలుతొరె యగునా? 7. Ep. Ind. Vol I. p1. 8. ఇది నాయొద్దనున్నది. త్వరలోఁ బ్రకటింపఁగలను.

మానియరు విలియమ్సు సంస్కృతనిఘంటు వునఁ గలదు. భోజకపదమునకు 'ఊరిపెద్ద' (Village Headman) యని కైల్డర్సువాలీనిఘంటువులోఁ గలదు. బూలరు భోజకపదమునకు ఈనాందారు[1] (Freeholder) అని యర్థము చెప్పుచున్నాఁడు. అందువలన నిచట ఊరిపెద్ద యని కాని ఈనాందారని కాని గ్రహించుట యే యుక్తమని నాయభిప్రాయము. భోజ, భోజకపదములు రెండు నొక్కటియే; ఇట్లే (త్రికూట-త్రికూటక; రాష్ట్ర-రాష్ట్రక) ఈ భోజపదమే భోయగ మారియుండును (ఇట్లే రాజ—రాయు, సూర్య-సూర్య). ఇట్టిభోయ పదములు బ్రాహ్మణ ప్రతిగ్రహీతలకు విశేషణములుగ వాడఁబడియుండుటను సర్వలోకాశ్రయుని చందలూరుశాసనము[2] నను, రెండవ విష్ణువర్ధనుని చేయూరుశాసనము[3] నను, పూర్వచాళుక్య ఇంద్రభట్టారకవర్మ శాసనము[4]నను జూడఁగలము.

ఇంద్రభట్టారకవర్మ శాసనము	విష్ణువర్ధనుని శాసనము	సర్వలోకాశ్రయు శాసనము
ఇట్టపూరోఁయ మొదలగునవి. (శాసనము ప్రకటింపఁబడిన భాగముచే నింతకన్న హెచ్చుపదములు కనఁబడుటలేదు.)	తొండమూరోఁయ చంద్రపూరోఁయ చేయూరోఁయ ముద్దనూరోఁయ కోయిలబోయ ఈత్వినోలబోయ పుసోలూరోఁయ మారబోయ మొదలగు పదములు గలవు.	చంద్రిబోయ కొల్లిపుసోబోయ నిడేనబోయ సరియిడిబోయ కోడింకిబోయ కాళిబసబోయ

పై మూఁడు శాసనములందలి విశేషణపదములను జూచిన నిట్లని యూహింపవచ్చును. ఈపైపదములలో 'బోయ' అనునది చాల భాగము గ్రామనామములని యూహింపఁ దగినపదములతోఁ గలిసియున్నదని స్పష్టపడఁగలదు. అందువలన బోయయనఁగా నా పదమునకు వెనుకనున్న యూరికి పెద్దయని గాని లేక యాయూరియీనాందారని గాని యూహించుటయే సమంజసముగఁ గన్పట్టుచున్నది.

కీలకుఁడు 'కాటికరి' అనువాఁడు. ఇతఁడు 'రహస్యాధికృతుఁ'డని తెలుపఁబడినది. అనఁగా నిప్పటి ప్రైవేట్ సెక్రటరీకి సరిపోలినవాఁడని చెప్పఁదగును.



1. Ep. Ind. Vol 1, Translation: Line 50 in Sivaskanda Varma's grant; 2. Ep. Ind. Vol

మూలము[1]

మొదటి రేకు : రెండవ పక్క

౧. స్వస్తి విజయవేఙ్గీపురాత్ నైకసమరావాప్తవిజయినో
౨. హస్తివర్మ్మ-మహారాజస్య ప్రపౌత్రః వివిధధర్మ్మ
3. ప్రధానస్య నన్దివర్మ్మ-మహారాజస్య పౌత్రః

రెండవ రేకు : మొదటి పక్క

౪. ప్రత్యాపోఢిత-సామన్తస్య చణ్డవర్మ్మ-మహారాజ
౫. స్య పుత్రో జ్యేష్ఠః భగవచ్చిత్రరథస్వామి
౬. పాదానుధ్యాతో బప్పభట్టారకపాదభక్తః

1. నావద్దనున్న రేకుల ననుసరించి.

రెండవరేకు : రెండవవైపు

౭. పరమభాగవత శ్శాలఙ్కాయనో మహారాజ శ్రీనన్ది

౮. వర్మ్మా ప్రాలు(లూ)రగ్రామే మునుదనహిజా గ్రామేయు

౯. కా న్సమాజ్ఞాపయతి [।*] అస్తి అస్మద్ధర్మ్మాయశోభి

మూడవరేకు : మొదటివైపు

౧౦. వృద్ధ్యర్థ[మ్] త్రిలోకనాథస్య విష్ణుగృహస్వామినః అఃఖ

౧౧. లోకప్రజపాలకానాం కృష్టం దేవహాల మ్మాత్వా

౧౨. అస్మాభి భూమినివర్త్తనాని దశ ౧౦ దత్తైవ

మూడవరేకు : రెండవ ప్రక్క

౧౩. ముణ్డూరగ్రామే భూమినివర్త్తనాని దశ ౧౦ చెఱ్పురు

౧౪. వగ్రామే భూమీ(మి) నివర్త్తనాని షట్ ౬ తణ్డై

౧౫. వ కమ్మురాఞ్చెఱువే భూమినివర్తనాని షడ్ ౬

నాలుగవరేకు : మొదటిప్రక్క

౧౬. దత్తాని తదవగమ్య దేశాధిప త్యాయుక్తక వల్ల

౧౭. భరాజపురుషాదిభి [స్సర్వ్వపరిహారై *] ర్పరిహర్త్తవ్యాని॥

౧౮. ప్రవర్ద్ధమానవిజయరాజ్యసంవత్సరస్య దశ

నాలుగవరేకు : రెండవవైపు

౧౯
౨౦
౨౧

౧౯. మస్య ౧౦ శ్రావణమాసశుక్లపక్షస్య ప్రతిప
౨౦. ది పట్టికా దత్తా [।*] ఆజ్ఞప్తి మాణలకురభోజక [।]
౨౧. విషుసం రహస్యాధికృతేన కాటికురినా [॥]

అయిదవరేకు : మొదటివైపు

౨౨
౨౩
౨౪

౨౨. బహుభి ర్వసుధా దత్తా బహుభి శ్చానుపాలితా [।] ...
౨౩. యస్య యస్య యదా భూమి స(స్త)స్య తస్య తదా ఫలమ్ [॥*]
౨౪. షష్టివర్షసహస్రాణి స్వర్గే క్రీడతి భూమిదః [।]

అయిదవరేకు : రెండవవైపు

౨౫



వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

కృష్ణాజిల్లాలో మొవ్వ అని ఒకగ్రామ మున్నది. ఆంధ్ర దేశమందు వేణుగోపాలపదాలు వినని, విని ఆనందించని, రసికులు అరుదుగా ఉంటారు. ఆపదములను రచించిన కవి ఆవూరివాడే నంటారు. సంగీతసాహిత్యములు ఆవూరినీరు తాగితే పట్టుపడునని పూర్వము పెద్దలు చెప్పుకొనేవారు. ఇప్పు డట్టి దేమీ కానరాదు. కృష్ణకాలువ వచ్చి అభూమి మాగాణి కావడముచేత నీటి గుణము మారినదని అక్కడివా రంటారు. కాలోలును! పూర్వకాల మక్కడ సంగీత విద్వాంసు లనేకులు ఉండేవారట!

అవూరికి చేరువనే కూచిపూడి అని ఒక గ్రామ మున్నది. అవూరివారందరు భాగవత ములాడుదురు. వీధినాటకాలలో వారిది పెట్టినపేరు. సిద్ధేంద్రులని యోగీంద్రు లొకరు అవూరివారికి ఆవిద్య నేర్పినారట! పారంపర్యముగా ఆవిద్యనే వా రభ్యసించవలసినట్లు కూడా విధించినారట! ఇప్పటికీ అక్కడ అట్లే జరుగుతున్నది. ఈ యీ రెండుగ్రామములు చేరువగా ఉండడముచేత, ఆవూరివారివిద్య ఈవూరివారికి, ఈవూరివారివిద్య ఆవూరివారికి అంటుసోకకూడా ఉండేవట పూర్వకాలమున?

నేనిప్పుడు చెప్పబోయేకథలో స... రామయ్యగారొక్కరు తప్ప ఈమ... ములో మొవ్వలో సంగీతవిద్వాంసులు ... వ్వరూ లేరు. వారి రామయ్యగారని అక్కడ ఒక రున్నారన్న సంగతి, ఆయన గొప్పసంగీత విద్వాంసులన్న సంగతి, ఈకథ ముగిసినతర్వాతనే ఇప్పటి వారికయినా తెలుస్తుంది.

రామయ్యగారు 1860 ఆ ప్రాంతముల జన్మించియుండును. ఆయన పసితనమునాటికి తెలుగు దేశమున త్యాగరాజకృతు లంతగా వ్యాపించలేదట! అప్పుడు అష్టపదులు, తరంగాలు, తాళ్లపాకవారి పదాలు, తంజావూరి పదాలు మొదలయినవి హెచ్చుగా పాడేవారట! మనము విని యెరుగము గాని వారి రామయ్యగారు బాల్యములో బహుఖ్యాతిగా వీణవాయించేవారనీ, పాడేవారనీ, ఎరిగిన వారివల్ల విన్నాను. దీనికి నమ్మకముగా ఈ క్రింది కథకూడా విన్నాను. మైసూరునుంచి వీణసాంబన్నగారని ఆకాలములో ఒక మహావిద్వాంసుడు ఆంధ్ర దేశమునకు వచ్చి బందరు మొదలయిన చోట్ల శిష్యబృందముతో కొన్నిమాసము లుండి, అనేక గానసభలు జరిపి బహుకీర్తిని

...మన
...ట్టికలెక్టరు
...ము అందుకొని
...వాయించండి" అని
...వర్ష మన్నట్టు నే నీరా
...వాయిస్తూ ఉంటే అనుభ
...ంచి చలేక ఇంకేదో రాగము
...ంచుమంటాడేమి అజ్ఞుడు అని కోపించు
...ని వీణశ్రుతి తప్పించి క్రిందపెట్టి "ఈసాంబ
శివపాట ఆసాంబడు వినవలెగాని నీవు వినే
దేమిటి, పో, పొమ్మన్నాడట ఆసాంబన్న
గారు అటువంటిసాంబన్నగారు మనవారిరామ
య్యగారి వీణాగానము విని ఆనందపరవశుడై
కౌగిలించుకొని "అసాధారణమైనది నాయనా
నీపాండిత్యము"అని అభినుతించినాడట! ఆసాంబ
న్నగారప్పుడు రామయ్యగారిని మైసూరికి పిలు
చుకొనిపోయి మహారాజాగారి దర్బారులో
పాటకచ్చేరీపెట్టించి గొప్పసత్కారము జరిపించి
నాడట! మహారాజాగారప్పుడు మహానందము
చెంది రామయ్యగారికి రెండునూటపదహార్లు,
రెండుచేతులకు రత్నాంకితములైన కడియము
లు, దుశ్శాలువులు, జలుగుబంగారుసరిగెపనిగల
తలగుడ్డ, అంగీ, వస్త్రాలు ఇచ్చి సమ్మానించి
నారట! ఇది మనపుట్టుకకు పూర్వపు ముచ్చట

ఇటీవల దారిద్ర్యముచేత మురుగులజత
కరిగించుకొన్నారట కాని పెట్టె చీకుళ్లయి
చిమటపోట్లకొట్లతో ఉన్న శాలువులను,
అంగీతలగుడ్డలను, అప్పుడప్పుడు రామయ్య
[illegible]

ఉండడము అనేకు లెరుగుదురు. ఇంత ప్రఖ్యాతి విద్వాంసుడయిన రామయ్యగారికథ యిట్లై వర్ధిల్లుచుండి తార్మారు కాజొచ్చినది.

ఆయన కొక్కతే కుమార్తె. మంచి గారాబముతో కూతుర్ని పెంచినాడు. తన పాండిత్యగౌరవమునకు తగినట్లు ఉండవలెనని తాహతుకుంచి మంచికట్నమిచ్చి గొప్పసంబంధము కుదిర్చినాడు. పెద్ద వైభవముతో పెండ్లి చేసినాడు. ఆ పెండ్లికి చెన్నపట్నమునుంచి గొప్ప సన్నాయిపాటగాళ్లు వచ్చినారు. ఇంకా సంగీతవిద్వాంసు లనేకులు వచ్చినారు. వారి వారికి ఆయన గొప్పసమ్మానములు జరిపినాడు. ఇంత మొత్తుతో వివాహము జరుపడమునకు తగినంత ద్రవ్యము ఆయనచేతిలో లేదు. మూడెకరాలమాగాణే ఆయనకున్న భూవసతి. తన పాండిత్యవైభవమును విశ్వసించి, అప్పుచేసి ఆయన అంత గొప్పగా పెండ్లి చేసెను. పెద్ద పెద్దచోట్ల నాల్గు కచేరీలు జరిపి అవలీలగా అప్పుతీర్చ గల్గుతానని అనుకొన్నాడు. ఆయన తలపు అట్లాఉంటే దైవము తలపు అన్యథాగా ఉండెను. పెళ్లి అయి నెలతిరగకముందే ఆ అల్లుడు అంతరించినాడు. అయ్యో! ఆయనకథ అష్టముతిరగడాని కిదే ఆరంభము! కూతురి దుఃఖము పెద్దకడుపుకోతగా ఆయన కేర్పడ్డది. ఆకష్టముతో మనస్సు చీకాకై చెడగా ఆయన రెండుమూడేళ్లు ఇల్లు విడిచి పదచలనము చేయలేదు. చింతతో చిక్కిపోయినాడు. అప్పు పెరిగినది. పొలముమీది రాబడి బువ్వకు అటే అటకుంజా ఉన్నది. చిక్కులలో చిక్కు
[illegible]

గినవారు సంగీతసారస్యము బాగా తెలిసిన వారు పలువురు ఉండేవారు. ఆయనకు కలిగిన ఆపదనుగూర్చి చింతిస్తూ తగినతోడ్పాటు జరుపుటకు యత్నిస్తూ ఉండేవారు. ఇట్లా ఉండగా ఆ కాలమునబందరులో ఒకగొప్ప షాహుకారింట్లో వివాహమువచ్చినది. జమీందారీయెత్తున ఆవివాహపుయేర్పాట్లుజరిగినవి. పెద్దలందరు ఆలోచించి ఆపెండ్లికి హరిరామయ్యగారి పాటకచ్చేరీ నిర్ణయించినారు. అప్పులవాళ్ల తల్లుచేత రామయ్యగారందుకు ఒప్పుకొన్నారు. మూడు నూటపదహార్లు ఇచ్చేటట్లు ఏర్పాటు జరిగినది. అప్పటికింకా గ్యాసులైట్లు ఆప్రాంతముల వ్యాపించలేదు. మదరాసునుండి అప్పుడే ఆపెండ్లికే తొలిసారి వాటిని తెప్పించినారు. పెండ్లినాటి సాయంకాలము హరి రామయ్యగారిపాటకచ్చేరికి అనేకులు వచ్చిరి. గ్యాసులైట్లను వెలిగించిరి. రామయ్యగారు వీణ శ్రుతి దిద్ది వాయింప నారంభించినారో లేదో వెలిగించడములో ఏదో అసందర్భము జరిగి అంతలో గ్యాసులైటు ఒకటి పగిలినది. పందిరికి మంటలు అంటుకొన్నవి. పెండ్లికుమార్తెకు మరికొందరికి ఒళ్లు కాలి అమంగళము జరిగినది. దానితో రామయ్యగారిపాట అమంగళపుపాట అని దుష్ప్రతీతి పుట్టినది. రామయ్యగారిప్రఖ్యాతిముందర పేరెత్తజాలని వారెవరో సంగీతవిద్వాంసులు యీదుష్ప్రతీతిని చాటించినారని కొందరంటారు ఎవరు చాటించినా అప్రతీతి మాత్రము ఆవైపుల బాగా అల్లుకొన్నది. నాటినుంచి సంగీతకచ్చేరీలకు ఆయన మాట తలపెట్టేవారు తక్కువయినారు. ఈదు ప్రతీతిచేతనే కాక కాలపుమారుపాట్లచేత కూడా ఆయనకు సమ్మానము సన్నగిల్లినది. ఇప్పుడు నేనుచెప్పేది పదిహేనేండ్ల కిందటి మాట. పారసీఖత్తుపాటలుగల నాటకరంగాలు, జావళీలు, టప్పాలు మొదలయిన క్రొత్తరకపు సంగీతము, ఫిడేలు, హార్మోనియము మొదలయిన క్రొత్తరకపు జంత్రములు వెలసినవి. వాటిమీద మోజు ఎక్కువయి ప్రాచీనపు జంత్రముల మీద ప్రాచీనగానపద్ధతులమీద ఆదరము బీదపడినది. 'క్రొత్తవింత పాతరోత' అన్న మాట ఉన్నదిగదా! రామయ్యగారు ఇది, పిదపకాలపు సంగీతమని చాటుచేయక చాటి చెప్పుతూ ఉండేవారు. సంగీతసారస్యమెరిగినవారు ఆయనమిత్రులు ప్రాచీనులు పలువురు అంతరించిరి. క్రొత్తవారు క్షుద్రరకమునకు ఈయనమాటలు హేయములుగా తోచుచుండెను. అందుచేతకూడా ఆయన గౌరవము కొంత అంతరించినదని చెప్పవచ్చును. ఏది యెట్లున్నా ఆయన తనపాండిత్యవిశ్వాసమును కోల్పోలేదు. వయసు మీరినవాడయినా తాను ప్రతిదినము సాయంప్రాత స్సమయములందు సంగీతసాధన మానేవాడు కాదు. ఊరిబయటికి పోయి వృక్షాలకు పక్షులకు, పుట్టలకు గట్టులకు, శిశువులకు పశువులకు, దినదినము తనపాటవినిపిస్తూఉండేవాడు. అప్పటికి యాభై, యాభైయయిదేండ్లవాడయినా ఆయనకు పలువరుస నేరు వాయక గొగ్గి లేక తీరుగాఉండేది.

దైవము ప్రతికూలముగ ఉంటే బంగారముకూడా పదద్రుకుం డంటారు. ఒకనాటి తెలవారుజామున వీణాసాధనకు పోయిన చోట

దీస్తూ ఉండగా ఆయన కుడిచేతిమాప్రుడవ్రే ళిక, నడిమిప్రేలిక, మధ్యగబ్బ పట్టును. ఆయన వారముకోలలు దానితో అవస్థ పడ్డారు ఆరోజుప్రేళ్లు చివరకు బండబారి వంకరబోయినవి. ఆయనవీణావాదనశక్తి అంతటితో అంతరించినది. ఆయనకు దురదృష్టపరంపర మిక్కిలి దుర్భరముగా సాగుచున్నదిగదా! అప్పులకింద ఇల్లూ వాకిలి, భూమి పుట్ర, చెల్లిపోయినవి. ఆలు మగడు కూతురు ఈముగ్గురికి, మొవ్వలో బువ్వకు గడవడమే కష్టసాధ్యమైనది. దారిద్ర్యదేవతపూనినదంటే అన్నిరూగ్యతలును మన్నయి పోతవిగదా! ఆయనసంగీతమన్నా ఆయనమాటలన్నా, ఆచుట్టుపట్టుల వారందరికి వేళాకోళము క్రిందికివచ్చినది. ఆయన చేత మైసూరు ప్రయాణపు కథలు అప్పటిపాట కచ్చేరీకథలు పనిపాటలులేని సమయములందు ఎప్పుడయినా చెప్పిస్తూ వారు వారు వేళాకోళపు పొగడ్తలు పొగడుతూ ఉండేవారు. ఆత్మనైర్మల్యమందు అతివిశ్వాసము గల ఆ అమాయికుడు, నిజముగానే తనను సంభావిస్తున్నారని సంతోషిస్తూ ఉండేవారు.

పదిపండ్రెండేళ్ళ క్రిందటిమాట చెప్పుతున్నాను. ఆంధ్రదేశమందు నాటకసమాజములు పెరిగినవి. నాటకములలో అభినయమునుగురించి, గానమునుగురించి, స్పర్ధలు, పోటీపోటీలు జరుగుతున్నవి. టాలాటోలీ అభినయములు టప్పాపాటలు, సంకరసంగీతములు, రూపుమాపి శాస్త్రీయపద్ధతులమీద సంగీతకళను నాటకకళను సాగించవలెనని కొందరు గందరగోళముచేసున్నారు. పత్రికలలో వారు వీరు ఈవిషయములమీద వ్యాసములు వ్రాయునారంభించినారు. ఈవార్తలు మొన్న రీడింగురూములో కుర్రవాళ్లు చదువుతూ ఉండగా రామయ్యగారు వింటూఉండేవారు. నిజముగా అటువంటివిమర్శనము పుట్టితే తనపాండిత్యము ప్రఖ్యాతికి రాగలదని ఆయన బలపాటపడుతూ ఉండేనాడు. బెజవాడలో నూజివీటి రామారాయణంగారు క్రొత్తగా ఒకసంగీతసభ నెలకొల్పినారనిన్నీ అందులో శాస్త్రీయమైన కర్ణాటగానమే గాని పార్సీ పాటలు మొదలయిన సంకర సంగీతములు ఉండవనిన్నీ అట్టిది నేర్పడముకు తగిన సంగీత విద్వాంసులు కావలసి ఉన్నారనిన్నీ, వారు నాటకకళకూడా పెంపొందించేటందుకు యత్నిస్తున్నారనిన్నీ, ఆసంగీతవిద్వాంసులు అభినయవిద్యకూడా ఎరిగినవారై ఉంటే మరీ మంచిదనిన్నీ అట్టివారు బెజవాడలో శ్రీరాజాగారిని దర్శింపదగుననిన్నీ ఒకనాడు పత్రికలో ప్రకటన ఉండగా రీడింగురూములోని కుర్రలు రామయ్యగారికి తెలిపిరి. సంగీతమందు అభినయమందు తనకింకసమర్థుడు కారొకడు లేడనిన్నీ తానువెళ్లితే తప్పక గౌరవిస్తారనిన్నీ ఆయనతలచెను. మర్నాడే సకుటుంబముగా బెజవాడకు ప్రయాణమయి వెళ్లెను. సంసారసామగ్రి వారికి అట్టే లేదు. వండుకొనేగిన్నె, త్రాగే చెంబు మొదలయినవి నాల్గయిదుపాత్రలు; మైసూరులో ఇచ్చినశాలుగుడ్డ, అంగీశాలువలు; ఇదే సామాను. ముఖ్యమెరుకగల ఒక పేదరాలు పెద్దమ్మయింట్లో వారు బస చేసిరి. మంచిరోజు చూచుకొనే వచ్చినారుగనుక

రామయ్యగారు బెజవాడ చేరినమర్నాడే ప్రొద్దుటిపూట శ్రీరాజాగారిదర్శనము చేయ బోవుటకును ముస్తాబు అయినారు. ఆయన కొన్నాళ్లో 'ఇరవై యేళ్ల ప్రాయమప్పుడు మైసూరుసంస్థానమున ఇచ్చినవస్తువులు అప్పటి ఆయన ఆకారపుష్టికి సరిపడే ఉండునుగాని అరవై యేళ్ల ప్రాయమప్పుడు ధరించబోతే ఎవరివో పాతవి యెరువు తెచ్చుకొన్నాడు కాబోలును అనిపించేటట్టు ఉన్నవి. వదులయి వ్రేలాడుతున్న ఆవస్త్రాలలో ఆయన మునిగి పోయినాడు. అందులో బహువత్సరములనుంచి పెట్టెచీకుళ్లయి చిమటపోట్లుపడి రంగువెలిసి ఉండడముచేత మరీ వికారముగా ఉండెను. ఈసంగతి ఆయనకు తోచలేదు. ఆయన దృష్టికి అవి ఆనాటి మైసూరుసమ్మానమును స్మరింపజేస్తూ ఉత్సాహజనకముగానే ఉండెను. మైసూరికి వెళ్లినప్పటివలెనే ఒక విద్వాంసుడు, కుంకుమార్చనలు పుచ్చుకొని శకునపరీక్ష చేసి ఎంతసేపటికీ మంచిశకునము కుదరకపోగా, పట్నవాసాలలో శకునాల పాటింపు పని లేదనుకొని ఆలస్యమైతే వర్జ్యము వస్తుందన్న తొందరచేత సాహసించి ఆయన బైలుదేరెను. శ్రీరాజాగారిబంగాళాచేరి బంట్రోతులను బతిమాలుకొని లోనికి పోయి రాజాగారిని దర్శించి తన కథ విన్నవించుకొనెను. రాజాగారు మంచిరసికులు, సరసులు; అయినా, ఆ బ్రాహ్మణుని వయస్సు వేషము ప్రథమదర్శనమందే వారికి పరిహాస్యతను కూర్చెను. ఆ పైని ఆయన చెప్పినమాటలున్నూ అందుకు తగి

సంగీతమని అప్పటి గాయకుల సంగీతము నాయనగిల్లించెను. ఫిడేలు, హార్మోనియము, మొదలయిన యంత్రములు చెరచినాయెను. తాను ప్రాచీనమైన శుద్ధకర్ణాటమును పాడగలననిన్ని తనతోడ్పాటుచేత శ్రీవారు స్థాపించినగాయక సంఘము నాటకసంఘము ప్రఖ్యాతికి రాగల దనిన్ని అమాయికముగా చెప్పెను. రాజాగారది విని పకపక నవ్వారు. 'సరే నేడో రేపో మీరు మాసంగీతశాలకు పోయి అక్కడ గాయకులు నటులు ఉంటారు వారిని కలుసుకొని మాటాడండి. తర్వాత మీవిషయము ఆలోచించి చెప్తాము' అని చెప్పిరి. వృద్ధ బ్రాహ్మణుడు వచ్చినాడుగదా అని మామూలు పాయలు తెచ్చి యిచ్చిపోయిరి. దారిద్ర్యపు బరువు తలమీద ఉన్నప్పటికీ, ఒక్కపూట పస్తయినా పండుకొన్నాడుగాని ఆయనయింత వరకూ బిగలాపడి యెవ్వరినీ యాచించి యెరుగడు. అయితే పెద్దసభ కావలెను, పెద్దసమ్మానము జరుగవలెను, అనియే ఆయన తలపోత; కాని చిలిపిమామూళ్ల కాయన చేయి ఒగ్గేవాడు కాడు. అవసరముమాత్రము అర్థణా యిచ్చినా అదే పదివేలని పుచ్చుకొనదగినదిగానే ఉన్నది. ఆపూట భుక్తికి ఉన్నదో లేదో! "సంగీతశాలలోనివారిని కలుసుకొంటానుగదా! తమరువారితో సంప్రదించి సంగీతపండితస్థానము దయచేయిస్తామన్నారుగదా! ఇంతలో ఇదియెందుకులెండి? నేనిందుకోసం వచ్చినవాడ్నిగాను." అని విన్నవించి లేచివచ్చి

యాశ్రయను వచ్చుదూ చెప్పి అక్కడివారిని నమ్మించిరి.

మర్నాడు రామయ్యగారు ఆవేమయు తోనే సంగీతశాలకు వెళ్లిరి. అక్కడివారు తనకు హార్దముగ చేసిన ఆదరము నిశ్చయముగా తన గౌరవము గుర్తించి చేసినదిగానే ఆయన తలచుకొన్నాడు.

"అయ్యా మీకు మైసూరుమహారాజుగా రిచ్చేటప్పుడే ఉన్నయ్యా దుస్తుల కిచిమటపోట్లని—వారు కుట్టించేటప్పుడు మీశరీరముకొలత్తి తీసుకోలేదు కాబోలునని— పెద్దలైనారు గనుక శరీరము కృశించినదిరా అని—అయితే అప్పటిపాటకు కూడా కృశించే ఉంటుందే మోనని—కొంచెము పాడించిచూస్తే తెలుస్తుందని—పిలకోళమాట చొప్పున పలుగుడూ పగలబడి మాటాడిరి. ఒకడు "చిత్తము మైసూరు విద్వాంసులు! ఒకకీర్తనపాడండి బాబూ!" అంటూ హార్మోనియము శ్రుతి సాగించెను. 'ఇస్స! నేను పాడను. మంచితంబూరాశ్రుతి ఉంచిన పాడెదనుగాని పాడు మొత్తల హార్మోనియముశ్రుతి పనికిరాదని ఆయన గర్జించెను. వారందరు ఆయనచే పాడించి తాళం పట్టించ దలచుకొన్నారుగాని తంబూరా లేకపో వడముచేత అది సాగలేదు. "తాతగారు! మరొకనాడు దయచేయండి. తంబూరా తెప్పించి పెట్టుతాము" అనిరి. "మోటుశ్రుతి హార్మనీ సన్నవడిగాత్రపాటకు పనికిరాదు నాయనలారా! ఆశ్రుతి మాని వేయండి. మీకు దివ్యమైన కర్ణాటగానము నేర్పుతాను. [illegible]

స్థాయినాను. నావిద్య మీదగ్గర నాటిపోవలెనని ఆశగున్నది. శ్రీరాజాగారితో మనవి చేస్తే మీరాలోచించి సెలవిస్తామన్నారు. నావల్ల మీకు ప్రఖ్యాతి వస్తుంది. అనుకూలంగా చెప్పండి. నాసంగతి నాపాట ఒకసారి వింటే మీకే తెలుస్తుంది." అని చెప్పి రామయ్యగారు మరొకనాడు తంబురాశ్రుతిమీద పాడుటకు నిశ్చయించుకొని యింటికి వచ్చిరి. తర్వాత రెండుమూడ్లు రాజాగారిదగ్గరకు, సంగీతశాలకు, తిరిగినారు. కాని రామలక్ష్మణులు శూర్పణఖను త్రిప్పినట్లు అక్కడనుండి యిక్కడికి యిక్కడినుండి అక్కడికి త్రిప్పుటే గాని పాటవినే యేర్పాటు వారు చేయలేదు.

బెజవాడ తూర్పువైపున బందరుగ్రోలు దారిప్రక్కనున్న పెద్దపువ్వుతోటలో ఒకనాడు సాయంకాలము నాలుగు గంటలవేళ పది పన్నెండేళ్ల ప్రాయముగల బాలిక లిద్దరు పూలుకోస్తూ చెట్లు కట్టుకొంటూ ఉండిరి. ఆ తోటలో పెద్దసంపెంగపొద ఠీవిగా అల్లుకొని ఉన్నది. సన్నని తోవ ఒక్కటే దానిదగ్గరకు ఇరుకుగా ఉన్నది. దూరానికి కూడా గమగమలాడుతూ వెలగపళ్ల వాసన పోలికగలిగి ఆసంపెంగపువ్వుల సుగంధము ముసురుకొని ఉన్నది. ఆచెట్టునే కొందరు మనోరంజనమనీ సకలఫలసంపెంగ అనీ, పొదసంపెంగ అనీ పేర్కొంటారు. ఏపండుకలపుకువస్తుందో ఆపండువాసన ఆపువ్వుకు ఉంటుందంటారు. కవులు నాసికోపమానముగా వర్ణించేచంపక పుష్పము అదికాదు. ఆపువ్వుచెట్టు పెద్దవృక్షముగా పెరుగు విశాఖపట్టణముజిల్లాలో అది

వ్యాస మహర్షి

తల్లియనుజ్ఞ వడయుట | తపశ్చర్య



చిత్రకారుడు : శ్రీయుత ఎ. రామమోహన రాయిగారు

క. విద్యాధికుఁడు పరాశరుఁ, డుద్యన్మతి నట్లు వలచి యోజనగంధిన్
మాద్యద్గతిఁ గలసికొనన్, సద్యోగర్భము జనించె సాధ్వీమణికిన్. ౯౪

వ. అంత నాసద్యోగర్భంబున. ౯౫

మ. ఉదితుం డయ్యె సుతుండు లోకవినుతుం డుద్యద్వివస్వత్ప్రభా
భ్యుదయుం డంబుదనీలదేహుఁడు జటా భూషావిశేషుండు కాం
తిదకృష్ణాజినవాసుఁ డున్నతతపో నిష్ఠాగరిష్ఠుం డఘా
ఘుదహద్దండకమండలుప్రథితుఁ డా కంజోద్భవాంశంబునన్. ౯౬

క. యమునాద్వీపంబున న, ట్లమరన్ శ్రీవ్యాససూర్యుఁ డభ్యుదితుం డై
సుమహిత తేజంబున ది, క్సముదయము వెలుంగఁ జేసె జగ మగ్గింపన్. ౯౭

వ. ఇట్లుదితుం డై కనుచుండునంతలోనం బెరిఁగి పెద్దవాఁ డై తల్లికిం దండప్రణామంబు గావించి పనివడి నీతలంచినప్పు డెల్ల వత్తు నని చెప్పి యనుజ్ఞం గొని తండ్రితోఁ దపోవనంబునకుం జని యాజ్ఞ్యవల్క్యునిచే నుపనీతుండై పరమతపం బొనరించి మొదల నొక్కటి గాఁ గలసి యున్న వేదంబులు విభాగించి పురాణంబులు వినిర్మించి భారతార్థంబులం బ్రబలించి వాని నెల్ల శిష్యు లగు సుమంతు జైమిని పైల శుక వైశంపాయనులకుం బ్రబోధించి కృష్ణాంగుఁ డగుటం జేసి కృష్ణుం డనియు యమునా ద్వీపంబున న్యస్తుఁ డగుటం జేసి ద్వైపాయనుం డనియు వేదంబులకు వ్యాసం బొన ర్చుటం జేసి వ్యాసుం డనియు బదరీవననివాసుం డగుటం జేసి బాదరాయణుం డనియు జన్మంబునం జేసి సాత్యవతేయుండుఁ బారాశర్యుండు ననియుఁ బ్రసిద్ధిం గాంచి భారత వంశవివర్ధనుం డై ప్రవృద్ధిం గొనియె....................................... ౯౮

హెచ్చుగా ఉన్నది. వా త్రేరుస్టేషన్‌లో దాని పూవులు అనటిపొత్తులలో పెట్టి కట్టి అమ్ముతారు. ఈపరిశీలన మికవిడుస్తాను. ఆకన్య లిద్దరు పువ్వులోభముచేత ఆపొదదగ్గరకు వెళ్లిరి. ఒక పూవురెమ్మ కదల్చినారో లేదో రెండు త్రాచుపాములు పొద క్రిందనుండి ఆకన్యల కిరుపక్కలా ఎదుర్కొని పడగలెత్తిబుసకొట్టసాగించెను. వాటిని చూచి ఆకన్యలు గగ్గోలుపడి అరచిరి. సంగీతసాధనకు రామయ్యగా రప్పుడా ప్రక్కకే వచ్చి ఉండిరి. అరపువిని ఆయనచేరబోయి భయపడవద్దని వారికి చెప్పుతూ అక్కై కూర్చుండి పున్నాగరాగము ఆలాపనచేయ నారంభించెను. బుసకొట్టుతూ ఆకన్యలమీదికి దుముకుతూ ఉన్నత్రాచులు రెండూ పడిగలార్చి హాయిగా ఆడుతూ రామయ్యగారిని చేరబోయెను. అపాయము తప్పి ఆకన్యలిద్దరూ అటునుండి తొలగిపోయి దూరాన రామయ్యగారి నేర్పుతిలకిస్తూ ఉండిరి. ఆనందపరవశుడై రామయ్యగారు అరగంటసేపు నాగరాజుల యెదుట రాగాలాపన చేసిరి. ఆకన్యలున్నూ సంగీతము నేర్చుకొంటున్నవారే గనుక ఆయన గానమాధుర్యమును ఆప్యాయముగా ఆస్వాదించిరి. రామయ్యగారు నాడు మైసూరుమహారాజుగారిదగ్గర పాడి ఎంత ఆనందించిరో నేడు నాగరాజులదగ్గరపాడి అంత ఆనందించిరి. అటుతర్వాత షడ్జశ్రుతిమీద ఏదో ఆలాపనచేయనారంభించగా సర్పములు సరసర దూరముగా పారిపోయెను. ఆకన్యలు చేరవచ్చి "తాతగారూ! మీరు మహానుభావులు! మీపాట అద్భుతమైనది! కాటువేయనున్న పాములను పాటచేత మెప్పించి మా ఆపదతప్పించినారు." అనిమెచ్చుకొని తా మంతకుముందు కట్టిన పెద్ద పూవులచెండును ఆయనకు బహుమానముగా ఇచ్చి నమస్కరించి ఇంటికికొనిపోవుటకు మరికొన్ని పూవులను కోసుకోబోయిరి.




"నేడు నాకు శుభదినము. జమీందారుగారు నా కీవేళ ఉద్యోగము ఏర్పాటుచేస్తారు. ఇప్పటికథ దానికి సూచకమే" అని ఆనందించి తాను బహుమానముగా పడసిన పూవుల చెండును జమీందారుగారికి కానికగా అర్పించుట కాయన వడివడిగా బయలుదేరెను. వారు వెళ్లేసరికి జమీం

దారుగారు ఎవ్వరితోనో మాట్లాడుతూ ఉండిరి. రామయ్యగారిచ్చిన పూవులచెండును పుచ్చుకొని "సరే! సంగీతశాలకు పొండి. మీ విషయము నేడు ఫయిసలవుతుంది. అక్కడి సభికులు తెలుపుతారు." అనిరి. మరి మాటాడుటకు ఎడమియ్యలేదు. "మరొక పెద్దమనిషితో మాట్లాడుతున్నారు గనుక అవకాశము లేదు అధికము ప్రస్తాపించడానికి" అనుకొని రామయ్యగారు బైటికివచ్చిరి. లేకుంటే తోటలోజరిగిననాటికథను చెప్పేఉండేవారు. జమీందారుగారన్నమాటను బట్టి తనకు జీతమువగైరాలవిషయము సంగీతశాలకు వెళ్లి తెలుసుకొమ్మన్నారని అనుకొని కాలాచకుండా ఆదరాబీదరా ఆయన అక్కడికి వెళ్లెను. సభికులను సందర్శించెను. అక్కడివారానాడు వ్యంగ్యపువెళాకోళమును విడిచి బాహాటపుపరిహాసములే ఆరంభించిరి. "వెఱ్ఱిబ్రాహ్మడా! నీవువచ్చి మాకిక్కడ గురుత్వము నేరపుతావుగా! తాతవు! నీపాట ఎవరికి కావలెను! నీకు హార్మోనియము పనికిరాదుగద! ఎవళ్లయిళ్లలోనయినా అటకలమీద పాత తంబురాలు ప్రేళ్లాడగట్టి ఉంటవి. అలాగంటిదేదో ఒకటిన్నీదానితోపాటు పెద్దది అక్షయపాత్ర ఒకటిన్ని సంపాదించుకొంటివా క్షేమయిన పుద్యోగమవుతుంది నీది. నీకిక్కడ ఉద్యోగమేమిటికి గనుక! చక్కగా మేము చెప్పినది సాగించుకో, పో. పాపము, చాలాసార్లు తిరిగినావు." అని అందులో ఒక్కమొనగాడనెను. అందరు అట్లె అవహేళనము చేసిరి. రామయ్యగారు అల్లుడు అంతరించినప్పటికంటె వేయిరెట్లు హెచ్చుగా విరిగిపోయినారు. నోరు తడబడెను. కాళ్లు గడగడలాడెను. కన్నుల నీరు క్రమ్మెను. అడుగానలేదు. మొగాన ముసుగు వేసుకొని కాళ్లీడ్చుకుంటూ ఇంటికి కదలినారు. తోటనుండి జమీందారుగారింటికి, అక్కడనుండి సంగీతశాలకు, సరసరనడిచివచ్చిన రామయ్యగారిప్పుడు ఇల్లుచేరుకొనేది యేలాగో దైవమా అని తల్లడిల్లుతూ తప్పటడుగులు వేస్తూ నడుస్తున్నారు.

ఇంతకు ముందు పూలతోటలో త్రాచుబాముల బారినుండి రామయ్యగారు సంగీతము పాడి సంరక్షించినకన్యలు మనజమీందారుగారి కుమార్తెలే. ఆతోటలో వారు మరికొన్నిపూలు కోసుకొని చెల్లుకట్టుకొని ఇంటికి వచ్చిరి. తోటలోజరిగిన ఆపదకథను వారు తండ్రిగారితో చెప్పిరి. జమీందారుగారాశ్చర్యము చెంది అట్టిగట్టివిద్వాంసుడు ఉంటే మన సంగీతసభలో ఉద్యోగమిత్తునుగదా! అని ఉప్పొంగిరి. ఆయనను విచారించి తప్పక సత్కరించవలసినదని ఆకన్యలు తండ్రిగారిని వేడుకొనిరి మరిన్ని ఆయనపున్నాగరాగపు పోకడలు అద్భుతముగా ఉన్నవని తామూ సంగీతముచేర్చుకొంటున్నవారే గనుక వివరించి చెప్పిరి. జమీందారుగారు వారినికూర్చి విచారించి సత్కరిస్తానని చెప్పి ఆపదతప్పివచ్చిన కుమార్తెలను ఆదరముతో ఒడిలోనికి చేరదీసుకొనిరి. చేరబోయి ఆబాలికలు టేబిలుమీద పెట్టిఉన్నపూలచెండునుజూచి యిది యెట్లువచ్చినదని అబ్బురముతో అడిగిరి. ఒక వెఱ్ఱి బ్రాహ్మడు తాను పెద్దసంగీత విద్వాంసుడనని తనకు


ఉద్యోగమిప్పించ వలసినదని వారమురోజుల నుండివచ్చి చెప్పుకొంటున్నాడు. నేడీపూల చెండును కొనుక్కువచ్చినాడు గాబోలును కానుక తెచ్చినాడు. సంగీతశాలకు పొమ్మన్నాను. అక్కడసాంఘికులతో ఆశపెట్టుకోవద్దని చెప్పవలసినదని చెప్పినాను. చేదస్తపు బ్రాహ్మడు."అని జమీందారుగారనిరి. "నాన్నగారూ! ఈచెండు మీకు తెచ్చిచ్చినవారే మమ్మిమ్మావేళ సంరక్షించినవారు. ఈచెండు వారికి మేమే యిచ్చినాము. ఆకారము అట్లా ఉన్నదిగాని ఆయన అఖండవిద్వాంసుడు."అని ఆకన్యలు సర్వము సవిస్తరముగా తెలిపిరి. జమీందారుగారు నాలుక కొరుక్కున్నారు. అయ్యో! వేషము చూచి వేళాకోళము చేసినాము గాని పాటకీరు ఒకతూరి అయినా పరికింపకపోతిమే అనుకొన్నారు. కుమార్తెలు తొందరపరచగా "కోచిబండిమీద సంగీతశాలకు వెళ్లి ఇన్నూరురూపాయలిప్పుడు బసకర్చుకింద వారికి ఇచ్చి రేపటెల్లుంట పాటకచ్చేరీ పెట్టిస్తున్నామనిన్నీ నెలకు యాభైరూపాయలకు తక్కువకాని జీతము వెంటనే ఏర్పాటు చేస్తున్నామనిన్నీ చెప్పిరావలసిన"దని కుమార్తెలతో ననిరి. నూరురూపాయలనోట్లు రెండు వారిచేతి కిచ్చిరి. వెంటనే కోచికట్టించి ఆకన్యలు సంగీతశాలకు వచ్చినారు గాని అప్పటికే జరుగవలసినమర్యాదలు జరగడము, కాల్లీడ్చుకొంటూ ఆయన అక్కడనుండి కదలివెళ్లడము ఆయెను. సంగీతసభికుల కాకన్యలు యావద్వృత్తాంతము చెప్పిరి. ఎల్లరు తెల్లమొగాలు పెట్టిరి రామయ్యగారిబస యెరిగినవాడుండులో ఒకడు మనసుసీరై ఆకన్యలతో కోచిబండిమీద బయలుదేరెను. వడివడిగా వచ్చి గడవేసిఉన్న రామయ్యగారి బసతలుపును వారు తట్టిరి.

గుండెదడ, దప్పి, కడుపులోమంట, నాలుక పొడారిపోవడము, కళ్లు చీకట్లుకమ్మడము మొదలయిన వికారములతో అతి కష్టపడుతూ అప్పటికి నాలుగుమూడు నిముషములక్రిందనే ఆయన యిల్లుచేరెను. "అమ్మా! నాలుక ఈడ్చుకొని పోతున్నది. సత్తుగిన్నెడు తేటమజ్జిగ దాహానికిస్తావా!" అని గోడకు చేరగిలబడి కూర్చుండి కుమార్తెను పిలిచి రామయ్యగారడిగిరి. ఆమె ఆయన అలసటనుచూచి తొందరతో తేటమజ్జిగ తేబోయెను. పాపము! పండుముత్తైదువ ఆయనభార్య చింపివిసనకర్ర చేతపుచ్చుకొని చెమటలు కక్కుతూ ఉన్న ఆయనశరీరమును సేదదేరేటందుకు విసరుతూ ఉండెను. తొందరపాటుతో తలుపుతట్టుతూ "రామయ్యగారు! రామయ్యగారు!" అని పిలుస్తూఉన్న బైటివారిపిలుపును విని ఆయన భార్య "యెవరువా"రని అడిగెను. "సంగీతసభనుండి జమీందారుగారు పంపితే వచ్చినామండీ"అని బైటివారు చెప్పిన బదులునువిని ఇస్సీఅని రామయ్యగారు విసుగుకొనిరి. అంతలో, లోనుండి తేటమజ్జిగ తెచ్చి తండ్రిదగ్గరపెట్టి బైటయెవరో పిలుస్తున్నట్టు విని కుమార్తె తలుపు తెరచి వెలుపలనున్నవారిని పలుకరించెను. ఆకన్యలతో వచ్చిన సంగీతసభ్యుడు "అమ్మా! వీరు జమీందారువారి కుమార్తెలు. జమీందారుగారు రామయ్య



గారికి ఇప్పటికర్చుక్రింద ఇన్నూరు రూపాయలిచ్చి రమ్మన్నారు. వెంటనే ఉద్యోగము ఏర్పరుస్తా మన్నారు. ఇది విన్నవించి పోవచ్చినాము!" అని చెప్పెను. పాపమామె తనతండ్రికి కష్టకాలములో భగవంతుడు కన్నుతెరచినాడని సంతోషించి లోపలికి రండని వారినిపిలిచి తలుపు బార్లగా తెరచెను. అప్పుడు రామయ్యగారు మజ్జిగత్రాగుటకు సత్తుగిన్నె ఎత్తిపట్టుకొనిఉన్నారు. ఇంకా త్రాగలేదు. అంతలో ఆకన్యలు చేరబోయి నమస్కరించి "అయ్యా! పూలతోటలో మీరు రక్షించినది మమ్మే. మేము జమీందారుగారి కుమార్తెలము. ఆకథంతా విని వారు నొచ్చుకొన్నారు. మీకు ఇప్పటికర్చుక్రింద ఇన్నూరు రూపాయలు ఇచ్చిరమ్మన్నారు. పాటకచ్చేరీ పెట్టించి వెంటనే ఉద్యోగం ఏర్పాటుచేస్తా మన్నారు." అంటూ ఆనోట్లు, తాముతర్వాత కట్టుకుతెచ్చుకొన్న పూలచెండు, రామయ్యగారి ఒడియందుంచిరి. రామయ్యగారది తీర విన్నారో లేదోగాని "ఆఁ ఆఁ" అని నోరు తెరచి అట్లె తేరజూచి కన్నులు తేలవేసిరి. సత్తుగిన్నె చేతినుండిజారి నేలబడెను. గోడకు చేరగిలబడి ఉన్న శరీరము నేలకు జారగిలబడెను. తల్లికూతుళ్ళు కంగారుపడి మళ్ళీమజ్జిగ తెచ్చి తెరచుకొనిఉన్న నోటిలోపోసిచూచినారుగాని గుటకపడలేదు. ఒళ్లుపట్టిచూచి సంగీతసభ్యుడు కళ్లనీళ్లువిడిచెను. "అయినదమ్మా రామయ్యగారి కథ అయిన"దనెను. అంతలో అవురుమనుచున్న రాజకన్యల నాతుకొని అతడు బైటికి తెచ్చెను.

ఆయిన్నూరు రూపాయలు రామయ్యగారికి అపరకర్మమున కయిుపయోగించెను.



*లేబరు మంత్రివర్గము

ఆంధ్ర శేషగిరిరావు గారు

లండను మహానగరములో డవునింగువీధియందలి కాబినేటుసభాభవనమున సుఖాసీనులై అనస్తమిత భాస్కరమగు బ్రిటీషుసామ్రాజ్యమును నేడు పరిపాలన మొనర్చువారు కార్మికులు. ప్రాచీనసాంప్రదాయములకు పట్టుకొమ్మయైన దేశమునందు, జీవనాధారములకు తడుముకొనుటయందే సామాన్యజీవులకు శక్తి, ఉత్సాహము, ప్రజ్ఞ చిట్లముకట్టిపోవు దేశమునందు, పుట్టుదరిద్రులగు కార్మికులు కొందఱు రాజ్యాంగరంగమున ప్రవేశించి తమభక్త్యుత్సాహములచే ప్రజ్ఞాపాండిత్యములచే సామ్రాజ్యశకటమును భుజాస్కంధముల వహించి హేమాహేమీలకు ఆహా పుట్టునట్లు నడిపించుచున్నారనినచో ఎట్టివానిహృదయము సంభ్రమాశ్చర్యనిమగ్నము కాకుండును? ఈకార్మికనాయకులందు పెక్కురు పాఠశాల మొగమైన జన్మమధ్యమునందు చూచియెఱుగనివా రనినచో చదువరులకు సంభ్రమాశ్చర్యము లినుమడించును. ప్రస్తుతకార్మికమంత్రులలో పెక్కురు పదియేండ్ల పసితనమునుండియే షాపులందును గనులయందును కాయకష్టము పడినవారు. అట్టివారు మన కిప్పుడు పరిపాలకులు.

రాజ్యాంగమంతయును కార్మికులచేతులలో నున్నను ప్రస్తుతమంత్రివర్గమునందు ప్రతిపక్షమువారును ప్రాతినిధ్యము వహించి రనవచ్చును. కాబినేటుసభ్యు లిరువది మందిలో ఆరుగురు ట్రేడుయూనియను నాయకులు; అయిదుగురు ప్రభువులు (Peers). ఈప్రభుపంచకములో హిందూదేశపు వెనుకటి వైస్రాయియగు లార్డుఛెలమ్స్‌ఫర్డుగా రొకరు. విక్టోరియామహారాజ్ఞి ఆంతరంగిక కార్యదర్శి తనయుడు లార్డు పారమూరుగా రొకరు. వీరుభయులును లేబరుపార్టీకి చెందినవారే కారు. లిబరలుమంత్రాంగమున సాంగ్రామికమంత్రిపదవి నధిష్ఠించిన లార్డుహాల్డేను మొన్న మొన్ననే లేబరుపార్టీలో చేరి ప్రస్తుతమంత్రివర్గమున లార్డుఛాన్సిలరుగా నున్నారు. ఈముప్వురును గాక, ఇండియాకార్యదర్శియగు ఆలివరును, థామ్సనుకూడ ప్రభువర్గీయులే. మిగిలిన తొమ్మండుగురు కాబినేటుసభ్యులలో రామ్సేమేక్డొనాల్డు తత్వజ్ఞుడు. ఛార్లసు ట్రెవిలియను, కర్నల్ వెడ్జివుడ్డు, నీలు బక్స్టను, వీరుముగ్గురును పూర్వము లిబరలుపక్షమునకు చెందినవారు. హెండర్సను, సిడ్నీవెబ్బు ఫిలుప్ స్నోడను వీరు సాంఘికవాదులు. కాలనీలమంత్రియగు థామసు మొదల్కొని ఆరోగ్యశాఖమంత్రియగు వీట్లీ వరకు కార్మికోద్యమమందలి ప్రతిశాఖయు ప్రాతినిధ్యము వహించినది.

ఈమంత్రివర్గమున వివిధపక్షములవా రున్నట్లే వివిధవృత్తులవా రున్నారు. లాయర్లు, ఉపాధ్యాయులు, రాజ్యాంగపరిజ్ఞాతలు, సివిలుఉద్యోగులు, గ్రంథకర్తలు, ఇతరవృత్తులవారును ఉన్నారు.

ట్రెవిలియను, లార్డుఛెలమ్స్‌ఫర్డు వంటి పరిపాలనాపరిజ్ఞానము కల్గినవా రుండబట్టియే లేబరుమంత్రివర్గమునకు చెల్లుబడి కల్గుచున్నదని కువాదులు కొందఱనుచున్నారు. ఇది పరిత్యాజ్యము. ఏమందురా? కార్మికనాయకులు పెక్కురు ట్రేడుయూనియనులందు, పారిశ్రామికసంఘములందు, మునిసిపల్ కవున్సిళ్లందు కార్యనిర్వాహము చాకచక్యముగ నొనర్చినవారేకాక రాజ

* ఈవ్యాసరచనకాధారములు.

I. The American Review of Reviews (March) 'Britain's Labor Ministers,' by Frank Dilnot
II. Contemporary Review (February) 'The Labour Out look,' by Masterman.
III. The Round Table (March.)
IV. The Indian Review (May) 'A Cabinet of Authors'

కీయబాధ్యతను తలదాల్చి పరిపాలనావిధానము నెఱింగినప్రాజ్ఞులు. ప్రస్తుతము లేబరుపార్టీకి చెందిన లార్డు హాల్డేను లేబరుమంత్రివర్గమున సాంగ్రామికమంత్రి. క్లిన్సు హెండరుసనుకూడ పూర్వమొకప్పుడు కాబినేటుసభికులే. నేటిమంత్రివర్గమున సాంగ్రామికమంత్రిగా నుండిన స్టీఫెనువాల్షు కొయలీషనుప్రభుత్వమునందు మంత్రి పదవుల నలంకరించెను. కాలనీలమంత్రియగు థామసు రెండుమూడుసారులు రాజకీయోద్యోగము స్వీకరింపవలసినదని కోరబడియు త్రోసిపుచ్చెను. పైసంగతులు పర్యాలోచించినచో కార్మిక నాయకులకు పరిపాలనాపరిజ్ఞానము లేదనుటకు కువాదులైనను సాహసింపరు.

సరే! పరిపాలనావిధానమునందు వీరు ప్రజ్ఞావంతులే. ప్రజ్ఞతోడు పాండిత్య మేమైన కలదా, అని యా మీప్రశ్న? ఈమంత్రివర్గమునం దొకరిద్దఱుతప్ప మిగిలినవారెల్లరు విద్యావాచస్పతులు; వశ్యవాక్కులు! బహుళగ్రంథకర్తలు. తామ్రపర్ణిలో పుట్టినవెల్ల ముత్తెములే అనునట్లు వీరిలో అందఱును కొద్దియో గొప్పయో గ్రంథరచనయందు వ్రేలు పెట్టినవారే. ప్రధానామాత్యుడగు రామ్సే మేక్డోనాల్డు ముప్పదిగ్రంథములకు కర్త. ఇందు పెక్కుపుస్తకములు సాంఘికవాదమును గూర్చి. పండితప్రకాండుడగు సిడ్నీవెబ్బుపారిశ్రామిక చరిత్రమును గూర్చిఇరువదియైదుసంపుటములు రచియించియున్నాడు. స్నోడను వ్రాసినవి అనుపోత్తములు. వేదాంతగ్రంథసప్తకమునకు లార్డుహాల్డేను రచయిత. న్యాయశాస్త్రమును గూర్చి లార్డుపారమూరు రెండుపుస్తకములు వ్రాసియున్నాడు. సిడ్నీఆలివరు 1880 సంవత్సరప్రాంతమునందే తా నింకను బి. ఏ. ప్యాసుకాకపూర్వము గ్రంథరచనకు విఘ్నేశ్వరపూజ చేసినాడు. బహుళగ్రంథరచనచే ట్రెవీలియను వృద్ధాచారమును నిలువబెట్టెను. హిందూదేశపు సమస్యలనుగూర్చి స్టాఫర్డుషైరు చరిత్రమునుగూర్చి వెడ్జివుడ్డు మోపెడు గ్రంథములు వ్రాసెను. ఇట్లగుటచే ప్రస్తుతలేబరుకాబినెట్టును గ్రంథకర్తలకాబినెట్టని పిలుచుచున్నారు. మన మావిషయము నింతటితో కట్టిపెట్టి లేబరుమంత్రులలో ముఖ్యులగువారి కొందఱి జీవితవిశేషములు తెలిసికొందము.

రామ్సే మేక్డోనాల్డు - ప్రధానమంత్రి

సన్ననిఉన్నతకాయుడు. వయస్సు యేబదియెని మిదిసంవత్సరములు. సమభారమైన శిరమును, గంభీరమైనకంఠధ్వనియు జనుల కాతనియం దొకవిధమైన పూజ్యభావమును, ఆతనివాక్యములందు గాఢనమ్మకమును కల్గించును. తొలుత ఈతఁ డొకపల్లెటూరి పేదకుఱ్ఱవాడు. మర్యాదాజీవనమునం దీతనికిసహజముగానున్న ఆసక్తియు కార్యనిర్వహణ చాకచక్యమును కుగ్రామము వీడి నగరరాజమగు లండను ప్రవేశింప నీతనిని పురికొల్పినవి. అనస్తమితభాస్కరమగు ఆంగ్లసామ్రాజ్య పరిపాలనమున కిప్పుడు మూలస్కంధమైన రామ్సేమేక్డోనాల్డు ఆదినములలో వారమునకు ముప్పదిషిల్లింగులు వేతనముగల చిన్నిగుమాస్తా. అనంతరము పత్రికా నిర్వాహకుడుగా కొంతకాల ముండి రాజకీయరంగమున ప్రవేశించి అచిరకాలములోనే తనకుశాగ్రబుద్ధిచే కార్మికోద్యమమునకు నాయకశిఖామణి యయ్యెను.

మేక్డోనాల్డుభార్య డాక్టరుగ్లాడుస్టనుతనయ. ఈ డాక్టరు శాస్త్రజ్ఞుడగు లార్డుకెల్వినుకు దగ్గఱచుట్టము. ఇట్టి గొప్పవారితో సంబంధబాంధవ్యములు నెఱపఁబట్టియే రాజ్యాంగక్షేత్రమున మేక్డోనాల్డుపలుకుబడి విశేషించినది.

ఈతనికి ధనతృష్ణ లేదు. కాని దేశసేవారాధనాతత్పరుడై కార్మికోద్యమపురోభివృద్ధికి భావ్యభ్యుదయమునకు తనదేహమును ధారవోసి కీర్తిధనమును గడింపవలెనను కుతూహలము మెండు. ఈకుతూహలమే ఈతని నింతవఱకు తీసికొనివచ్చినది. వాక్చాతుర్యము, రహస్యరాజకీయము (Secret Planning) ఆకుతూహలాంకురములు కారణాంతరములచే కుమిలి, క్రుళ్లి నశింపకుండ కాపాడి, పెంచి, పెద్దవానిని జేసి వానిసాయమున రామ్సేమేక్డోనాల్డు నిపుడు రాజ్యాంగరథమున గూర్చుండబెట్టినవి. ఈతనికి కార్యనిర్వహణకౌశల్యము కావలసినంత. ఇతడు దీర్ఘముగ ఆలోచించి, వెనుకముందులరసి పదములను అతిజాగ్రత్తగ ఉపయోగించు మాటకారి. వెనుకటిమంత్రియగు లాయడుజార్జివలె నోటికెంతవచ్చిన అంతయు అనివేయని గంభీరుడు. గోల్ఫు (Golf) అను కఱ్ఱబంతియాట ఒక్కటియే ఈతడు తఱచుగ ఆడుచుండును.

రామ్సే మేక్డొనాల్డు—ప్రధానమంత్రి

జే. ఆర్. క్లిన్సు—కామన్సు సభోపనాయకుడు

రామ్సేమేక్డొనాల్డువలె నీతడు సుందరరూపి కాడు: అనాకారి. పొట్టివాడు. వర్చస్సులేక ఈతని మొగము వెలవెలపోవుచుండును. చిన్నిముక్కు, ముబ్బ కనులును ఈతనియందు చూపఱకు అలక్ష్యభావ ముద యింపచేయును. ఈగిడసమనిషి యేకార్యాచరణమునకు గడంగినప్పుడుకాని, ఉపన్యాసవేదిక నెక్కినపుడుకాని మిద్దెమీదిదివ్వెవలె ప్రకాశించును. ఆధునికాంగ్లరాజ్యాంగపరిజ్ఞాతలలో నీత డొకగొప్పవక్త. పట్టుదల, కార్యదీక్ష, కలవాడు. దీర్ఘదర్శి. సామాన్య కార్మికులశ్రేడుయూనియనునాయకుడై దాని నశేదృశేముగ నాశ్చర్యకరముగ నభివృద్ధిలోనికి దెచ్చి పార్లమెంటు మెంబరైనాడు. కార్మికోద్యమ ముఖ్యనాయకు లందఱిలో, పార్లమెంటు ప్రధానసభ్యులందఱిలో శ్రేష్ఠవాగీశుడని కొండాడబడుచున్న ఈతడు వట్టిమాటలపోగుకాడు. ఇతనిది కార్యశూరత్వము లేని వ్యర్థవాగాడంబరము కాదు. జానుబ్రైటు ఉపన్యాసములవలె క్లిన్సు ఉపన్యాసములు ఆత్మవిశ్వాసపూరితములు. ఆత్మజ్ఞానప్రేరితములు. సుసంగతములు.



జే. ఆర్. క్లిన్సు

కాని వాక్చాతుర్య మున్నంతమాత్రముననే గొప్పవారు కారు. వాక్చాతుర్యమునకుతోడు కార్యనిర్వహణ చాకచక్యముకూడ నుండవలయును. ఐరోపామహాసంగ్రామసమయమున ఆంగ్లదేశపు ఆహారపదార్థముల కంట్రోలుపని ఈతనినెత్తిపై పడెను. ఆపనియం దీతడు ప్రవేశించి జయప్రదముగ జనరంజకముగ నిర్వహించి కృతార్థుడయ్యెను. తోడనే ఆతనికీర్తి ఆంగ్లావనియందు నలుమూలల అల్లుకొనిపోయెను. ప్రస్తుత మంత్రాంగమునందు క్లిన్సు కామన్సుసభోపనాయకపదవి నలంకరించియున్నాడు.

జె. హెచ్చి. థామసు—కాలనీలమంత్రి

థామసున కింకను రేబదియేండ్లైనను నిండిరా లేదు. ఇప్పుడు కాలనీలమంత్రి పదవినొందిన ఈథామసు ముప్పదిసంవత్సరముల ప్రాయమునుండి ఇంజెను డ్రైవరుగా పని చేసియున్నాడు. ఈతడు కాలుపొడుగు మనిషి. చుఱుకునడక. రూపసి కాడు. కురూపి అనియే చెప్పవచ్చును. ముఖమును చూచి అంతస్స్వారమును హృదయభావములను గ్రహించుట కష్టము. ట్రేడుయూనియను లన్నిటిలో రైల్వేవారియూనియను చాలపెద్దది. ఆసంఘమున కీతడు అధ్యక్షుడు, గురువు. పార్లమెంటులో నీతనికి మాటచెల్లుబడి విశేషము. తన అసాధారణోపన్యాసకౌశలముచే కామన్సుసభికులను కొయ్యవాఱునట్లు చేయగలశక్తిమంతుడు. సమ్మెకట్లసమయములో యజమానులకును పనివారలకును నడుమ రాయబారములు నెఱపి సొసగపఱ్ఱ రాజీ కుదిర్చిన నిర్వాహకుడు. ఐరోపా మహాసంగ్రామావసరమున కార్మికుల హృదయకుహరములందు భక్త్యుత్సాహములు నూరిపోసి, వారిమనములు జయలక్ష్మీసంపాదనమునందు లగ్నమొనర్చి, దేశక్షేమంకరముగు సేవ యొనర్చిన దేశారాధనతత్పరుడు. థామసు ఉపన్యాసములు విన్నవారెల్ల నీతడు బాగుగా చదువుకొన్నవాడని భావించెదరు. కాని ఈతనికి పుస్తకపరిచయము తక్కువ. తక్కువేమి? బొత్తిగా లేదనియే చెప్పవచ్చును. అట్లయినను ఈతని ఉపన్యాసములు భావభరితములు. గంభీరములు. వివేకవంతములు. అవి ఉద్రేకమును కల్గించుననుటకంటె ఉద్దీపనకారులనుట సత్యసమీపము. యథార్థవాది యగుటచే నీతనివాక్యములందెల్ల ఋజుగతి. నేరేల! ఇతడు బహిరంగసభలందును పార్లమెంటునందును చక్కగ చమత్కారముగ నుపన్యసింపగల వాగ్మి.



జే. హెచ్చి. థామసు

ఉద్యానవనకృషియం దితనికి సరదా మెండు. గోల్ఫుఅను కఱ్ఱబంతిఆట తఱుచుగా నాడుచుండును. భరతశాస్త్రమునందు ప్రవేశము కలదు. పేకాటయందు బ్రిడ్జి (Bridge) అనుదానిని ఆడుటలో మిక్కిలి చతురుడు. ఆత్మవిశ్వాసము మెండు. లేబరుమంత్రులందఱిలో రహస్యరాజకీయము (Secret Organisation) నందు రామ్సేమేక్డొనాల్డుతరువాత ఇతడే మేటియని రాజకీయ తంత్రజ్ఞుల అభిప్రాయము.

ఆర్థరు హెండరుసను - హోంసెక్రటరీ

ప్రస్తుతమంత్రివర్గమున ఈతడు హోంసెక్రటరీ. సాంగ్రామికకార్యాలోచనకాబినెటులో సభ్యుడై పరిపాలనావిధానముతో పరిచయముకలవాడు. చిన్నప్పుడీతడు డర్హాములో ఇనుపపనివాడుగానుండి స్థానికరాజకీయవిషయములందును సాంఘికవిషయములందును చక్కని అభినివేశమును చూపువాడు. స్థానిక ట్రేడుయూనియను నాయకుడుగా కొన్నినాళ్లు పనిచేసితదనంతరము రాజకీయరంగమున ప్రవేశించి సహజవివేకముచే సత్యసంధతచే నున్నతరాజకీయోద్యోగముల నెగబ్రాకెను.



ఆర్థరు హెండరుసను

కార్మికోద్యమపు నేటి అభ్యుదయస్థితికి కారకులైన మహానుభావులలో హెండర్సను ముఖ్యుడు. ప్రసన్న వదనము, విశాలనేత్రములు, ధారాళమైన యంతఃకరణము కలవాడు. మతసాంప్రదాయములు గలజీవి. భామనువలె నాట్యమునందు గాని పేకాటయందు గాని యభిరుచి లేనివాడు. చక్కగ, సరళముగ, సంభాష్యముగ మాటలాడగల్గినవాడయ్యు తానొక గొప్ప ఉపన్యాసకుడనని తలచినడు ఈతనికి లేదు. అపకారికైనను ఉపకారమే చేయవలయునను ధారాళమైన యంతఃకరణము కలవాడు. 'డెయిలీ సిటిజను' పత్రికాధిపతితో అభిప్రాయభేదములు కల్గి తానాపత్రికా డైరక్టరేటునుండి చీలిపోయెను. అట్లయ్యు కష్టకాలమునందు 'డెయిలీ సిటిజను' సంపాదకున కఖిలసాహాయ్యమొనర్చిన పరోపకారి. జేవిడ్డు హెండర్సను అను ఈతనికొమారు డొకడు యుద్ధమునందు దేశక్షేమమునకై రుధిరముధారవోసెను. మఱియిద్దఱుకొమరులు పార్లమెంటు మెంబర్లై వెలుగుచున్నారు. హెండర్సను నెల్లరును చనువుబలిమిని 'ఆర్థరుమామా' అని పిలుతురు. కార్యదీక్షలో పట్టుదలలో గౌరవభాజనజీవనములో ఈతడు జనుల కాదర్శప్రాయుడు.

అవి లాయడుజార్జి మంత్రాంగము చెలాయించుచున్న దివసములు. ఐరోపామహాసంగ్రామము హోరెత్తుచున్న సమయము. అప్పటి కాబినేటులో హెండర్సను లేబరుప్రతినిధి. కార్యసమాలోచనమునకు కాబినేటుసభ కాహ్వానింపబడి ఈ లేబరుప్రతినిధి యొకనాడు వెళ్లెను. ఇతనుపోవుసరికే సభ సాగుచుండెను. సభాభవనద్వారము లోపల వేసియుండెను. ఆడవునింగువీధిలో కాబినేటు సభాభవనపు తలవాకిటనే ప్రస్తుతలేబరుమంత్రివర్గమున హోంసెక్రటరీపదవి నధిష్ఠించిన ఆర్థరు హెండర్సను నిలువబడవలసివచ్చెను. లేబరుప్రతినిధి రాకుండగనే కొన్ని సంగతులు రహస్యముగ సమాలోచించి చక్కబెట్టవలయునను అత్యాతురతయే లాయడుజార్జివంటి అమాత్యశేఖరుని అశాస్త్రీయమైన యిట్టి అకార్యకరణమునకు పురికొల్పినది. కాబినేటు సభికులు తమయిచ్చవచ్చినప్పుడు సభలో ప్రవేశింపవచ్చును. అది వారిహక్కు. అట్టిహక్కుకు అడ్డుతగులుటకు లాయడుజార్జికి కాదుగదా అంతకంటె కొమ్ములుతిరిగిన వారికికూడ అధికారము లేదు. ఈ 'తలుపుబిడాయింపే' (Door-mat incedent) హెండర్సను సాంగ్రామిక మంత్రాంగమునుండి నిష్క్రమించుటకు కారణము.

ఫిలిప్సుస్నోడను - ప్రభుత్వకోశాధికారి

ఫిలిప్సుస్నోడను సూక్ష్మబుద్ధిగలవాడు. మాటకారి. సాంఘికవాది. ఈతనిది కోలమొగము. నయనాబ్జములు విస్ఫురములు; దుర్బలశరీరుడు; కాని, ఉద్వేగము ఉద్రేకము హెచ్చు. ఎంతటిక్లిష్టవిషయమునైనను విడమర్చి విశదపరుపగల్గిన ప్రజ్ఞాశాలి. ఈతని ఉపన్యాసములు భావభరితములు. ఉద్రేకజనకములు. మాటలు కటువుగా చులుకగా నుండును. ఎదుటివా రేమనుకొందురో అనుకొనుట లేదు. తోడివా రెట్లు తలంతురో అనుజంకు లేదు. ప్రతిపక్షు లేమనిభావింతురో యనుభయము లేదు. తన కెంతతోచిన అంత నిష్కర్షగా కుండబ్రద్దలుకొట్టినట్లు చప్పునతెగవేసి చెప్పివేయు తగ్గవాడు. అట్టియెడ దయాదాక్షిణ్యముల గూర్చి చింతింపడు. అట్లగుటనే ఈతడు ఫ్రెంచి రివల్యూషనుకాలములో జనింపవలసినమనిషి యని జనులనుకొందురు. అర్థశాస్త్రవిషయమున ఈతనిని మించువారుకాని తుద కీతనితో సాటివచ్చువారుకాని లేబరుమంత్రివర్గమున లేరు. అర్థశాస్త్ర మీతని అభిమానశాస్త్రము. పండితశిఖామణియగు సిడ్నీవెబ్బుకూడ నీశాస్త్రమున ఫిల్లిప్సుస్నోడనుగారికి తీసినట్టే. కావుననే ఈతడీమంత్రివర్గమున ప్రభుత్వకోశాధిపతిపదవి నలంకరించుచున్నాడు. ఒకఅంశమును ప్రతిపాదించుటగాని, వాదించుటగాని, వివరించుటగాని, ఖండించుటగాని నెమ్మదిగా వినిపించీవినిపించని వచనములతో ప్రారంభించును. పోనుపోను ఉద్రేకము హెచ్చి ఉపన్యాసమధ్యమునకు పోవుసరికి కామన్సుసభ స్తంభీభూతము కావలసినదే!



ఫిలిప్సు స్నోడను

మఱికొందఱు.



సిడ్నీ వెబ్బు

సిడ్నీ వెబ్బు:—వర్తకసంఘాధ్యక్షుడు (President of the Board of Trade). విద్యాసంపన్నులచే పండితులచే అలంకృతమగు ఈ లేబరుమంత్రివర్గమునందు వెబ్బు పండితశిఖామణి. ఈతడు బహుగ్రంథకర్త. కార్మికోద్యమమును, సాంఘికవాదమును ఇతనిగ్రంథములందు విశేషముగ ప్రస్తావము కావింపబడినవి. కార్మికోద్యమమునకు సిడ్నీ వెబ్బు తండ్రి. సరళస్వభావముకలవాడు. సరసుడు.

ఫ్రాంకుహాడ్జసు:—వయసుమళ్లినవాడు కాడు. యువకుడే యనవచ్చును. మంత్రివర్గమునందు కళాశాలావిద్యాభ్యాసలాభముకలవారిలో ఈతడొకడు. మొన్నమొన్నటివరకు హాడ్జసు గనులపనివారల సంఘమునకు కార్యదర్శి. సరళసంభాషణము, ఉదారాశయములు, ప్రసన్నవదనము, ప్రసాదలోచనములు ఈతనికి సహజాలంకారములు.

ప్యాట్రిక్కు హేస్టింగ్సు:— అటార్నీజనరలు. న్యాయశాస్త్రప్రవీణశాఖలందు కుశలప్రవేశము కలవాడు.



ప్యాట్రిక్కు హేస్టింగ్సు

ఛార్లసు ట్రెవిలియను:—ఈతడొక జమీందారీ (Baronetcy)కి వారసుడు. ప్రస్తుత మంత్రివర్గమున విద్యాశాఖాధ్యక్షుడుగా నున్నాడు. ఈతని తండ్రి గొప్ప చరిత్రకారుడు.



గోతమీపుత్ర శాతకర్ణి శాతవాహనుడు

విశ్వనాథ సత్యనారాయణ గారు

(నాసికపట్టణములోని కొండచివర నొకగుహాలో నొకశాసనములో నితనిగుఱించియున్నది. "ఇతనితల్లి గోతమి. ఇతడు రాజాధిరాజు. ధాన్యకటకము రాజధాని. మహేంద్ర వింధ్యావత పారియాత్ర సహ్య కృష్ణగిరి చకోరాది పర్వతము లితనిరాజ్యములోనివి. విద్యానిధి. ఇతడొక్కడే ప్రజ్ఞావంతుడు. ధనుర్విద్యావిశారదుడు. ఇతనిపరాక్రమము నాభాగనహుషజనమేజయ సగర యయాతి రామాంబరీషాదులను మించియుండెను." ఇవి శాసనములోని కొన్ని మాటలు.

శకయవనహూణులు పరదేశీయులు వచ్చి భారతదేశ మాక్రమించుకొనిరి. వారిలో క్షాత్రపు లనువా రొకతెగ. నహపానుడనువాడు మహాక్షాత్రపుడనుబిరుదుతో సౌరాష్ట్రము (Guzerat) ఆక్రమించుకొని కొంతవఱ కాంధ్రరాజ్యవిజృంభణ మాపినాడు. ఇతడు మహాక్షాత్రపునివంశనిర్మూలనముచేసి మరల నారోజులలో నాంధ్రసామ్రాజ్యము చిగుర్చ చేసినాడు. ఇతనికాలము. క్రీ. శ ౧౩౩ మొ॥ ౧౬౪ వఱకు.)

"మునుముందు రణనిస్సహాణభేరికాశంఖ, సకలవాద్యము లుష్ట్రసమితి మోయ
నావెన్క వారకాంతాలి నాట్యమ్ములు, గీతికామాధుర్యరీతి జూప
పైన మేల్సరదార్లు బారులు తీరిచి ఘనజవాశ్వంబుల ఖదనుపోవ
వెనుక ధానుష్కులౌ వీరులు తెనుగురాజ్యపుబొడ్డు లీధాత్రి యద్రువ నడువ
నచట తురగపదాతులు నచటి వెనుక సమదగజయూధికాసహస్రములమీఁద
బల్లెపుంబోటుతో రిపుప్రాణహరు లుక్కుతున్క లాంధ్ర భటాళి యెత్తిపోవ."

"ఆపై కంచురథాలిపై తెనుగువా రన్నన్న యొక్కొక్కడే
మాపం గల్గును ముష్టిఘాతముల దిక్కుత్తద్విపేంద్రంబులన్
చాపాచార్యులు వారిదోః కలిత రక్షాశక్తి దుర్భేద్యులై
వేపోవం దొడగెన్ తెలుంగుపతి పృథ్వీచక్ర మల్లాడగన్."

"జయజయ! గౌతమీ సాధ్వీమహాగర్భ, జనితముక్తాఫల! జయముజయము
జయజయ! ఆంధ్రభూచక్రరక్షాదక్ష, సవ్యబాహాదండ! జయముజయము

జయజయ! పార్థివైక సామాన్యఘనధను, శ్శాత్రవధిక్కృతరిపు! జయముజయము.
జయజయ! నలహరిశ్చంద్రపురూరవ, శ్చక్రవర్తిసమాన! జయముజయము
జయముజయ మాంధ్రనాయక! జయముజయము, బహుపరాకంచు వెనువెంటపైడిపొన్ను
వెండికఱ్ఱల నెత్తి దీవెనల జేసి, బట్టువారు కైవారముల్ పట్టుచుండ."

"లలితామోదభర ప్రసూననవమాలాభూషితుం జేసి రు
జ్జ్వలసౌధాగ్రము లెక్కి కుంకుమము లాజల్ చల్లి రంభోజ నే
త్రలు క్రొంజీర చెఱంగుమాటుబడి యర్ధవ్యక్తహా సాననం
బుల శృంగారపుగోరచూపుల సుధాపూరంబు లూరించుచున్."

"కాళ్లకు పారాణి కన్నుల కాటుక, చెలువొప్ప ముత్తైదువలు మునల్లి
పసపుపూసిన మేలినునలులపై వెడల్పైనకుంకుమబొట్టు లంద మెసగ
ముడుతలుపడి కొంచెముగ వంగినయొడల్లు, కనకాంబరమ్ముల కాంతితరుమ
లలితమంజీరమంజులనాదములతోడ, పుంజీభవన్మహాపుణ్యరాసు
లట్లు కదుముగ త్రిపురసంహారకేళి, పాటపాడుచు నెదురుగా వచ్చినారు
ఆంధ్రధారుణీధవుని సైన్యములకెల్ల విజయలక్ష్మిప్రసాదాంకవిధముపోలె."

"అతడు కాదటవె వెంకాంబ మాలవనాథు, కుత్తుక బల్లెమ్ము గ్రుచ్చినతడు
అంతవినమ్రుడమ్మా వంగి మనకు న,మస్కార మొనరించు మధురరీతి
చూచితే! తండ్రి! నీశూరతాశేఖా ప్ర,ధాన బాహువులు యుద్ధమునయందు
శత్రునక్షోభాగజనితాసృగుదితవీ,రావతారమ్ములై యమరుగాత
మనుచు దీవించె మునలిముత్తైదు వోర్తు, గడచిపోవుసైన్యాగ్రభాగమునయందు
నుత్తమాశ్వంబుపై బోవు నొక్కయాంధ్ర, తరుణతాసీము! వీరావతారు జూచి."

"తనయరదంబునుండి పతి ధాత్రికి డిగ్గి కృతప్రణాము డ
య్యెను! తల నేలదాకుగతి వృద్ధసువాసిను లిచ్చుకుంకుమం
బును ప్రసవంబులున్ గొని, నమోనమ యంచు రథంబు నెక్కినం
తన జయ మంత సిద్ధమ యనన్ దనసైన్యములెల్ల నార్వగన్."

"శాటియు లేక ధాన్యకటకంబున రథ్యలు వెన్కగా బహి
ర్ద్వారము దాటి యాంధ్రవసుధాపతి యాపురివంక జూచినన్
క్రూరత శత్రురక్తములు గ్రోలగ జాచిన నాల్కలాపతా
కారభనంబు ధాన్యకటకంబు వెలార్చెను రాజుకంటికిన్."

" వేలయు లేని యంబునిధి వేగమునన్ జను నాంధ్రసైన్యజం
ఘాలత మందగించె క్షణకాలముహూర్తము యాంధ్రవిశ్వవి
ద్యాలయ మిచ్చుస్వాగతము నందుటకై యమరావతీపురిన్
బాలకవుల్ పఠించు జయపద్యములన్ విని మెచ్చుకొంటకున్."

" మానితగౌతమీసుతకుమారునిసైన్యము లెల్ల దాటి కృ
ష్ణానది, పశ్చిమోత్తరదిశాముఖులై చనుచున్ తెలుంగుమా
గాణపుటెల్ల దాటి చనగా నెదురయ్యెను వచ్చుచున్ ప్రతి
ష్ఠానపురంబునుండి దనసైన్యముతో పులమావి దంకగా"

" గౌతమీసుతశాతకర్ణి యీశాతవాహనుడు తా ననలు దావాగ్నికీల
శ్రీపులమావి వాసిష్ఠీకుమారకుం, డాయువరాజు ఝంఝూనిలంబు
ఇంక నేమయ్యె సుమిత్ర నహపానుడు, సౌరాష్ట్ర మింక భూస్థాపితంబ
క్షాత్రపు డేటికి గడియించుకొన్నాడు, శత్రుత గౌతమీపుత్రుతోడ
అనుచు గుసగుసలాడినా రాంధ్రభటులు, కొంద రవిజయారావములందు మునిగె
రెండుసైన్యంబులును ధరిత్రీతలంబు, పగిలిపోవగ సౌరాష్ట్రపథము నడచె"

" తెనుగు పొలాల జేని గడిదేలిన బంటుల కాలిదుమ్ము న
ల్లనిపెనుభూతమై గగనలంబినియై పెనుగాలి రేగి ముం
దునకు పెలార్చగా బడుటతో నహపానుని రాజ్యలక్ష్మి తే
జను దొలగెన్ పయిన్ తెనుగుశూరులు రాజ్యముజొచ్చినంతలో

" మూలచ్ఛిన్నము లయ్యె దుర్గములు క్రమ్మన్ సైన్యముల్ పేర్చి కు
ద్దాలింపంబడె నశ్వసైన్యగజయూథంబుల్ హరింపంబడెన్
గాలింపంబడి యెల్లమూలబల ముగ్రం బాంధ్రసైన్యానల
జ్వాలాదగ్ధమమైన క్షాత్రపునివంశజ్యోతి చల్లారగన్."

" సౌరాష్ట్రేశ్వరు శేషదుర్గశిఖరాంచన్మౌళిభాగంబుపై
తారామార్గ మలంకరింపబడియెన్ త్రైలింగరాజ్యధ్వజ
స్ఫారోదంచితలోహితచ్ఛటల నాసాయంసమారంభవే
ళారోచిస్సుల మందవాయుమృదులీలాప్రీచికా శ్రేణులన్."





వడ్లకొండ నరసింహారావు గారు

అమెరికా ఖండములో నిది యొకగొప్పపట్టణము. అమెరికా వాస్తవ్యులు న్యూయార్కుపట్టణమును ప్రపంచమునకంతకును వాణిజ్యము ననుసరించి ముఖ్యపట్టణము (రాజధాని)గ భావించెదరు. ఈపట్టణమునకు సంబంధించిన కొన్నివిశేషాంశముల నిందు పొందుపఱచెదను.

౧. ప్రపంచమునం దద్వితీయమై యొప్పారుచున్నట్టి అఱువదియంతస్తుల భవన మిచ్చట కలదు. రెండు మూడు అణాలు విలువగల వస్తువుల నమ్మి యార్జించిన ద్రవ్యముతో "అలూరథ్" అనువతడు దీనిని గట్టించెను.

౨. దీని జనసంఖ్య ౫౮ లక్షలు.

౩. ఐర్లండు ఇటలీయొక్క ముఖ్యపట్టణములగు డబ్లిను రోమువాస్తవ్యులు ఇచ్చట విశేషసంఖ్యాకులు గలరు.

౪. ముప్పదిమైళ్ల వైశాల్యమున ఎనిమిదికోట్ల ప్రజలు నివసింతురు.

౫. సంవత్సరమొక్కటికి రెండున్నర లక్షల చొప్పున క్రొత్తమనుష్యు లిచ్చటికి వచ్చుచుందురు.

౬. ఇచ్చటి రక్షకశాఖ (పోలీసు) యందు పంద్రెండువేలమంది పనిచేయుదురు.

౭. ఇచ్చటి పాఠశాలలయందు ౧౭౨౦౦ మంది ఉపాధ్యాయు లున్నారు. విద్యార్థులసంఖ్య తొమ్మిది లక్షలు.

౮. ఇచ్చటిభూమివెల పదిఅరబుల 'డాలర్లు' (ఒకడాలరునకు నాలుగురూపాయలు.)

౯. ఇచ్చటి ప్రసిద్ధమైన ఉద్యానవనము మూడు అరబులరూప్యములు వెలచేయును.

౧౦. న్యూయార్కుపట్టణములో నొక రాచబాట నిర్మించుటకు అయిదుకోట్ల రూపాయలువ్యయము చేయబడెను.

౧౧. ౨౫ సెకన్డ్ల కొక రైలుబండి వచ్చుచుండును. నిర్ణీతకాలమునందు జరిగిన సంగతులను బట్టి లెక్కవేసి చూడగా నిచ్చట ప్రతి ౧౩౭ నిమిషముల కొకవివాహమును ప్రతిగంట కొకనూతనగృహము కట్టబడుటయును, ప్రతిపదినిముషముల కొక క్రొత్తకంపెని స్థాపనయును ప్రతిసెకన్డ్లలో ౪ గురు క్రొత్తమనుష్యుల రాకయు, ప్రతి ఆరునిమిషములలో ఒకశిశువు జన్మించుటయు, ప్రతి ౪౯ నిమిషముల కొక్కొకయోడ పోవుచుండుటయు వచ్చుచుండుటయు గమనింపవగును.

౧౨. ఇచ్చటి హోటళ్లలోను ఆహారవస్తువుల నమ్ముదుకాణములయందును ప్రతిదినము ౫౦ లక్షల రూపాయలు భోజనవిషయమున ఖర్చు అగును. మందు తోగూడినవిగాఁ యిచ్చట మూడున్నరలక్షల రూపాయల వెలగలది ప్రతిదినము వాడబడుచున్నది.

౧౩. ఇచ్చటి ట్రాముబండ్లలో ౩౪ కోట్ల జనము ప్రతిసంవత్సరము ప్రయాణము చేయుదురు.

౧౪. ఇచ్చటి పురపారిశుద్ధ్యసంఘమువారి భవనమునందు ప్రతిదినము ౭,౫౦౦ గురు పనిచేయుదురు.

పూర్వము ప్రపంచమునందు లండను, పారిసునగరములు ప్రసిద్ధికెక్కియుండెను. వాణిజ్యమునకు లండను నగరము ప్రాముఖ్యము వహించియుండెను. పారిసు ఫ్రాన్సుదేశములోని ముఖ్యపట్టణము. రాజధాని శృంగారమునకు మిన్నయని పేరుపడసెను. ప్రస్తుతము న్యూయార్కు జనసంఖ్యయందేమి శిల్పకళానైపుణ్యమునందేమి, ధనసంపత్తునందేమి వేయేల ఏవిషయమునందును లండనునగరమునకు తీసిపోదు. కొన్నివిషయములయందు లండనుకంటె అధికముగ నున్నది. అలూరథ్ వంటిభవనము బోలు ఎత్తయినమందిరము లండనులో లేకపోవుట యొకలోపమని పరిగణింపబడును. మొంగలాయి చక్రవర్తులభవనము

లకంటె పెక్కువగా శృంగారమైనట్టి న్యూయార్కు రైలుస్టేషనునకును లండనురైలుస్టేషనునకును హస్తిమశకాంతర భేదము గలదనుట యతిశయోక్తి గాదు.

రెండువేల రెండువందలకోట్లుగల హోటలునిర్మాణమున్యూయార్కునందుపూర్తియగుటకు పూర్వమే ౨౫౦౦ గదు లుండునది మరియొకటి కట్టుట కారంభమయినది.

లండనులో వేలకొలది బీద లున్నారుగాని న్యూయార్కునందు గంటలకొలది తిరిగినతర్వాత ఒకరిద్దరు బిచ్చగాండ్రు కనబడుదురు.

లండనయొక్క జనసంఖ్య న్యూయార్కుతో ప్రస్తుతము సమానముగనున్నను న్యూయార్కు జనసంఖ్య యందు క్రమముగా తీవ్రమైనఅభివృద్ధి కానవచ్చుచున్నది.

న్యూయార్కులో భూమివెల లండనుకంటె మించియున్నది. వ్యాపారమునకు ప్రాముఖ్యమువహించిన వీధులలో న్యూయార్కునందు ఎకరమునుభూమి వెల ఏడు కోట్లరూపాయలకు మించియున్నది.

'ఉలూరత్' అనుభవనము న్యూయార్కునందేకాక ప్రపంచమునందంతటను మిక్కిలిఎత్తైనది. ౭౬౭ అడుగులు ఒకయంగుళము దీనియెత్తు. అగ్నిభయము లేకుండునట్లు భవనమంతయు ఇనుముతోను రాతితోను గట్టబడినది. కఱ్ఱ బొత్తిగా వాడబడలేదు. దీనిఅంతస్తులపైకి ఎక్కుటకుమదిగుటకును విద్యుచ్ఛక్తితో నిర్మింపబడినబండ్లు గలవు. ప్రతిదినము ఎక్కుదిగువారిసంఖ్య ముప్పదివేలు. ప్రపంచములోని గొప్పవర్తకుల కార్యస్థానము లిందు విశేషముగనున్నవి. వర్తకులును వారిసేవకులును సుమారు పండ్రెండువేలమంది దీనియందుండెదరు. ప్రతిదినమిచ్చుటికి డెబ్బదినేల యుత్తరములు వచ్చును. వీనిని భవనమునందు బంచుటకై రాత్రింబవళ్లు పదిమంది తపాలాజవానులు పనిచేయుటకు నియమింపబడియున్నారు. ఈభవనమునందుండువారిసౌకర్యార్థము వైద్యశాల, క్షౌరశాల, ఈదుటకొఱకు లోతయినపచెఱువు మున్నగునవి గలవు. రాత్రులయందు ౮౦ వేల విద్యుద్దీపములు వెలిగింపబడును. అన్నిటికంటె పై అంతస్తునుండి పట్టణముయొక్క సౌభాగ్యము పెక్కుమైళ్లవరకు చూడనగును.

న్యూయార్కులోని హోటలుమందిరములు ౨౦ నుండి ౩౦ అంతస్థులవరకు నుండును. వీనియందు ౫౦౦ మొదలు ౨౦౦౦ వరకు గదు లుండును. ప్రతిగదిలో స్నానపుతొట్టి యుండును. తరుచుగ ప్రతిహోటలునందు ఈతకొఱకు ఇనుపచెఱువుగూడ నుండును. వీనియందలి నీరు దినమున కొకటిరెండు పర్యాయములు మార్చబడును. ప్రతిగదియందు శరీరము, ముఖము, చేతులు తుడుచుకొనుటకు శేర్వేఱుగుడ్డలు ప్రత్యేకముగ సమర్పబడియుండును. ప్రతిరోజు వార్తాపత్రిక యొకటి ప్రతిగదిలో నుండువారికి అందజేయబడును. మొదటి రెండంతస్థులయందు ఉపన్యాసములు నాట్యములు జరుపుట కేర్పాటు చేయబడియుండును.

నాటకశాల, సంగీతమందిరము, భోజనశాల, తంతిస్థానము (వైరులెస్ టెలిగ్రాఫు) తీగలేని తంతిశాల, గ్రంథాలయముగూడ నుండును. వైద్యుడు, (దాయి) నర్సు నియమింపబడియుండును. చల్లగాలికై విహరించుటకది యుపయోగకరముగ నుండును. రైలు, నాటకశాల, టిక్కట్లు అమ్ముకొనుటకును బట్టల నుదుకుటకును ఏర్పాట్లు గలవు. ఐదారుగంటలలో బట్టల నుదికి తెచ్చెదరు.

గదిలోనున్నవుండియంత్రముయొక్క గుండీ నణచినచో తత్క్షణమే సేవకురాలు ఆజ్ఞకై వేచియుండును. మోటారుబండ్లు కావలసినచో టెలిఫోనుద్వారా క్రిందియంతస్తునమున్న కార్యస్థానమునకు దెలిపిన రెండుమూడు నిముషములలో సిద్ధముగ నుండును. సిగరెట్టు మున్నగు వస్తువు లేవి కావలసినను టెలిఫోనుద్వారా తెలిపినచో గదిలోని కందజేయబడును. పెందలకడ ఉదయమున లేవవలసియున్నచో రాత్రి దెలిపినట్టులయిన నిర్ణీతకాలమున మేలుకొలుపుట కేర్పాటుచేయుదురు. ప్రయాణీకులసందర్శకముతో విలాసము ఒకరిజష్టరులో వ్రాయించుకొనబడును. వేడినీరు, చల్లనినీరు నల్లాలు నుండును. విద్యుద్దీపములు ఉండును. గదియందు వ్రాతపరికరములు మేజాలు కుర్చీలు మొదలగునవి కూడ నుండును. కిరాయ దినమొక్కంటికి మూడుడాలర్లు. అమెరికాదేశముయొక్క భాగ్యసంపద అచటిసౌకర్యములు ప్రజలనుభవించునట్టి సుఖమును న్యూయార్కునుగురించి పైన వ్రాయబడినయంశములు సూచించును. పూట కారణాలు నైకొని భోజనమునందు చాలునకుబదులు వేడినీరు నుపయోగించుహోటలు యజమానులకును, ఎట్టిసౌఖ్యమునుగాని సౌకర్యమునుగానిపాటింపక నాలుగణాలభోజన మిచ్చుట దొరకునా, యని తిరుగు మనదేశపుప్రయాణికులకును పైసంగతులు వింతగా గనుపట్టును. దేశము దరిద్రస్థితియందుండినంతవఱకు మన కివి కలలోనివార్తలు గదా!



వేదుల సత్యనారాయణశాస్త్రి

(శతావధాని : సాహితీసమితి)

౩

శ్యామపయోదమూర్తి హృదయంబున విచ్చిన సంజరేకులన్
యామిని రాల్చివైచె, ప్రణయాతిథికంతముచుండి యాశనా
శామృదుపుష్పమాలికలు జారిపడెన్ భవదంఘ్రులందు, నో
స్వామి, వదించు టెందు కిక శ్రావణమాసనభోవిపంచికన్ !

నీయనురాగమున్ దెలియ జేరని యీహృదయంబు సంశయ
చ్ఛాయల నూగుచున్నది, విషాదపు చీకటి రేకు రేకులన్
శీయనివెన్నెలల్ వలచు నీకడకన్నుల నవ్వులందె, స్వా
మీ, యిట లెంతకాల ముడికింతువొ రెక్కలులేని యాశలన్ !

౪

ఏల నిశీథమందు ధ్వనియించెదు నీమృదువేణుగానప
క్ష్మాల పదేపదే హృదయసాధకవాటము నిట్లు, చాలియున్
చాలని పూలసంకెలల నన్ బిగగట్టెడు శాసనంబు నీ
వే లిఖయించి వత్తి నెగయించెద వారెను దీపికన్, ప్రభూ!

ఈవిషమంపుగాడ్పు టలంయిపుల గ్రుచ్చిన మాల భిన్నమై
పూవులు రేకులూడి పడిపోయె, మిగిల్చితి ప్రేమవాసనా
ప్లావితతంతు, వద్ది యురివై తువో నామెడ, నీమృణాలకే
ళావరహా స్తమం దభయకంకణ మట్లు ధరింతువో, ప్రభూ!



హిందూదేశమందలి కాగితపు పరిశ్రమ

దాని భావిపరిస్థితి

వి. యస్. చిన్నస్వామి గారు బి., ఏ.

హిందూదేశమునందలి పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో మహాసంగ్రామమునకు విశేష సంబంధము కలదు. అనుదినమును మన ముపయోగించు వస్తువులు సంగ్రామమున కెంత యవసరమో అప్పుడు తెలిసెను. ముడిపదార్థములు హిందూదేశములో దొరకుచున్నను జర్మనీ, ఆస్ట్రియా, దేశములు మాత్రమే ఏకాధికారమును అనుభవించుచున్నటువంటి పెక్కు పరిశ్రమలను ప్రారంభించి అభివృద్ధి చేయుట కవకాశము అప్పుడే కలిగెను. ఇపు డున్నటువంటియు నింకను రెక్కువయగుచున్నటువంటియు పరిశ్రమలన్నియు యుద్ధమే కారణముగా గలవి. నిశ్చయముగా దేశమునందుగల పారిశ్రామికాభివృద్ధిని మహాసంగ్రామము ఉద్ధరించినది.


యుద్ధమునకు పూర్వము కాగితపుపరిశ్రమయనిన నెవ్వరును లక్ష్య పెట్టలేదు. పరిశ్రమలలో నుత్సాహము గలవారు సయితము విదేశపు పనివాండ్రతో పోటీపడ గలమని కలలోనైన తలంపలేదు; కాని మహాసంగ్రామముయొక్క విపరీతపరిస్థితులఫలము ఈపరిశ్రమ మీద కూడ కనబడియుండుటచే కాగితపుపరిశ్రమ యెంత ముఖ్యమో ప్రజలకిప్పుడు తెలిసెను.

ఇప్పుడుహిందూదేశమున తొమ్మిది కాగితపు యంత్రాలయములు కలవు. అందు తిరువాన్కూరునందున్న ఒక్క యంత్రాలయము తప్ప తక్కినవన్నియు ఉత్తర హిందూస్థానమునందే యున్నవి. తెల్లకాగితములు చేయుటలో ఈయంత్రాలయము లింకను దిగుమతి చేయబడు చున్న వెదురుగుజ్జుమీదనే చాలవరకు ఆధారపడి యున్నవి. క్రొత్తలెక్కలప్రకారము యీవెదురుగుజ్జు సంవత్సరమునకు 15,000 టన్నులు దిగుమతి చేయబడు చున్నది. హిందూదేశములో 80,000 టన్నులకు పైగా కాగితము ఖర్చు అగుచుండుటవలన, ఈపరిశ్రమ మిగుల గొప్పదిగానే ప్రారంభింపబడుట కవకాశము కలదనుట స్పష్టము. యుద్ధసమయమున కాగితమునకు చాలగిరాకి యుండెను. కావలసిన ముడిపదార్థము లెక్కువగా నుండెను. అందువలన హిందూదేశములో నుత్పత్తి యగు పదార్థములలో వీలైనవాని నన్నింటిని ముడి పదార్థములుగా నుపయోగించుట కవసరము కల్గెను. కాగితమునకు వలసిన వస్తువులవిషయమై నూతనముగా జేసిన విచారణవలన దక్షిణహిందూదేశమునగూడ కాగితపు యంత్రాలయములను స్థాపించుటకు సాధ్యమగునని కనబడుచున్నది.

పైనజెప్పిన వివరములనుబట్టి చదువరులు కాగితమును చేయు విధములను తెలిసికొన గోరవచ్చును. కాగితమును చేయుట మిగుల వ్యయకరమైనపని. ఇంగ్లాండులో జలపాతములొద్ద చక్కగా స్థాపింపబడియున్న ప్రాతయంత్రాలయములు పోయి యిప్పుడు దినమునకు టన్నులకొలది కాగితమును తయారుచేయు ఆధునిక కర్మాగారములు వచ్చినవి.

కాగితము చేయు విధము


కాగితము పూర్తిగా తయారగుటకు పూర్వము అయిదారు విధములగు నవస్థలను జెందవలసియున్నది. ఇప్పుడు దిగుమతి చేయబడుచున్న వెదురుగుజ్జు సాధారణముగా ఎక్కువ రంధ్రములుగల (సెల్యులోజ్) అడవి కలపదై యున్నది. బ్రద్దలుకొట్టునట్టియు పొడిచేయు నట్టియు యంత్రముల (గ్రైండర్సు, డిసింటగ్రేటర్సు) సహాయమున దానిని 'యంత్రముల వెదురుగుజ్జు' (మెకానికల్ ఉడ్డు పల్పు) అను ఒక మెత్తనిపిండిగా చేయుదురు. తరువాత దీనిని సోడా మొదలగు క్షారమైనపదార్థములలో కరిగిపోవునట్లు చేయుదురు. అప్పుడది కమి



కాగితపు పరిశ్రమాలయము — రాజమహేంద్రవరము

కల్ పల్పు అను పేరుగలదగును. గడ్డి, ఎస్పార్టో గ్రాసు, గడ్డిపేలికలుగా నున్నదూది, జనపనార, అగిసెనార మొదలగు నితరము డిపదార్థములను కాగితముచేయుట కుపయోగింపబడును. వీని నన్నిటినికూడ పైవిధముగానే కెమికల్ పల్పుగా తయారుచేయుదురు. కాని వేరువేరు పనులకై యుపయోగింపబడు వేరువేరురకముల కాగితములను చేయుటకు సాధారణముగా ఈగుజ్జులను ఒక దానితో మఱొకదానిని కలుపుచుందురు.

'సోడా రికవరీ ప్రోసెసు' అను నొకపద్ధతివలన పెరుదుగుజ్జుమాత్రమే తయారుచేయు ప్రదేశములలో కెమికల్ పల్పుచేయుటకై అధికముగానుపయోగింపబడిన కారపుసోడాను స్పెషల్ ఎవాపరేటరులద్వారా రాబట్టు



రికవరీగదిలోని ఎవాపరేటరులు

దురు. ఇట్లు తయారుచేయబడిన కెమికల్ పల్పులో చొక్కాలు లేని పదార్థము (హాక్ సెల్యులోజు మెటీరియల్)

ఉండును. దీనిని తిరిగి హాలండరులు అను ఒకవిధమైన మర్దనయంత్రముచే మర్దనచేయుదురు. కొయ్యమీద చెక్కబడిన హాలండరుయొక్కయు, హాలండరు సంబంధమైనబీటరురోలు, బెడ్డుప్లేటుయొక్కయు పటములను చూచినట్లయిన హాలండరుచేయుపని మనకు స్పష్టమగును. ఈ కెమికల్ పల్పు హాలండరు హాఫ్‌స్టఫ్ (half-stuff) అను మరియొక మెత్తని పదార్థముగా తయారగును. ఈపదార్థమిప్పుడు తెలుపుచేయబడి జిగురుపదార్థముల తోను రంగును బలుపును ఈయగల యితర పదార్థములతోను (సైజింగు లోడింగు మెటీరియల్) కలుపబడును. తెల్లకాగితములను చేయునప్పుడు సాధారణముగా రంగునిచ్చుటకును బలుపునిచ్చుటకును చీనాదేశపు బంకమన్ను (చైనాక్లే) నుపయోగింతురు. రంగుకాగితములకును తక్కువ సామాన్యమైన కాగితములకును కావిరాయి మొదలగు సాధారణరకముల మంటిని (న్యాచురల్ ఎర్త్స్) నుపయోగింతురు. ఈపనిలో నుపయోగింపబడు రసాయనములు పటికయు గుగ్గిలము నై యున్నవి.

ఇప్పుడు, గుజ్జు కాగితముచేయుటకు వీలుగ నుండును. ఇప్పుడీగుజ్జు నీటితో కలుపబడి ఒక్కటే విధముగనున్న పదార్థమై కాగితము తయారుచేయు అను నిక యంత్రముమీదుగా నడచిపోవునట్లు చేయబడును. ఎడతెగకుండ కాగితమును తయారుచేయుటలో ప్రసిద్ధి చెందిన యంత్రములలో 'ఫోర్‌డ్రైనరు' పేరుగ మెషీను అను యంత్రము ఒకటి. ఒకవైపున తడిగుజ్జు యంత్రములో సమముగా ప్రవేశపెట్టబడుచుండ వేరొకవైపున పొడికాగితము చుట్టలుచుట్టలుగా తయారై వచ్చుచుండును. ప్రథమమున తడిగుజ్జు తీగెలతో అల్లబడిన వలవంటి యంత్రభాగముపై పడవేయబడును. అచ్చట తడి యారిపోవును. ఇంకను పొడిగానుండుటకు దీని నొక పెట్టె (సక్షన్ పెట్టె) గుండా పోవును. ఆపెట్టె లోనుండి బయటికి రాగానే దానిని తడిగానున్న ఒక కోకగుడ్డ (ఫెల్టు) పై వేయుదురు. ఆకోకగుడ్డపై రోలర్లు తిరుగుచుండుటవలన గుజ్జు ఒత్తబడి కాగితరూపముగా మారును. ఇచ్చటనుండి ఒక పొడికోకగుడ్డమీదికి వచ్చును. పిమ్మట తడి యారిపోవునట్లుచేయు సిలెండరులకంటను గదులగుండను పోయి, నునుపుగా నుండుటకు మరికొన్ని యంత్రములగుండా పోయి తుదకు కాగితము చుట్టలుచుట్టలుగా చుట్టబడును.

కాగితమును చేయువిధము పైన బహుక్లిష్టముగా చెప్పబడినది. కాని చేయవలసిన పనినిగూర్చి సంక్షేపముగా వివరించినది.

కాగితములపరిశ్రమ ఆర్థికాభివృద్ధిని చేకూర్చు పరిశ్రమలలో నొకటి. ఇటువంటిపరిశ్రమ దేశమున కొకవిశేషమైన ఆస్తి కావున కాగితపు పరిశ్రమ మున్ముందు చాల వృద్ధిలోనికి వచ్చునట్లు చేయబడుచున్నది.

కాగితపు పరిశ్రమయందు మిగుల ప్రమాణమైన మిస్టరు రెయిట్టు (ఇండియా ప్రభుత్వమునకు సెల్లులోజు ఎక్స్‌పర్టు) గారి యీ క్రిందివాక్యములు కాగితమును తయారుచేయుటయందు ప్రమాణముగా గ్రహింపదగినవి. చూడుడు.

"ఈపరిశ్రమలో గుజ్జును తయారుచేయు యంత్రాలయములు సాధ్యమైనంతవరకు ముడిపదార్థములు దొరకు ప్రదేశములకు చేరువలో నుండవలెను. కాగితపు యంత్రాలయములు చాలవరకు కాగితము లమ్ముడుపోవు బజారులకు దగ్గరగా నుండవలెను. గుజ్జు దొరకినట్లయిన హిందూదేశములో కాగితపు యంత్రాలయములు తప్పక వృద్ధిజెందును. ఏలయన, హిందూదేశములో నిదివరకే కాగితమునకు గిరాకియున్నది. అది యిప్పుడు ప్రతిసంవత్సరమును కొన్నివేలటన్నులచొప్పున హెచ్చుచున్నది."

యుద్ధసమయమున వెదురుగుజ్జును కాగితమును తగ్గిపోవుటవలన అకస్మాత్తుగా కాగితములకు కఱవు సంభవించెను. అప్పుడు ప్రభుత్వమువారు ఈపరిశ్రమ యొక్క ప్రాముఖ్యమును గుర్తించిరి. కాగితమును చేయుటకు వలసిన పదార్థములను గుర్తించియు, పరిశ్రమను స్థాపించుటకు తగిన ప్రదేశములను గుర్తించియు విచారణలు చేసిరి. రాజమహేంద్రవరమున కొన్ని స్వాభావికములగు అనుకూల స్థితులున్నవనియు, కొన్నివిధముల కాగితము తయారుచేయుటకు దక్షిణ హిందూదేశమున ఆపట్టణమే తగియున్నదనియు చూపబడినది. కాగితపుపరిశ్రమకు వలసిన మిక్కిలి ముఖ్యమైన నీటిసరుపాయము గోదావరినుండి నిరంతరముగా కలుగగలదు. కలపతో నిండియున్న మద్రిగూడెము, పలుసుమామిడి అడవులు చేరువలో నున్నవి. నది, కాలు

కీ. శే. సర్. అశుతోష ముఖర్జీ

అశుతోషం అనునది వంగరాష్ట్రమున సామాన్య నామము. ప్రతిగ్రామమునందును ప్రతిపట్టణమునందును కొంతమంది అశుతోషు లుందురు. అశుతోషు ముఖర్జీ అను పేరుగలవారుకూడ నెందరో కలరు. కాని అశుబాబు నెరుంగనివా రొక్కరైన నుండరు. ఇందరి హృదయంబుల నాకర్షించు ఆమహామహు డెవ్వడో, ఆతని గనిన పుణ్యమూర్తు లెవ్వరో ఆత డెట్టి స్వరూపము గలవాడో ఆతనిగుణగణంబు లెవ్వియో ఆత డెట్టిమహాశ్చర్యము లొనర్చెనో చదువరులు తెలిసికొన గుతూహలులగుదురు. అశుతోషు ముఖర్జీయొక్క మరణమువలన వంగరాష్ట్రమునకేకాదు, హిందూదేశమునకును తీరరాని కొరంత వాటిల్లినదనియు ఆకొరంత స్వల్పకాలములో తీరునది కాదనియు చెప్పుట సాహసము కానేరదు. ఆతని సమకాలికులలో ఆతనిస్థానమునకు దగిన సమర్థు లెవ్వరును లేరు. ఈతరమువారిలో కొన్ని సంవత్సరములు కష్టించి పనిచేసినమీదకూడ అశుతోషునివలె ఎల్లవిషయముల ప్రకాశింపగలవారిని చూపజాలము. ఎచ్చటనైన ఏవృత్తియందు ప్రవీణులగువారుకలరు. శాస్త్రపాండిత్యము సంపాదించినవారు గలరు. కళానైపుణ్యమును బొందినవారు గలరు. దేశసేవ యొనర్చినవారు గలరు. కాని అన్నిటియందును సమానప్రతిభను సంపాదించి మిక్కిలి గణనకెక్కిన యాతడు ఉత్తమ న్యాయస్థానమున న్యాయమూర్తి పదమునకు పెక్కు సంవత్సరము లలంకారముగా నుండిన సర్ అశుతోషు ముఖర్జీ యొక్కడే.

సర్ అశుతోషుముఖర్జీ 1864 సంవత్సరము జూను 29 వ తేదీన భవానీపురమున జన్మించెను. ఇతనితండ్రి గంగాప్రసాదముఖర్జీ. కలకత్తా విశ్వవిద్యాలయమునందే యం. బి. పట్టమును పొంది భవానీ పురముననే వైద్య వృత్తి నవలంబించి పనిచేయుచుండెను. పూవు పుట్టగనే పరిమళించుననురీతి అశుతోషు 12 సంవత్సరములప్రాయముననే విస్మయం చెనలేని యభిలాషను గనుపరచెను. 14-వ యేట సౌతు సుబర్బను స్కూలునందు ప్రవేశించి విద్యాభ్యాసము జేయుచున్న సమయమున నీతనికి గణితశాస్త్రమునందు ప్రత్యేకాభిమాన మేర్పడెను. ఈ సమయముననే అశుతోషు, బర్నార్డుస్మిత్తు అరిత్ మెటిక్కునందలి కొన్నిలోపములను కనుగొని గ్రంథకర్త వ్రాసిపంప, నాతడు తనతప్పులను ఒప్పుకొని మెచ్చి యతనికొన్నిగ్రంథములను బహుమతిగాపంపెను. అప్పటిదినములలో ఉత్తరహిందూస్థానమున కంతటికిని చెందియున్న కలకత్తా విశ్వవిద్యాలయము 1879 ప్రవేశ పరీక్షలో అశుతోషు కృతార్థుడై అగ్రస్థానము నలంకరించెను.

రాజధానికళాశాలలో విద్య నభ్యసించుచుండినసమయమున గొప్పవక్తగా పేరొందెను. ముఖ్యముగా గణితశాస్త్రములో కొన్నిశాఖలయందు కొంతమంది యుపాధ్యాయులకంటె గూడ తెలిసినవాడని అశుతోషు కీర్తి వహించెను. 1884 సంవత్సరములో పట్టపరీక్షయందు తిరిగి విశ్వవిద్యాలయములోనెల్ల ప్రథముడుగా ఉత్తీర్ణుడయ్యెను. గణితశాస్త్రమందును ప్రకృతిశాస్త్రమందును యం. ఏ. పట్టములను పొందెను. ఇతడు పట్టపరీక్షకు వెళ్లక పూర్వమే గణితశాస్త్రములోని కొన్ని కఠినసమస్యలను పరిష్కరించి యింగ్లాండులోనిపత్రికలకు పంపుచుండెడివాడు. ఈతనిపరిష్కారములను పండితులు చూచి మెచ్చుకొని యీతడు కళాశాలను విడువక పూర్వమే 'లండను మాథమాటికల్ సొసైటీ' లోనికిని, 'రాయల్

ఆస్ట్రానామికల్ సొసైటీ'లోనికిని, 'రాయల్ సొసైటీ'లోనికిని ఈతని సభ్యునిగా తీసికొనిరి.


అశుతోషు 1888 సంవత్సరమందు బి. యల్. పట్టమును పొంది న్యాయవాదిగా ప్రవేశించెను. ఇచ్చట నయినను ఆతని భావియౌన్నత్యము కనబడుచునే యుండెను. రాష్‌బిహారిఘోష్ గారిదగ్గర పని నేర్చుకొనుచున్న కాలమందే రాష్‌బిహారిఘోషుగారు 'లా ఆఫ్ మార్టుగేజెస్' అను పుస్తకముయొక్క రెండవకూర్పును ప్రకటించునప్పుడు అశుతోషు ఎంతయో సాయముజేసెను. ఆసహాయమును న్యాయశాస్త్రవేత్త తనపీఠికయం దంగీకరించియుండెను. న్యాయవాదివృత్తి ప్రథమమున అనుకూలముగా లేకపోయినను డాక్టరుడిగ్రీని పొందినపిదప అశుతోషు 1894-1904 వరకు గల పదిసంవత్సరములలో తన వృత్తియందు పేరుపొంది బ్రిటీషుయిండియాలో 'లా ఆఫ్ పర్పెట్యుయిటీస్' అను విషయమును గురించి కొన్ని యుపన్యాసములను గూడ ఇచ్చియుండెను.

1904 సంవత్సరములో అశుతోషు హైకోర్టు న్యాయమూర్తి యయ్యెను. వీరిదగ్గర పనినేర్చుకొనిన సర్ నళినీరంజన్ చటర్జీ, సర్ చారుచందర్ ఘోషుగార్లు కూడ తరువాత న్యాయమూర్తులైరి. సమయస్ఫూర్తిగా మాటలాడునట్టియు, క్రాసుపరీక్షను చెప్పగా చేయునట్టియు, మాటలలో మోసముచేయునట్టియు సమర్థుడు కాడు అశుతోషు. కాని న్యాయశాస్త్రమును ఆమూలాగ్రముగ నెరింగినవాడు. ఇతడు సర్ రాష్‌బిహారిఘోషు సర్ వి. భాష్యంఅయ్యంగార్ల తరగతిలోనివాడు అనగా యీతరగతివారు 'లా' యెట్లు వర్తించునో తెలిసికొని అంతటితో సంతృప్తి చెందియుండువారు కారు. వీరు ఒక్కొక్క ప్రశ్నను తీసికొని వేలువేలుగా విభజించి, దాని యుత్పత్తిస్థానమును గ్రహించి, అది యెట్లభివృద్ధిగాంచెనో తెలిసికొని అందే మహానందము ననుభవించువారు. ఈతరగతిలో చేరినవారే యూరపియనులగు సర్ బార్న్సు పీకాకు, సర్ లేమాండుజస్టుగార్లు. భారతీయులలో నిట్టివారు జస్టిసు ద్వారకానాథమిత్ర, జస్టిసు మహమూద్, జస్టిసు తెలాంగ్, జస్టిసు ముత్తుస్వామి అయ్యర్‌గార్లు. సర్ అశుతోషుగారు 1920 సంవత్సరములో జనేవరినుండి మార్చివరకు హైకోర్టునందు ప్రధాన న్యాయమూర్తిగా నుండిరి.

తనన్యాయశాస్త్రపాండిత్యముచేత న్యాయమూర్తిస్థాన మొసంగబడి గౌరవింపబడినను, కిరీటములోని మణివలె న్యాయస్థానమునకు తా నొకఅలంకారభూషణ మయ్యెను, అశుతోషు న్యాయస్థానమునే తనపరమావధిగా నెంచుకొనలేదు. జీవనోపాధికొరకే పని చేయుచున్నను ప్రతిమనుజునకును ప్రత్యేకాభిమానవిషయ మొకొక్కటి యుండును. అద్దానికొరకు కాతడు దివారాత్రములు వెచ్చించి ప్రాణమునైనను ధారవోయును. అట్టి యభిమానవిషయము అశుతోషునకు కలకత్తావిశ్వవిద్యాలయము.

వంగదేశమున కాదర్శముగానున్న బాబుసురేంద్రనాథబెనర్జీపై 1883 సంవత్సరములో తీర్పుచెప్పబడినప్పుడు, వంగదేశము పొందినయుద్రేకములో తానును సమానముగా పాల్గొని సర్ అశుతోషు అసమ్మతిని దెలుపుచు సభలలో నుపన్యసించెను. కొన్నిదినములు కలకత్తా నగరపాలకసంఘములోను, రాష్ట్రీయ, యింపీరియల్ శాసనసభలలోను సభ్యుడుగా పనిజేసెను. వీటియన్నిటిలోను కొలదికాలముమాత్రమే పనిజేసినను, ఆ స్వల్పకాలములోనే తనవిమర్శనశక్తులను, సంపూర్ణస్వాతంత్ర్యముతో అభిప్రాయభేదమును తెలియజేయుటలోను పేరుగాంచెను. నగరపాలకవిషయములలోగాని శాసనసభలలోగాని అభిమానముంచి పట్టుదలతో పని చేసియుండినయెడల, అశుతోషు, తనకుగల మేధాశక్తికిని వాక్పటిమకును, మనోధైర్యమునకును, దేశభక్తికిని, అసాధారణప్రజ్ఞకును సర్ ఫిరోజిషామెహితానుగాని, గోపాలకృష్ణగోఖలేనుగాని మించియుండవలసినది.


కాని నగరపాలకవిషయములందు బుద్ధి పోలేదు. రాజకీయములు నచ్చలేదు. చిన్ననాటనుండియు అశుతోషును బాధించుచున్నవి విద్యావిషయములు. పండితులను ఏర్పాటుచేయువిషయమున జాతిమతభేదములు తలంపరాదని వీరిమతము. యూరపియను ప్రొఫెసరుల కాలము గతించినదని సర్ రమేశమిత్రగారు పలికినప్పుడు అశుతోషు, విజ్ఞానవిషయము జాతివిషయములకంటె నుత్తమమైనదని 'స్టేట్స్‌మన్' పత్రికకు వ్రాసెను. మరియు కలకత్తావిశ్వవిద్యాలయ సినేటుసిండికేటులలో నిజమైనజ్ఞానముగలవారుగాని సానుభూతిగలవారుగాని అప్పుడు లేరు. విశ్వవిద్యాలయములో క్రొత్తగా



గోళాకారమైన ఎఱ్ఱ డైజస్టరును క్రేనుతో ఎత్తుట

కంపెనీవారి యుద్దేశ్యమై యున్నది. వీలయిన, అప్పుడు మిగిలిన గుజ్జును హిందూదేశములోనున్న యితరకాగితపు మిల్లుల కుపయోగింప వచ్చును. మఱియొక విశేషమేమన, ఈకంపెనీకి కావలసిన కారపు సోడా తెలుపుచేయు ద్రవపదార్థము మొదలగు రసాయనము లీ మిల్లులలోనే తయారు చేయబడును. వేఱు శ్రమలేకయే కొన్ని యితరపదార్థములనుకూడ (బై-ప్రాడక్ట్సు) తయారుచేయుట వీరియుద్దేశ్యమై యున్నది. అట్టివానిలో చమురులను జలవాయువుతో మిళితముచేసి క్రొవ్వుకట్టులుగా నొక పదార్థమును తయారుచేయుటయు, గ్లిసరీనును తయారుచేయుటయు ఎన్నదగియుండును. అట్టి ప్రశస్తములగు పద్ధతులున్నప్పుడు 30 లక్షల నిర్ణీతమూలధనము చాలును. యంత్రాలయములు తగిన పరిశ్రమగా నుండును. సరియైన మేనేజిమెంటుక్రింద లాభకారిగా నుండవచ్చును. కర్మాగారనిర్మాణముంతయు పూర్తియైనది. కొన్ని నెలలలో పని ప్రారంభింపబడును. అటువంటి శుభపరిస్థితులలో ప్రజ్ఞావంతులగు అధికారుల యాజ్ఞక్రింద కర్నాటిక్ పేపరు మిల్సు స్థాపింపబడుట దక్షిణయిండియాలో గొప్పవిషయము. దురదృష్టకాలమున క్రొత్తమార్గముల అభివృద్ధిపొందుటకు దృష్టియు ప్రారంభోత్సాహమును లేనటువంటి దక్షిణహిందూదేశముయొక్క పారిశ్రామికాభివృద్ధి కిది తోడ్పడగలదు. కంపెనీ వృద్ధిలోనికి రావలెనని కోరుచున్నాము. త్వరలో మలబారు మొదలగు తగిన ప్రదేశములలోగూడ కాగితపు యంత్రాలయములు స్థాపింపబడవలె నని యాశించుచున్నాము.

వలు, వీనిద్వారా పరదుల రాకపోకలకు వీలగును. నూతనముగా మదరాసులో బయలువెడలిన కర్ణాటిక్ పేపరు మిల్సు కంపెనీవారు ఈ సదుపాయముల నన్నింటిని పూర్తిగా వినియోగించియున్నారు. మేనేజింగు డైరక్టరులలో నొకరును రిటైర్డు ఫారెస్టు కాన్సర్వేటరును నగు రావుబహదూర్ వి. ఆళ్వారుశెట్టిగారి ముఖ్యప్రోత్సాహమువలననే యీ వ్యాపారము స్థాపింపబడినది. రాజమహేంద్రవరములో గోదావరీనదియొడ్డున ఈకర్మాగారము స్థాపింపబడియున్నది. విదేశపు కాగితముతో జయప్రదముగా పోటీసల్పుటకు ఈ కంపెనీవారు ఆధునికయంత్రములను సంపాదించిరి. సమర్థులగు విదేశీయులచే పనిచేయించుటకు వారేమియు వెనుదీయలేదు. ఇప్పుడు కాగితపు రసాయనవేత్త (పేపరుకెమిస్టు) ఇ. పి. ఉడ్డుగారును, మెకానికల్ అండు ఎలెక్ట్రికల్ యింజనీరు స్టూర్జినరుగారును, మెషీను ఎరెక్టరు బ్యానరుగారును ముగ్గురు ప్రజ్ఞావంతులున్నారు. కర్మాగారము తెలుపుచేయబడిన గుజ్జును దినమునకు 10 టన్నులు తయారుచేయగలదు. దినమునకు 5 టన్నుల కాగితమును మాత్రమే తయారుచేయుట



శ్రీ వేంకటేశ్వర స్తవము

మండలేముల వెంకటశాస్త్రి గారు, బి. ఏ., ఎల్. టి.

శ్రీరమణీయమై, సుజనసేవ్యమునై, యకలంకమై, జగ
ద్భారమునెల్లమాన్ప నవతారము లెత్తిన యాదిశక్తివై
కారణకారణంబయి ప్రకాశమునొందు భవద్విలాసముం
జేరి నుతింతు గీతములఁ జేసి, పరాత్పర! వేంకటేశ్వరా!

చ. కలుషహరంబు, పావనసుఖప్రతతిన్ గనుసాధనంబు, భ
క్తుల కభయప్రదంబుఁ, గుమతుల్ వెరగొంది తపించుశక్తి, ధూ
ర్తుల కెనలేనిరక్ష, భవరోగగణంబున కౌషధంబు, నీ
యలఘుతరప్రభావమెకదా పరికింపఁగ; వేంకటేశ్వరా!

చ. ప్రవిమలనీతిశాలురగు ప్రాజ్ఞులు యోగులు నీమహాత్మ్యవై
భవమును శుద్ధచిత్తులయి భక్తిమెయిన్ వినుతింతు; రార్తులై
యెవని భజింప భక్తుల కహీనసుఖమ్ము లభించు; నట్టిప్రో
డవు పరమేశ! నిన్గొలుచుటన్ దెగుఁ బాపము! వేంకటేశ్వరా!

చ. అనితరలభ్యమై పరమమై సుగుణోన్నతమై ప్రశస్తమై
మునిజనవంద్యమై సుజనమున్ గని బ్రోచెడిదివ్యశక్తిఁ బా
వనమయి భక్తకోటిభవబంధవిమోచనకారణంబునై
తనరు భవత్కృపారస ముదారగుణాలయ! వేంకటేశ్వరా!

ఉ. ఓపరమాత్మ! నీదగుమహోజ్జ్వలతేజమె సాధనంబగున్
బాపమహాటవిన్ బడినవారికి ముక్తిపథంబుఁ దెల్పి ని
ష్పాపులఁ జేయఁ; బావకశుభప్రదతారకనామమంత్రమే
ప్రాపయి యుద్ధరించుఁగద! భక్తజనాళిని, వేంకటేశ్వరా!



మురళీగాన సుధాకర!

ముద్దుకృష్ణ!

గోటేటి జోగిరాజు గారు

రమణీయకమగు శరద్రాత్రులందు
ఒక్కతైను యమునానదియొడ్డుపైని
చల్లనౌ స్నిగ్ధసైకతస్థలమునందు
కాంత! నిన్నుఁ దలఁచుచుఁ దిరుగాడునపుడు
ఈవు సుమనోజ్ఞమూర్తివై యెదుట నిలిచి
గాన మొనరించుచున్నట్లు గానఁబడుదు
మురళీగానసుధాకర! ముద్దుకృష్ణ!



కీర్తిశేషులగు సర్ అశుతోష్ ముఖర్జీ గారు


తయారై వచ్చువారికి విశ్వవిద్యాలయపరిపాలనావిషయములలో కొంత యధికారముండవలయు నని పోరాడి, అశుతోషు 24 వ యేట నే యం. ఏ. విద్యార్థులకు పరీక్షకపదవిని సంపాదించెను. ఈయనసామర్థ్యమును గ్రహించిన సర్ క్రోఫ్ట్ యిల్ బర్టు గారు వీరియభిప్రాయములను తాహామును చూచి మెచ్చుకొని 1889 సంవత్సరములో సెనేటు సభ్యునిగా చేసిరి. సెనేటుసభ్యుడుగా నున్న కాలమున నే దేశభాషలు అధోగతియం దున్నస్థితికి నగచి వానికి విశ్వవిద్యాలయములో తగినస్థానము నిచ్చుటకు పలుమారులు ప్రయత్నించిఅశుతోషు విఫలమనోరథుడయ్యెను. అందుచే అశుతోషు విశ్వవిద్యాలయమునకు తనచేతనైనంతయు చేయవలెనని చిన్నతనమందే ప్రతిన బూనెను.

"విశ్వవిద్యాలయముకొరకు నాచదువును నావరిశోధనను త్యజించినాను. స్నేహితులను కుటుంబమును కూడ వదలివేసినాను. తుదకు నా ఆరోగ్యమును శక్తిని కూడ ధారవోసినానని చెప్పుటకు చింతిల్లుచున్నాను" అని అశుతోషుముఖర్జీ తన్నుగూర్చి చెప్పుకొనెను. సానుభూతినిజూపక ప్రభుత్వమువారొక వైపున పనిసేయుచుండ, వేరొకప్రక్క నీ విశ్వవిద్యాలయశాసనము మేరను మీరరాదని హద్దులనేర్పఱచుచుండ, కలకత్తా విశ్వవిద్యాలయమును హిందూదేశములో నొకప్పు డున్న పవిత్రవంతమైన విద్యాలయములతో సమానమైనదానినిగా చేయవలెనని తలపోసినట్లుగానే అశుతోషు 1906-1914 సంవత్సరములలో తాను వైసుచాన్సలరుగా నున్నసమయమున తనకోర్కెను నెరవేర్చుకొన గలిగెను.

ఇంతవరకును కేవలముపరీక్షలను సల్పుసంఘము హిందూదేశములో విద్యానగరపు విశ్వవిద్యాలయము అగ్రస్థానము వహించెను. కలకత్తాలో బోధింపబడు నన్ని విషయములు మరియొకచోట బోధింపబడవు. అందలి విద్యార్థులును మరియొకచోట కనబడరు. సర్ అశుతోషుముఖర్జీ గారి మేధాసంపన్నతవలనను శక్తిసామర్థ్యములవలనను, విక్రమాదిత్యునిచే పాలింపబడిన ఉజ్జయినియందుగాని నలంద తక్షశిలలందుగాని కనబడనట్టివంటి బుద్ధిశాలులను పరిశోధనమూర్తులను కలకత్తా విశ్వవిద్యాలయములో సేవజేయుటకు సమకూర్చబడిరని పి.సి. రేగారు సంభావించుచున్నారు. వంగరాష్ట్రములోని దేశభాషలు వానికి తగినస్థానమునకు తీసికొనిరాబడినవి. కలకత్తా విశ్వవిద్యాలయము హిందూదేశమునకే కాక ప్రపంచమునకంతకును మార్గదర్శకముగా నుండునట్లు చేయవలయునని అశుతోషునికోరిక. మరియు నితనిజూచియే కలకత్తా విశ్వవిద్యాలయమున కందరును పాటుపడిరి. "విశ్వవిద్యాలయమున కితడు చేసినపనివల్లనే కే. శే. సర్ తారకనాథ్ పాలిటే, సర్ రాష్ బిహారీఘోషు గార్లు ప్రకృతిశాస్త్ర కళాశాలకు అట్టి గొప్పవిరాళముల నొసంగి" రని ముఖర్జీ గారు గతించినవెనుక వారినిగురించి అడ్వకేటు జెనరలు యస్. ఆర్. దాసుగారు హైకోర్టులో ప్రశంసించియుండిరి.

సర్ అశుతోషు సర్ హార్కోర్టుబట్లరుగారిస్థానమున -ఏకగ్రీవముగా విద్యాసభ్యుడుచేయబడెను. కలకత్తా యూనివర్సిటీకమీషను ఏర్పాటుచేయబడినప్పుడు అశుతోషు సభ్యుడుగా నియమింపబడెను. ఏషియాటిక్ సొసైటీలో సభ్యుడుగానుండి అశుతోషు 1907-1909లో ఆసంఘమునకు అధ్యక్షుడుగా పనిచేసెను. ఇచ్చట నీ రొసంగినయుపన్యాసములు వీరిపాండిత్యవిశేషమును తెలుపును. హైందవశాస్త్రసారస్వతములలో మనము మరచిపోయినదాని నంతయు పైకి తీసికొని వచ్చుటకు టిబెటుదేశభాషను చదువు టవసర మని అతడు చెప్పెను. హైందవన్యాయశాస్త్రమును వృద్ధిజేసి మహమ్మదీయ న్యాయశాస్త్రముయొక్క మూలమును కనుగొనుటకు అరబ్బీభాషను చదువవలెనని. మొత్తముమీద కలకత్తావిశ్వవిద్యాలయములో నేర్పబడుచున్న భాషలెచ్చోటను నేర్పబడుటలేదు. అశుతోషు కలకత్తా మ్యూజియమునకు ప్రెసిడెంటు. ప్రకృతిశాస్త్ర ప్రథమమహాసభ కలకత్తాలో జరిగినప్పుడు దానిని ప్రారంభించు గౌరవము అశుతోషునకే కలిగెను. సంస్కృతపట్టప్రదానసమయమున వీ రిచ్చినయుపన్యాసములు సంస్కృతభాషయందు వీరికిగల అభిలాష. పాశ్చాత్యవిజ్ఞానాభిలాష కొంతమాత్రమును తీసిపోదని తెలుపును.

అశుతోషు చిన్నతనమునుండియు నిరాడంబరమైన జీవనము గలవాడు. పాఠశాలలో చదువుకొనుకాలమునందైనను సొగసునకు లక్ష్యపెట్టెడివాడుకాదు. పొగపీల్చుట మొదలగు దురభ్యాసములు లేనివాడు. చీలమం



శతకకవుల చరిత్రము

గ్రంథకర్త. పండిత వంగూరి సుబ్బారావు గారు

ఆంధ్రవాఙ్మయ ప్రపంచమున నిట్టి నూతనచారిత్రక గ్రంథమొకటి సృష్టింపఁబడు టాంధ్రపండిత విమర్శక మహాజనుల భాగ్యమేయను టతిశయోక్తికాదు. ఈ నాఁటివఱకును చరిత్రకారు లెవ్వరుఁ దమదృష్టిని శతకముల వంకకుఁ ద్రిప్పక తిరస్కారభావమును జూపి యాంధ్ర వాణికొక లోటును గలిగించియుండిరి. కీర్తిశేషులగు నీ సుబ్బారావుగారట్టి కొఱంతను దీర్చి యాంధ్రమహాశయుల కృతజ్ఞతకుఁ బాత్రులయిరి. ఈ గ్రంథవిషయమున వీరు గైకొనిన పరిశ్రమము పాఠకులకు విదితము కాకపోదు. పాపము! ఇట్టి వింకెన్నియో గ్రంథముల రచియించి మనకందఁజేయఁదగిన వీరు పిట్టపిడుగున నల్పవయస్కులై యిహలోకమును వీడుట కడుంగడు శోచనీయము.

శతకవాఙ్మయము పద్యవాఙ్మయమున నుత్తమ భాగము నలంకరించుచున్నది. ఇట్టి శతకము లాంధ్ర భాషయందేకాక సంస్కృత ప్రాకృతభాషలయందును గలవు. వైదికవాఙ్మయమందును, పాశ్చాత్యవాఙ్మయము లందుఁ గొన్నిటను, ఇట్టిశతకములు గలవని గ్రంథకర్త నుడువుచున్నారు. ఇది యెంతవఱకు సత్యమో యూహింపవలసియున్నది.

శతకములు సామాన్యముగ నీతి, శృంగార, భక్తి వైరాగ్య, హాస్యభరితములు. విశేషించి భక్తిరసభరితములుగనే యుండును. వీనియందుఁ గథాక్రమముండదు. ప్రతిపద్యమున కాపద్యము సంపూర్ణభావముకలదై చవులూరించుచుండును. ఏకమున కారసము పొంగిపొరలి ధారావాహినిగాఁ బ్రవహించుచుండును. ఈగుణమే శతకములయందెన్నఁదగినది. కొన్ని ప్రాచీన శతకములు సమస్తరసభావభరితములై యొప్పుచున్న ప్రబంధములకన్న రసవంతములుగనుండి పాఠకులను దన్మయత్వముఁ జెందించును. శతకములయందు భాషాంతరీకరణములు కొన్నిమాత్రమేకలవు. ప్రాయికముగ నన్నియు స్వతంత్రరచనములే. కవికిఁ దనమానసిక భావములను గొంతు జంపలేక వెలువరించుట కనుకూలముగనుండునవి శతకములే. వీనియందితివృత్తము ననుసరింపవలసిన నిర్బంధము లేదు కావున. వేయేల? ఆబాలవృద్ధము నాంధ్రలోకమంతటను గ్రుడ్డిపాటగా శతకములయందలి పద్యములను బఠించుచుండుటయే వీని యౌత్కృష్ట్యమునకుఁ బ్రామాణ్యము.

ఇంచుమించుగఁ బద్యవాఙ్మయ రచనముతోడనే శతకవాఙ్మయ రచనమును బ్రారంభింపఁబడెననుట వృషాధిపశతకము మొదలగువానివలనఁ దెలియవచ్చుచున్నది. కాని పదునేడవశతాబ్దివఱకు గల శతకములసంఖ్య మిగుల స్వల్పము. దీనికిఁ గారణమరయఁబూను టనావశ్యకము. కొన్ని యైనను 'వాహా' వృత్తంబు రచనముతో లలిత లలితములై రసభావమిళితములై విలసిల్లియున్నవి. తరువాత వేలకొలఁది శతకములు వెలువడినవి. వీనిలో రసవంతములైనవి కొన్నిమాత్రమే కలవు.

కొందఱు పూర్వలక్షణగ్రంథకారులు శతకములను క్షుద్రములని నిరసించినారు. లక్షణవిరుద్ధప్రయోగములు వానియందు విరళముగాఁ గాన్పించుటచేఁ గాఁబోలు వారట్లు నిరసించిరి. ఇతివృత్తమును యోజించుకొని యా సందర్భమున నీ పద్యము వ్రాయవలయు, నీయర్థమున నీశబ్దమును గూర్పవలయు నని ప్రయత్న పూర్వకముగ సావకాశముగ రచియించిన ప్రబంధరాజములను

గూడ లక్షణవిరుద్ధప్రయోగము లుండు టెల్లరకును విదితము. ఇట్టి కవులు రసోద్రేకమునఁ దన్మయులై యాశుధారగా ముందువెనుక లరయక వృత్తములకాది నియమబద్ధములగు శతకముల రచియించునెడఁ గొన్ని దోషములు గలుగుట వింతకాదు. ఇంతమాత్రమునకే వానిని తిరస్కరించు టొప్పదనుట సాహసముకాదు. కొందఱు లాక్షణికులు గొన్ని శతకములను ప్రామాణికములుగా నంగీకరించియున్నారు. ఆధునిక చరిత్రకారుల కిట్టి శతకముల విషయ మింతవఱకు విస్మృతప్రాయమై యుండు టాశ్చర్యముగఁ జూపట్టుచున్నది.

శ్రీ వంగూరి సుబ్బారావుగారు వలసినంత ప్రయాసమును గైకొని శతకములయొక్కయుఁ దత్కర్తలయొక్కయు చరిత్రములను సర్వతోముఖముగ నీగ్రంథమునఁ జర్చించియున్నారు. వీరీగ్రంథమును కవుల కాలమునుబట్టి నాలుగుభాగములుగ విభజించినారు. పండ్రెండవ శతాబ్ది యుత్తరార్థముమొదలు పదునైదవ శతాబ్ది అంతము వఱకు మొదటి భాగము. అదిమొదలు పదునేడవ శతాబ్ది అంతమువఱకు రెండవ భాగము. అటుపయిఁ బదునెనిమిదవ శతాబ్దియంతము వఱకును, అప్పటినుండి పందొమ్మిదవ శతాబ్దియంతము వఱకును దక్కిన రెండుభాగములు. వీరు 600 శతకములను బరిశీలించిరట. ఇందు రెండువందలశతకకర్తల చరిత్రములను మాత్రమే వివరించిరి. శతకకవుల కాలదేశములను నిశ్చయించుటయందు వీరు చాల శ్రమపడిరి. పెక్కుముద్రిత గ్రంథములనుండి యితర చరిత్రకారులు కావించిన సిద్ధాంతములను సైతము స్వీకరించి యిందుఁ బొందుపఱిచిరి. కొంచెమును గొప్పగాఁజేసి చెప్పుటయందు వీరి సామర్థ్యము నిరుపమానము. ఇతరులయెడ నల్పదోషమున్నను వానినధికముగా వెల్లడిచేయుచుందురు. తమ సిద్ధాంతములను స్థిరముగ నెలకొల్పు విషయమున నితరులు కావించిన సిద్ధాంతములను బూర్వపక్షము చేయుటో, ప్రతిసిద్ధాంతమును జేయుటో కాని చూపట్టుచుండును. ఒక్కొక్కచో లేనిపోని యత్యూహలను పన్ని యస్థిరములగు సిద్ధాంతములను జేయుచుందురు. శివతత్త్వసారమును శతకమనుట, వెన్నెలకంటి జన్నయ్యకు దేవకీనందన శతకకర్తృత్వమును గట్టిపెట్టుట మొదలయినవి వీరి యత్యూహలకుఁ దార్కాణము. ఇట్టివిషయము లింకను గ్రంథము నామూలాగ్రము పఠించువార లెఱుఁగఁగలరు. వీరు తమ కనుకూలములగు సిద్ధాంతములను మాత్రము త్రోసి రాజు చెప్పక యాదరముతో గ్రహించి పుటలుపుటలుగ నిందు నింపియున్నారు. ఇవియన్నియుఁ బరికించిచూడ గ్రంథ ముండఁదగినదానికన్న రెండింత లధికముగఁ బెరిగినదని చెప్పక తప్పదు.

వీరికిఁ గావలసినది శతకముల విషయము. అంతటితోఁ బోవక యాయాశతకకర్తల యితర కృతులనుగూర్చియుఁ దీవ్రముగ నిందుఁ జర్చించియున్నారు. ఇందుకు "బమ్మెరపోతన్న" "తాళ్లపాకచిన్నన్న" మొదలగు కొందఱు కవులచరిత్రములు చూడఁదగును.

వీరు కవులకాలదేశనిర్ణయములను జేయుటకయి పడిన పరిశ్రమ యింతింతయని చెప్పనలవికాదు. అందుకుఁ దార్కాణగా "రావిపాటి త్రిపురాంతకుఁడు" "అయ్యలరాజు త్రిపురాంతకుఁడు" "వేమన" "తాళ్లపాకచిన్నన్న" "వెన్నెలకంటి జన్నయ" మొదలగువారల చరిత్రములఁ గైకొనఁదగును. వీ రేదేనొకసిద్ధాంతమును జేయఁబూనినప్పుడు దాని నింతింతల నవలకు వలసిన యుపపత్తులనన్నిటిని జేకూర్చి కాని స్థిరముగ నిలువఁబెట్టఁ జూచుచుందురు. వీరీగ్రంథమునసే కాదు; తమ పూర్వరచితములగు కవులచరిత్ర వేమన చరిత్రాదులయందును నిట్టే. ఈకారణములచేతనే గ్రంథ మనావశ్యకముగాఁ జాలఁ బెరిగినది.

వీరికిఁ బరిశోధనాసక్తి యధికము. అట్టి పరిశోధనావసరమున వాఙ్మయచారిత్రమునందుఁ దమకు నూత్నముగ లభించిన యల్పాల్ప విషయములను సైతము పాఠకలోకమునకుఁ దెలుపఱిచి వారికృతజ్ఞతకుఁ బాత్రులయి కృతార్థులు కావలయునన్న యభిలాష వీరికి మెండుగానున్నట్లు వీరిచరిత్ర విమర్శనలు సూచించుచున్నవి.

ఈగ్రంథమునఁ జరిత్ర భాగము లేకాక యాయా శతకములనుండి మచ్చునకై రసవత్తరములగు పద్యములను గూడ నుదాహరించియున్నారు. సర్వవిధముల నీగ్రంథము సక్షరాస్యులగు నాంధ్రసోదరు లందఱును బఠించి యానందింపవలసినదని నాయాశయము. వీరిసిద్ధాంతముల

యందలి సత్యాసత్యములను బరిశీలింపవలసిన భారమును బండితచారిత్రకోవిదుల పైనుంచి యిక విరమించెదను.

శతకములపుట్టుక, ఔచిత్యము, ఔత్కృష్ట్యము మున్నగు విషయములను వివరించు నలువదినాల్గు పుటల "గ్రంథప్రవేశము"ను రచియించి గ్రంథకర్తగారీగ్రంథముతో జతచేసియున్నారు. శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారును గ్రంథప్రాశస్త్యమును గ్రంథకర్తగారి పరిశ్రమమును జాటుచు వ్రాసిన పీఠిక యీగ్రంథమున కలంకారమై యొప్పియున్నది. గ్రంథము డిమ్మీసైజు రమారమి 550 పేజీలు గలిగియున్నది. కాగితము మేలైనది. క్యాలికోబైండు. వెల రు. 3-0-0 మాత్రము. మదరాసు, తంబుశెట్టివీథి 7 వ నెంబరు "ఆంధ్రపత్రికా కార్యాలయము"న లభింపఁగలదు.

ఈగ్రంథకర్తగారికిఁ దమగ్రంథము నాంధ్రలోకము పఠించి సంతోషించుచుండఁగాంచి యానందించు భాగ్యము లభింపదయ్యెను. ఇట్టిదియే దైవదుర్విపాకము. కల్యాణసంధాయకుఁడగు సర్వేశ్వరుఁడు శ్రీసుబ్బారావు గారి యాత్మకు శాశ్వతానందము ననుగ్రహించునుగాక! వీరి యీకృతి చిరస్థాయినియై వెలయుఁగాక !!

గ. సు.



గర్వార్పణము

నోరి నరసింహశాస్త్రి, బి. ఏ. సాహితీసమితి

శ్రీలలితపాశబంధాన నేల, నాథ,
యిట్టి దయలేక నను బాధపరతు విటుల?
ముగ్ధకన్యాహృదంభోజపుటము లందు
అగ్ని రగిలించి చనుట నీ యాట యేమొ!

నిన్ను గని నీ సుధాబిందు నిభృతవాక్య-
లీ చెవుల భాగ్యవశత నాలించుటాది
త్వత్పదము తప్ప నన్య చింతల నెఱుంగ;
నీవో, మరపించి యుంటె యదృశ్యమైతి.

బాహ్యజగమున నా ప్రేమపాత్రులైన
బంధుమిత్రజనంబు సర్వము త్యజించి
నిన్ను జేరితి ప్రేమ చిందెడు నెడంద;
తృప్తి నొందదొ నీ ప్రేమతృష్ణ యింక?

హృదయపేటి నెన్నడు వీడి యెరుగ నట్టి
మృదుమధురలజ్జ నీకయి వదలినాను
నా యమూల్యధనంబు, శీలాయమాన,
దోచుకొని కూడ నొక్కింత తుష్టి గనవు.

గాఢచిరసంగతిని మహైక్యంబు గన్న
విపుల గర్వము గూడ నర్పింపవలెనె,
హృదయవేదన గన్నీరు వదలవలెనె,
ప్రేమకళినాంతరంగ నా హృదయనాథ!





సాభిప్రాయ విశేషములు

వేదాధ్యయనమును 'హరిః ఓమ్' అని మంగళాచరణముతో నారంభముచేసి 'ఓమ్ శాంతి శ్శాంతిః' అని శాంతివాచకములతో ముగించుట శిష్టాచారము. సకలకార్యములకు శాంతి యాధారము. శాంతి ఫలము. ఉద్యోగములు యజ్ఞములు యాగములు సంగ్రామములు శాంతియందు పరిసమాప్తి నొందుచున్నవి. మహర్షులు సకలారంభములయందును ప్రపంచస్థితికి మూలమైన శాంతి నుపాసించుచుండిరి. వర్తమానయుగమునందు సర్వమును విపర్యస్తముగనున్నది. ప్రపంచమునందంతటను అశాంతి తాండవమాడుచున్నది. అశాంతియే ప్రవృద్ధిచిహ్నముగను పూజ్యతను గాంచుచున్నది. మహాసంహారమును జేసిన మహాసంగ్రామము మరపునకు రాకపూర్వమే యుద్ధప్రయత్నములుజరుగుచున్నవి. మారణసాధనము లపారముగ నిర్మితములగుచున్నవి. ఆస్త్రియాసంపదలను సంగ్రామసామగ్రులను నిర్మించుటకై ఫ్రాన్సు వినియోగపఱచుచున్నది. పరాజితమై పడియున్నను జర్మనుభయము ఫ్రాన్సును బాధించుచున్నది. పాయిన్కారిగారు నిర్గమించి హెరియటుగారు మంత్రిపదవి నాక్రమించినను ఫ్రాన్సు రాజ్యనీతి మాత్రము మారకున్నది. రుష్యాదేశము దారిద్ర్యము ననుభవించుచున్నను యుద్ధసన్నాహములు నపారముగ జేయుచున్నది. యూరపు రాజ్యములన్నియును పూర్వమువలెనే యుద్ధప్రయత్నములందు నిమగ్నము లగుచున్నవి. బలీయమైన సంగ్రామ సంస్కారమునకు దగిన ఫలము గలుగుట సహజము. భావిసంగ్రామము సకలవిధముల ఘోరాకృతిని దాల్చుననుటకు శాస్త్రపరిశోధనలు నిదర్శనములుగ నున్నవి. నూతనవినిర్మితములైన విమానములకు దోడుగను మహాసంహారమునకు విద్యున్మారణకిరణములు స్తంభనకిరణములు శక్తిపాతము మొదలగు మహాస్త్రములు దోడ్పడగలవు. శాస్త్రపరిశోధనల కిదియొకదా పరమఫలము !!

* * * *

చెక్కర్సుపురమునందు నష్టపూరణసమస్యను తద్ద్వారా యూరపుశాంతిసమస్యను నిర్ణయించుటకు నానారాజ్యముల ప్రతినిధుల సభ గూడినది. రామ్సెమేక్డొనాల్డుగారు సభాధిపత్యమును వహించి కార్యక్రమమును నిపుణముగను నడుపుచున్నారు. ఫ్రాన్సు కొంతబిగింపును సడలించినటుల వార్తలు తెలియుచున్నవి. రూరుఆక్రమణమునందు ఫ్రాన్సు చేసినతప్పి నిప్పటికైనను సవరించుకొనుటకు మనఃపూర్తిగ నంగీకరించినటుల సూచనలు గనుపించవు. ఇతరరాజ్యములు ఫ్రాన్సుసూచనల నంగీకరించినటుల వార్తలు వ్యాపించు

చున్నవి. మెయిమూప్రాంతమునకు నష్టపూరణమునకు జర్మని 4580 లక్షల సవరనులను చెల్లించినను ఫ్రాన్సునకు సంతృప్తి గలుగలేదు. జర్మనులసంప్రతింపు లేక చేసిననిర్ణయములు నిరుపయోగములు గాన జర్మను ప్రతినిధుల నిప్పుడైనను సభకుబిలుచుట సంతృప్తికరముగ నున్నది. ఈ సభకు అమెరికా ప్రతినిధి హాజరగుట కొంతవరకు శుభసూచకముగ నున్నది.

కార్మికమంత్రివర్గ మనుభవశాలు లైన కార్యపరాయణులతో నిండియున్నను ప్రాతవాసనలనే యవలంబించుచున్నది. అధికారపీఠము భావపరివర్తనమునకువలె కర్మపరివర్తనమునకు గారణంబగుచున్నది. పూర్వపు మేక్డొనాల్డుగా రిప్పటివారు కారు కదా! మంత్రిపీఠముతో నంతయును మారినది. ప్రధానమంత్రితోపాటితరమంత్రులును మారుట సహజము. థామసుగారు ఇరాకునందు బాంబులను ప్రయోగించుటను సమర్థించుటయును ఓలివియరు, షమ్సుఫర్డు ప్రభువులు నిరంకుశవిధానమును సమర్థించుటయును అధికారదశకు సహజమైనవిషయములు. లేబరుప్రభుత్వము నిర్బంధవిధానప్రయోగమునందు కన్సర్వేటివు ప్రభుత్వమును మించినను విచిత్రముండదు. ప్రభువులసభయందు ముదుసలిప్రభువు లందరును భారతరాజ్యాంగవిషయముపట్లను నిప్పులను గురిపించిరి. షమ్సుఫర్డుప్రభువు నిర్బంధవిధానము నవలంబించుటకు భారతప్రభుత్వమునకు సంపూర్ణాధికార మొసంగబడు ననితెలియ బల్కి ప్రతిఘటకుల కానందమును గలుగజేసెను. అచిరకాలముననే దేశమునం దంతటను నిర్బంధవిధాన మవలంబింపబడు ననుటకు సూచనలు గలవు. సర్ మాల్కముహెయిలీ, సర్ ఫ్రాంకుస్లయి యవలంబింపదలచిన రాజ్యాంగవిధానమునకు ఛాయ లప్పుడే కనుపట్టుచున్నవి. దేశమునందు తిరిగి 1921వ సంవత్సరపు నిర్బంధప్రహసనము ప్రదర్శింపబడుట తథ్యమైనను వర్తమాన దేశపరిస్థితులు విషాదమును గలుగజేయుచున్నవి.

* * * *

మూడేండ్ల క్రితము దేశమంతయును నేకముఖమునను నడచుచు నిరంకుశవర్గమునకు భయకంపములను గలుగజేసినది. అధికారు లెప్పుడేమిమూడునోయని వెఱగొందుచుండిరి. ఇపుడు నిర్బంధములును దండనములును అంతశ్ఛేదములును ఆస్థితినంతయును మార్చినవి. స్వరాజ్యపక్షము కాంగ్రెసుబలమును క్షీణింపజేసినది. శాసనసభలయందు దేశనాయకులకు సహకారముగాని నిశ్లేషత్వముగాని శరణ్యములైనవి. ఇదివరకు రెండువిధములైన యనుభవములఫలమునుగలిగినవి. సహకారము నిర్బంధమునకు దోడ్పడినది. ప్రతిష్టంభనము కంపమును గలుగజేసినను నిశ్లేషత్వమునకు మూలమై నిర్బంధములకు సాధనముగాగలదని షమ్సుఫర్డు ప్రభువర్యుని ప్రసంగము విశదము చేసినది. నిర్బంధములకు స్వరాజ్యపక్షపుసహకారముతోడ్పడిన సంస్కరణముల నాటకము సంపూర్ణమగును. సంస్కరణముల విమర్శనోపసంఘము నాటకములో పిల్లనాటకము. ఈ పిల్లనాటకము నిరంకుశవర్గ

బలమును సంరక్షించుటకు వినియోగపడును గాని సంస్కరణముల ప్రయోజనమునకు వినియోగపడజాలదని ఓలివియరు ప్రభువు భావములు విశదముచేసినవి. పర్యవసానము లీకవిూషను ఎత్తిన పెద్దబరువుమాత్రము తప్పని సరి యగును. శేషము మామూలాట మిగులును. అధికారవర్గము క్రమముగ బలమును బొందుచున్నను ప్రజాబలము చీలిపోవుచున్నది.

* * * *

స్వరాజ్య పక్షముతోపాటు కాంగ్రెసు సభ్యులం దంతర్భేదము లేర్పడుచున్నవి. మూడేండ్ల సంరంభము దుఃఖానుభవము అలసటను కలుగజేసినవి. చిరకాలదుఃఖానుభవము మానవులకు సహ్యము గాజాలదు. మానవులు సౌఖ్యమునకు మార్గాన్వేషణమును జేయుట కనవరతము ప్రయత్నించుచుందురు. గాంధి మహాత్ముడు బోధించిన త్యాగము సన్న్యాసము మానవులకు చిరకాలము దురారాధ్యములు. భోగావృతమైన ప్రపంచమునందు త్యాగము లక్ష్యమగుట దుర్లభము. ఇదియె స్వరాజ్యపక్ష ప్రతిఘటనమునకును రాటపు నిరసనమునకును మూలకారణము. త్యాగప్రభావమును గ్రహించుట మహానుభావులకు సాధ్యము గాని సామాన్యులకు సాధ్యము గాదు. అహమదాబాదు తీర్మానములును త్యాగాంశమునె వ్యక్తముచేయుచున్నవి. ఇట్టిసందర్భములందు కాంగ్రెసుసంఘములం దేర్పడిన యంతర్భేదములును భిన్నాదర్శములకు సహజములైనను కలహకారణంబులు గలుగుట సంతాపకరము. వరమానసంవత్సరమునం దంతర్భేదములును నిర్బంధములును గలుగజేయనున్న ఫలమును కాలగర్భము విశదము చేయగలదు.

రక్తాక్షిసంవత్సరఫలము భయంకరముగ నుండుననుటకు సూచనలు గనిపించుచున్నవి. నిర్బంధములకు దోడుగ నీతిబాధలును ప్రబలుచున్నవి. దక్షిణదేశమునందు నీటివరదలు మహోపద్రవమును గలుగజేసినవి. అతివృష్టి నీటివెల్లువలకు గారణమై సంక్షోభమును గలుగజేసినది. వంతెనలు కూలినవి. ఇండ్లు పడినవి. పంటచేలు పాడైనవి. పసువులు మడిసినవి. జనులు చనిపోయిరి. మలయాళము తిరువాన్కూరు మైసూరు తంజావూరు తిరుచునాపల్లి మొదలగు ప్రాంతములయందు విశేషమైననష్టముగలిగినది. ప్రజ లన్నవస్త్రములకై పరితపించుచున్నారు. కలరా మొదలగు వ్యాధులును చెలరేగుచున్నవి. ఆపన్నులైన ప్రజల నుద్ధరించుటకు సకలజనులును యథాశక్తిని సహాయమును జేసి భగవదనుగ్రహమునకు బాత్రు లగుదురుగాత! రక్తాక్షి సంవత్సరమునందలి శేషించిన మాసములందైనను పరమేశ్వరుడు లోకమునకు శాంతిని ప్రసాదించి రక్షించుగాత!



Edited and Published by K. NAGESWARA RAO, at the Andhra Patrika Press, No. 7 Thumbu Chetty Street, G. T. Madras